సంపుటము – II
నెం. 5

31 మార్చి, 1998.
మంగళవారము,
(శక సం. 1920,
చైత్రం – 10)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజి. నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము: వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | 375 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | 390 |
| 3. | జీరో అవర్. | 407 |
| 4. | సభా సమక్షములో ఉంచిన పత్రములు. | 430 |
| 5. | సభా కార్యక్రమము. | |
| 6. | అర్జీల సమర్పణ. | 431 |
| 7. | హోం శాఖామంత్రి స్టేట్‌మెంటు ; నిజామాబాదు జిల్లా కారాగారము నుండి పారిపోయిన ఖైదీల గురించి. | 431 |
| 8. | రవాణా శాఖామంత్రి స్టేట్‌మెంటు ; చింతాల గ్రామము (ప్రకాశం జిల్లా) వద్ద జరిగిన రోడ్డు ప్రమాదము గురించి. | 43[illegible] |


(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1998.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : శ్రీ ఎస్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ పి. చంద్రశేఖర్ |
| | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| ఉపకార్యదర్శులు | : శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | శ్రీ అహమద్ అతావుల్లా |
| | శ్రీమతి టి. అంజనీబాయి |
| | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | శ్రీ ఆర్.భాస్కరన్ |
| | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారీ |
| | శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | శ్రీమతి వి. జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి. కాశిరాజు |
| | శ్రీ కె. హరినారాయణరావు |
| | శ్రీ పి. వెంకటరామారావు |
| ఛీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : పదకొండవ రోజు)

మంగళవారం, మార్చి 31, 1998

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)
(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 200 కేసులు ప్రభుత్వం వారు మాఫీ చేశారు.

(కాంగ్రెస్ శాసనసభ్యులు అందరూ తమతమ స్థానాల నుంచి లేచి నిలబడ్డారు)

(అంతరాయం)

Chairperson:- I have received three Adjournment Motions. Let me read them out.

1. Adjournment Motion given notice of by Smt. N. Lakshmi Parvathi, Sri H. Appaiah Dora and Sri T.S.L. Naicker with regard to the issue of permission for C.B.I. Enquiry on Telugu Desam Leader Sri N. Chandra Babu Naidu for mentally and politically murder of Sri N.T.R. - has been disallowed.

2. Adjournment Motion given notice of by Sri P. Janardhana Reddy, Sri M. Kodanda Reddy, Sri Gade Venkat Reddy, Sri Kanna Lakshmi Narayana, Dr. D.L. Ravindera Reddy, Sri D.S. Redya Naik, Sri K.R. Suresh Reddy, Sri D. Nagender, Sri K. Ram Bhupal Reddy, Sri J.C. Diwakar Reddy, Sri Sompalli Sambaiah, Sri C.K. Jayachandra Reddy, Sri M. Sikhamani, Sri T. Jeevan Reddy, Sri R. Venkat Reddy, Sri N. Venkata Rama Raju, Sri Gudibanda Venkat Reddy, Sri N. Varadarajulu Reddy, Sri K. Yanadi Reddy, Sri R. Damodar Reddy, Sri Devineni Rajasekhar, Sri G. Muddu Krishnama Naidu, Sri Gade Lingappa, Sri M. Narasimhulu, Sri Kotha Kota Prakash Reddy, Dr. P.V. Ranga Rao, Sri M. Sashidhar Reddy and Sri E. Pratap Reddy with regard

to the withdrawal of 200 cases of Telugu Desam persons due to the fear that the Election Commission will take action against them - has been disallowed.

3. Adjournment Motion given notice of by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri K. Ramakrishna, Sri Vanka Satyanarayana, Sri Ch. Vittal Reddy, Sri K. Subba Raju, Sri M. Anjaneyulu, Sri U. Narayana Rao, Sri M.B. Chowhan, Sri D. China Mallaiah, Sri P. Saraiah, Sri G. Mallesh, Sri G. Yadagiri Reddy, Sri Paturu Ramaiah, Sri N. Raghava Reddy, Sri J. Venkaiah, Sri M.A. Gafoor, Sri Ch. Raja Reddy, Sri N. Narsimha Reddy, Sri J. Ranga Reddy, Sri S. Venkataveeraiah, Sri K. Ramulu, Smt. P. Bharathi and Sri K. Venkatanarasaiah with regard to the escape of 79 prisoners from Nizamabad Jail on 29-3-1998 due to the negligence of Jail Staff and Police - has been disallowed.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, నిజామాబాదు జైలు నుంచి అరవై నాలుగు మంది ఖైదీలు పరారు అయినారు. రూలు 304 క్రింద నోటీసు ఇచ్చాము.

Chairperson:- You please come in another form.

(Interruptions)

I will definitely allow you if you come in another form. I request you to resume your seats. I will take-up Question Hour.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నిన్న మీరు ఆ సీట్లో కూర్చున్నప్పుడు నిజామాబాదు జిల్లా జైలు నుంచి పరారు అయినవారి మీద స్టేట్మెంటు ఇవ్వడానికి నేను ప్రయత్నం చేశాను – అవకాశం దొరకలేదు. క్వశ్చన్ అవర్ తరువాత స్టేటుమెంటు ఇవ్వడానికి పర్మిషన్ ఇస్తే స్టేటుమెంటు ఇస్తాను.

(అంతరాయం)

అధ్యక్షా, కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఈ "వార్త" పేపరు చూసి వారు అడుగుతున్నారు. వారు అడిగిన దానికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాను. వెనక్కుపోయేది లేదు. వారు వేలాది కేసులు విత్‌డ్రా చేశారు. ఈ రోజు అడిగే నైతిక హక్కు వారికి లేదు.

(అంతరాయం)

Chairperson:- On behalf of the Government he is clarifying. Please take your seat.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, కూర్చోము. ఆడవారిపైన దౌర్జన్యం చేసిన కేసులు కావా ఇవి?

(అంతరాయం)

Chairperson:- I will give you an opportunity if you come in another form. Please resume your seats.

Sri J.C. Diwakar Reddy:- When you have given an opportunity to the Hon'ble Home Minister, you should also allow our Leader to explain the situation.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, మినిస్టర్‌గారు ఎట్లా మాట్లాడారో చెప్పండి.

Chairperson:- I will take-up Question Hour. Don't waste the time. Please resume your seats. You are all senior Members. you should follow the rules. Let me complete the Question Hour. I will definitely allow you if you come in another form. You please resume your seats.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఆడవారిపైన దౌర్జన్యాలు జరిగాయి. అంతకన్నా ఇంకా ఏమి కావాలి?

(అంతరాయం)

9.10 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- నిజామాబాద్ జిల్లాలో ఖైదీలు జైలు నుండి పారిపోయిన విషయమై నేను నిన్ననే స్టేట్‌మెంట్ ఇవ్వటానికి ప్రయత్నం చేశాను. కాని నిన్న అవకాశం దొరకలేదు. క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాను. కాంగ్రెస్ నాయకులు కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు "వార్త" పేపర్ చూపించి ఏదో చెబుతున్నారు. వేలాది కేసులు విత్‌డ్రా చేపించిన మీకు ఈ రోజు అడిగే నైతిక హక్కు లేదు. దేనికైనా నేను సిద్ధమే. ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి నేను సిద్ధమే.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్.

శ్రీ కె. విద్యాధరరావు:- క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటండీ?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాధవరెడ్డిగారు మాట్లాడారు కదా, మాకు కూడా అవకాశం ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:- వెంకటరెడ్డిగారూ, మీ లాంటి సీనియర్ మెంబర్ కూడా రూల్స్ ప్రకారం కాకుండా క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే ఎట్లా? పాయింట్ ఆర్డర్ అండర్ ఉచ్ రూల్?

Sri Gade Venkata Reddy:- I will explain the situation. It is a very bad precedent.

Sri P. Chandra Sekhar:- During Question Hour there is no Point of Order.

ఛైర్‌పర్సన్:- వెంకటరెడ్డిగారూ, దయచేసి వినండి.

Sri Gade Venkata Reddy:- The procedure is being deviated in this august House.

(Interruptions)

ఛైర్‌పర్సన్:- మీరు సీనియర్ మెంబర్. మనం రూల్స్ ప్రకారం వెళ్ళటం మంచిది. మీరు కూడా రూల్స్ వయోలేట్ చేయటం మంచి పద్ధతి కాదు. క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- క్వశ్చన్ అవర్‌లో డీవియేషన్ కూడా ఉండదు.

ఛైర్‌పర్సన్:- డీవియేషన్ లేకుండా ఉండడానికే క్వశ్చన్ అవర్ తీసుకున్నాం.

Sri Gade Venkata Reddy:- Madam, under Rule 63 we have given an Adjournment Motion and you have read and disallowed it. We are not disputing it. When the Hon'ble Minister for Home is given an opportunity to say something, which has already gone on record, at the same time, we should also be given an opportunity to explain the situation. This is the procedure being adopted from the very beginning. When we have moved an Adjournment Motion and when you have disallowed the same, you should allow us to express our contention.

Chairperson:-No. I will not allow anybody to speak. But if you can some in an another form, I will definitely allow you to speak. I request you to please resume your seats.

Sri Gade Venkata Reddy:- No Madam, this is too much. I request you to consider. You please give us an opportunity. The remarks made by the Home Minister have gone on record. Therefore, you should allow us to speak.

Chairperson:- Venkat Reddy garu. I request you to come in another form. I am categorically saying. I will allow you.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I would like to draw your attention to Rule 38. Unless you direct the concerned Minister to answer to the questions, he cannot rise to speak. Some Hon'ble Members have given notices under Rule 63 and you have disallowed them and there ended the matter. Now, let us go to the Question Hour. Filibustering cannot be a right.

Chairperson:- Please. I am going to Question Hour.

(Interruptions)

Please don't waste the time. Please resume your seats.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారికి అవకాశం ఇచ్చి మాకు ఎందుకు ఇవ్వరు?

శ్రీ ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- మాట్లాడటానికి నాకు అవకాశం ఇవ్వండి.

Chairperson:- I don't allow anybody to speak.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మేడమ్ స్పీకర్, నాకు పర్మిషన్ ఇవ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- మేడమ్ స్పీకర్, సభ ఆర్డర్‌లో లేనప్పుడు హౌస్ ప్రొసీడింగ్స్ ఎట్లా నడిపిస్తారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రుల బంధువులు, ముఖ్యమంత్రికి సంబంధం ఉన్నవారు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారు. దీనిపై మాట్లాడనీయకుంటే ఎట్లా?

ఛైర్‌పర్సన్:- మీరు ఛైర్‌తో కోఆపరేట్ చేయాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరూ కోఆపరేషన్ ఇవ్వాలి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఎన్.టి.ఆర్. మరణం మీద సి.బి.ఐ. ఎంక్వయిరీ కావాలని అడుగుతున్నాను.

ఛైర్‌పర్సన్:- నిన్న కూడా క్వశ్చన్ అవర్ లేకుండా పోయింది. ప్లీజ్ కమ్ ఇన్ ఎనదర్ ఫామ్.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):- మాది ఇంపార్టెంట్ ఇస్యూ మేడమ్.

Chairperson:- I know. You please come in another form.

Sri J.C. Diwakar Reddy:- When you have allowed the Home Minister to speak, why can't you allow us at the same time? His remarks have, already, gone on record. You must permit us to speak.

ఛైర్‌పర్సన్:- ఆల్‌రెడీ గాదె వెంకటరెడ్డిగారికి అవకాశం ఇచ్చాము. వారు చెప్పారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నాకు పర్మిషన్ ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:- ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్. ప్రతాపరెడ్డిగారూ మీరు మాట్లాడండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- హౌస్ ఆర్డర్‌లో లేదు మేడమ్, ఆర్డర్‌లో లేనప్పుడు ఎట్లా మాట్లాడేది?

Sri J.C. Diwakar Reddy:- You please give us an opportunity to say our opinion.

Chairperson:- I have been telling you to come in another form. I will definitely allow you.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- మేడం, 200 కేసులు మాఫీ చేశారు. ముందు దానిమీద మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. తరువాత నేను క్వశ్చన్ అడుగుతాను. హోం మినిస్టర్‌గారికి అవకాశం ఇచ్చారు, దానిమీద మాకు కూడా అవకాశం ఇస్తే సభ సక్రమంగా జరిపించవచ్చు.

ఛైర్‌పర్సన్:- మీరు మాట్లాడండి.

Sri E. Pratap Reddy:- When the House is not in order how can I speak Madam?

Sri J.C. Diwakar Reddy:- You should allow us to speak.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాకు ఒక్క అవకాశం ఇవ్వండి. తరువాత మీ నిర్ణయం మీదే వదిలేస్తాము.

ఛైర్‌పర్సన్:- మీరు క్వశ్చన్ అడుగుతారా, లేదా?

Sri E. Pratap Reddy:- You first put the House in order Madam.

Chairperson:- Please resume your seats.

(Interruptions)

9·20 ఉ· Sri J.C. Diwakar Reddy:- It is our primary responsibility to explain the situation. You please allow us to speak.

Chairperson:- No. I will not allow anybody to speak. Please resume your seats.

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- మేడమ్, హౌస్‌ను ఆర్డర్‌లో పెడితే నేను మాట్లాడగలను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిమిషం మైకు ఇవ్వండి మేడమ్· హోం మినిస్టర్ గారికి ఎంత సమయమిచ్చారో మాకూ అంత సమయమివ్వండి·

ఛైర్‌పర్సన్:- ఐ యాం సారీ·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- మేడమ్, ఒక్క నిమిషం అవకాశమివ్వండి·

ఛైర్‌పర్సన్:- నో, ఐ యాం సారీ·

Sri J.C. Diwakar Reddy:- You please allow us to speak Madam. When you have permitted the Home Minister, why can't you allow us, Madam? His remarks have gone on record.

ఛైర్‌పర్సన్:- ఐ యాం సారీ· ప్రతాపరెడ్డిగారూ, మాట్లాడండి·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- ఎంతో ఇంపార్టెంట్ క్వశ్చన్ మేడమ్· హౌస్ ఆర్డర్‌లో లేకపోతే ఎలా అడగమంటారు?

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- 304 క్రింద ఎలా చేయండి మేడమ్·

ఛైర్‌పర్సన్:- 304 క్రింద ఎలా చేయడానికి ప్రయత్నిస్తాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఎప్పుడు చేస్తారు మేడమ్?

ఛైర్‌పర్సన్:- ఇప్పుడా, రేపా అంటే ఎలా? చూస్తాను· ప్రతాప్‌రెడ్డిగారూ, మాట్లాడండి··

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- మినిస్టర్‌గారు ఆన్సర్ చదివిన తరువాత అడుగుతాను మేడమ్·

(సభలో అంతరాయం కొనసాగుతుండగానే ఘనులు, భూగర్భశాఖామంత్రిగారు సమాధానం చదవసాగారు)

ఛైర్‌పర్సన్:- ఐ యాం సారీ, నేను ఎవరినీ ఎలో చేయబోవడంలేదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను సమాధానం చెప్పవలసిన అవసరముంది మేడమ్. నాకు ఒక్కసారి అవకాశమివ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, సభ ఆర్డర్‌లో లేదు. మంత్రిగారు సమాధానం ఎలా చదువుతారు?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి మేడమ్.

ఛైర్‌పర్సన్:- నో, ఐ యాం సారీ,

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి ఆ దశలో సభాధ్యక్ష స్థానంవద్దకు వెళ్ళి నిలబడ్డారు)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను ఎదుర్కొన్న అవమానాలు చాలా ఉన్నాయి. నా భర్తను నేనే చంపానని చెబుతున్నారు. దానిమీద సి.బి.ఐ. ఎంక్వయిరీ జరిపించండి. ఐ వాంట్ సి.బి.ఐ. ఎంక్వయిరీ.

**Chairperson:-** Lakshmiparvathi garu, I request you to resume your seat. You come in another form, I will allow you.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రతిరోజూ నన్ను నానా మాటలంటున్నారు. దానికి సమాధానం చెప్పుకోవడానికి నాకు అవకాశమివ్వండి మేడమ్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, లక్ష్మీపార్వతిగారిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలో చేయండి.

(అంతరాయం)

**Chairperson:-** No, I will not allow anybody to speak. What is this? You are all senior Members. You know the rules. ఈ విధంగా ప్రతిరోజూ క్వశ్చన్ అవర్‌ను డిస్టర్బ్ చేయడం మంచిది కాదు. సభా నిబంధనలను పాటించాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరిద్దరే మాట్లాడుకుంటే ఎలా మేడమ్? మాకు కూడా తెలియాలి కదా.

ఛైర్‌పర్సన్:- ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ నేను డిసలో చేయడం జరిగింది. మీరు వెళ్ళి మీ స్థానంలో కూర్చోండి ప్లీజ్.

అనుమతి గురించి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- లక్ష్మీపార్వతిగారికి మైకు ఇవ్వండి మేడమ్. ఆమె చెప్పేది విననివ్వండి.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రతిరోజూ నన్ను అవమానిస్తున్నారు. దానికి నన్ను సమాధానం చెప్పనివ్వండి.

ఛైర్‌పర్సన్:- నో, ఐ యాం సారీ.

Sri P. Ashok Gajapathi Raju:- I am appealing to the Hon'ble Member not to stall the House. A large number of Members have expressed concern that the Question Hour is not being allowed to take place and they have not been able to get the answers to their questions. In this way morethan half an hour is being wasted everyday, So far, the House has lost about 5 hours and an amount of Rs. 13.00 lakhs is wasted. I request the Member to co-operate with the Chair to run the House as we have to address to so many public problems. Please let resume her seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేడమ్, లక్ష్మీపార్వతి గారికి మైకు ఇవ్వండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను ఎదుర్కొంటున్న అవమానాలకు నన్ను సమాధానం చెప్పుకోనివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎన్.టి.ఆర్.గారి మరణం గురించి ఆమె మాట్లాడాలనుకుంటున్నారు. దయచేసి ఆమెకు మైకు ఇవ్వండి మేడమ్.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రతిరోజూ నన్ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ అవమానం చేస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేడమ్, నాకు ఒకసారి మైకు ఇవ్వండి. లక్ష్మీపార్వతి గారిని వచ్చి కూర్చోమని రిక్వెస్ట్ చేస్తాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- మేడమ్, వన్ సబ్‌మిషన్.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మేడమ్, మాకు మైకు ఇవ్వండి.

9·30 ఉ· | శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, హౌస్ ఆర్డర్‌లో లేదు· మంత్రిగారు ఏవిధంగా జవాబు యిస్తారు? మహిళ ఆవేదన చెందుతోంది, ఆమె ఆవేదనను కూడా మీరు వినాలి·

ఛైర్‌పర్సన్:- క్షమించండి బాల్‌రెడ్డిగారూ, నేను ఎవ్వరినీ ఎలా చేయను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మమ్ముల‌ను సజేషన్స్‌ను యివ్వనీయండి మేడమ్, లక్ష్మీ పార్వతిగారు ఏదో చెప్పాలనుకుంటున్నారు, ఆమెకు అవకాశం యివ్వండి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- చీటికిమాటికి ఈ విధంగా అడ్డంకులు కలిగిస్తే ఎలా మేడమ్? హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి·

ఛైర్‌పర్సన్:- లక్ష్మీపార్వతిగారూ, దయచేసి మీరెళ్ళి సీట్లోకూర్చోండి, సభ సవ్యంగా నడవాల కదా? మీరు ఈ విధంగా చేస్తే ఎలా?

(శ్రీమతి ఈపూరి సీతారామమ్మ, పోడియం దగ్గర నిలబడి వున్నటువంటి శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతిని సీట్లో ఆసీనులు కావలసిందిగా పోడియందగ్గరకు వెళ్ళి అభ్యర్థించారు)

You please come in another form. I will look into it. You please resume your seat.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సభలో వున్నటువంటి ఫ్లోర్ లీడర్స్ యొక్క సజెషన్స్‌ను తీసుకోండి మేడమ్·

Chairperson:- Minister for Legislative Affairs.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, యిది ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదు, మాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి·

Sri P. Ashok Gajapathi Raju:- I am once again and once more appealing to the Hon'ble Member to resume her seat. We have to rune this august House. This august House has to address itself to the people's problems. ప్రజల సమస్యలను గురించి చర్చించకుండా, క్వశ్చన్ అవర్‌ను కానీయకుండా వుంటే ప్రజలు ఈ పద్ధతిని హర్షించరు, యిప్పటికే అయిదు గంటలు వృధా చేశాం, ఈ అయిదు గంటలకుగాను ప్రజాధనం రూ·13 లక్షలు పైన ఖర్చు అయిపోయింది·. ప్రజాస్వామిక పద్ధతిలో వ్యవహరించమని గౌరవ సభ్యులందరినీ అభ్యర్థిస్తున్నాను· ఎవరికైనా ఏమయినా యిబ్బందులుంటే, యింకొక రకంగా నోటీసు యివ్వడానికి రూల్స్ ప్రకారం అవకాశాలున్నాయి, ఆ విధంగా చేయాలే తప్ప, ఈ హౌస్‌ను నడవనీయమంటే అది మంచి పద్ధతి కాదు, అది ప్రజాస్వామిక పద్ధతి

కాదు కాబట్టి దయచేసి గౌరవసభ్యులందరూ తమతమ సీట్లలో ఆసీనులై క్వశ్చన్ అవర్ నడిచేలా చూడాలని మీద్వారా కోరుతున్నాను.

Chairperson:- Smt. Lakshmi Parvathi garu, you please resume your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, మేము కూడా అప్పీల్ చేస్తాం.

Chairperson:- No, it is not advisable. You please come in another form, I will definitely allow you.

Sri Gade Venkata Reddy:- We will appeal to her. You please allow us.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి):- మీరెందుకు అప్పీలు చేస్తారు?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మీరెవరండీ చెప్పడానికి? ఆ విషయాన్ని స్పీకర్‌గారు చూసుకుంటారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సభ ఆర్డర్‌లో లేకుంటే, బిజినెస్ ఏవిధంగా కొనసాగిస్తారు మేడమ్? సభను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నా బాధను ఎవరికి చెప్పుకోవాలి? నాకు న్యాయం కావాలి.

ఛైర్‌పర్సన్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్, ఆల్‌రెడీ 9.30 అయింది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నో మేడమ్, ప్రజాస్వామ్యంలో ఈ విధంగా..... ఈ విషయంలో ఎంక్వరీ కావాలి. నేను వేరే విషయాలను అడగడం లేదే, ఎంక్వైరీ కావాలని అంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- ఒక సబ్‌మిషన్ మేడమ్, మాకు మైకు యివ్వండి.

ఛైర్‌పర్సన్:- మీకు అవకాశం యిచ్చినట్లయితే మిగతావారు కూడా అవకాశం యివ్వాలని అడుగుతారు, ఆల్‌రెడీ 9.30 అయింది, దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఫ్లోర్‌లీడర్స్‌కు అవకాశం యివ్వండి మేడమ్, సజెషన్స్ యిస్తారు.

ఛైర్‌పర్సన్:- మొత్తం మూడు వాయిదా తీర్మానాలు యిచ్చారు, వాటిని ఎలౌ చేయలేదు, వేరే ఫార్మ్‌లో యిస్తే ఎలౌ చేస్తానని చెప్పాను, ఇంతకంటే ఎక్కువ ఈ విషయంలో

ఏమి కావాలి? ఒక వాయిదా తీర్మానానికి అనుమతిస్తే, మరొక దాన్ని అనుమతించమని సభ్యులు కోరడానికి అవకాశం వుంది. దేన్ని ఎలా చేయను. రాజేశ్వరరావుగారూ, మీరు సీనియర్స్, పెద్దవారు, మీరు కూడా..........

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది మంచి పద్ధతి కాదు, కాంగ్రెస్ సభ్యులకు అవకాశం యివ్వండి.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

ఛైర్‌పర్సన్:- ప్లీజ్, దయచేసి కూర్చోండి.

Sri J.C. Diwakar Reddy:- It is people's property.

Sri P. Ramaiah:- This is not the proper way to run the House.

(Interruptions)

Chairperson:- I will not allow anybody to speak.

Sri Ch. Rajeshwara Rao:- In that case we will not allow you to run this House. What is this?

(Interruptions)

You cannot shut our mouths, You can not suppress us.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సభను ఆర్డర్‌లో పెట్టండి మేడమ్, లక్ష్మీపార్వతిగారిని సీటు దగ్గరకు పంపించండి. సభ ఆర్డర్‌లో లేకపోతే ఏవిధంగా నడుపుతారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సభ సరిగా నడవడం లేదు, మేము ఏవిధంగా మాట్లాడుతాము?

(అంతరాయం)

ఛైర్‌పర్సన్:- దయచేసి గౌరవ సభ్యులందరూ ఛైర్‌తో సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఈజ్ దిస్ ది వే టు ఆస్క్? పోడియం దగ్గరకు వచ్చి ఈ విధంగా సభా సమయాన్ని వృథా చేయడం మంచి పద్ధతి కాదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నామీద ఆరోపణలు చేస్తుంటే, ఈ సభలో నాకు అవమానం జరుగుతుంటే, ఏవిధంగా కూర్చోమంటారు? నాకు న్యాయం కావాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేడమ్, మాట్లాడడానికి మాకు ఎందుకు అవకాశం యివ్వరు?

9.40 ఉ. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- మేడమ్ స్పీకర్, సమయం వృధా కాకుండా కాపాడుకునే పద్ధతులలో సౌమ్యంగా, సరళంగా ఉండడం కూడా ఒక ఆయుధమే. తమరు కొద్దిగా కోపానికి రావడానికి మేము అవకాశం కల్పించి ఉండవచ్చు. అయినప్పటికి మీరు మృధు మధుర పద్ధతులలో వ్యవహరిస్తే సభ ప్రశాంతంగా నవ్వులతో ఉండి సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి. కీర్తిశేషులైన నందమూరి తారక రామారావుగారి హత్యకు లక్ష్మీపార్వతిగారు కారకులనే పద్ధతిలో అన్నారని, లక్ష్మీపార్వతిగారు ఆందోళనతో, అనుమానంతో మొన్నటి నుంచి భయపడుతూ మోషన్ నోటీస్ ఇచ్చారు. నందమూరి తారక రామారావుగారి లాంటి మహాపురుషుని గురించి సి.బి.ఐ. ఎంక్వైరీ చేయడం మంచిది కాదు, నాకు మాత్రం ఇష్టంలేదు. ఆయన న్యాచురల్‌గా చనిపోయారు. ఎవరు ఎన్ని మానసిక కారణాలు కల్పించనప్పటికీ, ఇప్పుడు అది చర్చ నీయాంశము కాకూడదు. ఆయనగారి భార్యగా ఆమె పడుతున్న బాధలు చెబుతున్నప్పుడు మనం అందరం ఆమె బాధలో భాగాన్ని పంచుకొని పరిష్కార మార్గాన్ని చెప్పాలి. ఎవరూ కూడా ఈ సభలో ప్రమాణాలు, వాగ్దానాలు చేయనక్కరలేదు. మీ ఆధ్వర్యంలో, మీ ఆదేశాన్ని అనుసరించి ఆ ప్రసక్తి ఎప్పుడూ రాకూడదని, ఆవిడకు ఎలాంటి భయం, అనుమానం, అపనింద రాకుండా చూడమని ఒక అప్పీల్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. లేదా కాల్ అటెన్షన్ కాని, సూమోటో కాని అడ్మిట్ చేయండి. మేము లక్ష్మీపార్వతిగారిని వారి సీటులోకి వచ్చి కూర్చోవాలని కోరుతున్నాము. అన్ని సమస్యలకు పరిష్కారాలున్నాయి. ఈ రోజు ఇద్దరు మహిళలు అక్కడ ఉంటే మాకు భయంగా ఉంది. దయచేసి అపార్థం చేసుకోకండి. అధ్యక్షురాలిగా చాలా శక్తివంతురాలైన మహిళ మీరు. మీరు చాలాసార్లు ఆందోళన చేసేవారు.

ఛైర్‌పర్సన్:- నానుండి మీకు ఎటువంటి భయంలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- మాకు కూడా భయంలేదు. మీ సంస్కృతి, సంప్రదాయాలు మాకు బాగా తెలుసు. లక్ష్మీపార్వతిగారి సంస్కృతి, సంప్రదాయాలు కూడా మాకు తెలుసు. మీరు సౌమ్యంగా పరిష్కరించమని నా ప్రతిపాదన. తమరే ఆదేశించండి లేదా మరొక మోషన్ క్రింద ఆమోదించండి. సభ తరఫున, నా తరఫున లక్ష్మీపార్వతీగారు వచ్చి సీటులో కూర్చోవాలని అప్పీలు చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, శ్రీమతి లక్ష్మీపార్వతిగారు అడ్జర్న్‌మెంటు మోషన్ ఇవ్వడం జరిగింది. లక్ష్మీపార్వతిగారు మాట్లాడడానికి లేచినప్పుడల్లా, అక్కడ ఉన్న

మంత్రులు, గౌరవ శాసనసభ్యులు కూడా నందమూరి తారక రామారావుగారి మరణానికి ఆమె కారణమని అంటున్నారని, ఆమె మాతో మాట్లాడినప్పుడు కూడా చెప్పడం జరిగింది.

(అంతరాయం)

(పాలకవర్గం నుంచి వాస్తవం, వాస్తవం అని నినాదాలు......)

వాస్తవమని వాళ్ళే చెబుతున్నారు. ఆ వాస్తవం ఏదో తేలాలంటే స్టేట్ ఏజన్సీ ద్వారా చేసే ఎంక్వైరీ కాకుండా, సరైన న్యాయం జరగాలంటే సి.బి.ఐ. ద్వారా ఎంక్వైరీ చేయిస్తే బాగుంటుంది. దీనికి ఎవరు బాధ్యులు? ఆ పార్టీతోసంబంధం ఉన్న ముఖ్యమంత్రిగారు బాధ్యులా? లేక లక్ష్మీపార్వతిగారు కారకులా అన్నది తేలాలి. ప్రజలకు నందమూరి తారక రామారావుగారు.......

(అంతరాయం)

అధ్యక్షా, మీరు ఒక వేలు మైకు మీద పెడుతున్నారు, చూపులు నా మీద ఉంటున్నాయి. మీరు ఇలా చేస్తే ఎలా మాట్లాడాలి? మేము మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారి మాటలో "ము" అనేసరికి మీరు మైకు కట్ చేస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయం? దీనిమీద సి.బి.ఐ. ఎంక్వైరీ వేయించండి. ఎవరు ఎంతవరకు బాధ్యులో తేలుతుంది. మరల మైకు బంద్ అయింది. ఒకసారి మైకు ఇవ్వండి నేను అప్పీలు చేస్తున్నాను. నేను ఆమెను (లక్ష్మీపార్వతిగారిని) వచ్చి కూర్చోమనేలోపల మీరు మైకు బంద్ చేశారు. లక్ష్మీపార్వతిగారికి ఏదో ఒక విధంగా అస్యూరెన్సు ఇవ్వండి. 304 క్రింద అయినా సరే అలౌ చెయ్యండి. లక్ష్మీపార్వతిగారు సీట్‌లోకి వచ్చి కూర్చోవాలని, హౌస్ నడవాలని కోరుకుంటున్నాను. మైక్ బంద్ అయింది. ఛైర్ పర్సన్‌గారు, మీరు అక్కడ కూర్చునప్పుడు కొద్దిగా న్యాయంగా వెళ్లండి. 304 క్రింద అలౌ చేయండి.

ఛైర్‌పర్సన్:- నేను ఇప్పుడు న్యాయంగానే వెళుతున్నాను.

శ్రీ పి. రామయ్య:- మేడమ్, కీర్తిశేషులైన నందమూరి తారక రామారావుగారి మృతి గురించి లక్ష్మీపార్వతిగారు ప్రతిసారి ఆయా సంధర్భాలలో తెలుపుతున్నారు. అది చాలా ఓవర్. ఆయన చనిపోయి దాదాపు రెండున్నర సంవత్సరాలు అయింది. ఆయన చనిపోయిన తర్వాత ఇటువంటి చర్చ ఆయన గౌరవానికి మంచిది కాదని అనుకోవడం జరిగింది. ఆయన గౌరవానికి సంబంధించినది. ఇంకొకటి కాదు. మన మధ్య ఉన్న ఒక సోదరిపట్ల అమర్యాదకరంగా మాట్లాడటం మంచిది కాదు. ఇటువంటి వాటికి ప్రివిలేజ్ మోషన్ ఇవ్వవచ్చు. ఇంకా ఏదైనా చెప్పదలచుకుంటే జీరో అవర్‌లో సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చు. లక్ష్మీపార్వతిగారు సీటులో వచ్చి కూర్చోవాలని, సభ జరగడానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్, లక్ష్మీపార్వతిగారు, తన ఆవేదనను అధ్యక్ష స్థానంలో ఉన్న మీకు అడ్జర్న్‌మెంట్ మోషన్ ద్వారా తెలపడం జరిగింది. అయినా దానిని డిస్ అలౌ చేశానని చెబుతున్నారు. ఈ సభ వృధా కాకూడదని అందరి సభ్యులయొక్క ఆందోళన. స్వర్గీయ నందమూరి తారక రామారావుగారి మరణానికి కారణం ఎవరు అనేది చీటికి మాటికి తోటి సభ్యులు, గౌరవ మంత్రులు వ్యక్తిగతంగా లక్ష్మీపార్వతిని దూషించటం, బాధించటం మంచిది కాదు. ఇటువంటి సంధర్భాలలో మేము మీ యొక్క రక్షణలో ఉన్నాము. మీకు మా యొక్క వ్యక్తిగతంగా ఉన్న ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత ఉన్నది. బయట ఏమి జరిగినా మేము ఏమి అనడంలేదు. సభ లోపల ఈ రకంగా అవమానపరచడం మంచిది కాదు. చీటికి మాటికి తోటి సభ్యులు, గౌరవ మంత్రులు నందమూరి తారకరామారావుగారి మరణానికి కారణం లక్ష్మీపార్వతిగారే అని అనడం, ఆవేదనకు గురిచేయడం, నిందారోపణలు చేయకూడదు. లక్ష్మీపార్వతిగారు ఇంత సేపు ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. వారు జీరో అవర్‌లో కాని, కాల్ అటెన్షన్‌లో కాని అడగవచ్చు. కాబట్టి దయచేసి, వారు వచ్చి సీటులో కూర్చోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- నిన్న కూడా క్వశ్చన్ అవర్ జరగలేదు. ఈ రోజు కూడా క్వశ్చన్ అవర్ సమయం చాలా వరకు అయిపోయింది. అడ్జర్న్‌మెంట్ మోషన్ మిస్‌యూజ్ అవుతుంది. ప్రొవిజన్ మిస్ యూజ్ అవుతుంది. మీరు ప్రొటెక్టు చేయాలి. సభ ఇంట్రెస్టును ప్రొటెక్టు చేయాలి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, స్వర్గీయ నందమూరి తారక రామారావు అంటే అందరికి అత్యంత గౌరవం ఉంది. గౌరవం లేని శాసనసభ్యులు ఒక్కరు అయినా ఉన్నారని నేను అనుకోవడం లేదు.......

(అంతరాయం)

అధ్యక్షా ఒక గౌరవ సభ్యులు గురించి ఇతర గౌరవ సభ్యులు అవమానం చేస్తున్నారని అనుమానం పడుతుండడంవల్ల సమస్య వస్తుంది అవమానం చేస్తున్నారని బాధపడుతుంటే మనకందరికీ బాధే Madam Speaker, none of us wants to create that type of impression in anybody's mind. I think the House is one. I think even my good friend, Sri Janardhana Reddy Garu, who never agrees with me, will be one with me in saying that.

9.50 ఉ. అధ్యక్షా, నోటీస్ ఇష్యూ ఏమిటి? రూల్ 63 నోటీస్. తమరు సభలో చదివి డిజలౌ చేశారు. గౌరవ సభ్యులు ఇంకో ఫామ్‌లో రావాలని మీరు సలహా ఇచ్చారు. తమరు కూడా సలహా ఇవ్వమన్నారు. సలహా ఇవ్వడం ఎవరికీ అభ్యంతరకరం కాదు. కాని ఏ రూల్ క్రింద ఏనోటీసులు ఇవ్వాలో ఫోరమ్‌లో మనం సలహాలు ఇస్తూ పోవాలంటే సభా సమయాన్ని వృధా చేయడమే. ఈ సభలోని గౌరవ సభ్యులు, మాలాంటి మనుషులు మీ దగ్గరకు వచ్చినా మీరు ప్రైవేటుగా సలహా ఇస్తున్నారు. నేను రాజేశ్వరరావు గారి

దగ్గరకు వెళ్ళినా ఆయన సలహా ఇస్తున్నారు. If anybody thinks that I know something and asks for advice, I give it. మనందరం ఒకరికొకరు అడ్వయిజ్ ఇస్తున్నాం. అయితే ఇష్యూ అది కాదు. ఇష్యూ ఏమిటంటే – హోల్డింగ్ దిస్ హౌజ్ టు రాన్సమ్. నేను ఇప్పటికి రెండుసార్లు అప్పీలు చేశాను. సహనానికి కూడా కొన్ని హద్దులుంటాయి. This is the last time that I am appealing. If she still behaves undemocratically, this House should not be defenceless. This is my last appeal to her to resume her seat and behave in a democratic fashion. Let us all behave ourselves in a democratic fashion.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– నన్ను అప్పీలు చేసుకోనివ్వండి.

ఛైర్‌పర్సన్:– నేను మొదటే చెప్పడం జరిగింది. నాకు 3 అడ్జోర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. వాటిని డిజలౌ చేశాను. అందువల్ల వేరే రూపంలో వచ్చినట్లయితే ఐ విల్ లుక్ ఇంటు ఇట్ అని చెప్పడం జరిగింది. అలా చెప్పిన తరువాత కూడా క్వశ్చన్ అవర్ కంటిన్యూ కాకుండా చేశారు, ఇప్పటికే 10 నిమిషాలు తక్కువ 10 అయింది. ఇంకో పది నిమిషాలు మాత్రమే ఉంది. నేను ఫ్లోర్ లీడర్స్‌ను రిక్వెస్ట్ చేయడం జరిగింది –'Please come in another form and I will look into it' -- అని చెప్పడం జరిగింది. ఇప్పుడు కూడా చెపుతున్నా, దయచేసి మీరు వెళ్ళి మీ సీట్లో కూర్చోండి... ఇక్కడ వచ్చే ప్రాబ్లమ్ ఏమిటంటే ఆక్షన్, రీ ఆక్షన్ వుంటోంది. ఒక సభ్యుడు ఒక రకంగా మాట్లాడితే ఇంకొకరు రియాక్ట్ అవుతున్నారు. మళ్ళీ ఇంకొకరు ఇంకొక రకంగా మాట్లాడితే మరో సభ్యుడు రియాక్ట్ అవుతున్నారు. ఈ విధంగా జరుగుతోంది.

(ఈ సందర్భంలో శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతిగారు తమ స్థానంలోకి తిరిగి వెళ్ళి కూర్చున్నారు.)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– నాకు రూల్ 304 క్రింద అవకాశం ఇవ్వండి...

ఛైర్‌పర్సన్:– నేను పదే పదే చెపుతున్నాను, ఇంకో ఫామ్‌లో రండి, డెఫినెట్‌లీ ఐ విల్ లుక్ ఇంటు ఇట్ ... క్వశ్చన్ అవర్ ....

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### నల్లమల అడవులలోని వెలిగోడులో అక్రమ గనుల త్రవ్వకం

111—

*4064– శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– గనులు, భూ విజ్ఞాన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్లమల అటవీ రేంజిలోగల వెలిగోడు ప్రాంతంలో అక్రమంగా గనుల త్రవ్వకం జరుగుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయంలో అధికారులు ఏవైనా లారీలను ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకుని, కేసులను నమోదు చేశారా;

(ఇ) అయినచో, అక్రమంగా గనుల త్రవ్వడాన్ని అరికట్టుటకు తీసుకున్న చర్య లెవ్వి?

గనులు, భూగర్భశాఖామంత్రి (డా. ఎ. చంద్రశేఖర్):– (అ) కర్నూలులోని గనులు, భూగర్భ శాఖ అసిస్టెంటు డైరెక్టరు కార్యాలయానికి చెందిన అసిస్టెంటు జియాలజిస్టు, వెలిగోడు అటవీరేంజి అధికారి 25–7–1996న ఆ ప్రాంతాన్ని తనిఖీచేశారు. సున్నపురాయి బెడ్లు కొన్ని త్రవ్వి ఉండడం గమనించారు. ఔట్ క్రాప్ బెడ్లు క్రమబద్ధంగా లేని పరిమాణాలలో పగులగొట్టబడి ఉన్నాయి. అవి నిర్మాణపు అవసరాలకు చాలా ఉపయోగపడతాయి.

(ఆ) ఆ ప్రాంతంలో భవన నిర్మాణానికి పనికివచ్చే రాళ్ళు 3 నుండి 4 ట్రాక్టర్ల లోడులను కనుగొనడమయింది. వాటిని అటవీ శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తి (వ్యక్తులు)పై పగిడి బీటుకు చెందిన ఫారెస్టరు నెం. 33/96–97 కేసుగా ఒక కేసును నమోదు చేయడం జరిగింది.

(ఇ) అక్రమ త్రవ్వకాలను నిరోధించడంకొరకు ఆ ప్రాంతంలో నిఘాను ఉంచ వలసిందిగా అటవీ అధికారులకు ఆదేశాలను జారీచేయడం జరిగింది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– అధ్యక్షా, వెలిగోడు ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతోందా అని ప్రశ్నిస్తే పార్షియల్‌గా జరుగుతోందని మంత్రిగారు తమ సమాధానంలో ఒప్పుకొన్నారు. కాని ఇందులో ఏమి చెపుతున్నారంటే భవన నిర్మాణానికి పనికివచ్చే రాళ్ళు 3 నుండి 4 ట్రాక్టర్ల లోడులను కనుక్కొన్నామన్నారు. అంటే ట్రాక్టర్లను మీరు పట్టుకొన్నారా లేక రాళ్ళను మాత్రమే పట్టుకొన్నారా? ఇక రెండవది ఏమిటంటే అక్కడ కొన్ని వేల టన్నుల రాళ్ళను కోట్ల రిజర్వాయర్ రివిట్‌మెంట్‌కోసం వాడి కాంట్రాక్టర్లు కొన్ని కోట్ల రూపాయలు సంపాదించారు. ఇందులో ఫారెస్టు అధికారులు, మైన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా కుమ్మక్కయి అక్కడి కాంట్రాక్టర్లు కొన్ని కోట్ల రూపాయలు సంపాదించుకొనేందుకు సహకరించారు. వీరికి కొన్ని కోట్ల రూపాయలు ముడుపులు ముట్టాయి. రాళ్ళు 3, 4 ట్రాక్టర్ల లోడే పట్టుకున్నామన్నారు. అది వాస్తవం కాదు. టోటల్‌గా రివిట్‌మెంట్ కొరకు అవసరమైన రాళ్ళను ఫారెస్టు రేంజ్‌లోంచే తీసుకువచ్చిన మాట వాస్తవం కాదా అని మీద్వారా అడుగుతున్నాను.

డాక్టర్ ఎ. చంద్రశేఖర్:– అధ్యక్షా, ప్రతాప్‌రెడ్డిగారు చెప్పినట్లు తెలుగుగంగ ప్రాజెక్టు వారికి స్వాధీనపరచబడిన 1660 హెక్టార్ల అటవీ భూములను వారు రిజర్వాయరు రివిట్‌మెంట్‌కొరకు వాడుతున్న మాట వాస్తవం. అయితే అక్రమంగా కాదు, సినరేజీ క్రింద 1 కోటి 50 లక్షలు వసూలు చేయడం జరిగింది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను, అసలు కర్నూలుజిల్లాలోని ఫారెస్ట్ ఏరియాలో అత్యంత విలువైన లైమ్ స్టోన్ అక్రమ మైనింగ్ జరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వచ్చివుంటే తీసుకొన్న చర్య ఏమిటి? ఈ విషయం పేపర్లో చాలా మార్లు చాలా స్పష్టంగా, వైడ్ పబ్లిసిటీతో వచ్చింది. సురేంద్రబాబు ఎస్.పి.గా వున్నప్పుడు వారికి కంప్లెయింట్ చేయడం జరిగింది, ఇప్పుడున్న ఎస్.పి.కి కూడా కంప్లెయింట్ చేయడం జరిగింది. సురేంద్రబాబు వున్నప్పుడు అక్రమ మైనింగ్‌ను స్టాప్ చేశారు, కాని ఇప్పుడు ఆవిధంగా ఎందుకు జరగడంలేదు? మంత్రిగారు ఈ విషయం మా దృష్టికి రాలేదని, లేక విచారణ జరిపిస్తామని చెప్పడం వాస్తవంకాదు. బెరైటీస్ తరువాత అత్యంత విలువైన లైమ్ స్టోన్‌ను – కోట్లాది రూపాయల విలువైన దానిని తెలుగుదేశం వారు....

(అంతరాయం)

హౌస్ కమిటీని వేస్తారా? దీనిని మేము ప్రూఫ్ చేయడానికి సిద్ధంగా వున్నాం. మంత్రుల అండదండలతో, ప్రభుత్వం అండదండలతో, అధికారుల అండదండలతో అక్కడ అక్రమ మైనింగ్ జరుగుతోందనేది చూపించడానికి మేము సిద్ధంగా వున్నాం. అందువల్ల దయచేసి హౌస్ కమిటీని వేయండి, చర్య తీసుకోండి అని కోరుతున్నాను. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల గండి పడుతున్నది. అందువల్ల సమాధానం చెప్పమనండి, తరువాత సప్లిమెంటరీస్‌కి అవకాశం ఇవ్వండి....

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- అధ్యక్షా, వెలిగోడు దగ్గర మైన్స్ అండ్ జియాలజీ డిపార్ట్‌మెంట్‌వారు 3, 4 ట్రాక్టర్లు కనుక్కొన్నారని సమాధానంలో చెప్పారు. అయితే సప్లిమెంటరీకి సమాధానమిస్తూ మంత్రిగారు వారు సినరేజ్ చెల్లించి వేరే ప్రాంతంలో త్రవ్వుకొని వెలిగోడు రిజర్వాయరు కట్టారన్నారు. అసలు ఫ్యాక్ట్ ఏమిటంటే కాంట్రాక్టరుకు ఇచ్చిన లీడ్‌లోంచి కాకుండా వెలిగోడు రిజర్వాయరు సమీప ప్రాంతంలోంచి ఎలాంటి అనుమతులు లేకుండా వేల కొలది లారీల రాళ్ళు తెచ్చారు. మంత్రిగారు దీనిమీద ఎంక్వయిరీ జరిపించడానికి సిద్ధంగా వున్నారా? మేము రుజువు చేస్తాం. కాంట్రాక్టరుకు ఇచ్చిన లీడ్ కాకుండా ఫారెస్ట్‌ను కొల్లగొట్టారు. దివాకర్‌రెడ్డిగారు చెప్పినట్లు మొత్తం జిల్లాలో అక్రమ మైనింగ్ వ్యవహారాలమీద చాలా పత్రికలలో ముంఖాను ముంఖాలుగా వార్తలు వచ్చాయి. అందువల్ల దీనిపై ప్రాపర్ ఎంక్వయిరీ జరిపిస్తారా? లేకుంటే శాసన సభా కమిటీతో ఎంక్వయిరీ జరిపిస్తారా?

10.00 ఉ. డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ఇల్లీగల్ మైనింగు గురించి రాష్ట్ర ప్రభుత్వానికి డైరెక్టర్ జనరల్, విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారు ఏదైనా నివేదిక సమర్పించారా? ఆ నివేదికను సభ ముందు ఉంచుతారా?

డా. ఎ. చంద్రశేఖర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ దివాకరరెడ్డిగారు చెప్పినట్లు అటవీ ప్రాంతంలో అపారమైన సున్నపురాయి నిల్వలు వున్న మాట వాస్తవమే. కాకపోతే, యీ అటవీ ప్రాంతంలో ఎక్కడ కూడా లీజులోగాని, అక్రమంగా త్రవ్వకాలుగాని జరగడం

లేదని నేను సభ దృష్టికి తెస్తున్నాను. ఏది అయితే యీ రోజు తెలుగుగంగ ప్రాజెక్టువారు తీసుకున్న ఫారెస్టు భూమి వుందో – 1600 ఎకరాల భూమి వుందో దాంట్లోనే గవర్నమెంటుకు లీజు పే చేస్తూ, సనీనరేజ్ పే చేస్తూన్నారు. యీనాటివరకు ఒక కోటి 50 లక్షలు రూపాయలు పేమెంటు చేశారు. దానిని వారు డెవలప్‌మెంటుకు వాడుతున్న మాట వాస్తవమే. కాకపోతే అక్రమంగా ఎవరుగాని, తెలుగుదేశంవారుగాని, ఇంకెవరు అయినా గాని అక్రమంగా త్రవ్వడానికి వీలులేదు. తెలుగుదేశంగాని, కాంగ్రెసు వారు కాని అక్రమంగా త్రవ్వుతూవుంటే గవర్నమెంటు చూస్తూ ఊరుకోదు. గతంలో ఏది అయితే కాంగ్రెసు వారు చేసిన అక్రమ త్రవ్వకాలు, అక్రమ మైనింగు ఉన్నాయో వాటిని అన్నిటిని కూడా నిజంగా సభా దృష్టికి తెస్తున్నాను. సభా కమిటీ వేసినాసరే, ఇంతకు ముందు ఎవరు ఏం చేశారు? అన్నిటినీ బయటకు తేయడానికి, వారు చేసినా, ఎవరు చేసినాసరే దానిమీద గవర్నమెంటు చర్య తీసుకోవడానికి సిద్ధమే అధ్యక్షా.

(ఇంటరప్షన్)

ఛైర్‌పర్సన్:– మినిష్టరుగారు చెప్పండి? హౌసు కమిటీ గురించి?

డా. ఎ. చంద్రశేఖర్:– గఫూర్‌గారు చెప్పినట్లు మొన్న మా జియాలజిస్టు. అదేవిధంగా ఫారెస్టు డిపార్టుమెంటు వారు కంప్లైన్టుగా దానిని తనిఖీ చేశారు. 14 మీటర్లు పొడవు, 6 మీటర్లు వెడల్పు మాత్రమే పైన వున్న పొరను తొలగించడం జరిగిందన్నారు. 10–12 ట్రాక్టర్లు లోడ్స్ అయింది తప్ప అది కూడా ఫారెస్టు డిపార్టుమెంటు నుంచి ఏమీ తెలియలేదు. విజిలెన్సు వారు బయట పెట్టడం జరిగింది. కర్నూలు హెడ్ క్వార్టర్స్‌లో తనిఖీ చేశామని అక్కడ కాంట్రాక్టర్లను గాని, ఇంకెవరినైనా గాని పట్టుకోలేదు. ఏది అయితే గవర్నమెంటు పట్టుకుందో – నాలుగు ట్రాక్టర్ల లోడును ఫారెస్టువారికి హేండ్ ఓవర్ చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కర్నూలు జిల్లాలో ఇల్లీగల్ మైనింగు గురించి అడగడం జరిగింది. అది కాకుండా మైనింగుకు ఎవరు అయితే డైరెక్టరుగా వున్నారో, జి.వి. చౌదరిగారు, వారు మిగతా వేరే జిల్లాల్లో ఇల్లీగల్ మైనింగు జరుగుతోందని, ఎ.సి.బి. వారు ఎంక్వయిరీ చేసి ఏక్షన్ తీసుకోవాలని చెప్పడం జరిగింది అధికారులను సస్పెండు చేయాలని ఎ.సి.బి. వారు రెకమండ్ చేయడం జరిగింది. వారిని సస్పెండు చేయకుండా వారిని కంటిన్యూ చేస్తూ రక్షించడం జరుగుతున్నది. ఈ కరప్షన్ ఆఫీసర్సును ముఖ్యమంత్రి గారు బాగా సపోర్టు చేయడం జరుగుతోంది ఈ ఎ.సి.బి. రిపోర్టు ప్రకారం – గుంటూరు జిల్లాలో సాండ్ బెడ్ మీద 12 కి.మీ మేరకు ఇవ్వవలసినదానిని 65 కి.మీ.కి ఇవ్వడం జరిగింది. దానివల్ల రూ. 3 కోట్లు, రాష్ట్ర ఆదాయానికి గండి పడింది. వీటన్నిటిపైన హౌసు కమిటీ వేయండి? మేము సిద్ధంగా వున్నాం. ఎవరు అయినా కూడా తప్పు తప్పే. హౌసు కమిటీ వేయమనండి?

డా. ఎ. చంద్రశేఖర్:– ఇసుక లీజుకు సంబంధించి, గుంటూరుకు సంబంధించి ఇంకో ప్రశ్నరూపంలో వస్తే, ఆన్సర్ చేస్తాను. కర్నూలుకు సంబంధించి ఎంక్వయిరీ

చేశారు. విజిలెన్సు రిపోర్టులో అటువంటి అక్రమ త్రవ్వకాలు లేవని రికార్డులలో వుంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:— మేము ప్రూవ్ చేస్తాము. హౌసు కమిటీ వేయండి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— ఎ.సి.బి. ఎంక్వయిరి రిపోర్టు ఇచ్చింది. కర్నూలు జిల్లాలో విపరీతంగా అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, నేను ఇప్పుడే అధికారులను కనుక్కున్నాను. ఇది నిజం — యీ క్లెయిమ్ నో్ఎన్స్. ఎంక్వయిరి చేయలేదు. ఇది స్పష్టంగా వుందని ఆఫీసర్స్ చెప్పుతున్నారు. కాని ప్రతిపక్షాల వారు, ఇది ఒక అకేషన్‌గా తీసుకుని, అన్ని సమస్యలు దాంట్లో మెర్జిచేసి, యీనాడు అధికారులమీద ఏక్షన్ తీసుకోండి అంటే, దీనికి ఎవరు కూడా సాహసం చేసే పరిస్థితిలేదు. ఇప్పుడు అడిగినది, ఏద్కైనా సరే, ఎక్కడ అయినా స్పెసిఫిక్‌గా ఎంక్వయిరి వుంటే, ఆ రిపోర్టు తీసుకురండి? నేను ఆ ఆఫీసర్నును సస్పెండు చేస్తాను. అనవసరంగా, లేనిపోని ఆధారాలు వున్నాయని, డాక్యుమెంట్సు ఉన్నాయని ఎంక్వయిరీ రిపోర్టు వుందని రాజకీయం చేయడం తగదు. ఇది మంచిది కాదని తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— ముఖ్యమంత్రిగారు ఛాలెంజ్ చేస్తున్నారు. ఒప్పుకుంటాము — 1996–97లో గుంటూరు జిల్లాకు సంబంధించి హౌసు కమిటి వేయండి? మేము ప్రూవ్ చేస్తాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:— కర్నూలు జిల్లాకు సంబంధించి మేము ప్రూవ్ చేస్తాము. అక్కడ అక్రమ మైనింగు జరుగుతున్నది. ఇప్పుడు, యీ నిమిషంలో, యీ సెకండులో ప్రూవ్ చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— మీరు అడిగిన ప్రశ్న రిజర్వు ఫారెస్టుకు సంబంధించినది, దీన్పైన ఎప్పుడు అయినా ఎంక్వయిరి చేశారా? మా అధికారులను అడిగితే ఏ రిపోర్టు లేదు అంటున్నారు. మీ దగ్గర రిపోర్టు వుంటే చూపండి? ఇప్పుడే వారిని సస్పెండు చేస్తాను; ఏక్షన్ తీసుకుంటాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:— కర్నూలు జిల్లాలో ఫారెస్టులో అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయి. ఇట్లాగే పోయి ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాం.

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారు వేరే విషయం గురించి మాట్లాడుతున్నారు· దీన్పై ఎంక్వయిరి జరగలేదు· అనే మాట చెపుతున్నారు· ఆ మాటను ప్రక్కన పెడితే, కర్నూలుకు సంబంధించి ఫారెస్టులో అక్రమ మైనింగు జరుగుతున్నది· ఇది ముఖ్యమంత్రిగారు జరగడంలేదు అంటున్నారు· ఈ నిమిషంలో ఇక్కడ నుంచి పోవడానికి సిద్ధంగా వున్నాం· మీ ఆఫీసరు వస్తారో, మంత్రిగారు వస్తారో, ఎవరు వస్తారో పంపించండి? యీ నిమిషంలో అక్కడ రెడ్‌హాండెడ్‌గా పట్టించడానికి సిద్ధంగా వున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ఇంతకు ముందు ఏమి చెప్పారు దీన్పై? విజిలెన్సు రిపోర్టు వుందని, ఆ రిపోర్టు బయట పెట్టమన్నారు· ఇప్పుడు ఏమంటున్నారు అంటే, ఇల్లీగల్ మైనింగు జరుగుతున్నదని అంటున్నారు· ఇల్లీగల్ మైనింగు జరిగితే ఈ రోజే వెరిఫై చేయమంటాను· ఫరమ్ ఏక్షన్ తీసుకుంటాము· ఏమి ఏక్షన్ తీసుకున్నది చెపుతాను· అవినీతి అధికారులను గవర్నమెంటు షీల్డు చేస్తున్నదని, హౌసు కమిటీ వేయండని అనడం న్యాయం కాదు· హౌసును మిస్‌లీడ్ చేయవద్దు· ప్రజలను మిస్‌లీడ్ చేయవద్దు·

10·10 ఉ· శ్రీ జె·సి· దివాకరరెడ్డి:- ధైర్యం వుంటే మంత్రిగారిని నాతో పంపించండి· I am ready to accompany him and take him to that place. I am ready to prove now itself.

ఛైర్‌పర్సన్:- మినిస్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్త్·····

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మేము రిపోర్టు వుందని చెబుతున్నాము· ముఖ్యమంత్రి గారు లేదంటున్నారు·

ఛైర్‌పర్సన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, కోఆపరేట్ చేయండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మేడం మేము ప్రొటెస్టు చేస్తాము· నన్ను చెప్పనీయండి·

ఛైర్‌పర్సన్:- తరువాత ప్రశ్న జరగనీయండి· కోఆపరేట్ చేయండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నాకు మైకు యివ్వండి· మేము ప్రొటెస్టు చేస్తాము·

ఛైర్‌పర్సన్:- మీ ప్రొటెస్టు ఏమిటో చెప్పండి·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:- మేడం ఛైర్ పర్సన్, కర్నూలు జిల్లాలోని ఫారెస్టు ఏరియాలో అక్రమ మైనింగ్ జరుగుతోంది· ఆ విషయం ప్రూవ్ చేస్తామని మా పార్టీ తరఫున దివాకరరెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు· విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు, ఎ·సి·బి·వారు మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లోని అసిస్టెంట్ డైరెక్టర్‌ను, డైరెక్టర్ బి·వి· చౌదరిని సస్పెండ్ చేయాలని వ్రాసి పంపినా, అసిస్టెంట్ డైరెక్టర్‌ను మాత్రం సస్పెండ్‌చేసి,

డైరెక్టర్‌ను సస్పెండ్ చేయకుండా వుండడం జరిగింది. వాస్తవాలను చెప్పమనండి. ఎంక్వయిరీ చేయమనండి. రాష్ట్రంలో జరుగుతున్న యిల్లీగల్ మైనింగ్ విషయంలో పూర్తి స్థాయిలో, సమగ్రంగా ఎంక్వయిరీ చేయమనండి. గుంటూరులో జరిగిన శాండ్ బెడ్ కాంట్రాక్ట్ విషయంలో, 12 కిలోమీటర్లు అని పాట పాడితే 65 కిలోమీటర్లను కాంట్రాక్టర్‌కు యిల్లీగల్‌గా అప్పచెప్పడం జరిగింది. ఎ.సి.బి. వారు ఎంక్వయిరీ చేసి రూ. 3 కోట్లు రాష్ట్రానికి నష్టం వస్తుందని చెప్పడం జరిగింది. డైరెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఎ.సి.బి. వారు రిపోర్టు పంపినప్పటికీ కరప్ట్ ఆఫీసర్‌ను వారు రక్షిస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లో అన్నీ సక్రమంగా వున్నాయని, రాష్ట్రంలో ఎక్కడా యిల్లీగల్ మైనింగ్ జరగలేదని, అధికార యంత్రాంగం బ్రహ్మాండంగా వుందని ఎప్పుడూ చెప్పలేదు. There are so many defects. There are so many problems. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి నుండి ప్రతి నెల ఎక్కడ ఎవేజన్ వుందనేది, మైనింగ్ డిపార్ట్‌మెంట్, కమర్షియల్ ట్యాక్సెస్ డిపార్ట్‌మెంట్ తదితర డిపార్ట్‌మెంట్స్ గురించి సమాచారం తెప్పిస్తున్నాము. ఆయా డిపార్ట్‌మెంట్స్‌కు సమాచారం పంపించి యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాము. ఈ పర్టిక్యులర్ కేసుకు సంబంధించి, అది రిజర్వ్ ఫారెస్ట్‌లో వుంది. అధికారులను మళ్ళీ అడిగాను. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు కానివ్వండి, వేరే ఏజెన్సీస్ కానివ్వండి ఈ యిష్యూలో యింతవరకు ఎంక్వయిరీ చేయలేదు. ఇల్లీగల్ మైనింగ్ అవుతే డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు యిస్తున్నాను. ఇమీడియేట్‌గా యాక్షన్ తీసుకోండని అంటున్నాను. ఏ యిష్యూ వచ్చినా, కొంతమంది వ్యక్తులను తీసుకొనివచ్చి, కావాలని బ్లాక్‌మెయిల్ చేసే విధంగా మాట్లాడడం మంచిపద్ధతి కాదు. ఈ ప్రభుత్వం కరప్షన్‌ను స్పేర్ చేయదు. చేయవలసిన అవసరంలేదు. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

ఛైర్‌పర్సన్:— ప్రశ్న నం. 4412....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మేడం, ఒక్క నిమిషం అవకాశం యివ్వండి.

ఛైర్‌పర్సన్:— నేను అనుమతించడంలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మేము ప్రొటెస్ట్ చేశాము, నన్ను చెప్పనివ్వండి.

Smt. Y. Sita Devi (Mudenipalli):- Sir, you have to come to our rescue. Sir P. Janardhana Reddy is doing nothing but simply wasting the time.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— నేను మాట్లాడుతూ వుండగా ముఖ్యమంత్రిగారు లేచి నిలబడ్డారు. అప్పుడు మేము కూర్చోవద్దా? ప్రొటెస్ట్ చేస్తున్నామని చెబుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:– మేడం, వారు సమయం వృథా చేస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మాకు ప్రొటెస్ట్ చేసే హక్కు లేదా? మాకు అవకాశం యివ్వండి.

ఛైర్‌పర్సన్:– మీరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదు. అది నా తప్పు కాదు. త్వరగా ముగించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కర్నూలు జిల్లాలోని అడవులలో అక్రమ మైనింగ్ జరుగుతోందని మేము చెప్పడం జరిగింది. మంత్రులు, ఎం.ఎల్.ఏ.లు, తెలుగుదేశం పార్టీ వారు చేస్తున్నారని మేము చెబితే, మంత్రిగారు జవాబిస్తూ కాంగ్రెస్ పార్టీవారు కూడా చేస్తున్నారని చెప్పారు. హౌస్ కమిటీ వేస్తే ప్రూవ్ చేస్తాము అని మేము అడిగాము. కరప్టెడ్ అఫిషియల్స్‌లో మంత్రులకు, ముఖ్యమంత్రిగారికి సంబంధం వుండబట్టే హౌస్ కమిటీ వేయమని మేము అడిగితే వేయడంలేదు. హౌస్ కమిటీ వేయనందుకు నిరసనగా ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(మైకు తీసివేయడం జరిగింది)

మేడం, మైక్ యివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:– మేడం ఛైర్‌పర్సన్, ఇలా అవుతే హౌస్ నడపడం కష్టం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– హౌస్ కమిటీ అడిగితే వేయడం లేదు. గుంటూరు జిల్లాలోని శాండ్ బెడ్ విషయంలో ఎ.సి.బి. ఎంక్వయిరీ జరిపి యిచ్చిన యింటీరియం రిపోర్టు వుంది. ముఖ్యమంత్రిగారు వెనక్కిపోతున్నారు కనుక ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

(అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ నినాదాలు)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:– మాకు కొన్ని సమస్యలు వున్నాయి. ఈ రకంగా అవుతే బిజినెస్ నడవదు. Sir, we have reached a level, wherein we have to protest against Sri P. Janardhana Reddy. ప్రతి విషయంలో యిలా చేస్తూ వుంటే హౌస్ నడవదు.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మేడం ఛైర్‌పర్సన్, నేను ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేసుకుంటున్నాను· బాధ్యత వహించవలసిన ఒక ప్రతిపక్షపార్టీ ఎంత బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నదో దీన్నిబట్టి అర్థం అవుతుంది· వారు అడిగిన ప్రశ్న "నల్లమల అటవీ రేంజ్‌లోగల వెలిగోడు ప్రాంతంలో అక్రమంగా గనుల త్రవ్వకం జరుగుతున్న మాట వాస్తవమేనా? ఈ విషయంలో అధికారులు ఏవ్వైనా లారీలను ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకొని కేసులను నమోదు చేశారా? అయినచో, అక్రమంగా గనుల త్రవ్వకాన్ని అరికట్టుటకు తీసుకున్న చర్యలేవి?" దీనికి మంత్రిగారు సమాధానం స్పష్టంగా చెప్పారు· వారు మాట్లాడుతూ పదేపదే ఎంక్వయిరీ రిపోర్టులు వున్నాయని అంటూ వుంటే నేను అధికారులను అడిగాను· అటువంటి ఎంక్వయిరీ రిపోర్టులు ఏవీ లేవని అధికారులు చెప్పారు· ఈరోజు తొమ్మిది గంటలకు అసెంబ్లీకి వచ్చి వాచ్ చేస్తున్నాను· "వారు మాట్లాడిందంతా విని సమాధానం చెబుదాము· మంత్రులు సరిగా జవాబులు చెప్పలేకపోతే వాచ్ చేసి, మందలించి యింకా బాగా సమాధానాలు చెప్పించడానికి ప్రయత్నం చేద్దాము· ఇక నుంచి ప్రతిరోజు హౌస్‌కు రావాలి". అని అనుకున్నాను· ఒక్క గంట గడిచినా ఒక్క ప్రశ్న అయ్యే పరిస్థితి లేదు· మొత్తం పది ప్రశ్నలు· పది డిపార్ట్‌మెంట్స్ ఆఫీసర్స్ యిక్కడే వున్నారు· మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని యిక్కడకు రమ్మనడం, క్వశ్చన్స్ పూర్తి కాకుండానే సమయం వృధా కావడం జరుగుతోంది· కేవలం పబ్లిసిటీకోసం, ప్రజలు నమ్ముతారనే వుద్దేశంతో, కావాలని వక్రీకరించి ఈ విధంగా మాట్లాడడం జరుగుతోంది· ప్రతి దానికీ ఆఫీసర్స్‌ను బయటకు తీసుకురావడం జరుగుతోంది· స్పష్టమైన ఆధారాలు చూపించండి· నేను చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వున్నాను· ఈ ప్రభుత్వంలో ఎవరినీ షీల్డ్ చేసే పరిస్థితి, అవసరంలేదని మీకు తెలియజేసుకుంటున్నాను· ఈ రోజు వీరు అడిగిన ప్రశ్నవేరు· కానీ మొత్తం మైనింగ్ డిపార్ట్‌మెంట్‌ను బయటపడేస్తూ అడిగినందుకు విచారం వ్యక్తం చేస్తున్నాను· సమయాన్ని ప్రాపర్‌గా ఉపయోగించుకోవలసిందిగా సభ్యులను, అందులోను బైటకు వెళ్లిన కాంగ్రెస్ వారిని కోరుతున్నాను·

## మొయినాబాద్ మండల పి·హెచ్·సి·లో సదుపాయాలు

112——

*4412—శ్రీమతి వై· సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ ఎస్·వి·సి హెచ్· అప్పల నాయుడు (బొబ్బిలి), సి· కృష్ణయాదవ్ (హిమయత్‌నగర్), ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి):– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 19 గ్రామపంచాయతీల ఉద్యోగుల ప్రయోజనార్థం మొయినాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారా;

(ఆ) లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భవనాలలో నీరు, పారిశుద్ధ్యం వంటి కనీస మౌలిక సదుపాయాలు లేవా;

(ఇ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకాని విషయం, లబ్ధిదారులకు అవసరమైన సేవను అందించని విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుకుగల కారణములెవ్వి?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డాక్టర్ ఎన్· జనార్ధనరెడ్డి):– (అ) ముట్టుప్రక్క గ్రామాలలోని ప్రజలకు వైద్య సేవలను అందించడంకోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది·

(ఆ) లేదండి· మౌలిక సదుపాయాలైనటువంటి సెప్టిక్ ట్యాంకు, నీటిసరఫరా కనెక్షన్లు, ఓవర్ హెడ్‌ట్యాంకు, ఎలక్ట్రిక్ పంపు మొదలైనవాటిని ఏర్పాటు చేయడం జరిగింది·

(ఇ) లేదండి·

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీమతి వై· సీతాదేవి:– అధ్యక్షా, రాష్ట్రంలో చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి· అందులో 20 నుండి 25 శాతం దాకా బాగా పనిచేస్తున్నాయి· మిగతా అన్నిచోట్ల సిబ్బంది కొరత, ప్రాథమిక, మౌలిక సదుపాయాలకొరత వుండడం జరుగుతోంది· మండల కేంద్రంలోని డాక్టర్‌గారే స్వయంగా, మంచి నీటి కొరత, నీటి సౌకర్యం లేకపోవడంవల్ల ఈ కేంద్రానికి ఎవరూ రావడంలేదని, నడపలేకపోతున్నామని, అంతేకాకుండా సిబ్బంది అలసత్వంవల్ల, స్కీమ్ ప్రకారం రాకపోడంవల్ల కేంద్రాన్ని ప్రాపర్‌గా నడపలేకపోతున్నామని చెప్పడం జరిగింది· తమద్వారా కోరేది ఏమంటే, పూర్తి సౌకర్యాలతో ఎప్పటికి ప్రజలకు అందిస్తారు? ఇక్కడ డాక్టర్లు, యితర సిబ్బంది పూర్తిగా వున్నారా? గతంలో పి·హెచ్·సి·లకు యివ్వమని జిల్లా కలెక్టర్లకు రూ· 50 లక్షల చొప్పున గ్రాంట్ చేశారు· ఆ డబ్బును ఏవిధంగా ఉపయోగించారు? కలెక్టర్ల నుండి నివేదికలు అందాయా? ఆ రకంగా డబ్బు కేటాయించి ఒక సంవత్సరం దాటిన విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? డిపార్ట్‌మెంట్ దృష్టికి వచ్చిందా?

డాక్టర్ ఎన్· జనార్ధనరెడ్డి:– ఆయొక్క పి·హెచ్·సి·కి రూ· 25 లక్షలతో క్రొత్తగా ఆర్· అండ్ బి· వారిచే భవనం నిర్మింపచేయడం జరిగింది· మౌలిక సదుపాయాలు అయినటువంటి సెప్టిక్ ట్యాంక్, నీరు మొదలైన వాటికోసం, వైట్‌వాష్, మైనర్ రిపెయిర్స్‌కోసం రాష్ట్రవ్యాప్తంగా ఖర్చు చేయడంకోసం రూ· 24 కోట్లు యివ్వడం జరిగింది· ఈ యొక్క పి·హెచ్·సి·కి రూ· 65 వేలు యిచ్చారు· మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగింది·

10·20 ఉ· రిగార్డింగ్ డాక్టర్స్ – ఇక్కడ డాక్టర్లు కూడా పనిచేస్తున్నారు· ఇప్పుడు సిబ్బంది కొరత కూడా లేదు· ఈ రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో డాక్టర్స్ కొరత ఉన్న మాట వాస్తవం· దానికోసం 4 1/2 నెలల లోపల 1007 మంది డాక్టర్లను ఎంపిక చేసి ప్రతి హాస్పిటల్‌లో ఉన్న వేకెన్సీను భర్తీ చేయడం జరుగుతుంది· పారా మెడికల్ సిబ్బందిని కూడా రిక్రూట్ చేసుకుని మొత్తం కూడా సమకూర్చడం జరుగుతుంది·

ఎ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఐ.ఎస్. సంస్థలకు నాసిరకం స్టేషనరీ సరఫరా

11

*7040—సర్వశ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్), వంకా సత్యనారాయణ (పెనుగొండ), జి. యాదగిరి రెడ్డి, సిహెచ్. విఠల్‌రెడ్డి, సిహెచ్. రాజేశ్వరరావు, జి. దేముడు, కె. శివరాం (కందుకూరు), పి. కేశవ్ (ఉరవకొండ), శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):— సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నివాసిక సంస్థల సొసైటీ నడుపుతున్న సంస్థలకు ఆమోదిత బ్రాండుకు బదులుగా నాసిరకమైన నకిలీ బాల్‌పాయింట్ పెన్ రీఫిళ్లు, స్టాప్లర్లు, స్టాప్లర్ పిన్నులను సరఫరా చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అవినీతినిరోధక శాఖవారు కొన్ని పాఠశాలలపై దాడి చేసి, నాసిరకపు స్టేషనరీ వస్తువులను స్వాధీనం చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అపరాధులను పట్టుకొనుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీ కె. శ్రీహరి):— (అ) అవునండి. 139 పాఠశాలలకుగాను, 46 పాఠశాలలకు ఇతర బ్రాండు వస్తువులను సరఫరా చేసినట్లు కనుగొనడమయింది.

(ఆ) అవునండి. హైదరాబాదు ఏసిబి మహేంద్రహిల్సులోని ఏ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాలలను తనిఖీచేసి, ఆ సంస్థనుండి కొంత స్టేషనరీని స్వాధీనం చేసుకొన్నది.

(ఇ) ఐ.పి.ఎస్.టి.సి. పైన, సరఫరాదారుపైన కేసును రిజిస్టర్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నిఘా కమీషనరుగారు, ముఖ్య కార్యదర్శి, ఎ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఇ.ఐ.ఎస్ కార్యదర్శితో ఒక సమావేశాన్ని నిర్వహించారు. దర్యాప్తు జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:— అధ్యక్షా, రమేష్‌జైన్ ఎస్.టి.సి. అధికారులతో మిలాకత్ అయ్యి అసాధారణమైన రేట్లకు స్టేషనరీని అందించారు. కాని గురుకుల పాఠశాలలకు చాలా చిన్న రేట్లపై సప్లయ్ చేయడం జరిగింది. దాని గురించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసా? అవినీతి నిరోధక శాఖవారు విచారణ జరిపారు. ఎవరినీ అరెస్టు చేయలేదు. ఎవరి పైన కేసు పెట్టలేదు. కాబట్టి వెంటనే రమేష్‌జైన్‌ను అరెస్టు చేయడానికి ప్రయత్నం చేస్తారా? ప్రభుత్వ ఉద్యోగులు కూడా దీనిలో ఇన్వాల్వ్ అయ్యారు కాబట్టి ఏమి చర్యలు తీసుకుంటారు? వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేస్తారా? ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ కె. శ్రీహరి:— విజిలెన్స్ కమీషనర్‌గారు ప్రస్తుతం కేసు దార్యప్తు చేస్తున్నారు. కేస్ దర్యాప్తు జరుగుతోంది. ఆల్‌రెడీ ఎ.పి.ఎస్.టి.సి. సప్లయర్‌పైన కేసు నమోదు చేయడం జరిగింది. విజిలెన్స్ కమీషన్ రిపోర్టు రాగానే ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంటుంది. ఎవరినీ వెనకేసుకు వచ్చే అవసరం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:— కేసు ఎప్పుడు బయట పడింది?

(ఈ దశలో అన్ని పార్టీలకు చెందిన చాలామంది శాసనసభ్యులు ఉప ప్రశ్నలు అడగడానికి నిలబడినారు)

ఛైర్‌పర్సన్:— ఈ ప్రశ్న పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

శ్రీ కె. శ్రీహరి:— నా వద్ద పూర్తి సమాచారం ఉంది. వారేమి అడిగినా నేను సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

ఛైర్‌పర్సన్:— మినిస్టర్‌గారి వద్ద పూర్తి సమాచారం ఉన్నప్పటికీ సిగ్నిటరీస్ చాలా మంది ఉన్నారు కనుక, సమయం చాలా తక్కువ ఉంది కాబట్టి నేను పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

**ఖమ్మంజిల్లా, భావన్నపాలెం గ్రామంలో భూమిలేని పేదలకు భూదాన భూమి కేటాయింపు**

114—

*6895— సర్వశ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేరు), పాటూరు రామయ్య (నేడు మోలు), జక్కా వెంకయ్య, కుంజాబొజ్జి, నర్రా రాఘవరెడ్డి (నకిరేకల్), సిహెచ్. రాజిరెడ్డి (జనగాం), ఎన్. రామమోహనరావు (మంగళగిరి), డి. రాజగోపాల్:— రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, భావన్నపాలెం గ్రామంలోని 68వ సర్వే నెంబరులోగల భూదాన భూమికి సర్వే, సెటిల్‌మెంట్ డివిజన్‌వారు ఎల్లలు నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ భూమిని భూమిలేని పేదలకు కేటాయించుటకు ఏదైనా చర్య తీసుకున్నారా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి; లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):— (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) భూదాన యజ్ఞబోర్డుకు దానమివ్వబడిన భూములను గుర్తించి, హద్దులను నిర్ణయించడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది. భూమిని గుర్తించి హద్దుల నిర్ణయం పూర్తయినవెంటనే భూమిలేని పేదలకు ఆ భూమిని కేటాయించడానికి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేరు):– అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఏమంటే ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞబోర్డు వారు రెవిన్యూ శాఖను కోరగా 100 ఎకరాలు ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, భావన్నపాలెం గ్రామంలో ఆచార్య వినోభా భావే పేరుమీద రిజిస్టర్ కాబడింది. దీనికి హద్దులు గుర్తించాలని 17.4.95న ఒకసారి 27.3.97న రెండవసారి ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞబోర్డు వారు పెనుబల్లి ఎమ్.ఆర్.ఓ. గారికి లెటరు వ్రాయడం జరిగింది. దానికి సమాధానంగా 10 రోజులలో సర్వే చేసి హద్దులు నిర్ణయించి భూమి హద్దులు తెలుస్తామని అన్నారు. ఎమ్.ఆర్.ఒ. ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞబోర్డు వారికి లెటరు వ్రాయడం జరిగింది. ఇన్ని సంవత్సరాలైంది. ఈనాటికీ హద్దులు నిర్ణయించడం జరగలేదు. ప్రభుత్వం దీని పైన తీసుకున్న చర్య ఏమిటి? ఎప్పటిలోగా ఆ 100 ఎకరాల భూమికి హద్దులు నిర్ణయించి డివిజన్ చేస్తారు? పంచడానికి ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు? స్పష్టమైన హామీ ఇవ్వవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– ఈ 100 ఎకరాల భూమికి భూదాన యజ్ఞబోర్డులో కాని, ఎక్కడా కాని స్కెచ్ లేదని అధికారులు చెబుతున్నారు. అందువల్ల డిలే జరిగింది. ఇది ఖచ్చితంగా ఇమీడియట్‌గా సర్వే చేయమని నేను కూడా అధికారులకు చెప్పాను. ఆ విధంగా సర్వే జరుగుతోంది. సర్వే కంప్లీట్ చేయించి వన్ మంత్‌లో స్పెషల్ టీమ్‌ను పంపించి దానిని ఐడెంటిఫై చేసి పేద వారికి డిస్ట్రిబ్యూట్ చేసేట్లుగా చర్య తీసుకుంటాము.

శ్రీ పి. రామయ్య:– ఇంపార్టెంట్ క్వశ్చన్.. ఈ ప్రశ్న నేనే వేశాను. నాకు అవకాశం ఇవ్వండి. భూదాన యజ్ఞబోర్డు వారు చేసే నిర్ణయాలను రాష్ట్రంలో రెవిన్యూ అధికారులు ఏమాత్రం ఖాతరు చేయడంలేదు. దాని గురించి మాట్లాడాలి.

ఛైర్‌పర్సన్:– మీకు అవకాశం ఇస్తే ఇంకొకరు అడుగుతారు. సభ్యులు అంతా కోఆపరేట్ చేయాలి. డిమాండ్స్‌లో మాట్లాడండి. క్వ.నెం.115 (4722–బి) పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

10.30 ఉ. శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, మంచి సమాధానం ఇచ్చారు. నెలలోగా చేస్తామన్నారు. సంతోషం. కానీ నేను చెబుతున్నాను. భూదాన్ యజ్ఞబోర్డు ఇచ్చే తీర్పులను ఏ మాత్రం రెవెన్యూ అధికారులు ఖాతరు చెయ్యడం లేదు. చాలా జాప్యం చేస్తున్నారు. కొన్నిచోట్ల ఆ స్కెచ్ లేదని, ఈ స్కెచ్ లేదని అంటున్నారు. సర్వే నెంబర్లను తారుమారు చేసి లిటిగేషన్స్ పెంచుతున్నారు. ఈ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఈ విషయాలు రెవెన్యూ మంత్రిగారి దృష్టికి వచ్చాయి. ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– రామయ్యగారు చెప్పారు. భూమి దానం ఇచ్చిన తరువాత ఇవ్వలేదని అనడం, ఇచ్చిన వారు మాట మార్చడం జరుగుతోంది. లొకేషన్ మ్యాప్స్ లేకపోవడంవల్ల దానిని అడ్వాన్‌టేజ్‌గా తీసుకుని ఈ రకంగా చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఈ పర్టిక్యులర్ ఇష్యూలో ఆల్‌రెడీ పేదలు ఆక్యుపేషన్‌లో ఉన్నారు.

80 ఎకరాలు గుర్తించడం జరిగింది. ఫారెస్టు వారు తమ ల్యాండ్ అని అంటున్నారు. ఈ ప్రశ్న వచ్చిన తరువాత, అధికారులతో వెరిఫై చేయించాము. ల్యాండ్ ఓనర్ 58 ఎకరాలు పర్టిక్యులర్ ప్లేస్‌లో ఉంది. ఇస్తామని ఒప్పుకున్నారు. మిగతావి కూడా సర్వే జరిగితే తప్పకుండా బయట పడతాయి. ఒక నెలలోగా సర్వే చేసి, పేదలు ఎవరయితే ఉన్నారో, వారికి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తాము.

### ఎస్.టి.లకు ప్రత్యేకించిన ఉద్యోగాలలో గిరిజనేతరులు

116—

*6841— సర్వశ్రీ ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్), జి. హనుమంతరావు (లక్సెట్టిపేట):— గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనుసూచిత ప్రాంతాలలో అనుసూచిత జాతులవారికి ప్రత్యేకించిన ఉద్యోగాలలో చాలా మంది గిరిజనేతరులు చాలాకాలంనుండి పనిచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) గిరజనేతరులు పనిచేస్తున్న ప్రతి ఒకవర్గంలోని అట్టి ఉద్యోగాల నుండి వారిని తొలగించి వారి స్థానాలలో లభ్యమయ్యే అర్హులైన అనుసూచిత జాతుల వారిని నియమించుటకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) లేనిచో, అందుకుగల కారణములేవి?

గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జి. నగేష్):— (అ) అవునండి.

(ఆ) అవునండి. 25.4.1988 తేదీగల సాంఘిక సంక్షేమ (ఇ) శాఖ ఎంఎస్. నెం. 73 జి.ఓ. ప్రకారం అర్హులైన షెడ్యూల్ తెగల అభ్యర్థులు లభ్యమైన వెంటనే వారిని నియమించడమవుతుంది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ జి. హనుమంతరావు:— అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు అవును అని చెప్పారు. ఎంత మంది ఆ ఉద్యోగాలలో గిరిజనేతరులు పని చేస్తున్నారు? ఏ ఏ కేటగిరీస్‌లో చేస్తున్నారు? రాష్ట్రంలో గిరిజనులకు కేటాయించిన వాటిలో ఎంతమంది మొత్తం గిరిజనేతరులు పని చేస్తున్నారు?

శ్రీ జి. నగేష్:— అధ్యక్షా, రాష్ట్రంలోని ఆరు ఐ.టి.డి.ఎ. ప్రాంతాలలో కేవలం విద్యా శాఖలోనే సుమారు 250 పోస్టులు గిరిజనేతరులతో భర్తీ చెయ్యడం జరిగింది. దానిలో స్కూల్ అసిస్టెంట్స్, హిందీ పండిట్స్, తెలుగు పండిట్స్, పి.ఇ.టి. టీచర్స్, క్రాఫ్ట్ టీచర్స్‌ను భర్తీ చెయ్యడం జరిగింది.

## చేనేత మరియు పట్టునేత కార్మికుల సహకార సంఘాల ఆడిట్

117-

*6983–సర్వశ్రీ డి. ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు), ఎన్. వరదరాజులురెడ్డి (కడప), కె. రాంభూపాల్‌రెడ్డి (గిద్దలూరు):– చేనేత మరియు జౌళి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని చేనేత మరియు పట్టునేత కార్మికుల సహకార సంఘాల ఆడిట్‌ను సహకార ఆడిట్ శాఖ క్రమబద్ధంగా నిర్వహించుట లేదను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములేవి?

చేనేత, జౌళి పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ నిమ్మల కిష్టప్ప):– (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చేనేత మరియు పట్టునేత పనివారల సహకార సంఘాల ఆడిట్ క్రమబద్ధంగా నిర్వహించారా అంటే అవునని చెప్పారు. ఎప్పుడు ఆడిట్ జరిగింది? ఎన్ని సంఘాలకు జరిగింది? నాబార్డ్ నుంచి కానీ ఇతర ఎక్స్‌టర్నల్ ఏజెన్సీస్‌నుంచి కానీ ఎంత లోన్ వచ్చింది? దానిపై ఆడిట్ జరిగిందా? దానికి అయిన ఎక్స్‌పెండిచర్ ఎంత? దానిలో అవకతవకలు జరిగాయన్నారు. ఏం చర్యలు తీసుకున్నారు? ఆడిట్‌కు అయిన ఖర్చు ఎంత? చెప్పాలి.

శ్రీ నిమ్మల కిష్టప్ప:– చేనేత సహకార సంఘాలు 870 లకుగాను 1995–96వ సంవత్సరంలో 717 సంఘాల విషయంలో ఆడిట్ పూర్తి అయింది. మిగతావి డార్మెంట్ సొసైటీలు ఉన్నాయి. కొన్ని అప్పుడప్పుడు పని చేస్తున్నాయి. 1996–97లో 567 సొసైటీల ఆడిట్ పూర్తి అయింది. సిల్క్ సొసైటీలకు సంబంధించి 1995–96లో 178 సొసైటీలకు అనంతపూర్‌లో ప్రస్తుతం ఆడిట్ జరుగుతోంది. కడప, నల్గొండల సంఘాలలో ఈ ఆడిట్ నిర్వహించడం జరుగుతోంది. ఏ విధమైన ల్యాప్సెస్ లేవు. మేజర్ ల్యాప్సెస్ ఉంటే సంబంధిత ఆడిట్ అధికారులు చెప్పడం జరుగుతోంది. ఆ విధంగా ల్యాప్సెస్ ఉన్నట్లు వారి నుంచి కంప్లయింట్స్ ఏమీ రాలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఈ సంఘాల ఆడిట్‌కోసం ఎంత ఖర్చయిందో చెప్పలేదు. ప్రస్తుతం సమాధానం లేకపోతే పంపమనండి. రాష్ట్రంలో చేనేత మరియు పట్టునేత కార్మికుల సహకార సంఘాల ఆడిట్ క్రమబద్ధంగా నిర్వహించడం లేదన్నది వాస్తవమా అంటే కాదు అన్నారు. మేజర్ ల్యాప్సెస్ ఉన్నాయా అంటే తెలేదు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున, కేంద్ర ప్రభుత్వం తరఫున ఈ సంఘాలకు ఎంత డబ్బు వచ్చింది? ఏ రకంగా ఖర్చు చేశారు? ఏఏ జిల్లాలలో ఎక్కడెక్కడ ఎన్ని సంఘాలు ఉన్నాయి? మిస్‌ఎప్రాప్రియేషన్ జరిగిందా?

శ్రీ నిమ్మల కిష్టప్ప:— ఆడిట్ గురించి ప్రశ్న అడిగారు. సంఘాలకు వచ్చే నిధులు, ఎంత ఖర్చు చేశారనే దానిపై సెపరేట్ ప్రశ్న వెయ్యమనండి. వారి ప్రొడక్షన్ మీద నాబార్డ్ నుంచి లోన్ వస్తుంది. అది కడితేనే తిరిగి ఇస్తారు. రొటీన్‌గా ఉండే వ్యవహారం అది. సంఘాలకు ప్రత్యేకంగా ఏమీ రాదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— బయట నుంచి డబ్బు వస్తేనే కదా ఆడిట్ చేసేది? ఎంత డబ్బు వచ్చిందో తెలియక పోతే ఎట్లా?

శ్రీ నిమ్మల కిష్టప్ప:— ఎంత డబ్బు వచ్చిందనేది కాదు. ప్రతి సంఘానికి వాటి ఉత్పత్తి మీద నాబార్డ్ ద్వారా క్యాష్ క్రెడిట్ తీసుకుంటారు. అది చెల్లిస్తేనే మళ్లీ తీసుకునే అవకాశం ఉంటుంది. నిధుల విషయంలో సెపరేట్ క్వశ్చన్ వేస్తే, చెబుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— ఆ రుణాలే దుర్వినియోగం జరిగిందంటున్నాము. నాబార్డ్ నుంచి వచ్చిన రిపోర్టు చూపండి. లేకపోతే క్వశ్చన్‌ను వాయిదా వెయ్యండి.

శ్రీ నిమ్మల కిష్టప్ప:— పోస్ట్‌పోన్ కాదు. రాష్ట్రంలో 1300 సంఘాలు ఉన్నాయి...

ఛైర్‌పర్సన్:— క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేస్తున్నాము.

**హైదరాబాద్, మోటారు రవాణా కార్యాలయంలో అక్రమ కార్యకలాపాలు**

118—

*4724—(జి)— సర్వశ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పురా):— హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌నగర పోలీసు ప్రధాన కేంద్రం ఆధ్వర్యంలోని మోటారు రవాణా కార్యాలయంలో 1996, ఆగష్టు నుండి ఉన్నతాధికారులు సిబ్బందని వేధించడంలాంటి అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఎం.టి.ఓ. విభాగంలోని ఉన్నతాధికారులతో కుమ్మక్కైన ఇనస్పెక్టర్లు, మంచి పనిచేసే స్థితిలో ఉన్న వాహనాలను పనికిరానివిగా నిర్ధారించి వాటిని అమ్మివేయడం ద్వారా సొమ్ము చేసుకొంటున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) నగరంలోని మొత్తం పరిపాలనను చక్కబరచుటకు తీసుకొన తలపెట్టిన చర్య ఏది;

(ఈ) లేనిచో, అందుకుగల కారణములేవి?

హోం శాఖమంత్రి (శ్రీ ఎ· మాధవరెడ్డి):– (అ) ఆరోపణలు వాస్తవంకాదు· సిటీ ఆర్మడు రిజర్వు హెడ్ క్వార్టర్స్‌కు చెందిన మోటారు రవాణా కార్యాలయం దినసరి కార్యకలాపం సిఏఆర్ పోలీసు డెప్యూటీ కమీషనరు నుండి పోలీసు కమీషనరు వరకుగల సీనియరు పోలీసు అధికారుల తనిఖీ క్రింద ఉన్నందున, ఆ కార్యాలయంలో సిబ్బందిని బాధ పెట్టడంగానీ అక్రమ కార్యకలాపాలుగానీ జరుగడంలేదు·

(ఆ) ఒక అదనపు పోలీసు సూపరింటెండెంటు, పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు కేడరులో పి·టి·ఒ·కు చెందిన 3 సాంకేతిక సహాయకులతో కూడిన పి·టి·ఒ· సాంకేతిక సంఘం సిఫారసుపై మాత్రమే, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ పోలీసు డైరెక్టరు జనరలు, ఇన్స్పెక్టరు జనరలు పోలీసు వాహనాల కండెమ్నేషనుకోసం ఉత్తరువులు జారీ చేస్తారు· అందుచేత ఆరోపణ వాస్తవంకాదని ఖండించడమయింది·

(ఇ) సిటీ ఆర్మడు రిజర్వు, ఇతర సిటీ యూనిట్ల పరిపాలనను మెరుగుపరచడమనేది ఒక నిరంతరమైన కృషి·

(ఈ) ప్రశ్నకు తావులేదు·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– అధ్యక్షా, మంత్రిగారు వివరంగా సమాధానం చెప్పాలి· మంత్రిగారు 'అ' ప్రశ్నకు లేదు అని చెప్పారు· 'ఆ' ప్రశ్నకు టెక్నికల్ కమిటీ ఉందని, కమిటీ సిఫారసుమీద మాత్రమే వెహికిల్స్‌ను డిస్‌పోజ్ చేస్తామని చెప్పారు· ఏమిలేకుండా, అన్నీ సక్రమంగా ఉంటే, ఆర్· యాదగిరి అనే టెక్నికల్ అసిస్టెంట్‌కు, డెప్యూటీ కమీషనర్‌కు ఎందుకు ఛార్జిమెమో ఇస్తారు? 1986లో మెమో ఇచ్చారు· ఇప్పటికీ ఎంక్వయిరీ పూర్తి కాలేదు· రూ· 15 లక్షల కుంభకోణం జరిగింది· మంచి వెహికిల్స్‌ను కండెమ్‌చేసి, ఆ రకంగా రిపోర్టు తప్పుగా ఇచ్చి, అంతా మింగిల్ అయి, ఆఫీసర్స్‌తో కొల్యూడ్ అయి, ఈ యాదగిరి కోట్ల రూపాయలు కుంభకోణం చేశాడు· అటువంటి వ్యక్తికి ప్రమోషన్ ఇచ్చారు· ఎకౌంట్స్ టెస్టు పాస్ కాకుండానే ప్రమోషన్ ఇచ్చారు· 1986లో పాస్ కాలేదు· 1990లో పాస్ అయినాడు· 1986 నుంచి 90 వరకూ ఇంక్రిమెంట్స్ ఇచ్చారు· కోట్ల రూపాయలు నష్టం చేస్తున్నాడు· ఛార్జి మెమో ఇచ్చారా, లేదా? ఎవరు ఇచ్చారు? దాని గతి ఏమిటి? అతడిని సస్పెండ్ చేశారా, లేదా?

10·40 ఉ· శ్రీ ఎ· మాధవరెడ్డి:– మేడం, పత్రికలలో వచ్చిన వార్తను బట్టి దానిమీద విచారణ చేశాము· వాస్తవాలు లేవని చెప్పడం జరిగింది· వెహికల్స్‌ను కండెమ్నేషను మరియు యాక్షన్ వేయడం కోసం ఒక కమిటీని కూడా వేయడం జరిగింది· ప్రధానంగా అందులో 10 సంవత్సరాలనాటి పాత వెహికల్స్‌ను, రెండు లక్షల కిలో మీటర్లు తిరిగిన వెహికల్స్‌ను ఆక్షన్ వేయడం జరుగుతుంది· అందులో ఛైర్మన్‌గా ఒక ఐ·జి·ని, అదే విధంగా పి·టి·ఒ·కు చెందిన ఐ·జి·ని, ఇద్దరు హైదరాబాద్ రేంజ్ ఎ·పి·ఎస్·పి· బెటాలియన్స్ డి·ఐ·జి·లు మెంబర్లుగా వుంటారు· ఎస్·పి· ర్యాంక్ ఆఫీసరు ఒక అతను మెంబర్‌గా వుంటారు· ఎ·పి·ఎస్·ఆర్·టి·సి· నుంచి ఒక ఆఫీసరు వుంటారు· వీళ్ళతో

కూడిన కమిటీ ఏ నిర్ణయం తీసుకొంటుందో దానిమీద ఆ వెహికల్స్‌నన్నిటిని ఆక్షన్ వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పత్రికలో వచ్చిన వార్త మీద విచారణ జరిపాము. అందులో ఏ మాత్రం కూడా వాస్తవంలేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఒక కమిటీ వున్నదని గౌరవ హోమ్ మంత్రిగారు జవాబులో చెప్పారు. ఇది నిజమే. కమిటీ వున్నది. ఆర్. యాదగిరి అనే టెక్నికల్ అసిస్టెంట్‌కు ఛార్జ్ మెమో ఇచ్చారా, లేదా? ఛార్జ్ మెమో గతి ఏమిటి? ఛార్జ్ మెమోతోబాటు అకౌంట్ టెస్ట్ ప్యాస్ కాకున్నా ప్రమోషన్ వచ్చింది. 1986వ సంవత్సరంలో ప్రమోషన్ వచ్చింది. 1990వ సంవత్సరంలో అకౌంటెంట్ టెస్ట్ ప్యాస్ అయ్యారు. ఇందులో ఏమి కుంభకోణం వున్నది?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వారు వెహికల్స్‌ను గురించి అడిగారు. నేను సమాధానం చెప్పాను. ఒక ఉద్యోగి గురించి అడిగితే ఇప్పటికిప్పుడు సమాచారం ఎక్కడ వుంటుంది?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఛార్జ్ మెమో ఇచ్చారా, లేదా?

ఛైర్‌పర్సన్:– పర్టిక్యులర్ ఉద్యోగి గురించి అడిగితే అప్పటికిప్పుడు ఆయన జవాబు ఎలా చెబుతారు? సపరేట్ క్వశ్చన్ వేయండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఇల్లీగల్ యాక్టివిటీస్ లేవని అంటున్నారు. మరి ఒక ఆఫీసర్‌కు ఛార్జ్ మెమో ఇచ్చారా, లేదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వారు అడిగినట్లుగా యాదగిరి విషయంలో డి.ఎస్.పి. పి.టి.ఒ. ఆఫీసులో పని చేస్తున్నారు. వారిమీద ఛార్జ్ మెమో వున్నదా, లేదా అంటే ఎన్నో విషయాలలో ఛార్జ్ మెమోలు వుండవచ్చు. యాక్షన్ తీసుకున్న సంఘటనలు వుండవచ్చు. ఈ విషయానికి వచ్చేసరికి ఇందులో ఏమీలేదు. విచారణ చేశాము. పత్రికలలో వచ్చినది వాస్తవం కాదని నేను చెప్పడం జరిగింది.

ఛైర్‌పర్సన్:– క్వశ్చన్ నెం. 119 (6320) మరియు 120 (6321) గౌరవ సభ్యులకోరిక మేరకు వాయిదా వేస్తున్నాను.

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

## జీరో అవర్

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. ఇది రెవిన్యూ శాఖకు సంబంధించినది. కరీంనగర్ జిల్లాలోని శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగానికి సంబంధించిన విషయం. ఈసారి కరీంనగర్ జిల్లాలో అనావృష్టి మూలంగా అతి స్వల్ప వర్షం నమోదు అయింది. ఎప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలోని రైతాంగానికి ప్రాజెక్టు నీటితో కొంత పంట పండే

అవకాశం వుండేది కానీ ఈసారి దీనికి తోడు దురదృష్టం ఏమో కానీ శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీరు చేరుకోవడంతో పంటల మధ్యలో నీరు నిలిచి పోవడంతో పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా గత అక్టోబర్, నవంబర్ మాసాలలో కరీంనగర్ జిల్లా పర్యటించడం జరిగింది. కరీంనగర్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంత రైతాంగాన్ని ఆదుకోడానికి పూర్తి సహాయక చర్యలు చేపట్టబడుతుంది అని చెప్పి 400 ట్రాన్స్‌ఫార్మర్లు ప్రకటించడం, విద్యుచ్ఛక్తి విషయంలో కన్సిడరేషన్స్ కానీ, దానికి తోడు జిల్లా మొత్తంగా కరువు మండలాలుగా ప్రకటించడం జరుగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించడం జరిగింది. కానీ దురదృష్టం ఏమిటంటే జిల్లాలోని 56 మండలాల్లో కేవలం 23 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి మిగిలిన 33 మండలాలను శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలో వున్నారనే భావంతో కరువు మండలాలుగా ప్రకటించడం జరగలేదు. ఆయకట్టేతర ప్రాంతాలలో వర్షపాతం లేక వేసిన విత్తనాలు మొలవక పోవడం, ఆయకట్టు ప్రాంతంలో ప్రాజెక్టులో నీరు చేరుకోవడంతో పంటల మధ్యలో నీరు నిలిచి వేసిన పంటకూడా నాశనం అయిపోవడం జరిగింది. దానితో రైతులు పూర్తిగా కృంగిపోయి దీనావస్థలో వున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద రెండవ పంటకు సంబంధించి కూడా ప్రాజెక్టులో నీరు లేదు అనే నెపంతో రెండవ పంటకు నీరు విడుదల చేయడం జరగదని ప్రకటించారు. అయినప్పటికి 10 దినాలకు ఒకసారి చొప్పున రెండు తడవలు మాత్రం చెరువులకు, కుంటలకు నీరు విడుదల చేయడం జరిగింది. రెవిన్యూ శాఖా మాత్యులకు సంబంధించి రెండు విషయాలు వున్నాయి. 1. కరీంనగర్ జిల్లా యావత్తు కరువు మండలాలుగా ప్రకటించి అంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలో వున్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి అక్కడి రైతాంగానికి ఇచ్చిన లోన్సును రీషెడ్యూల్ చేసి వాళ్ళకు ఋణ సౌకర్యం కల్పించి కరువు సహాయక చర్యలు చేపట్టడంతో బాటుగా, ఆనాడు దేవుడు ఇచ్చిన భావిపై నీటికి పన్ను ఏమిటి రైతన్నా అని చెప్పడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా రూ. 60 లు నీటి పన్ను వుండిన దానిని ఇప్పుడు రూ. 200 లు చేయడం జరిగింది. నీటినీ సరఫరా చేయడం జరిగిన చోట నీటి పన్ను వసూలు చేసినా కొంతవరకు ప్రజలు అంగీకరిస్తారు. కానీ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద వున్న రైతాంగంపై రెవిన్యూ శిస్తు వసూలు పేరుతో జిల్లా రెవిన్యూ యంత్రాంగం రైతులపైన ఒత్తిడి తీసుకవస్తూ చివరకు వాళ్ళయొక్క ఆస్తులు కూడా జప్తు చేస్తూ రెవిన్యూ శిస్తులు వసూలు చేయడం జరుగుతున్నది. తమద్వారా ప్రభుత్వాన్ని కోరేది కరీంనగర్ జిల్లా ఆయకట్టు ప్రాంతంలో వున్న రైతాంగాన్ని ఆదుకొనే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలో వున్న మండలాలను అన్నిటిని కరువు మండలాలుగా ప్రకటిస్తూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద వున్న రైతాంగంపై నీటి పన్ను వసూలు నిలిపి వేయండి. ఎందుకు అంటున్నానంటే మొదటి పంటకు మధ్యలో నీరు నిలిపి వేయడంతో రైతు నష్టపోయాడు. రెండవ పంటకు కూడా నీరు విడుదల చేయడం జరగలేదు. దయచేసి ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లా సందర్శించి కరీంనగర్ జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడంకోసం జిల్లా యావత్తు కరువు మండలాలుగా ప్రకటిస్తారని చెప్పి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవడంకోసం సహాయక చర్యలు చేపట్టాలని, అగ్రికల్చర్‌కు విద్యుత్ మంజూరు చేయడం కానీ, బావులు

త్రవ్వడానికి అప్పులు మంజూరు చేయడంకాని, నీటి శిస్తు నిలిపి వేయడం కాని చేసి ఆ రైతాంగాన్ని ఆదుకోవాలి. కరీంనగర్ జిల్లాలోని రైతాంగం ఆందోళన చెందుతున్నారు కాబట్టి గౌరవ మంత్రిగారు సానుభూతితో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాలలో మన్న రైతాంగం నుంచి వసూలు చేస్తున్న నీటి శిస్తును దయతో నిలిపి వేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

10.50 ఉ. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద నీరు లేక రైతాంగం ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే. అందుకనే మా గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్ళడం, ఆ ప్రాంత ప్రజానీకానికి హామీ ఇచ్చి, అక్కడ కావలసిన ఎలక్ట్రికల్ కనెక్షన్స్ అన్నీ కూడ ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అయితే అదృష్టవశాత్తున అప్పుడు వర్షాలు పడటంతో అప్పటి పంట సేవ్ అయింది. అయినాసరే 25 కోట్ల రూ.లను ముఖ్యమంత్రిగారు మంజూరు చేశారు. ఆ 25 కోట్ల రూ.లతో కరీంనగర్ జిల్లాలో చాల ట్రాన్స్‌ఫార్మర్లను ఇవ్వడం జరిగింది అని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద ఉన్న మండలాలను కూడ కరువు మండలాలుగా ప్రకటించాలని గౌరవ సభ్యులు కోరారు. అధ్యక్షా, మేము జిల్లా కలెక్టరు యొక్క రిపోర్టును ఆధారంగా చేసుకొని, మేము ఇచ్చిన గైడ్‌లైన్స్ ఆధారంగా చేసుకొని వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం కొన్ని మండలాలను కరవు మండలాలుగా డిక్లేర్ చేశాం. మిగతా మండలాల విషయమై కలెక్టరు నుండి రిపోర్టు తెప్పించుకొంటాం. వాటర్ సెస్ వసూలు చేస్తున్నారని చెప్పారు. ఎక్కడయితే రైతాంగానికి నీరు అందలేదో అక్కడ వసూలు చేయవద్దని నేను స్పష్టంగా కలెక్టరుకు ఆదేశాలిస్తానని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. ఆంజనేయులు (పెందుర్తి):- అధ్యక్షా, నేను చెప్పబోయేది వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారికి సంబంధించినది.

ఈ రోజున రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వాసుపత్రులలో ఉద్యోగులు ప్రతి షిఫ్ట్‌లోనూ నాలుగు గంటల పాటు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె పిలుపును ఎ.ఐ.టి.యు.సి.కి అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఇచ్చింది. ఈ సమ్మె ఫలితంగా అసలే మానసికంగా, శారీరకంగా చాల ఇబ్బందిలో ఉండే రోగులు ఆసుపత్రులకు వస్తారు. అటువంటి వారు తగినటువంటి సహాయం పొందకపోగా, అనేకమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారు. మీద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, ఈ సమ్మె ఇంత తీవ్రంగా కావడానికి కారణం ప్రభుత్వం యొక్క అలక్ష్యం, నిర్లక్ష్య వైఖరియే. ఈ రోజు వాళ్ళు చెప్పేటువంటి సమస్యలు ఏవో హఠాత్తుగా వచ్చినవి కాదు. గత ఆరు మాసాల క్రితమే ముఖ్యమంత్రిగారి దృష్టికి వారి యొక్క సమస్యలను తీసుకొని వెళ్ళారు. ఆ తరువాత మొన్న జనవరిలో కూడ ఛీఫ్ సెక్రటరీగారికి విజ్ఞాపన పత్రం పంపించుకున్నారు. 10 సంవత్సరాలుగా వారి జీతభత్యాలకు సంబంధించి, పే-కమీషన్, ఎనామలీస్ గురించి పోరాడుతున్నారు. అనామలీస్ 10 సంవత్సరాల నుండి అట్లాగే ఉండిపోయి, సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకనే

వారు వినిగిపోయి సమ్మెకు దిగారు. ఈ సమస్య కనుక పరిష్కారం కాకపోతే, ఏప్రిల్ 15వ తేదీ తరువాత ఏ తేదీ నుండి అయినా సరే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులంతా సమ్మెకు వెళ్ళబోతున్నారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, తగినటువంటి చర్యలు తీసుకొని, రోగులు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరుతున్నాను. వారి యొక్క డిమాండ్స్ జోలికి పోవడం లేదు వాటియొక్క మంచిచెడుల జోలికి కూడ పోవడం లేదు. అయితే ప్రభుత్వాన్ని కనీసం రెస్పాండ్ అయి, కనీసం ఫస్ట్ వీక్‌లో అయినా సరే వారితో (యూనియన్) చర్చించి, సమ్మె పరిష్కారం అయ్యేటట్లు, ఆ సమ్మె దీర్ఘకాలం కాకుండా ఉండేటట్లు చూసి, రోగులకు న్యాయం జరిగేటట్లు చూడవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా , ఆ ఉద్యోగ సంఘాల వారితో చర్చించవడం జరుగుతుంది. నేను కూడ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను – సమ్మె విరమించుకోవాలని. వారి యొక్క సమస్యలు ఏమైన ఉంటే సానుభూతితో పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుంది. తొందరలోనే వారిని పిలిపించి చర్చలు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జులకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ):– అధ్యక్షా, నేను మాట్లాడబోయే సమస్య మన హోమ్ మినిస్టర్‌కు సంబంధించిన సమస్య.

నల్గొండ జిల్లా, మునగాల పోలీసు స్టేషన్ ఎస్.ఐ. అయిన స్వామి నిన్న 30వ తేదీన, ఆయన, కొంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వెంట తీసుకొని నర్సింహులు గూడెం మీద దాడి చేసి అక్కడ కనిపించిన సి.పి.ఐ. (ఎం) పార్టీ కార్యకర్తల మీద దాడి చేసి, విపరీతంగా దెబ్బలు కొట్టి, అవమానపరచడం జరిగింది. గుండా లక్ష్మమ్మ అనే ఒక మహిళను అవమానపరచడమే కాకుండా, లాఠీతో విపరీతంగా దెబ్బలు కొట్టడం జరిగింది. అట్లాగే లక్ష్మి నర్సు, పెద్ద గుంటయ్య అనే కార్యకర్తలను కూడ కొట్టాడు. ఈ స్వామి అనే ఎస్.ఐ. గత సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ వాళ్ళకు కావలసినటువంటి సహాయాన్ని ఇస్తూ, అక్కడ మా కార్యకర్తలపైన దాడులు చేస్తూ, తప్పుడు కేసులు బనాయిస్తూ, నానా చిత్రహింసలు పెట్టడం జరుగుతున్నది. ఈ నెల 19వ తేదీన మునగాల మండలాధ్యక్షుడైన మా పార్టీ నాయకుడైన వెంకట్రామయ్యగారు ఒక చిన్న సమస్యపైన పోలీసు స్టేషన్‌కు వెళ్ళి, రిప్రజెంట్ చేస్తూ ఉంటే, చేయకుండా, ఎందుకు వచ్చావురా, అని బండ బూతులు తిట్టి, పోలీసు స్టేషన్‌లో నిర్బంధించి కొట్టడమే కాకుండా, బూటు కాలుతో కూడ తన్నడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే మా నర్సింహారెడ్డిగారు, చందరావ్‌గారు, జిల్లా పరిషత్ ఛైర్మన్ సి.డి. రవికుమార్, నేను నల్గురం కలిసి అక్కడకు వెళ్ళడం జరిగింది. అక్కడ ఈ సంఘటన వాస్తవంగా జరిగిందని ధృవీకరించుకోవడం జరిగింది. దానిపైన మేము వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు తెలియచేశాం.

ఈ విధంగా ఎస్.ఐ. ఈ రకమైనటువంటి ప్రవర్తనతో దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నాడు. మండలాధ్యక్షున్ని కూడ అవమానపరచడం, కొట్టడం అంటే ఇదేమిటి అని చెప్పి అడుగుతున్నాను. పోలీసు ఉన్నతాధికారులు అతని మీద చర్య తీసుకొంటామని

చెప్పారు, కాని ఏలాంటి చర్య తీసుకోలేదు. దాని కారణంగానే మళ్ళీ నిన్న కూడ గ్రామంమీద దాడి చేసి మళ్ళీ స్త్రీలను అవమానపరచడం, కొట్టడం జరిగింది. ఆ ఎస్.ఐ. వల్ల మా కార్యకర్తలకు చాల ప్రమాదం ఉంది. ఆ ఎస్.ఐ.ను వెంటనే సస్పెండ్ చేయాలి. లేకపోతే అక్కడ మా కార్యకర్తలు బ్రతికే పరిస్థితిలేదు. ఆ ఎస్.ఐ. కాంగ్రెస్ వాళ్ళకు ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆ ఎస్.ఐ.ను తక్షణమే సస్పెండ్ చేయాలి. లేకపోతే మా పార్టీ బ్రతికే పరిస్థితి లేదు. ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే, ఇక సామాన్య మానవుడికి ఏ విధంగా రక్షణ ఉంటుందో మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులకు - మా జిల్లా గురించి వారికి కూడ తెలుసు - వెంటనే ఆ ఎస్.ఐ.ను సస్పెండ్ చేసి, అతనియొక్క దుశ్చర్యలపై సరైనటువంటి చర్య తీసుకోవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు చెప్పిన విషయాల్ని నేను నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకొంటానని చెపుతున్నాను.

(సి.పి.ఐ. (ఎం) పార్టీ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ ఎస్. నర్సింహారెడ్డి:- కోర్టుకూడ ఆ ఎస్.ఐ.ని తప్పు పట్టింది. కాబట్టి అతన్ని వెంటనే సస్పెండ్ చేసి, అతని మీద చర్యలు తీసుకోవాలి. అది చెప్పమనండి మంత్రిగారిని....

Chairman:- You can't demand in Zero Hour.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. దానిమీద ఎంక్వయిరీ జరిపించి యాక్షన్ తీసుకొంటాను. కాని ప్రతి దానికి అసెంబ్లీలో రేయిజ్‌చేసి, వెంటనే సస్పెండ్ చేయాలి, ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఎట్లా అధ్యక్షా? ఎంక్వయిరీ జరిపించి చర్యలు తీసుకొంటానని చెప్పాను.

(సి.పి.ఐ. (ఎం) సభ్యుల నుండి తిరిగి అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- మేము వ్యతిరేకించడంలేదు, అభ్యంతరం చెప్పడంలేదు. రంగారెడ్డిగారు ఏమన్నారు అంటే.....

ఛైర్మన్:- రంగారెడ్డిగారు ఏమన్నారో హోమ్‌మినిస్టర్‌గారు చెపుతారండి. అది సరిపోతుంది. మరి మీకు ఎందుకు బాధ?

11.00 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, ఇది హోం మినిస్టరుగారికి సంబంధించిన విషయం. మార్చి నెల 27వ తేదీ శుక్రవారం తెల్లవారు ఝామున కొంతమంది ఆగంతకులు జంటనగరాలలో విధ్వంసం సృష్టించి, ప్రశాంతతను

భంగపరచడానికి ప్రయత్నం చేసిన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. వంగపల్లి గార్డెన్ ఎదురుగా వున్న ఉత్సవ విగ్రహాలపై టమాటా రసంపోసి అవమానపరిచారు. రోడ్డు పక్క దర్గాలోని వస్త్రాలను కాల్చివేశారు. తిరుమలగిరిలో ఉన్న ఒక ప్రార్థనా మందిరంలో చొరబడి విగ్రహాన్ని పెకలించి రాజీవ్ రహదారిపై ముక్కలుచేసి పడవేసి అవమానపరచడమే కాకుండా అక్కడ వున్న మేరీ మాత విగ్రహాన్ని కూడా అద్దాల మేడలో ఉన్నదానిని పగలగొట్టి విధ్వంసం చేశారు. మతసామరస్యాన్ని దెబ్బతీయడానికే కొంతమంది ఈ విధంగా విధ్వంసానికి పాల్పడ్డారు. కేంద్రంలో భారతీయ జనతాపార్టీ విశ్వాసం పొందే సమయంలోనే, వోట్ ఆఫ్ కాన్ఫిడెన్సు తీసుకుంటున్న సమయంలోనే శుక్రవారం నాడు ఈ విధంగా ఎవరు పాల్పడ్డారో తెలుసుకుని ప్రభుత్వం 4 రోజులైనప్పటికీ వారిని అరెస్టు చేయలేదు. పోలీసు జాగిలాలను కూడా పంపించారు. పోలీసు బలగాలను కూడా పంపించారు. అయినప్పటికీ ఎవరైతే మత సామరస్యాన్ని దెబ్బతీయాలని ప్రయత్నించారో వారిని పట్టుకోవడం జరగలేదు. దీనికి కారకులు ఎవరు? మంత్రిగారు సవివరంగా చెప్పాలి. నేను మా బి.జె.పి. కార్యాలయంలో ఉన్నపుడు, మీరు కవులు కాబట్టి కవిత చదివారు, సూర్యకిరణాలు పడితే కమలాలు వికసిస్తాయని. మత సామరస్యం కాపాడటానికి, అది కాపాడాలని ఒక కవిత పేపర్లో వ్రాశారు అన్నాప్రగడ అనే కవి. అది చదివి వినిపిస్తాను.

"విశ్వమంతా ఒక్కటైతే దేవుడా దేశమనే సరిహద్దులెందుకు మాకు? మనుషులంతా బిడ్డలైతే నీకు మతాలంటూ హద్దులెందుకు మాకు? లోకమే నీ రాజ్యమైతే దేవుడా దేశమేలే ప్రభువు లెందుకు మాకు? మనుషులంతా ఒక్కటైతే నీకు ఆడ, మగ తేడాల వీడలెందుకు మాకు? శాసించే ప్రభువువైతే దేవుడా సభలు చేసే చట్టమెందుకు మాకు? మతాలన్నీ మంచివైతే నీకు ప్రేమ భావము పంచవెందుకు మాకు?"

ఈనాడు తెలుగుదేశం పార్టీ బి.జె.పి.ని బలపరుస్తున్నందుకు విధ్వంసం సృష్టించి, ఘర్షణలు తెచ్చి, హిందూ ముస్లిం విభేదాలు సృష్టించి, కుట్రలు, కుతంత్రాలతో ప్రోత్సాహన్నుగా చేస్తున్నారు. ఇటువంటి సంఘ విద్రోహకర శక్తులపట్ల ప్రభుత్వం అప్రమత్తంగా వుండాలని మీద్వారా కోరుకుంటూ, హోం మంత్రిగారు వివరణ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాల్‌రెడ్డిగారు రెయిజ్ చేసిన తిరుమలగిరి విషయంగాని, దర్గా విషయంలో గాని జరిగిన సంఘటనల వివరాలు నా వద్ద వున్నాయి. స్టేట్‌మెంటు కూడా వుంది నా వద్ద. కావాలంటే చదువుతాను. ఇది ఏ పొలిటికల్ పార్టీ వారు, ఏ మతానికి సంబంధించిన వాళ్ళు చేయలేదు. ఫోరెన్సిక్ టీమును, డాగ్ స్క్వాడ్‌ను పంపించడం జరిగింది. దోషులను గుర్తించడం జరిగింది. మానసిక ఉన్మాదంతో ఉన్న సజ్జాద్ అనే అతను దీనికి పాల్పడినాడని తెలిసింది. దర్గా మీద గాని, బాల ఏసు విగ్రహంమీదగాని ఎటాక్ చేసినందువల్ల డామేజీ జరిగిన మాట వాస్తవం. కేసులు రిజిస్టరు చేయడం జరిగింది. ఇది ప్రత్యేకించి ఒక పొలిటికల్ పార్టీగాని, ఏ మతానికి సంబంధించిన వారు చేసినది గాని కాదు.

మహమ్మద్ అమానుల్లాఖాన్:- స్పీకర్ సార్, ఇది స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అండ్ యూత్ సర్వీసెస్ మంత్రిగారికి సంబంధించింది· ట్విన్ సిటీస్‌లో ముఖ్యంగా ఓల్డ్ సిటీలోనూ యూత్ సర్వీసెస్ క్రింద సెట్విన్ ఫార్మేషను చెన్నారెడ్డి గారి టైములో జరిగింది· ఇది ఓల్డ్ సిటీగాను, ట్విన్ సిటీస్‌గానూ మార్చేశారు· ఓల్డ్ సిటీలో వున్న సెట్విన్ ఇనిస్టిట్యూట్స్‌ను ఫండ్సు లేక క్లోజ్ చేస్తున్నారు· ఎమ్మెల్యే ఫండ్సు నుంచి కూడా కంప్యూటర్సుకొరకు, స్యూయింగ్ మెషీన్సుకొరకు యిచ్చినప్పటికీ, ఎకనామికల్‌గా వీకరు సెక్షన్సుకొరకు ఏర్పాటు చేసిన ఈ సెట్విన్ సంస్థలకొరకు తగిన ఫండ్సు యిచ్చి ఓల్డ్ సిటీలో యూత్ సర్వీసెస్‌కు ఉపయోగపడేలాగా చేస్తే బాగుంటుంది·

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:- సెట్విన్ రీవైటలైజేషను కొరకు ఈ మధ్యనే, యాక్చ్యువల్ ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జెస్‌గా రూటీన్‌గా యిచ్చేవికాకుండా కంప్యూటర్సుకొరకు రూ·45 లక్షలు ఒక వారం క్రితమే రిలీజు చేయడం జరిగింది· వీటిని నిర్లక్ష్యం చేయడం లేదు· అవసరమైనన్ని నిధులు యిచ్చేలా చూస్తాము·

شری ممتاز احمد خان :- میونسپل کارپوریشن کے منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں غیر مجاز تعمیرات کو ریگولرائیزیشن کرنیکی مہلت ۳۰ اپریل کو ختم ہو رہی ہے ۔ گھروں کی تعمیر کو ریگولرائیزیشن کرنیکے لئے تقریباً ۴۰ ہزار درخواستیں کارپوریشن کو وصول ہوئی ہیں ۔ اسمیں سے ۵۰ فیصد لوگوں کو بھی اجازت نامہ نہیں دیئے گئے ۔ ان ۴۰ ہزار درخواستوں کے وصول ہونے پر کارپوریشن کو تقریباً ۲۶ کروڑ روپیئے کی آمدنی ہوئی ہے ۔ جی او ایم ایس ۲۵۶ مورخہ سپٹمبر ۱۹۹۷ء کے تحت سرکل ۲ میں کوئی بھی اجازت نامہ نہیں دیئے جارہے ہیں ۔ گھروں کی تعمیر کو باقاعدہ بنانے کیلئے جو لوگ اپنے گھروں کے کاغذات داخل کئے ہیں انھیں یہ کہہ کر واپس کر دیا جا رہا ہے کہ اسکے ساتھ ڈی ڈی بناکر داخل کیا جائے ۔ ایسے لوگوں کے پاس سے بھی درخواستیں وصول نہیں کئے جارہے ہیں جنکے پاس نوٹری ڈاکومنٹ ہیں ۔ ایک مرتبہ منسٹر صاحب اور آفیشیل کے ساتھ سٹی ایم ایل ایز کی میٹنگ ہوئی تھی اسمیں ان سوالات کو اٹھایا گیا تھا اسوقت یہ طئے ہوا تھا کہ نوٹری کے ڈاکومنٹ کو بھی قبول کیا جائیگا ۔ سلم علاقوں میں بھی آپ ۸۰۰ روپیئے چارجس رکھے ہیں ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ریگولرائیزیشن کی مدت کو بڑھایا جائے ، نوٹری کے کاغذات کو بھی قبول کیا جائے اور ۸۰۰ روپیئے کے جو چارجس سلم علاقوں کیلئے رکھے ہیں اسمیں کمی کیجائے ۔

11·10 ఉ· శ్రీ బి· సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గౌరవసభ్యులు ఏదయితే చెప్పారో ఆ 200 గజాల అనాధరైజ్డు కనస్ట్రక్షన్‌కు ఏప్రిల్‌తో కాలవ్యవధి తీరిపోతుంది· కానీ గౌరవసభ్యులు సూచించిన మేరకు ఇంకొక మూడుమాసాలు పొడిగించడం జరుగుతుంది· నోటరీ డాక్యుమెంట్ల రెగ్యులరైజేషన్ గురించి అడిగారు· ఆ విషయంపై అధికారులతో చర్చించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను·

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, మహానటులు, రాజకీయాలలో అపూర్వమయిన చరిత్ర సృష్టించిన గౌరవనీయులు నందమూరి తారక రామారావుగారు వారి కష్టదశలో చాలా బాధలతో జబ్బుచేసిన పరిస్థితిలో వివాహం చేసుకొన్నారు. అదేవిధంగా వారు స్టేట్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. నన్ను చూసుకోవడంకోసం లక్ష్మీపార్వతిని వివాహం చేసుకోవడం జరిగిందని వారు చెప్పడం జరిగింది. వారు తన భార్యగా ఎంతో గౌరవించడమే కాక స్త్రీజాతిని ఎంతో గౌరవించిన మహామనిషి నందమూరి తారక రామారావుగారు. వారు రాజకీయ కుట్రకు బల్కె, మానసికంగా ఎంతో వేదనచెందినారు. ఆరోజు 17వ తేదీ వారి స్నేహితులు కూడా వున్నారు. ఆరోజు సాయంత్రం 5 గంటలకు పార్టీఫండ్‌మీద స్టే తీసుకొని రావడం జరిగింది. రామారావుగారు పార్టీ స్థాపించినందుకు ప్రజలందరూ ప్రేమతో, అభిమానంతో రెండు రూపాయల సభ్యత్వం కట్టి పార్టీలో చేరితే ఆ డబ్బు రూ. 1 కోటి బ్యాంకులో పెడితే ఆ డబ్బు తనకు కావాలని రామారావుగారు అడిగితే దానిమీద ఇప్పటి ముఖ్యమంత్రిగారు ఆ డబ్బు తనకు చెందాలని కోర్టునుండి స్టే తీసుకొనిరావడం జరిగింది. ఆ రోజు మోహన్‌రెడ్డిగారు కూడా ఇంటికి రావడం జరిగింది. రాత్రి 9.00 గంటలవరకు ఉండి వారితో కలిసి భోజనం చేయడం కూడా జరిగింది. ఈ విషయంగా ఎన్.టి.ఆర్.గారు మానసికంగా వేదన చెందితే మోషన్‌రెడ్డిగారు వారిని ఓదార్చడం కూడా జరిగింది. ఆయన ఒక మాట చెప్పారు. "పార్టీని నేను స్థాపించాను. నా బిడ్డలకు ధనం ఇచ్చాను. అది కూడా ఒక సమస్య కాదు." ఈ రోజు ఈ శాసన సభ్యురాలిగా ఎన్.టి.ఆర్.గారు ఎంతో గౌరవించి వివాహం చేసుకొన్న ఆయన భార్యకు జరుగుతున్న అవమానం. ఇది అందరూ తెలుసుకోవాలి రాజకీయ లబ్ధి.....

ఛైర్మన్:- ఫ్యామిలీ విషయాలు, వ్యక్తిగత విషయాలు కాకుండా ప్రజా సమస్యలు ఏమన్నా వుంటే చెప్పండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను నోటీసు ఇచ్చాను. మీకు అప్పీల్ చేసుకోడానికి 5 నిముషాలు సమయం అడిగితే ఇవ్వడంలేదు. ఒక మహా నాయకుడికి జరిగిన అన్యాయానికి న్యాయం కోరుతున్నాను. డాక్టరుగారు.....

ఛైర్మన్:- ప్రజా సమస్యల గురించి మాట్లాడండి. ప్రజా సమస్యలు మాట్లాడుతారా లేదా చెప్పండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- డాక్టరుగారు ఆయన 3.00 గంటలకు చనిపోయారని చెప్పారు.

ఛైర్మన్:- దయచేసి మీరు సమయాన్ని వృథాచేయకండి. ప్రజా సమస్యలమీద మాట్లాడుతానంటే అవకాశం ఇస్తాను. స్వంత సమస్యలు ఉంటే ప్రివిలేజ్ మోషన్ ఇవ్వండి. అవకాశం ఉంటే స్పీకర్‌గారు చూస్తారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అవకాశం ఇవ్వండి లేకపోతే బాగుండదు. నాకిచ్చిన జీరో అవర్ అవకాశంలో నేను మాట్లాడుతాను.

ఛైర్మన్:– ప్రజా సమస్యలమీద మాట్లాడుతానంటే తప్పకుండా అవకాశం ఇస్తాను. మీరు సమయం వృధా చేయవద్దు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– ప్రజా సమస్యలు మీదే మాట్లాడుతున్నాను. మహిళలను అడ్డం పెట్టుకొని వోట్లకోసం అభియోగం మోపి మాట్లాడుతున్న వారి రంగు బయటపెట్టవలసిన అవసరం ఉంది. వాస్తవం తెలిసిన నేను....

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమయిన విషయం. సార్..... లక్ష్మీపార్వతిగారూ, వారు నాకు అవకాశం ఇచ్చారు. దయచేసి మీరు కూర్చోవాలి.

ఛైర్మన్:– నరేంద్రకుమార్ గారూ, మాట్లాడండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– నాకు 5 నిముషాలు అవకాశం ఇవ్వమంటే....

శ్రీ డి. నరేంద్రకుమార్:– దయచేసి కూర్చోమనండి.

ఛైర్మన్:– ఇప్పటికే చాలా సమయం అయింది. ఏదో మాట్లాడితే లాభం లేదండీ.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– నేను అడిగేది నాకు న్యాయం చేయాలి అని మాత్రమే. ఈ సభద్వారా ప్రతిరోజూ ఒక శాసనసభ్యురాలిగా నేను అనుభవిస్తున్న అవమానాల గురించి తెలియజేస్తున్నాను. మీరు గౌరవనీయమయిన స్థానంలో వున్నారు. ఈ శాసనసభ్యురాలికి న్యాయం చేయాలని కోరుతున్నాను. డాక్టరుగారు ఇచ్చిన సర్టిఫికెట్‌ను ప్రక్కనపెట్టి రెండురోజులు ముఖ్యమంత్రిగా దగ్గర ఉంచుకొని తరువాత చంపివేశారు అనే అభియోగం మోపారు. ప్రాణం పోసిన ఆయన భార్యమీద అభియోగం మోపి అధికారం నిలబెట్టుకోవడంకోసం కుటిల రాజకీయం చేయడం జరిగింది.

(ఇంటరప్షన్)

మానసికంగా, రాజకీయంగా ఆయనను చంపిన చంద్రబాబు దోషా, ప్రాణం కాపాడి ఆదుకున్న నేను దోషా అన్న నిజానిజాలు బయటకు రావాలంటే సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, మేము గతంలో కూడా చెప్పాము. గౌరవ సభ్యురాలు సి.బి.ఐ. ఎంక్వయిరీ కావాలని అడుగుతున్నారు. ఎన్.టి.ఆర్. అంటే మనకందరికీ ఎంతో గౌరవం. వారు మా అందరినీ నాయకులుగా తయారుచేసిన

మహానాయకుడు. ఆయన ఇప్పటికి కూడా ఈ రాష్ట్ర ప్రజలేకాక దేశప్రజలందరి ప్రేమ ఆత్మాభిమానాలు చూరగొన్న నాయకుడు. అటువంటి వ్యక్తి మరణంపై సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయాలని అడగడం, ఒక గౌరవనీయమయిన వ్యక్తిని ఈ విధంగా అగౌరవ పరచడం న్యాయం కాదు. ఏది ఏమయినా ఈ రోజు నిజం అందరికీ తెలుసు. వారు ఎలా చనిపోయింది, ఎందుకు చనిపోయిందీ ఎవరు బాధిస్తే చనిపోయిందీ, ఎవరు వచ్చిన తరువాత ఆయన ఆరోగ్యం చెడిపోయిందో ప్రజలకు తెలుసు. వాస్తవానికి వారు చనిపోయిన తరువాత కూడా వారి కుటుంబసభ్యులకు గానీ, మిత్రులకు గానీ ఎవరికీ చెప్పకుండా కాంగ్రెస్‌వారికి ఎవరు ఫోన్లు చేశారో, ఇక్కడ వున్న మాజీ ముఖ్యమంత్రికి ఎవరు ఫోన్లు చేశారో గౌరవ సభ్యురాలికి బాగా తెలుసు. ఆ విషయాలు అవసరం లేదు. ఇంకా అగౌరవపరచవలసిన అవసరం లేదు. దీనిని గురించి చర్చించవలసిన అవసరంలేదు. ఇప్పటికీ రామారావుగారు మా నాయకుడని చెప్పుకొంటూ వారి ఆశయాలు, సిద్ధాంతాలు అమలుచేయడంకోసమే ఈ ప్రభుత్వం కృషిచేస్తున్నది తప్ప మరొకటి కాదు. సి.బి.ఐ.కి ఇవ్వడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. అధ్యక్షా...

ఛైర్మన్:- లేచిన వెంటనే ఇవ్వాలనేమీ లేదు. మంత్రిగారు జవాబు ఇస్తున్నారు. ఈలోపల మీరు వేసే ప్రశ్న మర్చిపోతారా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, తమరి అధ్యక్షతలో ఈ సభలో ఇప్పుడు చర్చింపబడిన అంశం ఎంతో గౌరవనీయులైన కీర్తిశేషులయిన మన మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి వ్యక్తిత్వం. పార్టీలకు అతీతంగా ప్రజలందరూ కూడా గౌరవించే విధంగా ఈ ఆంధ్రరాష్ట్రంలో అత్యంత ప్రధానమయిన పాత్రను పోషించిన మహానీయుడు, గౌరవనీయుడు. అటువంటి వారి గురించి వారి భార్యగానీ, వారి పార్టీమిత్రులు గానీ, వారి మాజీ సహచరులుగానీ ఎవరయినా గానీ వారి మరణం గురించి చర్చనీయాంశం చేసి సభయొక్క సమయం వృధాచేయడం, సభాసాంప్రదాయానికి గౌరవం కాదు కాబట్టి ఇది రికార్డుల నుండి తీసివేయాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- పరిశీలిస్తాము.

Sri Gade Venkat Reddy:- Sir, I am not going to enter into any controversy here. It is purely internal matter. ఇప్పుడు రాజేశ్వరరావుగారు చెప్పిన విషయాల గురించి కానీ, పార్టీ ఇంటర్నల్ మ్యాటర్స్ గురించి కానీ, వారి ఫ్యామిలీ విషయంలో గానీ రామారావుగారు ఎలా చనిపోయినారు అనే విషయంలోకి పోదలచలేదు. ఇందులో హోంమంత్రిగారు మాజీ ముఖ్యమంత్రిగారి పేరును తీసుకొని రావడం దురదృష్టకరం. మాకు దీనితో ఎటువంటి సంబంధం లేదు.

ఛైర్మన్:- మంత్రిగారు పేరు చెప్పలేదండీ.

11.20 ఉ. (ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్:- అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన సమస్య. ఎందుకంటే.

(శ్రీ గాదె వెంకటరెడ్డిచే అంతరాయం)

ఛైర్మన్:- (ప్రతిపక్ష సభ్యులతో) మీరు సరిగా వినలేదండీ, ఆయన ఎవరి పేరు చెప్పలేదు.

శ్రీ డి. నరేంద్రకుమార్:- అయ్యా, జీరో అవర్‌లో కూడా మా సమస్యల గురించి మాట్లాడ నివ్వకపోతే ఎట్లా? రాకరాక వచ్చిన అవకాశం. మమ్మల్ని మాట్లాడనివ్వండి.

ఇది 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ఇష్యూ. విద్యాశాఖ మంత్రిగారు సభలో వుండి వుంటే బాగుండేది. ఆయన లేరు కాబట్టి ఈ సమస్యపై ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు రావలసిన అవసరం వుంది.

(శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ గాదె వెంకటరెడ్డి, శ్రీ డి. నాగేందర్, శ్రీ ఎస్. సాంబయ్య, శ్రీ జి. వెంకటరెడ్డి, శ్రీ జె.సి. దివాకరరెడ్డి స్పీకర్ పోడియంవద్దకు వెళ్ళారు.)

Sri Gade Venkat Reddy:- You should give chance to me.

Chairman:- No, Please. I cannot allow. హోం మినిస్టర్‌గారు ఎవరిపేరూ చెప్పలేదు. ఆయన ఎక్స్-సి.ఎం. అన్నారు, ఎక్స్ సి.ఎం. అంటే ఎవరు? మీరు క్రిందకు దిగి వెళ్ళండి. You cannot behave like this.

Sri Gade Venkata Reddy:- We know how to behave.

ఛైర్మన్:- హోమ్ మంత్రిగారు ఎవరిపేరూ చెప్పలేదు. ఎక్స్ సి.ఎం. అంటే ఎవరు? ఆయన పేరు చెప్పారని మీరంటున్నారు కానీ ఆయన పేరు చెప్పలేదు. You cannot misuse the time of the House.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేము ఏమి తప్పు మాట్లాడాము? మీరెందుకు మాకు మైకు కట్ చేశారు? మేము అన్‌పార్లమెంటరీగా ఏమీ అనలేదు.

Chairman:- It need not be unparliamentary. Please go to your seats. If somebody misuses the time I cannot allow. First go to your seats.

(కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్ళారు)

నేను ఒక విషయం చెబుతాను. దయచేసి వినండి. It is not a question of individual. Please sit down. I will give time. హోం మినిస్టర్‌గారు ఎవరి పేరూ తియ్యలేదు. అది మీరు సరిగా వినలేదు. ఆయన ఎక్స్-సి.ఎం. పేరు తీసారని మీరు అంటున్నారు. అందుకని నేను మైకు కట్ చేసాను. మాజీ ముఖ్యమంత్రి అంటే ఎవరు? జీరో అవర్‌లో there cannot be any debate. అది తెలిసీ కూడా మళ్ళీ you want to debate in some way or the other. You have no right.

(అంతరాయం)

Please confine yourself to the subject.

Sri Gade Venkata Reddy:- I strongly protest.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, ఆయనను ఆ సెన్టెన్స్ పూర్తి చేయనివ్వండి...

Chairman:- Please take your seat.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు - ఎవరైనా, ఏ పార్టీవారైనా .....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇక్కడ మాకు మైకు ఇచ్చిన తరువాత ఆయన మాట్లాడితే ఎట్లా?

Chairman:- Please sit down. You cannot demand.

Sri P. Ashok Gajapathi Raju:- There is a method of behaviour. Now, rules clearly state as to how we are expected

శ్రీ డి. నాగేందర్:- మీరు ఎంత సమయం వేస్ట్ చేస్తున్నారో రికార్డులలో చూడండి. ఈ హౌస్‌లో ఆయనే ఎక్కువ సమయం వేస్ట్ చేస్తున్నారు.

(తీవ్ర అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have not completed my point of order. కొందరు సభ్యులు జీరో అవర్‌ను క్యాంటీన్లో చేస్తే, క్యాంటీన్లో చేయడానికి అవకాశం తమరు కట్ చేశారు. కనుక తమరి పోడియమే ఎక్కుతున్నారు. You are the repository of this august House. It is the duty of the whole House to respect the Chair. Now, filibustering in this fashion and walking on to the Podium. ఈరోజు ప్రత్యేకంగా పొద్దున్న నుంచి చూస్తూ వస్తున్నాము. There is something called Parliamentary behaviour. It is our duty to protect the Chair.

I request for a ruling from the Chair on the behaviour of Members.

Sri Gade Venkata Reddy:- Including the Parliamentary Affairs' Minister.

Sri P. Ashok Gajapathi Raju:- Including my behaviour? The Legislative Affairs Minister has never gone to the Podium. He has requested to include the Legislative Affairs Minister also. People of the State are watching as to who are wasting the time of the august House and who are going against the rules and parliamentary practices. దీనికి క్లారిటీ రావడం చాలా అవసరం· దయచేసి తమరు రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టరుగారు చెప్పింది విని మీరు రూలింగు ఇస్తే ఎట్లా? మాకు కూడా అవకాశం ఇవ్వండి·

ఛైర్మన్:- రూలింగు ఇస్తున్నానని ఎవరు చెప్పారు?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఆయన చెప్పగానే మీరు చెబుతుంటే రూలింగు ఇస్తున్నారనుకున్నాను·

ఛైర్మన్:- మీరు అట్లా అనుమానపడకుండా కూర్చోండి· అందరు సభ్యులకీ నేను మనవిచేసేది ఏమిటంటే, రూల్స్ ప్రకారం జీరో అవర్‌లో డిబేటు వుండదు· గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన ఇస్యూను గవర్నమెంటులో కన్‌సెర్న్డ్ మినిస్టర్ వుండి ఆయనకు నాలెడ్జ్ వుంటే సమాధానం చెబుతారు· మినిస్టర్‌గారు ఇచ్చిన జవాబుపైన కాని, వేరే సభ్యులు రెయిజ్ చేసిన మేటర్‌పైన కాని ఇంకొక సభ్యుడు రెయిజ్ చేయడానికి మన రూల్స్‌లో ఎక్కడా పర్మిషన్‌లేదు· అది సభ్యులందరూ తెలుసుకోవాలి· సభ్యులందరికీ తెలుసు· సభ్యులు మరీ మరీ ప్రశ్నిస్తే, ఇక్కడ స్పీకరు స్థానంలో వుండి సమయం ఇస్తే దానికి మిస్ - యూజ్ చేయకూడదని నా విన్నపము· ప్రతి మెంబరూ రూల్స్ పరిధిలో వుండి నడుచుకున్నట్లయితే సభాకార్యక్రమాలు సక్రమంగా నడుస్తాయి· ఈరోజు 50 నిమిషాల సమయం వృధా చేసుకున్నాము· అంతకంటె వృధా చేసుకోకూడదని నా కోరిక· సమయపాలన చేయమని కోరుతున్నాను· మేము కూడా సమయం ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము· వెంకటరెడ్డి గారూ, తొందరగా ముగించండి·

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సర్, నేను మీరు చెప్పినదాంతో ఏకీభవించే వాడినే, పాటించేవాడినే· జీరో అవర్ అన్నపుడు, మినిస్టర్‌గారు నోట్ చేసుకుని సమాధానం చెబుతారు, మేము క్వశ్చన్ చేయడానికి వీలు లేదు· I am not differing with you, Sir. కానీ ఆన్సర్ చెప్పేటపుడు ఒక పార్టీమీద కాని, ఒక వ్యక్తి మీద కాని

ఆక్యుజేషన్స్ మానుకోవాలని ట్రెజరీ బెంచెస్‌ను కోరుతున్నాను· దానిమీద తమరు రూలింగు ఇవ్వాలి· అటు అశోక్‌గారు కావచ్చు, మంత్రివర్గ సభ్యులు కావచ్చు, ఇంకొకరు కావచ్చు, ఈ శాసనసభలో అందరూ సమానం అనే మాట మరచిపోకూడదు· ప్రతి విషయంలోనూ ప్రొవకేటింగ్ స్టేట్‌మెంట్స్ ఇవ్వడం సాంప్రదాయంకాదు· అశోక్ గజపతిరాజుగారు బిహేవియర్ గురించి మాట్లాడుతున్నారు· ఆ బిహేవియర్ గురించి మాకూ తెలుసు· ఆయన ఎట్లా చేస్తున్నారో, మేము ఎట్లా చేస్తున్నామో మాకు తెలుసు· దీనిమీద కూడా రూలింగు ఇవ్వాలి· I strongly condemn the statement of the Home Minister that an ex-Chief Minister is involved in the case of murder of N.T.R.

శ్రీ డి· నరేంద్రకుమార్:– అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన సమస్య····

(శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతిచే అంతరాయం)

ఛైర్మన్:– మీరు మాట్లాడారు, సమాధానం వచ్చింది· తరువాత You cannot debate further.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– వారు నన్ను అవమానం చేసారు· దీనిమీద మీరు రూలింగు ఇవ్వాలి· నేను న్యాయం అడిగాను· గౌరవనీయ హోమ్ మంత్రిగారిని సి·బి·ఐ· ఎంక్వైరీ వేయమని అడిగాను·····

ఛైర్మన్:– ఇదేమీ బాగోలేదండీ, మీరు కూర్చోవాలి·

శ్రీ డి· నరేంద్రకుమార్:– అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలలో జరిగిన అక్రమాలను, అవినీతిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఎన్నో మార్పులు చేసింది కాని, ఈనాడు కొంతమంది వ్యక్తులు ఎంతోమంది, లక్షలాది విద్యార్థుల భవితవ్యాలతో ఆటలాడుకుంటూ వుండడం ఎంతో విచారకరమైన విషయం·

(అంతరాయం)

11·30 ఉ· ఛైర్మన్:– సభలో ఎవరిని ఎవరూ అగౌరవ పరచడానికి వీలులేదు· అలా జరగకూడదు· మీరు మీకు అవమానం జరిగినట్లు చెబుతున్నారు· అలా భావిస్తే, అందుకుగాను మీరు ప్రివిలేజ్ మోషన్ వారిస్తైన స్పీకర్‌గారికి ఇవ్వవచ్చు· మీరు కూర్చోండి· మీకు అవకాశం ఇచ్చినప్పుడు ఇతరులు మిమ్ములను మాట్లాడనివ్వకుండా ఇబ్బంది పెట్టలేదుకదా?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– హోమ్ మినిస్టరే మళ్లీ అవమానపరచారు····

ఛైర్మన్:– మీరు ఒక సమస్య లేవనెత్తారు· వారు చెప్పారు· పర్సనల్ ఇష్యూస్ రైజ్ చేయకూడదని నేను మొదటే చెప్పాను· 'జీరో' అవర్‌లో ప్రజా సమస్యలను

లేవ నెత్తాలి. అయినా మీరు పర్సనల్ ఇష్యూస రైజ్ చేశారు. దానిపై ప్రభుత్వం తరపున హోమ్ మినిస్టర్ వారివద్ద ఉన్న సమాచారం మేరకు జవాబు చెప్పారు. అది మీకు నచ్చకపోతే దానిమీద మాట్లాడడానికి ఆస్కారంలేదు. కాబట్టి ఇటువంటి ప్రశ్నలు అడగకుండా ఉంటే బాగా ఉండేది.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):– అధ్యక్షా, గుంటూరు జిల్లాలో 10వ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీకి సంబంధించిన విషయం. ఒక క్రమ పద్ధతిలో ఒక ముఠా ఈ పరీక్షలు జరిగినన్ని రోజులు ఈ ప్రశ్నా పత్రాలు బయటకి తీసుకురావడం.......

ఎన్. లక్ష్మీపార్వతి:– నాకు అడుగడుగునా అవమానం జరుగుతోంది, దయచేసి న్యాయం చేయమనండి....

శ్రీ డి. నరేంద్రకుమార్:– ఆమె తన హక్కులను రక్షించాలని అడుగుతోంది. ఇక్కడ నేనూ మాట్లాడుతున్నాను. నాకు మైక్ ఇచ్చారు... నన్ను తమరు మాట్లాడ మంటున్నారు. ఆమె అక్కడ మాట్లాడుతున్నారు. ఇలా అయితే నేను మాట్లాడేది మినిస్టర్‌గారికి అర్థం కాదు.....

ఛైర్మన్:–గౌరవ సభ్యులు ఫ్లోర్ లీడర్స్ చెప్పారు. అయినా అమ్మా, మీరు అర్థం చేసుకోకపోతే ఎలా? ఇంత మంది పెద్దలు ఉదయం నుండి మాట్లాడారు, అయినా మీరు అర్థం చేసుకోకపోతే ఎలా?

శ్రీ డి. నరేంద్రకుమార్:– లక్ష్మీపార్వతిగారు మహిళలను గౌరవించాలని చెబుతున్నారు. మేము మాట్లాడేటప్పుడు అడ్డు రావద్దని వారికి చెప్పండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– నాకు అవకాశం ఇప్పించండి...

ఛైర్మన్:– నేను మీకు అవకాశం ఇస్తాను. ముందు మీరు కూర్చోండి. ఈ జీరో అవర్‌లోనే అవకాశం ఇస్తాను.

ఎన్. లక్ష్మీపార్వతి:– విషయం ఇప్పుడే జరిగింది. ఇప్పుడే అవకాశం కల్పించండి. తరువాత ఇస్తామంటే ఎలా?

(అంతరాయం)

అధ్యక్షా, తమరిద్వారా నా సమస్య చెప్పుకోవడం జరిగింది. ఈ సభలో నాకు అవమానం జరగకుండా ఉండాలని కోరుకున్నాను. నేను వారిని విమర్శించడం, వారు నన్ను విమర్శించడం.......

(అంతరాయం)

ఇద్దరి నాయకులు ఒకరే. అందరమూ వారిని గౌరవిసస్తున్నాము, చెప్పుకొంటున్నాం. అటువంటి నాయకులమీద ఈ విధమయిన అభియోగాలు చేస్తూ, రోజూ సభలో ఆయన భార్యని అవమానపరుస్తున్నారు. దీని మీద వారు ఎంక్వయిరీ వేస్తే ఎవరు దోషులో తేలిపోతుంది. ఈ బాధనుండి నాకూ విముక్తి కలిగించినవారు అవుతారు. అందుకుగాను దానిమీద ఎంక్వయిరీ చేయించమని గౌరవనీయులయిన మంత్రిగారిని కోరుకున్నాను. అందుకు మంత్రిగారు పిశీలిస్తాము లేకపోతే మీకు అవమానం జరగకుండా చూస్తాను అనే మాట వారు తమద్వారా చెప్పవలసిందిపోయి తిరిగి వారే వారి బాధ్యత మరిచిపోయి శాసనసభ్యురాలిని ఈ విధంగా అవమానపరచడం ధర్మమా? వారే అభియోగాలు మోపితే ఎలా? "కంచే చేను మేస్తే, కాపు ఏమి చేస్తాడు" నాకు న్యాయం ఏమి చేస్తారు?

ఛైర్మన్:- మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫేర్స్, ఆమె గౌరవానికి భంగం కలగకుండా చేస్తారా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అందరిని గౌరవపరచే బాధ్యత అందరిమీద ఉంది. మేము సభలో గతంలో ఎవరిని అగౌరవపరచలేదు. మచ్‌లెస్ ఇన్‌దిస్ హౌజ్, ఎవరిని అగౌరవ పరచము ఈ హౌజ్. అందరి గౌరవాన్ని కాపాడతాము. అయితే ఒక పాయింట్ తమ దృష్టికి తీసుకురాదలచాను. రూల్ 283 ప్రకారంగా 'The Speaker after having called the attention of the House to the conduct of a member who persists in irrelavance or in tedious repetition......." ఇర్రెలవెన్స్ ఎందుకు, ఈ టీడియస్ రిపిటేషన్ అనేది వస్తోంది. మాకు అర్థం కాని పరిస్థితికి హౌజ్‌ని తీసుకువస్తున్నారు. This is nothing but wilful misconduct by some Members in this House. మా అందరికి ఎలా ప్రవర్తించాలనేది బాగా తెలుసు. అసలు ఏమి జరిగిందో అందరికి తెలుసు. **There is** nothing to be repeated.

(అంతరాయం)

ఛైర్మన్:- మీ గౌరవానికి భంగం కలగకుండా ప్రభుత్వం తరఫున వారు చేస్తాము అన్నారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- హోమ్ మినిస్టర్‌గారు నన్ను అగౌరవ పరచినందుకు ఏమి చెబుతారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను ఎవరిని అగౌరవపరచాలనే ఉద్దేశ్యంతో మాట్లాడలేదు. గౌరవసభ్యులు లేవనెత్తారు. పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఎన్.టి.ఆర్. గారంటే అందరికి గౌరవం. దేశంలో, రాష్ట్రంలో ఎంతో సేవ చేసిన పెద్దలు. అందుకు సంబంధించి సి.బి.ఐ. ఎంక్వయిరీ చేయించడం న్యాయం కాదు. అలా అగౌరవపరచడం మంచిదికాదు. సి.బి.ఐ. ఎంక్వయిరీ అవసరంలేదని నేను చెప్పడం జరిగింది. వారిని అగౌరవపరచింది

ఏమిటి? నేను అసలు ఒక్కటే అన్నాను. ఎందుకు వారి ఆరోగ్యం పాడయ్యింది, ఎవరు వచ్చిన తరువాత అయ్యింది అనేది ప్రజలకు తెలుసు. దానిమీద ఎంక్వయిరీ ఎందుకు చేయాలని అడిగాను, అది అగౌరవపరచినట్లు ఎలా అవుతుంది?

శ్రీ డి. నరేంద్రకుమార్:- అధ్యక్షా, 10వ తరగతి పరీక్షా పత్రాలలో ఎటువంటి అక్రమాలు, అవినీతి జరగకూడదనే ఉద్దేశ్యంతో ఒక కృత నిశ్చయంతో, ఆ విధానంలో రాష్ట్రప్రభుత్వం చూస్తూ ఉంటే, కొంత మంది వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి ఈ ప్రశ్నా పత్రాల లీకేజీ చేయడం జరిగింది. వాటికి సంబంధించిన జవాబులు వ్రాయించి అమ్ముకుని, మా గుంటూరు జిల్లాలో అది ఒక రాకెట్‌గా ఏర్పడి తయారు చేస్తున్న విషయం మీ దృష్టికి తేదల్చుకున్నాను. లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించిన విషయం. ముఖ్యంగా నర్సరావుపేట ప్రధాన కేంద్రంగా ఒక టీచర్ అంటే అంధ విద్యార్థులకు ఉన్న ఇన్విజిలేటర్ ప్రశ్నా పత్రాన్ని అక్కడున్న ఫ్యాన్ ఇతర విద్యార్థుల ద్వారా బయటకు పంపించి ఒక కౌన్సిలర్ ద్వారా దానికి సమాధానాలు వ్రాయించి గత వారం రోజులుగా ఈ పరీక్షలు నిర్వహించిన అన్ని రోజులు అక్కడ ఒక ముఠాగా ఏర్పడి కొన్ని లక్షలాది రూపాయలు చేతులు మారిన విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రధానంగా ఎవరియతే ఇందులో ఉన్నారో, అంటే రెవెన్యూ అధికారులు అప్పుడు విచారణకి వెళ్ళారు. అక్కడ ఉన్న కౌన్సిలర్ వేశారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారంగా చెబుతున్నాను. వెంకటరెడ్డిగారికి కోపం వస్తుందేమో? కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్ ఆయన. రెవెన్యూ అధికారులు విచారణ జరిపారు. ఆ విచారణ బయటకు రాకుండా చూడడానికి అక్కడ ఉన్న కొంత మంది పెద్ద మనుషులు రెవెన్యూ అధికారులను విచారణ జరపకుండా ఆపినట్లు తమ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి ఈ విషయంలో ఎవరికి సంబంధించిన వ్యక్తులు ఉన్నారో వారిపై విచారణ జరిపి దానికి బాధ్యులయిన వ్యక్తులను అరెస్ట్ చేయాలి. ఇది లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించింది. కొంత బాధ్యతగల వ్యక్తులు ఈ విధంగా కంచే చేను మేసినట్లు చేస్తే ఎలా? ఇటువంటి విషయంలో ప్రభుత్వం చూస్తూ ఉండడం విచారకరమయిన విషయం. దీనిమీద సి.ఐ.డి. విచారణ జరిపించి, బాధ్యులయినవారిపై చర్యలు గైకొంటారా?

శ్రీ కె. శ్రీహరి:- గౌరవసభ్యులు తెలియజేసిన వారిమీద విచారణ జరుగుతోంది. విచారణ నివేదిక తెప్పించుకొని వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఎం. రంగారెడ్డి:- అధ్యక్షా, విజయవాడ రాష్ట్ర రహదారి మీద దాదాపు 202 ఎకరాల భూమిలో 'ఆటో నగర్' పేరుతో అక్కడ లారీ ట్రాన్స్‌పోర్టర్స్ వేలాదిమందికి బినామి పేర్లతో ప్లాట్లు అలాట్ చేయడం జరిగింది. అయితే అక్కడ 202 ఎకరాలలలో

11.40 ఉ. | కేవలం ట్రాన్స్‌పోర్టర్లకు మాత్రమే ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఆ సంస్థని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా దానిని అధిగమించడానికి ఇచ్చారు. కానీ నేడు అక్కడ ప్లాట్లు ప్లాట్లుగానే ఉన్నాయి. బినామీ పేర్లతో ఉన్నాయి. ఈ అంశాన్ని అనేక పర్యాయాలు ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకు చర్యలు గైకొనలేదని తెలియజేస్తున్నాను.

విజయవాడ నేషనల్ హైవేకి అనుకొని ఉన్న ఈ ప్లాట్లు రూ. 5 వేలు కనీస ధర ఉంటే లోపాయకారిగా ఈనాడు 5 వందల రూపాయలుగా చూపి కొంతమంది బినామీ పేర్లతో చేస్తున్నారు. ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదు. వెంటనే ఈ విషయమై ప్రభుత్వం దర్యాప్తు జరపాలి. ఆటోనగర్‌లో ఎంతమంది ట్రాన్స్‌పోర్టర్స్‌కి ఇచ్చారు. ఎంత మంది బినామీ ట్రాన్స్‌పోర్టర్స్ ఉన్నారు. అసలు బినామీ ట్రాన్స్‌పోర్టర్స్ ఉన్నారా? లేరా? తెలియజేయాలి.

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్దిపేట):- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చిన సమాచారాన్ని నేను నోట్ చేసుకొన్నాను. త్వరలో ఈ విషయమై సమావేశాన్ని ఏర్పాటు చేస్తాను. గౌరవ సభ్యులను కూడా ఆహ్వానిస్తాను. సమగ్రంగా విచారణ జరిపించి చర్యలు తీసుకొంటాను.

శ్రీ ఎం. రంగారెడ్డి:- అధ్యక్షా, ఈ విషయాన్ని గతంలో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను. ఈ రోజు ట్రాన్స్‌పోర్టర్లు ఎంతమంది ఉన్నారు? అసలు ట్రాన్స్ పోర్టర్లు ఎంతమంది ఉన్నారో, బినామీ ట్రాన్స్‌పోర్టర్లు ఎంతమంది ఉన్నారో చెప్పలేని పరిస్థితి ఉంది. మీరు వారము రోజులలో సమావేశము ఏర్పాటు చేస్తారా? అవసరమైతే మీరు ఆ ప్రదేశాన్ని సందర్శించండి. మీకు అక్కడ ఉన్న పరిస్థితులు గోచరమౌతాయని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. ఎర్రంనాయుడు:- అధ్యక్షా, చోడవరంలో రహదారి వెడల్పు కార్యక్రమమని చెప్పి భీమునిపట్నం, అనకాపల్లి నుండి చేపట్టగా రోడ్డు ప్రక్కనగల చిన్న చిన్న ఇళ్ళవాళ్ళు బలైపోయారు. ఎప్పుడైతే వెకేట్ చేయించారో అప్పుడు వారికి సరైన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. దాదాపు వంద ఇళ్ళను చంద్రబాబునాయుడు గారు పేదలకు గ్రాంట్ చేయడం జరిగింది. కానీ చిన్న చిన్న బడ్డీలు దాదాపు 350 పోయాయి. ప్రభుత్వపరంగా 164 బడ్డీలు మాత్రమే ఉన్నాయిని నివేదికలో తెలిపారు. కాబట్టి ప్రభుత్వ అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో నివేదిక తెప్పించుకొని ఉత్తర్వులు జారీ చేసి మిగిలిన వారిని కూడా ఇంక్లూడ్ చేయాలి. ఎవరైతే పేద వారు ఉన్నారో వారికి 50 శాతం కాంట్రిబ్యూషన్‌తో చేస్తామని చెప్పారు. పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా అంతరం కలసి వీరికి (పేదవారికి) ఇప్పించాలి. వీరికి పంచాయితీ స్థలాలు ఇప్పించాలి. సీతారామయ్య మెమోరియల్ పార్క్ ప్రక్కన, ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన, గ్రామపంచాయితీ కార్యాలయం ప్రక్కన, ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఎదుట తదితరచోట్ల స్థలాలు ఉన్నాయి. వీటిలో రిహాబిలిటేట్ చేయడానికి కలెక్టర్‌కి పంపించారు. ప్రభుత్వ స్థలాలు ఇటువంటివి ఏమైనా ఉంటే అటువంటి చోట్ల రిహాబిలిటేట్ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. పేదవారికి అన్యాయం జరిగిందని కూడా చెప్పారు. కాబట్టి చర్యలు చేపట్టండి జిల్లాపరిషత్ గోడ ప్రక్కన విశాలమైన స్థలం ఉంది. అలాగే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ప్రక్కన, పోలీస్ గ్రౌండ్స్ వద్ద, సబ్ ట్రెజరీ ఆఫీసు ప్రక్కన స్థలాలు ఉన్నాయి. వీటిని పేదలకు ఇప్పించండి. రెవిన్యూ శాఖ క్రింద వచ్చే అంబేద్కర్ షాపింగ్ కాంప్లెక్స్ విషయమై ఒక నివేదికను ముఖ్యమంత్రి గార్కి సమర్పించడం జరిగింది.

48 మంది ఎస్.సి.లు (చెప్పులు కుట్టుకొనేవారు) బడ్డీలను కోల్పోవడం జరిగింది వీరికి ఎస్.సి. కార్పొరేషన్‌ద్వారా పూర్తి సహాయసహకారాలు అందించాల్సినదిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలిపినట్లుగా కలెక్టర్‌గారితో సమావేశము ఏర్పాటు చేశాము. 5 6 స్లెట్స్ అలాట్ చేయడం జరిగింది. పంచాయితీ ద్వారా షాప్స్‌కట్టి, ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఇచ్చిన కోటి రూపాయలను పంచాయితీలకు కేటాయించి పేదవారికి బంకులు కోల్పోయిన వారికి షాప్స్ కట్టించాలని అనుకొంటున్నాము. ఆర్.టి.సి. కాంప్లెక్సుల్లో కూడా షాప్స్ కట్టించి ఇవ్వాలని అనుకొంటున్నాము. అక్కడ ఉన్న పేద వారికి న్యాయం చేయాలని అనుకొంటున్నాము గౌరవ సభ్యులు పూర్తి స్థాయిలో సమాచారం పంపిస్తే రోడ్డు వైడెనింగ్‌లో నష్టపోయిన వారికి సహాయం చేయడం జరుగుతుంది. ఇళ్ల గురించి అడిగారు. స్థానిక శాసనసభ్యులు అందరితో సమావేశము ఏర్పాటుచేసి పరిశీలిస్తాము.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూరు):- అధ్యక్షా, ఈ విషయం రెవిన్యూ మరియు మునిసిపల్ శాఖమంత్రిగార్లకు సంబంధించింది. నా నియోజకవర్గంలోని సిరిపూర్ కాగజ్‌నగర్‌లో సర్‌సిల్క్ పేపర్‌మిల్స్ ఉంది. గత 60 సంవత్సరాల క్రితం ఈ ఫ్యాక్టరీ వారు ప్రభుత్వ భూములను లీజ్‌కి తీసుకొని కొంత భాగంలో ఫ్యాక్టరీ కట్టి మరి కొంత భాగం ఖాళీగా ఉంచారు. ఆ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులు గత 50 సంవత్సరాల నుండి ఆ ఖాళీగా ఉన్న స్థలాన్ని ఆక్రమించుకొని కొన్ని పర్మనెంట్ కట్టడాలు, కొన్ని గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. మునిసిపాలిటీ వారు ట్యాక్స్ కూడా వసూలు చేస్తున్నారు. పేపర్‌మిల్లు వారు ఆ స్థలం తమదేనని వీరివద్ద నుంచి కొంత డబ్బు కూడా కలెక్టు చేయడం జరుగుతోంది. నేడు వీరు రిపేర్స్ చేసుకోవాలన్నా, పర్మనెంట్ బిల్డింగ్స్ కట్టుకోవాలన్నా పేపర్ మిల్స్ వారు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ఆయా సంబంధిత పనులను పోలీసుల వారి సహాయంతో ఆపిస్తున్నారు. అక్కడ శాంతిభద్రతల పరిస్థితి ఏర్పడుతోంది. అక్కడ నివశిస్తున్న కార్మికులు ఇళ్లయొక్క ట్యాక్స్ పే చేసున్నా పేపర్ మిల్స్‌వారు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 50, 60 సం.ల నుండి నివశిస్తున్న ఈ కార్మికులకు న్యాయం జరిగేట్లు చూసి వీరికి హోం సైట్ పట్టాలను ఇవ్వాలని కోరుతున్నాను. ఎవరైతే ఇళ్ళు కట్టుకొని నివశిస్తున్నారో వారికి హక్కు కలుగజేయడానికి అనుమతి ఇవ్వాలి. ఆ విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- గౌరవ సభ్యులుల శ్రీ పి. పురుషోత్తమరావుగారు చెప్పిన విషయం రెవిన్యూశాఖ మంత్రిగార్కి సంబంధించింది. అయినప్పటికీ రెవిన్యూ శాఖ మంత్రిగారితో మాట్లాడి సమావేశము ఏర్పాటు చేసి ఆ స్పేస్ ఎవరిది ఏమిటి? చట్టపరంగా కార్మికులకు సంబంధించి చర్యలు తీసుకోవాలో అవి తీసుకొంటాము. గతంలో గౌరవ సభ్యులు కార్మికులకు నీటి సౌకర్యాల గురించి అడిగారు. వారికి నీరు అందించడం జరిగింది. ఈ విషయమ్మై రెవిన్యూ మంత్రిగారితో మాట్లాడి న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, ఇది హోం శాఖమంత్రి గార్కి సంబంధించిన అంశం. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మనమందరం ఎన్నికల నియమనిబంధనలకు కట్టుబడి ఉండాలి. ఇది అందరికీ తెలిసిన విషయమే. అయినప్పటికీ నా నియోజకవర్గంలో ఫస్ట్ లాన్సర్ ఈదా దగ్గర హైదరాబాద్ కలెక్టర్ వారిచే జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఒక పాఠశాల కట్టించాలని సాంఘిక సంక్షేమ శాఖ స్థానిక శాసనసభ్యునికి ఒక్క మాట కూడా చెప్పకుండా అక్కడ నిర్మాణపనులు చేపట్టడానికి వచ్చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో దానిని వ్యతిరేకించడం జరిగింది. వ్యతిరేకించిన ప్రజలను అక్కడున్న అధికారులు ఇబ్బంది

11.50 ఉ. పెట్టారు. కమ్యూనల్ టెన్షన్ వచ్చింది. ఒక కమ్యూనల్ టెన్షన్ హైదరాబాదు సిటీలో ఏర్పడేటువంటి ప్రమాదం వుంది. అక్కడి డి.సి.పి. గౌతమ స్వామిగారు పరిస్థితులను అదుపులోకి తీసుకురావడం జరిగిందని తమద్వారా హోం మినిస్టరు గారికి తెలియజేస్తున్నాను. ఈ విషయంలో వారు స్పందించవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా సుమారు 12 మందిపై ఇల్లీగల్‌గా కేసులు పెట్టారు. 307 అటెమ్ట్ టు మర్డర్ కేసులు పెట్టారు. మూడు పోలీసు స్టేషన్లలో వారికి అటెండెన్స్ పెట్టారు. సిటీలో పోలీస్ స్టేషనలో, కన్సర్న్ పోలీసు స్టేషనులో, డి.సి.పి. ఆఫీసులో అటెండెన్సు పెట్టారు. ఈద్గా గ్రౌండువద్ద కన్‌స్ట్రక్షన్ జరగకుండా చూడాలి. అందుకు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చెప్పమనండి. ఇది ప్రివిలేజ్ అవుతుంది. స్థానిక సభ్యుడనయిన నాకు ఈ విషయం చెప్పలేదు. నేడు నేను అడిగేదేమంటే ఈ రోజు కామన్ మెన్‌మీద వాళ్ళ కేసులు పెట్టారు. వారందరి మీదా కేసులు విత్‌డ్రా చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఇది ఎన్నికల సందర్భంలో జరిగింది. నాగేందర్‌గారు రోజూ నన్ను కలుస్తుంటారు. నాకు చెప్పినట్లయితే నేను సమస్యను పరిష్కరించేవాడిని. వారు నాకు చెప్పినట్లయితే వెంటనే పరిష్కరించేవాడిని.

శ్రీ డి. నాగేందర్:- మేము సొంతపనులపై హోం మినిస్టరుగారిని కలవము. వాళ్ళకు విడిగా చెప్పేదానికన్నా, సభాముఖంగా చెపితే పరిష్కారం దొరుకుతుందని యిలా చెపుతున్నాను. విడిగా వారికి చెప్పినా అది చెవిటి వాని ముందు శంఖం వూదినట్లుగానే వుంటుంది తప్ప మరోటికాదు. సభముందు చెపితేనైనా మీకు సిగ్గు వస్తుందని చెపుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నా యింటికి రమ్మని కాదు నేనన్నది. ముఖ్యమైన విషయాలు వుంటే నాకు చెప్పి వున్నట్లయితే సంబంధిత అధికారులతో చెప్పి సమస్యల పరిష్కారం చేయించేవాడినని అంటున్నాను. చెవిటి వారి ముందు శంఖం ఊదటం అన్నది ఎవరి విషయంలోనో అందరికీ తెలుసు. ఏ విషయంలోనైనా ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి సత్వర చర్యలు చేపడుతుంది, చేపడుతోంది కూడా. మీ ప్రభుత్వం 5 సంవత్సరాల కాలం పరిపాలించినప్పుడు, దాని విధానం అంతా చెవిటి వాడి ముందు శంఖం ఊదిన విధంగా ఉండేది. మేము మాత్రం అలాకాదు. వెంటనే చర్యలు తీసుకుంటున్నాము.

Sri Asaduddin Owaisi (Charminar):- Sir, let the Government withdraw the cases against the innocent people.

Chairman:- Let the Minister discuss with the concerned officers.

Sri Asaduddin Owaisi:- In fact they have booked cases against their own Division President of T.D.P. also.

Chairman:- Please don't make it a debate.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, the whole thing is a very big conspiracy. What is this laying of foundation stone, that too on a Friday, on the Eedgah land? What is the police doing? Why did the Government allow the M.R.O. and the R.D.O. to do the Bhoomi Pooja? Sir, this Government have booked cases against even the President of the Division, belonging to their own party. This is an important matter, Sir. They are all poor people. Justice should be done to them. The Government should order an enquiry at least.

Sri A. Madhava Reddy:- I will discuss the matter with the concerned officers and take action.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా, నాగేందర్ ఎప్పుడు మాట్లాడినా సరే అంటే యిప్పుడే కాదు, ప్రతి రోజూ, ఎవ్వీడే, మీరు కావాలంటే రికార్డ్సు తీయండి. ప్రతిరోజూ మాట్లాడినప్పుడల్లా సిగ్గు లజ్జా అంటూ ఖచ్చితంగా అంటారు. ఇది పద్ధతి కాదు. ఒకసారి అంటే అర్థం వుంటుంది. ప్రతిరోజూ అనడం సభ్యతా, సంస్కారం అనిపించుకోదు. రికార్డ్స నుంచి తొలగించడం, లేక ఆయన సారీ చెప్పడం వంటివి ప్రతి రోజూ జరుగుతున్నాయి. కానీ ఆయన అలా ప్రతిరోజూ సిగ్గులేదనడం, ఆ పదాన్ని వాడడం చాలా అసహ్యంగా వుంటుంది. చూసే వాళ్ళకు అసహ్యంగా, వికారంగా వుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఛైర్మన్:- వారికి వచ్చిన భాష వారు మాట్లాడుతున్నారు.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో 1001 వరి ధాన్యం బాగా పండిస్తారు. దీనిని గత పలు సంవత్సరాలుగా ఫైన్‌కేటగిరీ రైస్‌గా ఎంచి, రేటు బాగా యిచ్చేవారు. భారత ఆహార సంస్థవారు దీనిమీద మంచి రేటు యిచ్చేవారు. ఇప్పుడు దానికి ధర తగ్గించారు. రైతులు నష్టపోతున్నారు. కనుక నేను తమ ద్వారా

కోరేదేమంటే కేంద్రప్రభుత్వంతో మన రాష్ట్ర మంత్రిగారు మాట్లాడి సరైన ధర యిప్పించాలని కోరుతున్నాను. మన మంత్రిగా ఉండిన బాలయోగిగారు యిప్పుడు పార్లమెంటులో స్పీకరుగా వున్నారు. వారు ఆహార మంత్రితో మాట్లాడి మన రైతులకు యిదివరలో యిచ్చేనట్లుగా ఎక్కువ ధరను యిప్పించే ఏర్పాటు చేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ సంవత్సరం ఖరీఫ్ సీజనులో సూపర్ ఫైన్ రైస్‌కు 1001ను 'ఎ' కేటగిరీ క్రిందకు తీసుకుని ఎక్కువ ధరకు యివ్వడంలో కొంత తేడా వచ్చింది. ఈసారి పంటను లెంగ్త్ అండ్ బ్రెడ్త్ తీసుకుని దానిని బి కేటగిరీ క్రిందకు భారత ఆహార సంస్థ నిర్ణయించడం మూలంగా రేటు తగ్గడం జరిగింది. అయితే మొదట్లో ఈ 1001 బియ్యాన్ని 'ఎ' కేటగిరీ క్రింద కొనుగోలు చేసే వారు. ఇప్పుడు ధాన్యం పొడుగు, వెడల్పులను పరిగణనలోకి తీసుకుని బి. కేటగిరీలో కొనుగోలు చేయాలని ఎం.సి.ఎ.సి. వారు ఆదేశాలు యివ్వడంవల్ల రేటు పడిపోయింది. అయితే రైతులు బస్తాకు 30, 35 రూపాయలు నష్టపోవలసి వస్తుందని ముఖ్యమంత్రిగారు స్పందించి కేంద్ర ప్రభుత్వానికి, ఫుడ్ సెక్రటరీకి లెటర్ వ్రాశారు. అలాగే లోక్‌సభ స్పీకరుగారికి మన పరిస్థితులు తెలుసు. వారికి ఈ విషయం స్వయంగా నేను చెప్పడం జరిగింది. స్పీకరుగారు ఫుడ్ మినిష్టర్ బర్నాలా గారిని పిలిపించి మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం తగు ఆదేశాలు త్వరలో యిస్తుందని మేము ఆశిస్తున్నాము.

శ్రీ ఎం. వేంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):- అధ్యక్షా, స్వర్ణ మసూరి విషయంలో కూడా యిలాగే జరిగిందండి. తెలంగాణాలో పండుతున్న ఈ స్వర్ణ మసూరి విషయంలో కూడా మంత్రిగారు స్పందించి, 1001 తో యాడ్ చేసి తగు చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, నల్గొండ జిల్లాలలో మామిడి పంట ఈ సంవత్సరం 10 శాతం కూడా రాలేదు. రాష్ట్రంలో మామిడి పంట పూర్తిగా దెబ్బతింది. రైతులు చాలా యిబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలు తదితరాలవల్ల రాష్ట్రంలో మామిడి పంట దెబ్బతింది. రైతులు పనులు లేకుండా వున్నారు, ప్రభుత్వం ఈ విషయమ్మై ఎంక్వయిరీ చేసి, ప్రత్తి రైతులను ఆదుకున్న విధంగా వీరిని కూడా ఆదుకోవాలని తమద్వారా కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో ఈ యొక్క అంటుమొక్కలు అమ్ముతూ

12.00 మ.

వుంటారు. కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో చిత్తూరు మామిడి అంటే మంచి పేరు వుంది. మా జిల్లాలో ప్రతి సంవత్సరం దాదాపు 10 లక్షల మొక్కలు అంటు కట్టి అమ్ముతుంటారు. అందరికి ఉపాధి లభిస్తుంది. డి.ఆర్.డి.ఎ., వాటర్‌షెడ్ డిపార్టు మెంటు, ఎస్.సి. ఎస్.టి. కార్పొరేషన్ వాళ్ళు అదిలాబాదు జిల్లాలో మొక్క 13/- రూపాయలకు కొని మంచి వెరైటీ అని చెప్పి చిత్తూరు జిల్లాలో 23/- రూపాయలకు

అమ్ముతున్నారు. ట్రాన్స్‌పోర్టేషన్ అన్నీ కలిపి అమ్ముతున్నారు. 10 శాతం మొక్కలు కూడా బ్రతకడం లేదు. చిత్తూరుజిల్లాలో ఉండే రైతులకు ఉపాధిలేకుండా పోతున్నది. 10/- రూపాయలు ఎక్స్‌ట్రా ఖర్చు భరించవలసి వస్తున్నది. మామిడి, వేరుశనగ, వరి పంటలు దెబ్బతినడంవల్ల మొన్న సుబ్రమణ్యం రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు. కలక్టరుకి, రిలీఫ్ కమీషనర్‌కు కాంపెన్‌సేషన్ ఇవ్వమని చెప్పాము. ఈ పరిస్థితి రాకుండా మమిడి పంట మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుందో దానిమీద సమగ్రమైన రిపోర్టు తెప్పించి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మామిడి పంట అనేది రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న మాట వాస్తవమే. ఒక్క చిత్తూరు జిల్లాలోనే కాదు. ప్రకృతి వైపరీత్యాలవల్లే కాకుండా బంగినపల్లి వెరైటీలో ఆల్టర్‌నేటివ్ దుస్థితి వచ్చే టెండెన్సీ కూడా వుంది. ఆ రకంగా కొంత పంట దెబ్బతిన్నది. కాని పల్సు యూనిట్సు మామిడికాయ లేకుండా దెబ్బతినే పరిస్థితి మటుకు అంత భయంకరమైనదికాదు. 10 శాతం మనం ప్రాసెస్ చేయడంలో Not even one per cent of the fruit produced is processed in the State. కాని పంట దెబ్బతిన్న మాట వాస్తవమే. ప్రభుత్వపరంగా ఆలోచించి ఏ రకంగా సహాయం చేయగల్గుతామో ఆలోచిస్తామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. రూరల్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటుకు సంబంధించి నోటు చేసుకొని ఎంక్వైరీ చేయిస్తాము.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- అధ్యక్షా, పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంటు మంత్రిగారు ఇక్కడే ఉన్నారు, వారు చెప్పవచ్చు కదా?

Chairman:- The Government will look into the matter.

Sri K. Vidyadhara Rao:- When the member raises an issue, it should pertain to one subject.

Sri G. Muddu Krishnama Naidu:- This pertains to mango only. We are raising the issue relating to mango. It is not my problem.

Sri K. Vidyadhara Rao:- Sir, it will be looked into.

శ్రీ జె. వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఇది విచారకరమైన సంఘటన నా నియోజక వర్గంలో తుమ్మల బైలు - చింతలలో ఘాట్ రోడ్డులో బస్సుపడి 12 మంది చనిపోవడం జరిగింది. ఇంతకు ముందే అక్కడ గుంటూరులో బస్సుపడి 22 మంది చనిపోవడం జరిగింది. ఈ రోజు ఉదయాన్నే కలక్టరుగారితో మాట్లాడినప్పుడు ఎస్.పి.గారు వాళ్ళు వెళ్ళి చూడడం, వాళ్ళకి సహాయసహకారాలు అందించడం జరుగుతున్నది అని చెప్పారు.

అక్కడ ఘాట్ రోడ్డు న్యారోగా ఉన్నది. దానిని వైడనింగ్ చేయవలసిన పరిస్థితి ఉంది. శిఖరం దగ్గరే శబ్దం వచ్చినప్పుడు డ్రైవర్ కొద్దిగా జాగ్రత్తతో వ్యవహరించి వున్నట్లయితే బహుశ ఈ సంఘటన జరిగి ఉండేది కాదేమో? ఏది ఏమైనప్పటికి జరిగిన దానికి విచారిస్తూ వారికి సానుభూతి తెలియజేస్తున్నాను. ఆర్టీసీ అధికారులు కాని, ఆర్. అండ్ బి. కాని దేవస్థానం అధికారులు కాని అక్కడ రోడ్డును వైడెనింగ్ చేయవలసిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం దీనిపై సక్రమమైన చర్యలు తీసుకొని వాళ్ళందరిని అక్కడ నుంచి తరలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, టీ బ్రేక్ తరువాత దీనికి సంబంధించి స్టేటుమెంటు ఇవ్వబోతున్నాను.

ఛైర్మన్:- టీ విరామంకోసం సభను 15 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(The House was adjourned for Tea-Break
for 15 minutes at 12.04 p.m.)

(The House Reassembled at 12.22 p.m. with
Sri P. Chandrasekhar in the Chair)

Chairman:- The Paper to be laid is deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy in each of the Annual Reports of A.P. Pollution Control Board for the years 1989-90, 1990-91, 1991-92, 1992-93, 1993-94 and 1994-95, in complaiance with Section 39(2) of Water (Prevention and Control of Pollution) Act, 1974 and Section 36 (2) of Air (Prevention and Control of Pollution) Act, 1981.

Chairman:- The Government Bills will be taken up in the afternoon's session at 4.00 p.m.

## సభా కార్యక్రమము

12·20 మ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సిటీ డ్రింకింగ్ వాటర్ సమస్య అధ్యక్షా, స్పీకర్‌గారు రేపు తీసుకుందామని నిన్న అన్నారు.

ఛైర్మన్:- మీరు కోఆపరేట్ చేస్తే తీసుకుందాం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, మంచినీటి కొరత కారణంగా జంట నగరాలు, రంగారెడ్డి జిల్లాలోని 9 మున్సిపాలిటీల ప్రజలు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. 16వ తేదీన ఈ సమస్యను మేము బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో కూడా రెయిజ్ చేశాము. త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని ఆనాడే చెప్పాము. రోజూ ఇది ఎజెండాలో వస్తున్నప్పటికీ రేపు డిస్కస్ చేద్దాం, రేపు డిస్కస్ చేద్దాం అంటూ పోస్ట్‌పోన్ చేస్తున్నారు. ఈ రోజు డిస్కషన్‌కు పెట్టండి, లేదంటే రేపు జీరో అవర్ కాగానే తీసుకోండి.

ఛైర్మన్:- ఈ విషయం తప్పకుండా స్పీకర్‌గారికి ఇన్‌ఫామ్ చేస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-వెస్ట్):- విజయవాడ నగరంలో గత 30 సంవత్సరాలుగా రెవెన్యూ భూములు కొన్ని కొంతమంది పేదల అధీనంలో ఉన్నాయి. ఇందులో కొంతమంది చిన్నవారు, ఉద్యోగులు కూడా ఉన్నారు. వారిలో కొందరికి పట్టాలు ఇచ్చారు. భూకబ్జా కేసులు 10, 15 సంవత్సరాల నుండి ఉన్నాయనే నెపంతో కొంతమందికి పట్టాలు ఇవ్వలేదు. జి.ఓ.నెం. 508 ప్రకారం నిర్ణీత రేటు వసూలు చేసి పట్టాలు ఇవ్వటానికి అవకాశం ఉంది కాబట్టి పట్టాలు ఇచ్చి కేసులను రద్దు చేయమని కోరుతూ అక్కడి ప్రజలు సమర్పించిన పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను.

(గౌరవసభ్యులు పిటిషన్‌ను ఛైర్మన్ గారికి అందజేసారు)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో వికలాంగులకొరకు వికలాంగుల ఆర్థిక సహకార సంస్థ ఏర్పాటుచేయటం జరిగింది. అందులో 408 మంది ఉద్యోగులు 14 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారికి ఈ మధ్యకాలంలో బడ్జెట్ కేటాయించనందున వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారనే నెపంతో జి.ఓ.నం.9 ప్రకారం ప్రభుత్వం ఉద్యోగులను రిట్రెంచ్ చేయాలని ప్రయత్నిస్తుంది. రాష్ట్రంలో ఉన్న సుమారు 7 శాతం వికలాంగులకొరకు పనిచేసే వీరి ఉద్యోగాలు కొనసాగించాలని, నిధులు కేటాయించాలని కోరుతూ ఆ ఉద్యోగులు సమర్పించుకున్న విన్నపాన్ని పిటీషన్స్ కమిటీకి పంపిస్తున్నాను.

(గౌరవసభ్యులు పిటిషన్‌ను ఛైర్మన్‌గారికి అందజేసారు)

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ):- 1100 మంది విలేజ్ ఫారెస్ట్ వర్కర్స్‌ను 1987లో ఆకస్మాత్తుగా తొలగించటం జరిగింది. దీనిపై గతంలో అసెంబ్లీలో సభ్యులు ప్రస్తావించినప్పుడు ముఖ్యమంత్రిగారు ఈ 1100 మంది వర్కర్స్‌కు ఎటువంటి అన్యాయం జరగకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. కాని ఇంతవరకు ఆ వర్కర్స్‌కు ఎటువంటి న్యాయం జరగలేదు. కనుక వారికి న్యాయం జరిపించాలని కోరుతూ తమరిద్వారా ఈ పిటిషన్‌ను పిటిషన్స్ కమిటీకి పంపిస్తున్నాను.

(గౌరవ సభ్యులు పిటిషన్‌ను ఛైర్మన్‌గారికి అందచేసారు)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):- అధ్యక్షా, ఈ పిటీషన్ చిత్తూరు జిల్లా రైతులకు సంబంధించినది. చిత్తూరు జిల్లా తరచుగా కరువుకాటకాలకు గురవు తున్నది. ఈ జిల్లాలో ఎటువంటి పెద్ద ప్రాజెక్ట్‌లూలేవు. అందుకని గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్ట్‌లు తెలుగుదేశం హయాంలో ప్రారంభించటం జరిగింది. దయచేసి ఈ రెండు ప్రాజెక్ట్‌లు పూర్తి చేయటానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలి. ఈ ప్రాజెక్ట్‌లు పూర్తయితే చిత్తూరు జిల్లాకు త్రాగు నీరు, సాగునీరు లభ్యమవుతాయి. ప్రభుత్వం నిధులు కేటాయించి సత్వరమే ఈ రెండు ప్రాజెక్ట్‌లను పూర్తి చేయాలని కోరుతూ మీ ద్వారా ఈ పిటీషన్‌ను పిటీషన్స్ కమిటీకి పంపిస్తున్నాను.

(గౌరవ సభ్యులు పిటీషన్‌ను ఛైర్మన్‌గారికి అందచేశారు)

## హోంశాఖా మంత్రి స్టేట్‌మెంటు: నిజామాబాదు జిల్లా కారాగారమునుండి పారిపోయిన ఖైదీల గురించి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నిజామాబాదు జిల్లా జైలులో విచారణలో వున్న 72 మంది ఖైదీలు భోజనంచేసి, వారివారి గదులకు పంపిన మీదట వారు జైలు సిబ్బందిని కొట్టి 29-3-1998న దాదాపు సాయంకాలం 6-30 గంటలకు జైలు ప్రధాన ద్వారం గుండా పారిపోయారు. ఆ సమయంలో విధి నిర్వహణలో వున్న పోలీసు కాపలాదారు గాలిలోనికి 4 సార్లు కాల్పులు జరిపారు. ఈ సంఘటన జరిగిన సమయంలో జైలు సూపరింటెండెంటు మరియు జైలరు లేరు.

నిజామాబాదు జిల్లా జైలు అధీకృత ఖైదీల సంఖ్య 320. అయితే, 29-3-1998 ఉదయం నాటికి ఖైదీల సంఖ్య 353 వరకు చేరుకున్నది. గాయాలు తగిలిన 6 మంది వార్డర్లను నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. డ్యూటీ అధికారి అయిన డిప్యూటీ జైలరును కూడా చికిత్సకోసం ఆసుపత్రికి పంపడమైనది. ఈ జైలులో అధీకృత గార్డింగు సిబ్బంది సంఖ్య 47. వీరిలో 33 మంది వార్డర్లు, 12 మంది హెడ్ వార్డర్లు మరియు ఒక చీఫ్ హెడ్ వార్డరు వున్నారు. ఖైదీలు పారిపోయిన సమయంలో కేవలం 15 మంది గార్డింగు సిబ్బంది మాత్రం డ్యూటీలో ఉన్నారు.

ఈ సంఘటన జరిగిన కొంత సేపటికి పారిపోయిన ముగ్గురు ఖైదీలను తిరిగి పట్టుకోవడం జరిగింది. మరో ఇద్దరు ఖైదీలను 30-3-1998న పట్టుకోవడం జరిగింది. మరో ఇద్దరు ఖైదీలను 30-3-1998న పట్టుకోవడం జరిగింది. 30-3-1998 సాయంత్రం నాటికి పారిపోయిన ఖైదీల సంఖ్య 67 మంది. పారిపోయిన 67 మంది ఖైదీలలో మెదక్ జిల్లాకు చెందిన ముగ్గురు ఖైదీలు, కరీంనగర్ జిల్లాకు చెందిన ఇద్దరు ఖైదీలు, అదిలాబాదు జిల్లాకు చెందిన ఇద్దరు ఖైదీలు ఉన్నారు. మిగిలిన 60 మంది ఖైదీలు నిజామాబాదు జిల్లాకు చెందినారు.

ఈ దుర్ఘటన గురించి సమాచారం అందిన వెంటనే పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్, హైదరాబాదు రేంజి పోలీసు డి.ఐ.జి., తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రిజన్స్ డి.ఐ.జి.

నిజామాబాదుకు హుటాహుటిన వెళ్ళారు. పారిపోయిన ఖైదీలను తిరిగి పట్టుకోవడానికి ముమ్మరమైన చర్యలు కొనసాగుతున్నాయి. వీరిని పట్టుకోవడానికి పోలీసు ప్రత్యేక బృందాలను నియమించడమైనది. మహారాష్ట్రలోని నాందేడు జిల్లాతోపాటు ప్రక్కనున్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగింది. రాత్రిపూట గస్తీ తిరగడం, తనిఖీలు చేయడం జరుగుతున్నది. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లవద్ద ప్రత్యేక నిఘాను వుంచడమైనది.

ప్రాథమిక విచారణల ఆధారంగా జైలు సూపరింటెండెంటును, జైలరును మరియు మరో ముగ్గురు వార్డర్లను సస్పెన్షనులో వుంచడమైనది. ఇందుకు బాధ్యులైనట్లుగా కనుగొన్న వ్యక్తులను డిస్మిస్ చేయడమవుతుంది. ఈ విషయం గురించి న్యాయ విచారణకు ఆదేశించడమైనది.

పారిపోయిన 67 మంది ఖైదీలు అండర్ ట్రయల్ ప్రిజనర్స్. వారిలో 8 మంది మర్డర్ కేసులో ఉన్నవారు, 5 మంది అటెమ్టు మర్డర్ కేసులో ఉన్నవారు, సెక్షన్ 370 క్రింద ఒకరు, కాన్‌పేజ్ క్రింద ఇద్దరు, తెఫ్ట్ కేసు క్రింద నలుగురు, రాబరీ కేసులో ఆరుగురు, డెకాయిటీ కేసు క్రింద 47 మంది మొత్తం కలిపి 67 మంది పరారీలో ఉన్నారు.

12.30 | శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా,
మ.

ఛైర్మన్:- మినిస్టర్ గారిచ్చిన స్టేట్‌మెంట్‌పైన డిస్కషన్ మొదలుపెడితే అందరు సభ్యులూ మాట్లాడతామంటారు. దీనిపైన డిస్కస్ చేయాలనుకుంటే 304 క్రింద అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. రామయ్య:- ఈ విషయమై 304 క్రింద నోటీసు కూడా ఇచ్చామండీ.

ఛైర్మన్:- ఈరోజు ఉదయం మాట్లాడినప్పుడు మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తే సరిపోతుందన్నారు. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మళ్ళీ దానిమీద డిస్కషన్ అంటే ఎలా? లెంగ్తీ డిస్కషన్ కాకుండా ఒపీనియన్ చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నిన్న హోంమినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ముందుకొచ్చినప్పుడు స్పీకర్‌గారు ఈరోజు వద్దు, రేపు ఇవ్వమన్నారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు మంత్రిగారు శాసన సభ వెలుపల స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు టివీలో రావడం జరిగింది. ఇది ప్రివిలేజ్ క్రిందకు వస్తుంది. మంత్రిగారు

శాసనసభ వెలుపల ఎలా చెప్పారు? శాసనసభ సమావేశంలో ఉన్నప్పుడు సభలోనే చెప్పాలి. ఇది మంచి పద్ధతి కాదు. ఏది చెప్పాలనుకున్నా మంత్రిగారు సభలోనే చెప్పవలసివుండేది. అధ్యక్షా, ఇంతమంది ఖైదీలు పారిపోవడం దేశ చరిత్రలోనే మొదటిసారి. 79 మంది ఖైదీలు పారిపోయారని పేపర్సలో రావడం జరిగింది. మీ గవర్నమెంట్ వచ్చిన తరువాత ఖైదీలు పారిపోవడం ఇది మొదటిసారి కాదు. అనంతపూర్ జైలునుండి, నెల్లూరు జైలునుండి, నల్గొండ జైలు నుండి రాజమండ్రి జైలు నుండి ఖైదీలు పారిపోయారు. రాజమండ్రిలో ఫిబ్రవరి, 1998లో పారిపోయారు. 97, డిసెంబర్‌లో అనంతపురం నుండి పారిపోయారు. 97, డిసెంబర్‌లో నల్గొండలో పారిపోయారు. 98, జనవరిలో, ఇప్పుడు 98, మార్చిలో. గతంలో ఖైదీలు పారిపోయినా హోం మినిస్టర్‌గారు కట్టుదిట్టమైన చర్యలు ఎందుకు తీసుకోలేదు? 72 మంది ఖైదీలు భోంచేసి వారి వారి గదులకు వెళ్ళిపోయిన తరువాత జైలు సిబ్బందిని కొట్టి పారిపోయారని మంత్రిగారు చెప్పారు. జైలు సిబ్బంది బాగా మత్తులో ఉన్న సమయంలో జరిగిందని చెప్పారు. అటువంటి పరిస్థితులలో మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? జైలులో 47 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. గార్డు సిబ్బంది 47 మంది మండవలసివుండగా, కేవలం 15 మంది మాత్రమే ఎందుకున్నారు? మిగతా 32 మందికి లీవ్ ఇచ్చారా? వారు ఎందుకు అక్కడ లేకుండా వెళ్ళిపోవడం జరిగింది? దీనిమీద ఎటువంటి చర్య తీసుకుంటారు? నాలుగుసార్లు కాల్పులు జరిపారంటున్నారు, అయినా తప్పించుకుపోయారంటున్నారు. 320 మంది ఖైదీలే ఉండవలసిన చోట 350 వరకు ఖైదీలను ఆ జైలులో పెట్టారు. వారంతా పేరుపొందిన ఖైదీలు, క్రిమినల్స్. వారు పారిపోయారన్న విషయం తెలిసి నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాల ప్రజలు భయభ్రాంతులవుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో గవర్నమెంట్ శాంతిభద్రతలను ఏవిధంగా కాపాడుతుందో అర్థం కావడం లేదు.

(అంతరాయం)

కాబట్టి నైతిక విలువలు ఉంటే హోంమినిస్టర్ గారు రాజీనామా చేయాలి. హైదరాబాదులో నిన్న నాంపల్లి కోర్టు దగ్గర నడిరోడ్డుమీద మర్డర్ చేశారు. ఆ ఖైదీలు పారిపోతే జైలు సూపరింటెండెంట్, డి.జి.గారు ఎప్పుడు వెళ్ళారు? రెండోరోజు వెళ్ళారు. ఇంత సీరియస్ ఇస్యూ ఉంటే హోమ్ మినిస్టర్‌గారు వెళ్ళలేదు. నిన్ననే బయట ఎనౌన్స్ చేసిన మినిస్టర్‌గారు ఇక్కడ ఎనౌన్స్ చేయడం ఆశ్చర్యంగా ఉంది. హోం మినిస్టర్ గారు దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. 79 మంది ఖైదీలు పారిపోయినందుకు బాధ్యత వహించాలి. ప్రభుత్వానికి సిగ్గులేదని అంటే మీరు బాధ పడతారు. కాని మీరు చేసే పనులు ఎలా ఉన్నాయి? ఇది మా భాషకాదు. వారు చేసే పనుల గురించి రాష్ట్ర ప్రజలకు తెలియజేయడం జరుగుతోంది. ఇంతమంది ఖైదీలు పారిపోతే మీరు ఏంచేస్తున్నారు? దీనికి పూర్తిగా హోం మినిస్టర్‌గారు బాధ్యత తీసుకోవలసి వస్తుంది. శాంతిభద్రతలు హోంమినిస్టర్‌గారి దగ్గర లేదు. అది సి.ఎమ్.గారి దగ్గర ఉంది. కాని జైళ్ల డిపార్ట్‌మెంట్ హోంమినిస్టర్‌గారి

దగ్గరనే ఉంది. కాబట్టి ఆయన నైతిక బాధ్యత వహించి సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని కోరుతున్నాను. దేశంలోనే మొదటిసారిగా ఇంతమంది ఖైదీలు పారిపోవడం జరిగింది. ఇలా బీహార్‌లో గాని,, యు.పి.లో గాని, ఒరిస్సాలో గాని జరగలేదు. కాబట్టి హోం మినిస్టర్‌గారు రాజీనామా చేయాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- స్టేట్‌మెంట్ చాల క్లియర్‌గా ఇచ్చాను. జనార్ధన్‌రెడ్డిగారికి అర్థం కాకుంటే ఏమి చేయాలి? టీవీలో వారు విన్నారో, ఎవరో చెబితే విన్నారో వెరిఫై చేసుకోండి. పేపర్లలో ఈ విషయం వస్తే నిన్ననే స్టేట్‌మెంట్ ఇస్తానంటే స్పీకర్‌గారు రేపు ఇవ్వమన్నారు. అక్కడి అధికార్ల నిర్లక్ష్యంవల్ల ఈ సంఘటన జరిగింది. న్యాయ విచారణ జరిపిస్తామనో, సస్పెండ్ చేస్తామనో చెప్పలేదు. మళ్ళీ ఒకసారి చూసుకోండి. జనార్ధన్‌రెడ్డి గారూ, టీవీలో వచ్చిందో లేదో ఒకసారి వెరిఫై చేసుకోండి.

(అంతరాయం)

ఇక్కడున్న వారందరికీ అర్థం కాలేదంటే అది వేరే విషయం. మీకొక్కరికే అర్థం కాలేదంటే.... టీవీలో ఎటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. చర్య తీసుకుంటామనో, సస్పెండ్ చేస్తామనో చెప్పలేదు. ఖైదీలు 72 మంది పారిపోయి ఆరోజే ముగ్గురు దొరికారు. నిన్న ఇద్దరు దొరికారు. 67 మంది పరారీలో ఉన్నారు. స్టేట్‌మెంట్‌లో వివరంగా చెప్పడం జరిగింది. ఖైదీలు పారిపోయినందుకు మేము సంతోషంగా లేము. వారిని పట్టుకోడానికి సమయం పడుతుంది. పట్టుకుంటాము. ఇది తెలుగుదేశం ప్రభుత్వంలోనే, మాధవరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడే జరగలేదు. గతంలో కూడా జరిగాయి. ఇలా జరగాలని ఎవరూ కోరుకోవడం జరగదు. అధికారుల నిర్లక్ష్యంవల్ల జరిగింది. సంబంధిత అధికార్లను సస్పెండ్ చేశాము. అవసరమైతే సర్వీస్ నుండి రిమూవ్ చేస్తాము. ఇంకా అవసరమయితే జుడీషియల్ ఎంక్వయిరీ కూడా చేయిస్తామని చెబుతున్నాను.

12.40 మ. శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 320 వుంటే అక్కడ అంతకన్నా ఎక్కువే వున్నారు. సాధారణంగా అండర్ ట్రైయల్ క్రిమినల్స్ ఏ జైళ్ళలోనైనా ఎక్కువగానే వుంటారు. రాష్ట్రంలోని జైళ్ళలో శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 950 మంది వుంటే, సుమారు 12 వందల మందిదాకా వున్నారు. జరిగిన సంఘటనపై మేము చాలా బాధపడుతున్నాము, గట్టి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏది ఏమయినప్పటికీ, జనార్ధన్‌రెడ్డిగారు ఒకసారి క్లియర్‌గా చదువుకొని అర్థం చేసుకొంటే బాగుంటుంది. యిచ్చినటువంటి స్టేట్‌మెంట్‌లో చాలా వివరాలు వివరంగా చెప్పడం జరిగింది. మీరు డిమాండు చేయకముందే అన్ని చర్యలు తీసుకొని తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- గౌరవ హోం మినిష్టర్‌గారు యిచ్చినటువంటి స్టేట్‌మెంట్‌కు సంబంధించి.....

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నేను ఒకసారి చదివి వినిపిస్తాను, ఒకసారి నాకు అవకాశం యివ్వండి, మంత్రిగారికి ఒక లైను చదివి వినిపిస్తాను.

ఛైర్మన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీతో చాలా కష్టమండీ, సభా సమయం వృథా అవుతోంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను మీద్వారా మనవి చేసేదేమంటే మంత్రిగారు స్టేట్‌మెంట్ చదువుతూ, 72 మంది ఖైదీలు భోజనం చేసిన తర్వాత, వారివారి గదులకు పంపబడిన మీదట జైలు సిబ్బందిని కొట్టి 29-3-98 దాదాపు 6.30 (సాయంత్రం)లకు జైలు ప్రధాన ద్వారం గుండా పారిపోవడం జరిగిందని చెప్పారు. పారిపోయిన యిద్దరు ఖైదీలను 30-3-98 సాయంత్రం నాటికి పట్టుకోవడం జరిగిందని చెప్పారు. మరో ముగ్గురు పరారీలో వున్నారని చెప్పారు. మొత్తం 72 మంది పారిపోయారని చెబుతున్నారు, యిది ఏమిటో మాకు అర్థం కావడంలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు పూర్తిగా చదువుకొని అర్థం చేసుకోండి. చిన్నపుడు మీకు ఎవరు చదువు చెప్పారో నాకు తెలియదు, మీదేం తప్పు లేదు గాని మీకు విద్యాబోధన చేసిన పంతులుగారిది తప్పు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు ఎక్కడ చదువుకున్నారో ఏమోగాని, జైళ్లల్లో వున్న ఖైదీలంతా పారిపోతున్నారు, రెండు వందల మంది మీద వున్న కేసులను మాఫీ చేయించారు.

(అంతరాయం)

శ్రీ కె. సుబ్బరాజు:- ఈ జరిగినటువంటి సంఘటనపై న్యాయ విచారణ ఆదేశించడం హర్షనీయమయిన విషయం. అయితే మంత్రివర్యులు యిచ్చినటువంటి స్టేట్‌మెంట్‌లో వున్న స్పిరిట్ ప్రభుత్వ చేతల్లోలేదు. జరిగినటువంటి ప్రమాదకరమయిన, ఆందోళనకరమయిన ఈ అంశంపై ప్రభుత్వం, సరే, ఏదో చేస్తామని చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు ఈ శాసనసభ ప్రారంభం అయిన నాటినుంచి జరిగిన సంఘటనలలో యిది రెండవది. రెండు మూడు మాసాల క్రితం రాజమండ్రి జైలులో కూడా పారిపోయారు. అదేవిధంగా నిజామాబాదులో 72 మంది ఖైదీలు పారిపోయారు. ఈ ఖైదీలు బయటకు రావడంవల్ల జిల్లాలో చాలా ఆందోళకరమయిన పరిస్థితులు ఏర్పడవచ్చని ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులు అవుతున్నారు. జిల్లాలోని పరిస్థితులను పరిశీలన చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని గతంలో చెప్పారు. జైళ్ల అధికారులకు, ఖైదీలకు మధ్య సన్నిహితం పెరగడంవల్ల తప్పించుకపోవడానికి ఖైదీలకు అవకాశం దొరికింది. ఈరోజు జైళ్లలో వున్నటువంటి ఖైదీలకు ఎంతో సులభంగా మద్యం లభ్యమయ్యే పరిస్థితి వుంది. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా, ఖైదీలకు మద్యం సరఫరా నివారించే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జిల్లాలో మరొకసారి యిటువంటి పరిస్థితి ఏర్పడకుండా, అక్కడ వున్నటువంటి జైలు అధికారులను వెంటనే సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, విచిత్రమేమంటే, నిజామాబాదులోని జైలులోంచి 72 మంది ఖైదీలు పారిపోయారని చెప్పారు, ఆ విధంగా జరిగిన వెంటనే జిల్లాలోని అన్ని రోడ్లను గనుక అధికారులు ఎన్‌సర్కిల్ చేసివుంటే, ఆ ఖైదీలు దొరికి పోయేవారు. జైలు మెయిన్‌గేటు ద్వారా తప్పించుకొని, పోతూ పోతూ దారిలో డబ్బులు సంపాదించుకొని పొరుగున వున్నటువంటి మహారాష్ట్రకు ఖైదీలు పోయారంటే సంబంధిత అధికారులు ఎంత జాగ్రత్తగా వున్నారో మనకు అర్థం అవుతోంది. ఖైదీలు దాదాపుగా మెయిన్‌గేటు నుంచి పోయారంటే ఏమనుకోవాలి? ఇండో-చైనా వార్ సమయంలో ఖైదీలు తేజ్‌పూర్‌లో వున్నటువంటి జైలు మెయిన్ గేట్‌ద్వారా ఈ విధంగా పారిపోవడం జరిగింది. రాష్ట్రంలో ఈ విధంగా జరిగిన విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తే సరిపోతుందా? అధికారులు ఆ సమయంలో ఎందుకు అప్రమత్తంగా లేరు? పోలీసుల డ్యూటీ ఏమిటి? ప్రభుత్వం యంత్రాంగం డ్యూటీ ఏమిటి? ప్రభుత్వం యంత్రాంగం డ్యూటీ ఏమిటి? జైలులో ఏదయినా చిన్న విషయం జరిగితే, అలారం యిస్తూ నానా గొడవ చేస్తారే, ఈ విధంగా అంతమంది ఖైదీలు పారిపోతుంటే అన్ని రోడ్లను ఎందుకు ఎన్‌సర్కిల్ చేయలేదు? మన వాహనాల కంటే వేగంగా పోయే వాహనాల్లో వారు పారిపోయారా, లేక విమానాల్లో పారిపోయారా? అది ఏవిధంగా సాధ్యమవుతుంది? ప్రభుత్వం చాలా అజాగ్రత్తగా వుందని చెప్పడానికి యింతకంటే మరొక మంచి నిదర్శనం లేదు. సినిమాల్లో చూపిస్తున్న విధంగా ఈ ఖైదీలు పారిపోయారు, మంత్రిగారు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని, అసలు ఎవరు దీనికి బాధ్యులు? అనే విషయాన్ని పరిశీలించి వారిపై చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ 72 మంది ఖైదీలు నిజామాబాదు జిల్లా జైళ్ళ నుంచి పారిపోవడం మొదటిసారి జరిగిన సంఘటన అని అనుకుంటున్నాను. గతంలో యిటువంటి సంఘటన జరిగిందో లేదో నాకు తెలియదు గాని, బీహారులోగాని, లేదా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోగాని అక్కడక్కడ ఖైదీలు పారిపోయారనే విషయం మనకు తెలుసు. కాని మన రాష్ట్రంలో యిది మొదటి సంఘటన. ఈ విధంగా ఖైదీలు పారిపోవడానికి కారకులు ఎవరనే విషయాన్ని ఒకసారి ఆలోచిస్తే, జైలు సిబ్బంది ఖైదీలతోబాటు త్రాగుడుకు అలవాటుపడ్డారు. ఈ విషయం గురించి ప్రభుత్వానికి తెలిసినా ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? దీని గురించి మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఈనాడు ప్రతి జైలులో ఖైదీలకు మద్యపానం సరఫరా అవుతున్న పరిస్థితి వుంది. దీని గురించి ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. దీనిని అరికట్టకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైఖరిని మనం యిక్కడ గమనించవలసిన అవసరం వుంది. ఖైదీలకు మద్యం సరఫరా చేస్తున్న వారిపై, అందుకు సహకరిస్తున్నటువంటి సిబ్బందిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఖైదీలను లాకప్‌లో వుంచిన తర్వాత అక్కడ సంబంధిత అధికారులు, డెప్యూటీ జైలర్, హెడ్ కానిస్టేబుల్ లేదా కానిస్టేబుల్స్ గాని కాపలాగా వుంటారు. అక్కడ మొత్తం 47 మంది జైలుకు సంబంధించిన అధికారులు వుండాలి, అయితే కేవలం 15 మంది

సిబ్బంది మాత్రమే ఆ సమయంలో వుంది, మిగతా వారు ఎక్కడ వున్నట్లు? ఇందాక పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు, సినిమా పక్కలో ఖైదీలు పరారయ్యారు ఈవిధంగా జరగడం నిజంగా ప్రభుత్వానికి సిగ్గుచేటు, ఈ విధంగా భవిష్యత్తులో జరుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది.

సాధారణంగా జైలు సూపరింటెండెంట్‌గారి యిల్లు జైలు ప్రక్కనే వుంటుంది. ఆ సమయంలో ఆయన అక్కడ ఎందుకు లేదు? లేకపోవడానికి కారణాలు ఏమిటి? ఆ వివరాలను మాత్రం ఈ స్టేట్‌మెంట్‌లో యివ్వలేదు. అక్కడ వున్నటువంటి జైలు సూపరిండెంట్‌ను డిస్‌మిస్ చేశామని చెబుతున్నారు, అది ఎంతవరకు నిజమో తెలియదు, ఈ విధంగా వుంటే ప్రభుత్వాన్ని ప్రజలు ఏవిధంగా నమ్ముతారు? జైలులో 320 మందికి ఎకామొడేషన్ వుంటే, 350 మంది ఖైదీలున్నారని చెప్పారు. ఆవిధంగా చూస్తే, ముషీరాబాదు సెంట్రల్ జైలులో శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 400 వుంటే, అందులో దాదాపు 800 మంది దాకా వుంటారు, అదే విధంగా చెంచల్‌గూడా సెంట్రల్ జైలులో 600 మందికి ఎకామొడేషన్ వుంటే 1200 దాకా వుంటారు. అంటే రెండింతలు మంది వుంటున్నారు, ఆ అధికారులు ఏవిధంగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు, వారు ఎంత కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నారో మనం ఒకసారి ఆలోచించాలి. కేవలం 30, 40 మంది ఎక్కువగా వుండడంవల్ల యిబ్బంది ఏర్పడిందని అంటే, అది నిజంగా అధికారుల అసమర్థతని చెప్పవచ్చు. జిల్లాలో ఎన్నో పోలీసు స్టేషన్లున్నాయి, వైర్‌లెస్ సెట్లున్నాయి, అయినా ఉపయోగం లేకపోయింది. నిజామాబాదు జిల్లా చాలా సెన్సిటివ్, ఖైదీలు అడవుల్లోకి పోయి అన్నలతో దోస్తీ చేస్తున్నారా? మహారాష్ట్ర పారిపోయినట్లు పత్రికల్లో వస్తోంది, దీనికి ప్రభుత్వం ఎవరిపైన ఎటువంటి చర్యలు తీసుకుంటుందని అడుగుతున్నాను. కేవలం
12.50 మ. ముగ్గురినీ ఆ రోజే పట్టుకున్నారని, ఇద్దరిని నిన్న పట్టుకున్నారని హోమ్ శాఖామాత్యులు చెప్పడం జరిగింది. వారిలో అంతర్జాతీయ ఖైదీలు లేకపోవడం అదృష్టం. నిజామాబాద్ జిల్లా ఖైదీలు, మన రాష్ట్ర ఖైదీలు పారిపోయిన వారిలో ఉన్నారని చెబుతున్నారు. అంతర్జాతీయ ఖైదీలు కనుక ఉంటే......

ఛైర్మన్:- ఆ విషయాలన్నీ డిమాండ్సు ఉన్నప్పుడు మాట్లాడండి. అప్పుడు డిటెయిల్డ్‌గా డిస్కస్ చేయండి. మొన్ననే కదా జాతీయం అయింది. వెంటనే అంతర్జాతీయం వరకు పోకండి.

శ్రీ టి. భద్రయ్య (ఫాలకొండ):- అంతర్జాతీయ ఖైదీలు ఢిల్లీలో ఉన్నారు.....

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- తీహార్ జైలుకు వెళ్లారా అని అడుగుతున్నాను. భద్రయ్యగారిని భద్రంగా ఉండమని జైలుకు వెళ్లకుండా చెబుతున్నాను. దీనిమీద న్యాయ విచారణ జరపడాన్ని మా పార్టీ తరఫున బలపరుస్తున్నాను. ఇది ఆషామాషీ విషయం కాదు, దీనిని చాలా తీవ్రంగా తీసుకోవాలి. జైలులో పనిచేసే సిబ్బందికి తాగుడు అలవాటు ఉండకూడదు.

పోలీసులకు కూడా ఆ అలవాటు ఉంది. డ్యూటీలో ఉన్న ఆఫీసర్లు కూడా తాగుతున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. దీనివల్ల సమాజంలో తలెత్తుకోలేని స్థితి ఏర్పడుతుంది. రక్షక భటులే భక్షక భటులుగా తయారు అవుతున్నారు. జైలు సిబ్బంది కాని, పోలీసులు కాని తాగకుండా చూడవలసిన బాధ్యత ఉన్నది. 67 మంది ఖైదీలను కూడా వెంటనే అరెస్టు చేయాలని డిమాండు చేస్తున్నాను. దీనిమీద సిట్టింగు జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:— నల్గొండ జిల్లాలో 29వ తేది జరిగిన సంఘటనకు ఎక్సైజ్ సిబ్బంది మరియు జైలు సిబ్బంది కారణం అని తెలుస్తుంది. జైళ్ల శాఖ అధికారి ఎం.ఆర్. అహ్మద్‌గారిని, హైదరాబాద్ రేంజి డి.ఐ.జి. జె.వి. రాములుగారిని, రాయలసీమ డి.ఐ.జి.. ఎస్.కె. జయచందర్‌గారిని ఈ ప్రభుత్వమే నియమించింది. ఖైదీలు పారిపోయిన సమయంలో 8 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారు. వారందరూ తాగిన మత్తులో ఉండడంవల్ల ఖైదీలు నిరభ్యంతరంగా పారిపోవడానికి అవకాశం ఏర్పడింది. 353 మంది ఖైదీలకు 8 మంది సిబ్బంది మాత్రమే కాపలాగా ఉన్న సమయంలోనే ఈ సంఘటన జరిగిందని ప్రభుత్వం అందించిన సమాచారంలో ఉంది. సిబ్బందిని సస్పెండ్ చేయడమో, వారిమీద చర్యలు తీసుకునే కంటే, లోపం ఎక్కడ జరిగిందో గుర్తించాలి. డ్యూటీలో ఉన్న వారు ఏవిధంగా వ్యవహరించాలి? ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం ప్రభుత్వం యొక్క శాంతి భద్రతలను క్షీణింప చేస్తుందో, ఏవిదమైన వాటికి అవకాశం కలుగుతుందో ప్రధానంగా గమనించవలసిన విషయం. అనేక కేసులలో అరెస్టు చేసిన అంతర్ రాష్ట్ర ముఠా తప్పించుకోవటం ప్రభుత్వ అసమర్థత క్రిందకు వస్తుంది. నిజామాబాద్, నల్గొండ జిల్లా జైళ్లే కాకుండా పోలీసు శాఖవారు, ఎక్సైజ్ శాఖవారు నిర్వర్తించవలసిన విధులను గుర్తించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే ప్రభుత్వం యొక్క శాంతిభద్రతలు కాపాడగలగవచ్చు. పారిపోయిన ముఠాను పట్టుకోవడానికి చేసే చర్యలు, యత్నాలు చాలవు. ప్రభుత్వాన్ని పరిహాసం చేసినట్లు 72 మంది ఖైదీలు ఒక్కసారే పారిపోయారు. తాళాలు వేయకుండా ఎందుకు ఉంచారు? 50 మంది ఖైదీలు కొత్తగా చేరారని హోమ్ శాఖామంత్రిగారు ఇచ్చిన రిపోర్టులో ఉంది. ఆ రోజు వచ్చిన వారు మిగిలిన వారిని విడిపించుకుపోవడానికి వచ్చారా అనే విషయం కనుక తెలిస్తే అసలు విషయం బయటకు రావడానికి అవకాశం ఉంటుంది. దీని వెనుక బాధ్యతగల వ్యక్తి ఉండడంవల్లనే ఈ సంఘటన జరిగి ఉంటుంది. ఇవన్నీ బయటకు రావాలంటే ఒక్క ప్రత్యేక వ్యక్తిద్వారా విచారణ జరిపిస్తే బాగుంటుంది. దీనిని ప్రభుత్వ రెస్పాన్సిబిలిటీగా తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:— అధ్యక్షా, ఈ సంఘటన మీద జ్యుడిషియల్ ఎంక్వైరీ ఆర్డర్ చేసినందుకు అభినందిస్తున్నాను. దీనిమీద తీసుకున్న చర్యలు స్పాంటేనియస్‌గా, ప్రాంప్ట్‌గా ఉన్నాయి. ఈ సంఘటన జరగక ముందు సంఘటనలు ఒకసారి చూస్తే సరైన చర్యలు తీసుకోవాలని తెలుస్తుంది. జైళ్లు అన్నీ ఓవర్‌క్రౌడెడ్ అని చెబుతున్నారు. క్రైమ్ రేటు విపరీతంగా పెరిగిపోతుందని అంగీకరించవలసిన విషయం. దీనిని దృష్టిలో పెట్టుకొని అకామడేషన్ పెంచే ఆలోచన చేయాలి. జైళ్లు శిక్ష అనుభవించే కేంద్రాలుగా కాకుండా

సంస్కరణ కేంద్రాలుగా ఉండాలి. అప్పట్లో జైలుకు వెళ్ళడం అంటే నరకానికి వెళ్ళడం లేదా బయటకు వస్తే తిరగలేకపోవడమే. వారిలో పరివర్తన తీసుకురావాలి. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో జైళ్ళు సంస్కరింపబడే విధంగా ఉండాలి కాని పనులు చేయిస్తారని, అనాగరికంగా ఉంటారనే ఇంప్రెషన్ బయట ఉంది. వారు గౌరవంగా బ్రతికే వాతావరణాన్ని కల్పించాలి. తప్పించుకున్న ఖైదీలలో 60 మంది నిజామాబాద్ వారేనని ఉంది. వారిమీద వాచ్ పెట్టవలసిన అవసరం ఉంది. ఈ సంఘటనను దృష్టిలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా పెట్టుకొని వారిని హెరాస్‌మెంట్ చేయకుండా వాచ్ పెడితే బాగుంటుంది. సాధ్యమైనంత త్వరలో వీరందరిని పట్టుకొనే ప్రయత్నం చేయాలి. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాను.

శ్రీ ఎ మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను మొదలే చెప్పాను. జరిగిన దానికి మేము కూడా బాధ పడుతున్నాము. అంతేకాకుండా ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నాము.

(అంతరాయం)

ఛైర్మన్:- వారు చెప్పిన తరువాత చెప్పండి మీ పార్టీ నాయకుడు చెప్పారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఆ సంఘటన జరిగిందని చెప్పడం జరిగింది. అధికారులు సరిగా పని చేసినట్లయితే ఈ పని జరిగేది కాదు. అందుకని వెంటనే సూరింటెండెంట్‌ను, జైలర్, డెప్యూటీ జైలర్, హెడ్ వార్డన్‌ను, మరో ముగ్గురు వార్డన్లను సస్పెండ్ చేయడం జరిగింది. అధికారులు ఎంక్వైరీ చేస్తున్నారు. దానిని బట్టి వారిని డిస్మిస్ చేయడం కూడా జరుగుతుంది. జ్యుడిషియల్ ఎంక్వైరీ ఆర్డర్ చేశాము. గౌరవ సభ్యులు మాట్లాడుతూ జైళ్ల శిక్ష అనుభవించే విధంగా ఉండకూడదనీ, సంస్కరణలు తీసుకువచ్చే విధంగా ఉండాలని, ఖైదీలలో మార్పు తీసుకువచ్చేవిధంగా ఉండాలని కొన్ని సూచనలు చేశారు. వారికి పని కల్పించడంకోసం ఇండస్ట్రీస్‌ను, అగ్రికల్చరల్ ప్రిజనర్స్‌కు వ్యవసాయ విధానాలు నేర్పడం మొదలైన వాటిని చేస్తున్నాము. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో పెట్టమన్నారు. సంస్కరణల విషయానికి వచ్చినపుడు జ్యుడిషియల్ ఎంక్వైరీలో టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సుతో ఇంక్లూడ్ చేయడం జరుగుతుంది.

ఛైర్మన్:- డిమాండ్ ఉంది దానిలో మాట్లాడుకోవచ్చు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఎకామడేషన్ గురించి చెప్పాము, అది చాలా ముఖ్యం.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రాష్ట్ర వ్యాప్తంగా 6 సెంట్రల్ జైళ్ళు, 9 డిస్ట్రిక్ట్ ప్రిజన్సు, ఉన్నాయి. 150 సబ్‌జైల్సులో ఇవి జైళ్ళు ప్రిజన్సు డిపార్టుమెంట్ కంట్రోల్‌లో లేవు. టేక్ ఓవర్ చేసుకోవలసిన అవసరం ఉంది. 138 సబ్‌జైల్సు ప్రిజన్సు డిపార్టుమెంట్
1·00 మ· కంట్రోల్‌లో ఉన్నాయి. 2 ఉమెన్ జైల్సు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ఈరోజు ముషీరాబాద్ జైలుగానీ, చంచల్‌గూడా జైలుగానీ ఓవర్‌క్రౌడ్ అయ్యాయి. కాబట్టి జైళ్లను షిఫ్ట్ చేయాలన్న ఆలోచనతో కొత్త జైళ్లను కూడా కన్‌స్ట్రక్ట్ చేయడం

జరుగుతోంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటాం. జైళ్ళలో మార్పులు తేవడానికి, సిబ్బంది విషయంలోగాని, ఇతర విషయాలలోగాని – ఎందుకంటే సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగింది కాబట్టి సిబ్బందికి తగిన శిక్ష ఇచ్చే విషయంలో కూడా తగిన చర్యలు తీసుకొనడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, నేరస్థుల విషయంగాని, జైళ్ళ నిర్వహణ విషయంగాని అనేకసార్లు ఈ శాసనసభలో చర్చ వచ్చింది. హోం మంత్రిగారు చాలా ఈజీగా సమాధానం చెపుతున్నారు ఈ సంఘటన జరిగినందుకు బాధపడుతున్నాం అని వారు అన్నారు మీరు బాధపడితే సరిపోదు. నిజామాబాద్‌లో ఈ ఇన్సిడెంట్ జరగకముందు రెండు చోట్ల ఇన్సిడెంట్స్ జరిగాయి ఆ ఇన్సిడెంట్స్ జరిగిన రోజున మీరు పకడ్బందీగా ఒక నిర్ణయానికి వచ్చివుంటే, తగిన చర్యలు తీసుకొని వుంటే ఈనాడు ఈ రకంగా జరిగి వుండేది కాదు. మాధవరెడ్డిగారికి మేము అనేక సూచనలు చేశాం. జైళ్ల నిర్వహణ విషయంలో ఆనాడు రాఘవరెడ్డిగారు అడిగితే మీరు ఎప్పుడైనా జైలులో వున్నారా అనే విధంగా–సమస్య తీవ్రతను అర్థం చేసుకోకుండా మాట్లాడిన మాటలు చూస్తే మాకు-----

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– రాజకీయ నాయకులు అన్నప్పుడు అప్పుడప్పుడు జైలుకు పోవలసిందే. తెలుగుదేశంవారు కూడా పోవాలి, పోవద్దు అనడం కదా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, మీరు కూడా ఈ విషయంలో అనేకసార్లు స్పందించారు. మీరు ఆ స్థానంలో వున్నారు కాబట్టి నేను ఒక మాట మనవి చేస్తున్నాను. జైళ్ల నిర్వహణ విషయంలో చాలా అశ్రద్ధ జరుగుతున్నది. జైళ్ళలో కావలసిన సదుపాయాలు ఏర్పాటుచేసే విషయంలోగాని, సంస్కరణల విషయంలోగాని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి ఖచ్చితమైన సలహాలు ఇవ్వడానికి ప్రజా ప్రతినిధులతో కూడిన సలహా సంఘాలు వుండాలి. కాని ఈ విషయంలో మీరు ఎందుకు శ్రద్ధ తీసుకోవడంలేదో అర్థం కావడంలేదు. నేరస్థులు పెరిగిపోతున్నారు మీరు అధికారంలోకి వచ్చిన తరువాత, జైళ్ళు సరిపోవడంలేదు. వందల మందిని జైళ్ళలో పెడుతున్నారు. ముషీరాబాద్ జైలులో నీళ్ళు లేవని మాధవరెడ్డిగారు నాకు ఒక లేఖ వ్రాశారు.

ఛైర్మన్:– జైళ్ల డిమాండ్ వచ్చినప్పుడు అన్ని విషయాలు మాట్లాడండి, ఇప్పుడు నిజామాబాద్ ఇష్యూ మాత్రం మాట్లాడండి····

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నేను మనవిచేసేది ఏమిటంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది, రాజమండ్రిలో జరిగిన ఇన్సిడెంట్ తరువాత మీరు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని వుంటే ఈ సంఘటన జరిగి వుండేది కాదు. అందువల్ల జరిగిన సంఘటనకు మీదే బాధ్యత. జనార్ధన్‌రెడ్డిగారు చెపుతుంటే ఒకసారి స్టేట్‌మెంట్‌ను చదవమని చెప్పండి అని

జనార్ధన్‌రెడ్డిగారిని ఉద్దేశించి అన్నారు. ఈరకంగా చెపుతూ దాటవేయడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతికాదు. ఈ విషయంలో గతంలో మేము సూచనలు చేశాం, ఇప్పుడు మేము చెప్పేది కూడా ఏమిటంటే సలహా కమిటీలు లేనిచోట సలహా కమిటీలను వేయండి. జైళ్ళ నిర్వహణ సక్రమంగా వుండేట్లు చూడండి ఇక ఇప్పుడు నిర్లక్ష్యం జరిగింది కాబట్టి వారు వెంటనే రాజీనామా చేస్తేనే న్యాయంగా వుంటుందని మా పార్టీపరంగా మేము మనవిచేస్తున్నాం.

శ్రీ సతీష్ పవార్ (నిజామాబాద్):- అధ్యక్షా, సిబ్బందిని సస్పెండ్ చేసినందుకు, ఎంక్వయిరీ చేయిస్తున్నందుకు అభినందిస్తున్నాను ...

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, స్టేట్‌మెంట్ తరువాత ప్రతి పార్టీకి క్లారిఫికేషన్‌కు అవకాశం ఇచ్చారు. అయితే ఇలా షార్ట్ డిస్కషన్ మాదిరిగా అవుతే ఎట్లా?

శ్రీ సతీష్ పవార్:- ప్రభుత్వం ఈ విషయంలో చర్య తీసుకొన్నందుకు అభినందిస్తూ అసలు ఆరోజున వార్డన్ మొదలైన వారంతా కలిసి ఉగాది పండగ చేసుకొని దావత్ చేసుకొని ఫుల్‌గా త్రాగారు. అందువల్ల ప్రిజనర్స్ వారిని కొట్టి పారిపోవడం జరిగింది. ఇకపోతే ముగ్గురు ఖైదీలను పట్టుకొన్నారన్నారు కాని ఆ ఖైదీలను కూడా జైలు సిబ్బంది పట్టుకోలేదు, వారిని పట్టుకొన్నది ప్రజలే. ఖైదీలు పారిపోవడం చూసిన ప్రజలు ఖైదీలంతా పారిపోతున్నారు, వారెందుకు పారిపోతున్నారో మాకు అర్థం కావడంలేదని డి.ఎస్.పి.కి ఫోన్ చేస్తే డి.ఎస్.పి. పరుగెత్తుకొంటూ పోతే ప్రజలు కూడా పరుగెత్తి ముగ్గుర్ని పట్టుకొన్నారు. ప్రజలు ఆ ముగ్గుర్ని పట్టుకొని అప్పగించారు. ఇక నేను హోం మినిస్టరుగారికి చెప్పేది ఒకటే. నిజామాబాద్ జిల్లాలోని హైవేస్‌పై రాబరీలు జరుగుతుంటాయి. నిజామాబాద్‌లోగాని, ఆర్మూర్‌లోగాని హైవేపై రాబరీస్ జరుగుతుంటాయి కాబట్టి పారిపోయిన ఖైదీలు అక్కడ దోపిడీలకు పాల్పడే ప్రమాదం వుంది కాబట్టి హైవేలపై పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది, ఈ రోజునుంచే పెట్రోలింగ్‌ను ఏర్పాటుచేస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీ డి. నాగేందర్:- మేము ఇదివరకే హోం మినిస్టరుగారికి చెప్పాము, రాజమండ్రి జైలులో ఈ సంఘటన జరిగింది కాబట్టి జాగ్రత్తగా వుండండి అని మేము చెపితే 'యూ కం ఇన్ అదర్ ఫామ్' అన్నారు. మేము చెప్పామో లేదో వారిని అడగండి...

ఛైర్మన్:- ఇంకా ఏ జైలులో జరుగుతుందో చెపితే జాగ్రత్తగా సర్దుకొంటారు...

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కోదండరెడ్డిగారు జైళ్ళ నిర్వహణ బాగా జరగాలంటే సలహా సంఘాలను వేయాలన్నారు. కొన్ని జైళ్ళలో సలహా సంఘాలు ఉన్నాయి, కాని కొన్ని జైళ్ళలో ఖాళీలు ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని జైళ్ళలో ఒక నెల రోజుల లోపల సలహా సంఘాలను నియమించడం జరుగుతుందని ఈ సందర్భంగా

మనవి చేస్తున్నాను. అదేవిధంగా నిజామాబాద్ శాసనసభ్యులు చెప్పారు. డి.ఐ.జి. ఎంక్వయిరీ చేస్తున్నాను, సిబ్బందిని సస్పెండ్ చేశాం, డి.ఐ.జి. నుంచి ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత వారిని డిస్మిస్ చేయడం జరుగుతుందని చెప్పడం కూడా జరిగిందని మనవిచేస్తున్నాను. అధికారుల నిర్లక్ష్యంవల్ల ఈ సంఘటన జరిగిందని తెలియజేశారు. అయితే జనార్ధన్‌రెడ్డిగారు, కోదండరెడ్డిగారు హోం మినిస్టరుగారు రాజీనామా చేస్తే బాగుంటుందని డిమాండ్ చేశారు. నేను హోం మినిస్టరుగా రిజైన్ చేస్తే వారు మంత్రులయ్యేది ఏమీ లేదు. కొంత పనులకు నక్కాశ పడ్డట్టు వారు ఆశ పడవలసిన పనిలేదు. నేను రాజీనామా చేసే ప్రసక్తి లేదు, నేను రాజీనామా చేయవలసిన అవసరం కూడా లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.....

ఛైర్మన్:— మినిస్టర్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్......

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తున్నాం, మాకు అవకాశం ఇవ్వండి. నిజామాబాద్ జైలునుంచి 72 మంది ఖైదీలు పారిపోవడం జరిగింది. ఆ రోజు

1.10 మ.

అక్కడ 15 మంది సిబ్బంది వున్నారని చెప్పారు. హోం మినిస్టరుగారు చాలా లైట్‌గా తీసుకుంటున్నారు. ఈరోజు శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్‌గారు రాజీనామా పెట్టారు మంత్రులు రాజీనామా పెట్టారు. ఈరోజు కూడా దీనికి బాధ్యులు కేవలం సూపరింటెండెంటు మాత్రమేకాదు. ఎవరు తప్పు చేశారనేదానికి స్థానికంగా వున్న ఎం.ఎల్.ఏ.గారు చెప్పడం జరిగింది. హోం మినిష్టరుగారు కేవలం సూపరింటెండెంటును మాత్రమే సస్పెండు చేశామని అన్నారు. పైనుంచి, డి.జి.పి., డి.ఐ.జి. లెవెల్_నుంచి క్రిందిస్థాయివరకు సస్పెండు చేయాలి. నిజామాబాదు, అనంతపూర్, రాజమండ్రి వేరే జిల్లాల్లో కూడా జరిగింది. అయినప్పటికి కూడా ఎటువంటి చర్య ఎవరిమీద తీసుకోలేదు. దానికి మీరు బాధ్యత వహించాలి. మొత్తం హోం మినిష్టరు నుంచి డి.జి.పి., డి.ఐ.జి. నుంచి ఇతర అధికారులను కూడా సస్పెండు చేయాలి. హోం మినిస్టరుగారు వీరిని సస్పెండు చేస్తే, హోం మినిష్టరుగారిని ముఖ్యమంత్రిగారు సస్పెండు చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం 200 మందిని – ఎంఎల్ఏల మీద, మంత్రులమీద క్రిమినల్స్‌ను ప్రోత్సహిస్తున్నారు. వారి కేసులను మాఫీ చేశారు. 72 మంది ఖైదీలను వెళ్లిపోవడానికి బాధ్యత యీ రాష్ట్ర హోంమంత్రిదేనని మనవి చేస్తున్నాను. హోం మంత్రినుంచి పై అధికారుల నుంచి కింది అధికారులవరకు బాధ్యత వహించాలి. మీతో మనవి చేసేది ఏమింటే, మీరు తీసుకునే కార్యక్రమాలు, శాంతిభద్రతలు అసలు రాష్ట్రంలో లేవు. జైళ్లలో శాంతిభద్రతలులేవు. ఎవరు అయితే శాంతిభద్రతలు కాపాడతారో వారే బాధ్యత వహించవలసివుంది. జైలు ప్రధాన ద్వారము తెరచివున్నది సార్. పారిపోవడానికి తెరచిపెట్టారు. కావున, హోం మినిష్టరుగారు నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి. లేకపోతే, ముఖ్యమంత్రిగారు వారిని సస్పెండు చేయాలి? దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రాజమండ్రి సంఘటనలో ఏమీ చర్య తీసుకోలేదు అన్నారు. దానిలో కూడా సంబంధిత అధికారులపై చర్య తీసుకున్నాము. నిజామాబాదులో సతీష్ పవార్‌గారు వున్నారు; అతనిమీద ఎంక్వయిరి జరుగుతోంది. అవసరం అయితే డిస్మిస్ చేస్తామని మనవి చేస్తున్నాను. శాంతి భద్రతల విషయానికి వచ్చినప్పుడు – జనార్ధనరెడ్డి గారికి బాగా తెలుసు. ఈరోజు శాంతిభద్రతలు రాష్ట్రంలో ఎలా వున్నాయో, మతసామరస్యాన్ని ఎలా కాపాడగలిగామో చూడండి? రోజూ దొంగతనాలు జరుగుతున్నాయి అంటె, వారి వృత్తి ప్రకారం వారు చేస్తున్నారు. అవినీతి కుంభకోణాలు, 420 కేసులు, కాంగ్రెసు నాయకులు చాలా జైళ్ళు ఓవర్ క్రౌడ్ కాకుండా ఏమవుతుంది? శాంతి భద్రతలు యీ రాష్ట్రంలో, దేశంలో విఘాతం కలుగుతున్నదంటే కాంగ్రెసు పార్టీ కారణమని యీ సందర్భంగా తెలియచేస్తున్నాను.

## రవాణా శాఖామంత్రి స్టేట్‌మెంటు
## చింతాల గ్రామము (ప్రకాశం జిల్లా) వద్ద జరిగిన రోడ్డు ప్రమాదము గురించి

Sri K. Chandrasekhar Rao:- Chairman Sir, A P S R.T C bus AP9Z 9607 of Nandyal depot involved in a major accident about 00 00 Hrs on 29/30.3.1998 at Chinthala village near Thummalabayalu of Dornal Mandal about 30 Kms. from Srisailam and 20 Kms. from Dornal. The bus which was driven by Sri S. Rahamatullah E. 111571 and conducted by Sri M. Chinnaiah. E 404145 left Srisailam bus station for Mahanandi as special service about 23 00 Hrs. on 29.3.1998. The driver after losing control hit the parapet wall and the bus fell down into the valley having depth of about 300 feet about 00 00 Hrs. on 29/30.3.1998. While rolling down, the top portion of the bus gave way. This mishap was observed by the crew of another bus who were following and who assisted the injured passengers ......

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మినిష్టరుగారు తెలుగులో చదవాలి? తెలుగును అవమానపరుస్తున్నారు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి, శ్రీ ఎం.ఎ. గఫూర్, శ్రీ నర్సింహారెడ్డి, శ్రీ కిష్టారెడ్డిగారలు తెలుగులో చదవాలని డిమాండు చేసారు.)

శ్రీ కె. చంద్రశేఖరరావు:- మూడు భాషలలో సర్క్యులేట్ చేశాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- తెలుగు స్టేట్‌మెంటుకు, ఇంగ్లీషు స్టేటుమెంటుకు చాలా తేడా వుంది.

ఛైర్మన్:- దీనికి అసలు జీరో అవర్‌లోనే మినిష్టరుగారు స్పందించారు. డిటేల్స్ కావాలంటె, 'టీ బ్రేక్' తరువాత ఇస్తామన్నారు; మూడు భాషల్లో ట్రాన్స్‌లేట్ చేశారని చెప్పారు. తేడావుంటే ఏక్షన్ తీసుకుంటారు. ఇది యాక్సిడెంటు, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ కాదు.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇది ఆంధ్రదేశపు శాసనసభ. తెలుగులో చెప్పండి? కొంతమంది అధికారులకొరకు పరిపాలిస్తున్నామని చెప్పండి? ప్రజలకొరకు కాదు; నూటికి 80 మంది చదువురానివారున్నారు. నూటికి 20 మందికి ప్రాథమిక విద్యరాదు; 80 మందికి రాని చదువు ఎందుకు? ముగ్గురు అధికారుల కొరకు - ఏలడానికా? మందినీ మోసగించడానికా? తెలుగుదేశం అనీ పేరుపెట్టడం? తెలుగులో శాసనసభ జరపాలి. జరపకపోతే వినం? చాలా అన్యాయం అవుతోంది సార్. ఇప్పటికి 10 సార్లు చెప్పాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. చంద్రశేఖరరావు:- గౌరవ సభ్యులు శ్రీ రాఘవరెడ్డిగారు చాలా సీనియర్ సభ్యులు. ఈ స్టేటుమెంటు ఇచ్చేందుకు సెక్రటరియేట్‌లో ఇంగ్లీషు, ఉర్దూలో కాపీలు అందాయి. తెలుగు కూడా వుండాలని చెప్పి కన్‌సైజ్‌గా, వుండడానికి వ్రాయించి కాపీలు తీయించి సర్క్యులేట్ చేయించాను. గౌరవం లేక కాదు. దయచేసి రాఘవరెడ్డిగారు అర్థం చేసుకోవాలి. ఇంగ్లీషులో డిటేల్‌గా వుంది; తెలుగులో కన్‌సైజ్‌గా వుంది. అందుకని చదివాను. అంతకు మించి ఏమీలేదు.

నంద్యాల డిపో ఆర్.టి.సి బస్సు ఎ.పి.9 జడ్ 9607 29వ తేదీ రాత్రి శ్రీశైలానికి 30 కి.మీ. దూరములోని చింతాల గ్రామమువద్ద రోడ్డు ప్రమాదానికి గురయినది.

ఈ ప్రమాదంలో 12 మంది మరణించారు. 39 మందికి గాయాలయినవి. మొత్తం 49 మంది ప్రయాణీకులు ఒక డ్రైవరు, కండక్టరు ఆ సమయంలో ఉన్నారు. డ్రైవరు బస్సుపై అదుపు తప్పడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సంఘటన జరిగిన వెంటనే ఆర్.టి.సి. అధికారులు, సంఘటనా స్థలానికి వెళ్లి తగిన సహాయ చర్యలు చేపట్టారు.

ప్రకాశం జిల్లా కలక్టరు, ఎస్.పి. కూడా సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు. చనిపోయిన కుటుంబాలవారికి తాత్కాలిక సహాయం క్రింద రూ. 2000/- మరియు

గాయపడిన వారికి రూ 500/- నుంచి రూ. 1000/- అందచేశాము. చనిపోయినవారి కుటుంబాలకు రూ. 70,000/- చొప్పున ఆర్థిక సహాయం అందచేస్తాము.

ఈ ప్రమాద సంఘటనపై దర్యాప్తు జరిపేందుకు కమిటీని ఏర్పాటు చేశాము. ఈ కమిటీలో ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కడప మరియు చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఆపరేషన్స్ సభ్యులుగా ఉంటారు. వీరు వెంటనే నివేదిక సమర్పిస్తారు

(ఇంటరప్షన్స్)

(శ్రీ జె.సి. దివాకరరెడ్డి మరియు శ్రీ జి. ప్రతాపరెడ్డి కాంగ్రెసు శాసనసభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

'ఛైర్మన్:- నో డిస్కషన్. ....

శ్రీ జె,సి. దివాకరరెడ్డి:- చిన్న సజెషన్ సార్......

ఛైర్మన్:- రూల్సు పాటిద్దామా వద్దా చెప్పండి? రూల్సు వయలేషన్ చేస్తూ మాట్లాడితే ఎట్లా? వారు అఫిషియల్ కమిటీ వేసుకున్నారు అంతే.....

శ్రీ జి. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- నా కాన్‌స్టిట్యూయెన్సీలో జరిగింది యిది...

ఛైర్మన్:- డిమాండులో చెప్పండి? డీటేల్సు కావాలంటే ఇచ్చారు. దానిపై చర్చ చేస్తామంటే ఎలా? ఆర్. అండ్ బి. డిమాండులో చెప్పండి? రూల్సు ప్రకారం పోవాలి. ఏ రూలు కింద మాట్లాడతారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- పాయింటు టుది మినిష్టర్.....

ఛైర్మన్:- పాయింటు ఏమిటండి?.....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- పాయింటు ఆఫ్ ఆర్డర్... అధ్యక్షా, శాసనసభ జరిగేటప్పుడు రాష్ట్రంలో ఏదైనా ప్రమాదం జరిగినా, ఎవరికి అయినా ప్రాణనష్టం, ఆస్థి నష్టం జరిగినా, ఏదైనా యిట్లాంటి ప్రమాదకరమైన సంఘటన జరిగినపుడు ప్రభుత్వం పక్షాన సమాధానం మంత్రిగారు తనకుతానుగా ఒక ప్రకటన చేయకపోగా, శాసనసభలో, జీరో అవర్‌లో ఒక శాసనసభ్యుడు యీ సంఘటన విషయంలో ప్రస్తావన చేసినప్పుడు దీనిపై మంత్రిగా వివరణ ఇవ్వడం జరిగింది. మంత్రిగారు వివరంగా చెప్పారు సంతోషం – వారు స్పందించారు దాని విషయంలో అభ్యంతరం లేదు. ఈ సంఘటనలు చాలాసార్లు చాలా సందర్భాలలో జరుగుతాయి, జరుగుతున్నాయి. ఇక్కడ నేను మనవి చేసేది ఏమిటంటే, యిట్లాంటి సంఘటనలలో ప్రభుత్వం స్పందించి ఇక్కడ ప్రకటన చేయాలి. జీరో అవర్‌లో ప్రస్తావించారు కాబట్టి మంత్రిగారు స్టేట్‌మెంటు చేశారు. తమరు రూలింగు ఇవ్వండి?

యిట్లాంటి ప్రమాదం జరిగినపుడు ఎవరు పోయారు? ఎవరు చేశారు? సహాయ కార్యక్రమాలు ఎవరు చేశారు? వెంటనే సంబంధిత మంత్రిగారు అక్కడికి పోయి వుంటే చాలా బాగుండేది. మేము హర్షించేవారము. మీరు పేపరును తెరిచి చూస్తే రోజూ ఒక ప్రమాదం జరుగుతోంది. 20 మంది, 30 మంది రోజూ చనిపోతున్నారు. కర్నూలు జిల్లాకు సంబంధించి శాసనసభలో ఆ రకంగా సలహాలు తీసుకుంటే, చాలా బాగుంటుంది. కావాలంటే, రెండు గంటలు ఎక్కువ అయినా సరే కూర్చోవడానికి తయారుగా వున్నాం. కాని, మనుష్యుల ప్రాణాలు పోతుంటే ఇంత సునాయాసంగా తీసుకుంటూ తగిన చర్య ప్రభుత్వం తీసుకోవడంలేదు. సలహాలు తీసుకోవడంలేదు. వెళ్ళి చూడండి? యాత్రికులు ఆర్.టి.సి. బస్సుల్లో పోవాలంటే భయపడుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి ఆర్.టి.సి. బస్సుల్లో పోవడానికి తయారుగా లేరు. అందుకు మా సలహా తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:— ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. గురించి మనమందరం నిజంగా గర్వపడవలసిన అవసరం వుంది. యావద్భారతదేశంలోనే ప్రథమస్థానం కలదు. కంటిన్యుయస్‌గా గత 5 సంవత్సరాలు వరుసగా అవార్డులను అందుకుంటున్న సంస్థ. 8,200 పైచిలుకు రోడ్లలో 17,500 బస్సులు అనునిత్యం 55–56 లక్షల కి.మీ. మేరకు కవర్ అవుతోంది. ఒక కోటి 30 మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు. ఇంత పెద్ద ఆర్గనైజేషన్ వున్న ఆర్గనైజేషన్‌కొరకు చేస్తున్న ఆర్.టి.సి. అభివృద్ధిలోనే ఇతర ఎస్.టి.యు.లకంటే కూడా 0.14% యాక్సిడెంట్ రేటులో నడుస్తున్న మంచి సంస్థ. యాక్సిడెంట్సు జరుగకుండా వుండడానికి సెక్యూరిటీ ఇన్స్‌పెక్టర్సును పెట్టి, డ్రైవర్సుకు రిఫ్రెషింగు కోర్సులు పెట్టి, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అయినప్పటికీ కూడా దురదృష్టవశాత్తు, ఎదురుమదురుగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. గతంలో ఒకటి, రెండు చోట్ల జరిగాయి. నేను సమయానికి వెళ్ళకపోయినా ఆర్.టి.సి. ఎం.డి.గారు రిలీఫ్ అది చూశారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. అక్కడ జరిగిన సందర్భంలో వెంకటరెడ్డిగారు — వారికి కూడా తెలుసు. వెంటనే ఒక బస్సు ఫాలో అవుతు వస్తున్నది. కాబట్టి, వెంటనే తెల్లారేసరికి యాక్సిడెంటు స్పాటులో క్లియర్ చేయడం జరిగింది. ప్రకాశం జిల్లాలో శాసనసభ్యులకు తెలుసు ఆ విషయం. నెగ్లెక్ట్ చేయడం వారి ఉద్దేశ్యం కాదు. ముందుముందు రాబోయే రోజుల్లో యాక్సిడెంటు జరిగినా నిర్లక్ష్యం కాకుండా, కంట్రిబ్యూటింగు ఫ్యాక్టర్సు చూడడం జరుగుతుంది. శ్రీ జె. వెంకటరెడ్డిగారు చెప్పారు. అక్కడ రోడ్డు ఇరుకుగావుందని. ఆర్.అండ్ బి.తో జాయింటుగా మీటింగు పెట్టాలని అనుకుంటున్నాం. యాక్సిడెంట్లను నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాము. పర్‌ఫార్‌మెన్సు ఇంప్రూవ్ చేయడానికి అన్ని విషయాల్లో చర్యలు తీసుకుంటామని శ్రీ ఎం. కోదండరెడ్డిగారికి స్పెసిఫిక్‌గా మనవి చేస్తున్నాను.

1·30 మ·

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము రాష్ట్రంలో గొర్రెల సంరక్షణక్కై మందుల కొనుగోలుకొరకు గ్రాంట్ల విడుదల గురించి·

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:- అధ్యక్షా, వారం రోజుల తరువాతయినా ఎజెండాలోకి వచ్చినందుకు ధన్యవాదాలు· రాష్ట్రవ్యాప్తంగా గొర్రెలు, మేకల పెంపకందారులు అతి పేదవారు· ఈ రోజు రాష్ట్రంలో వాటికి ఎదురవుతున్నటువంటి రోగాలతో గొర్రెలు, మేకలు చనిపోతున్న సందర్భంలో, వారు చాలా తీవ్ర మనోవేదనకు గురి అవుతున్న పరిస్థితి ఉంది· ఈ మధ్య కాలంలో క్రొత్త క్రొత్త రకాల రోగాలు రావడం, వాటికి సరిపోయే వైద్యం లేదని అక్కడ, ఇక్కడ గల అధికారులు చెప్పే పద్ధతి, అలాగే కొన్ని రోగాలకు మందులు లేవని గొర్రెల కాపలాదారులకు చెప్పడంవల్ల, ఏం చెయ్యాలో తెలీని పరిస్థితిలో, ఇబ్బందులకు, బాధలకు గురి అవుతున్న స్థితి ఉంది· ఈ సమస్య ప్రతి మండల, జిల్లా మీటింగ్స్‌లో అనేక సందర్భాలలో ప్రజా ప్రతినిధులు, మేము అందరం కూడా రెయిజ్ చేస్తున్నాము· దానికి ప్రభుత్వం నుంచి, అధికారుల నుంచి సమాధానం రావడంలేదు· దానికి కారణం నిధుల కొరత, వైద్యం అందకపోవడం చాలా పెద్ద మొత్తంలో జరుగుతున్న లోపంగా ఉంది· ఈ రోజు రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాలలో కూడా పరిశీలిస్తే, చిటికె రోగం, చొంగ రోగం, చీడ, నీరు నాలుక వ్యాధి, జలగ వ్యాధి వంటి వ్యాధులు ప్రధానంగా గొర్రెలు, మేకలకు వస్తున్నాయి· ఏ సీజన్ అనేది కాకుండా వర్షాకాలం, శీతాకాలం, వేసవి కాలంలోనూ వస్తున్నాయి· ఈ జబ్బులవల్ల గొర్రెలు, మేకలు పెద్దయెత్తున చనిపోతున్నాయి· నా నియోజక వర్గంలోని ఒక ఊరిలో 250 వరకూ చనిపోవడం జరిగింది· రాష్ట్రవ్యాప్తంగా నెల్లూరు, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలలో వేల సంఖ్యలో ప్రతి రోజు ఈ జబ్బు వచ్చి గొర్రెలు, మేకలు చనిపోతుంటే, వైద్యం అందకుండా ఉండడంవల్ల, మందుల కొనుగోలుకి డబ్బులు లేవని అధికారులు చెప్పడంవల్ల దిక్కుతోచని పరిస్థితిలో మేకలు, గొర్రెల కాపరులు ఉన్నారు· రెండు సంవత్సరాల క్రితమే మంత్రిగారికి చెప్పాము· ఈ ప్రమాదాన్ని గుర్తించే గత సంవత్సరం 1997 డిసెంబర్ 23వ తేదీన మా శాసనసభా నాయకులు పాతూరి రామయ్యగారు గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి ఉత్తరాలు వ్రాశారు· రాబోయే సీజన్‌లో వ్యాధులవల్ల పెద్దయెత్తున గొర్రెలు, మేకలు చనిపోతాయి, తగిన చర్య తీసుకోకపోతే చాలా తీవ్ర నష్టం జరిగే ప్రమాద పరిస్థితి ఉందని లేఖలు వ్రాశారు· దురదృష్టం కొద్దీ వాటికి సమాధానం రాలేదు· ఈ బాధాకరమైన పరిస్థితిని ప్రభుత్వం గుర్తించాలి· ఈ రోజున మాంసం ధర బాగా పెరిగిపోయింది· కారణం గొర్రెలు, మేకలు చనిపోవడమే· దొరికేది కూడా అందుబాటులో ఉండడంలేదు· సంపన్న వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండడం, పేదవారు మాంసం కొనుక్కోలేని పరిస్థితి ఉంది· ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు ఈ సమస్యమీద రెవ్యూ చెయ్యాలి· గొర్రెలు, మేకల పెంపకందారులను ఆదుకోడానికి ప్రత్యేక ఏర్పాటు చెయ్యాలి· గత సమావేశాలలో మూడుసార్లు నుంచి చెబుతున్నాము· వ్రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు కానీ చర్యలు లేవు· ఒకసారి పరిశీలిస్తే నార్మ్స్ నిర్ణయించారు· వెటర్నరీ పోలీక్లినిక్స్‌కు రూ· 40 వేలు, వెటర్నరీ హాస్పటల్స్‌కు

రూ. 25 వేలు, వెటర్నరీ డిస్పెన్సరీలకు రూ. 72 వేలు, ఎయిడెడ్ సెంటర్స్‌కు రూ.9 వేలు పంపిణీ చేస్తున్నామన్నారు. మాకు ఇచ్చిన సమాధానంలో మంత్రిగారు చెప్పారు. ఆ డబ్బును కేటాయించినప్పటికీ పశువులకు అన్ని రకాలకు గొర్రెలు, మేకలతో సహా కలిపి కేటాయిస్తున్నామన్నారు. అంటూనే పొదుపు చర్యవల్ల 20 శాతం నిధులు తగ్గించి ఇచ్చామన్నారు. దీనివల్ల మందులు సరఫరా చేసేది ఎక్కడో, కాపాడేది ఎక్కడో అర్థం చేసుకోవాలి. వేలాది మేకలు, గొర్రెలు చనిపోతుంటే, రోజూవారీగా రిపోర్ట్లు ప్రభుత్వానికి అందుతుంటే, ప్రభుత్వం మైనస్ గొర్రెలకాపలాదారులు అన్న పద్ధతి తప్ప ఏ మాత్రం చర్య తీసుకోవడంలేదు. ప్రతి జిల్లా నుంచి రిపోర్ట్లు తెప్పిస్తే ఎన్ని వేల గొర్రెలు, మేకలు చనిపోతున్నాయనేది అర్థం అవుతుంది. బడ్జెట్‌లో రూ. 5 కోట్ల 23 లక్షలు కేటాయించామన్నారు. పొదుపు చర్యగా రూ.1 కోటి 20 లక్షలు తగ్గించామన్నారు. మిగతా డబ్బు రిలీజ్ చేశామన్నారు. గత డిసెంబరులో రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాలలో పెద్దయెత్తున ఆందోళనా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆ సందర్భంగా ఆ సభలోగల రెవెన్యూ మంత్రిగారికి ఒక మెమొరాండంను ఇచ్చారు. రూ. 70 లక్షలు అప్పుడే కేటాయిస్తామని అన్నారు. దీనిని బట్టి రాష్ట్రవ్యాప్తంగా డబ్బు ఇవ్వలేదనే విషయం అర్థం అయింది. డబ్బు అందలేదు. ఎక్కడయినా రంగారెడ్డి జిల్లా వంటిచోట మంత్రిగారు ఇన్‌ఫ్లుయెన్స్ చేసి ఇచ్చారేమో? ఇచ్చి ఉంటే వారికి ధన్యవాదాలు. రాష్ట్రవ్యాప్తంగా మాత్రం డబ్బు అందలేదు. మరొక బాధాకరమైన విషయం. నేను జిల్లా మీటింగ్స్‌లో పాల్గొన్నాను. మేకలు, గొర్రెల కాపలాదారులకు ఆ పశువులను రోగాలనుండి కాపాడడానికి మందులు అందడంలేదు. వాటికి కావలసిన మందులను కొనడంలేదు. ప్రధానంగా కొనే మందులు వారికి ఇస్తున్నారో, లేదో విచారణ చెయ్యాలి. ఏ గ్రామంలో మందులు ఇచ్చారో చెబితే విచారణకు సిద్ధం. గ్రామాలలో గొర్రెలకు వచ్చే రోగం ఒకటి, కొనే మందు ఒకటి. వ్యాక్సిన్ ఇస్తారు. 1/5వ వంతు శాతం కూడా ఇవ్వడం లేదు. నట్టల మందు ఇస్తున్నామన్నారు. 10 శాతం ఇస్తున్నారా, 20 శాతం ఇస్తున్నారా అనేది లెక్క చెప్పాలి. ఈ పరిస్థితి లోకల్‌గా పరిశీలించినట్లయితే రోగాలకు మందులేదు అనే డాక్టర్లు ఉన్నారంటే గొర్రెల, మేకల కాపలాదారులకు వైద్యం ఎంత దూరంగా ఉందో గమనించాలి. రోగాన్ని కనుగొనలేని పరిస్థితి ఉంటే, మాంసం దొరకదు. పేదలు మాంసాహారం తినలేని పరిస్థితి వస్తుంది. మేకలు, గొర్రెలు సంఖ్య తగ్గితే దొరికే మాంసం సంపన్నులకే దొరుకుతుంది. పేదలకు లభ్యంకాదు. ఈ పరిస్థితిని ప్రభుత్వం గమనించి, స్పందించాలి. గొర్రెలు, మేకల కాపలాదారులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసి, బాధతో ఉన్నారు. గవర్నమెంటుమీద ఎంతో ఆశపెట్టుకుని ఉన్నారు. ఇటువంటి పేద రైతులను వారి స్థితి నుంచి బయటకు తెచ్చి, వారిని ఆదుకుంటే తప్ప, వారు బయటపడలేరు. పడరాని బాధతో, అతి హీనంగా బ్రతుకుతున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం గమనించాలి. ప్రభుత్వం రెండు జీ.వో.లు ఇచ్చింది. జీ.వో నెం. 559 ప్రకారం ఎక్కడ వేస్ట్ ల్యాండ్ ఉందో దానిని వారికి ఇవ్వాలి. ఎం.ఆర్.వో.లకు సర్క్యులర్ ఇవ్వకపోవడంవల్ల, ఆదేశాలు లేవని చెయ్యలేమని వారు అంటున్నారు. అప్లికేషన్ పెట్టుకున్న సొసైటీలకు ఇది అందుబాటులో లేదు.

జీ.వో.నెం. 1016 ఇచ్చారు. ఒక మంచి ఉద్దేశంతో ఇచ్చారు. ధన్యవాదాలు. కానీ ఇంప్లిమెంటేషన్ విషయం చూడాలి. జి.వో.నెం. 1016 ప్రకారం గ్రామాలలోగల చెరువులు, కుంటలలోగల తుమ్మ చెట్లను ఇవ్వాలని ఉంది. డబ్బుకి ఇవ్వాలా, నామినల్‌గా ఇవ్వాలా, ఉచితంగా ఇవ్వాలా అనేది స్పష్టం చెయ్యలేదు. దీంతో అధికారులు, గ్రామ పంచాయతీల మధ్య గొడవలు వస్తున్నాయి. ఇటువంటి అస్పష్ట జీ.వో.ల వల్ల లాభం ఉండదు. జీ.వో.ను సవరించి, ఫ్రీగా ఇవ్వండి. లేదా నామమాత్రంగా అని అన్నా సవరించే అవసరం ఉంది. ప్రభుత్వం కానీ మంత్రిగారు కానీ దీని గురించి ఏ మాత్రం చర్చించారో నాకు తెలియదు. అధికారులు ఇక్కడ ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం రివెన్‌గా ఉంది. ఈ రాష్ట్రంలో 4200 సొసైటీలు ఏర్పాటు చేసి, బ్యాంకులో డబ్బు జమ చేశారు. వడ్డీకి డబ్బు తెచ్చి, జమ చేశారు. ఆ డబ్బు ఇవ్వకపోతే వడ్డీ పెరుగుతుంది. సొసైటీలకు రాష్ట్ర ఫెడరేషన్ ఏర్పాటు చెయ్యలేదు. వారిని ఆదుకునే పరిస్థితిలేదు. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో చెబుతున్నారు. మేము వాళ్ళాడినప్పుడు చెబుతున్నారు. మార్చిలో ఫెడరేషన్ పెడతామన్నారు. ఈ విధంగా దాటవేసే పరిస్థితి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి జనాభాగల గొర్రెలు, మేకల కాపలాదారుల సమస్య రోజు రోజుకూ చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వం ముందు చాలా పెద్ద సమస్య ఉంది. అందుకే మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం నాలుగయిదు అంశాలమీద స్పష్టంగా స్పందించాలి. 10 సంవత్సరాల క్రితం గొర్రెల అభివృద్ధి, విస్తరణ పథకం పెట్టారు. దాని క్రింద రాష్ట్రంలో 10 యూనిట్లని పెట్టారు. దీని క్రింద జిల్లాలో 20, 30 గ్రామాలను డెవలప్ చెయ్యాలని ఈ పథకం వేశారు. దీని మీద రెవ్యూ లేదు. లక్ష్యం సాధించాలన్నది లేదు. ఆ రకంగా ఏ చర్యా లేదు. క్రొత్త ప్రభుత్వానికి ఆలోచన వచ్చింది. ఆ స్కీమ్ను వైండప్ చెయ్యాలని సర్క్యులర్ ఇచ్చారని తెలిసింది. ఏ అభివృద్ధి కోసం డబ్బు కేటాయించి, పెట్టారో, అది మానుకుని వైండప్ చెయ్యబోతున్నారు అదనంగా చేసిన గొప్ప విషయం వెటర్నరీ విభాగంలో దీనిని కలిపి, ఆ డాక్టర్లకు యాడ్ చేస్తే, వారే చేస్తారు అనేది ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే పశువుల హాస్పటల్స్ లేవు. కాంపౌండర్స్ లేరు. వైద్యం లేదు. మందుల స్టాక్ లేక ఇబ్బంది పడుతున్నారు.

1-40 మ- ఉన్న దానిలో వెటర్నరీ హాస్పిటల్స్ లేక ఇబ్బంది పడుతుంటే దీనిని దానికి మర్జ్ చేయడం ఏదయితే ఉన్నదో అది పూర్తిగా గొర్రెల కాపరులకు, మేకలకు సంబంధించి అన్యాయం చేయడం అవుతుంది తప్ప మరొకటి కాదు. దయచేసి ప్రభుత్వానికి, గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ పథకాన్ని కంటిన్యూ చేయండి. ఆ డబ్బులు ఆ విధంగా చేసే పరిస్థితి చూడండి. ఒకవైపు అభివృద్ధి పథకాలని పత్రికలలో చెప్పడంవల్ల ఉపయోగంలేదు. ఇంప్లిమెంట్ చేసి క్రింది నుంచి పై స్థాయికి తీసుకు పోకపోతే నష్టపోయే పరిస్థితి ఉంది.

డి.ఆర్.డి.ఎ.ల ద్వారా ప్రభుత్వం ఆదుకుంటున్నామంటున్నారు కాని ఈ రోజుకూ వాటాన్నిలో గొర్రెలకు, మేకలకు లోన్స్ ఇవ్వలేదు. ఇప్పుడు కేటాయించిన రూ. 30,40 వేలు కూడా గొర్రెలకు, మేకలకు అందడంలేదు. రోగాలను కనుక్కోవడానికి ప్రత్యేకంగా

వైద్య సిబ్బంది లేరు. డాక్టర్లను ఏర్పాటు చేయండి. అదే సందర్భంగా వాటికి కావలసిన మందులు మాత్రమే అని కాకుండా మొదలే ఏ ఏ ప్రాంతాలలో ఏ రోగాలు వస్తున్నాయో తెలుసుకుని ఆ రకమైన మందులు సప్లయ్ చేస్తే తప్ప ఇవి బ్రతికే పరిస్థితిలేదు. రూ.20 కోట్లు కేటాయిస్తే తప్ప రాష్ట్రంలో అందరికీ మాంసం తినడానికి అవకాశం ఉండదు. ఆ విధంగా కేటాయిస్తేనే పేదవారికి మాంసం తినే అవకాశం ఉంటుంది. కనీసం రూ. 20 కోట్లు మందులకు కేటాయించండి. ఈ సీజన్‌లోనే మొత్తం గొర్రెలకు, మేకలకు మందులు వేయండి. నట్ల మందులు ఇవ్వండి. రోగాలను కనిపెట్టే ఏర్పాటు చేయండి.

50 శాతం ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. 200 డిప్యూటీ డైరెక్టర్ల పోస్టులుంటే వాటిలో 63 ఖాళీగా ఉన్నాయి. మొత్తం రాష్ట్రంలో ఎ.డి. పోస్టులు 120 ఖాళీగా ఉన్నాయి. 100 జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా సుమారు 1640 డిస్పెన్సరీలలో మొత్తం పోస్టులున్నాయి. హాయ్యర్ ఆఫీసర్స్, డాక్టర్స్, మేనేజ్‌మెంట్ లేకపోతే ఏ విధంగా క్రింది వారు పని చేస్తారనుకుంటున్నారు? ఏ విధంగా వైద్య సహాయం అందుతుంది? మీరిచ్చిన లెక్కల ప్రకారంగా మీరే వెరిఫై చేయండి. డాక్టర్లు లేరు. స్టాఫ్ లేరు. ట్రైనింగ్ ఇచ్చే పరిస్థితి సరిగా లేదు. డి.ఆర్.డి.ఎ. ద్వారా ట్రైసమ్ స్కీమ్‌లో ట్రైనింగ్ ఇస్తామన్నారు. పశువులకు సంబంధించి ట్రైనింగ్ ఇస్తున్నారు తప్ప గొర్రెలకు, మేకలకు సంబంధించి ఇవ్వడం లేదు. రోగాలను కనుక్కునే డాక్టర్లు లేరు. అటువంటి ప్రొవిజన్ లేని పరిస్థితి ఉంది. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో కొంతమందికి ఏవో ట్రైనింగ్ ఇస్తున్నారు తప్ప డాక్టర్లు లేరు. వాటిని కాపాడడానికి రోగాలను ఐడెంటిఫై చేయండి. ఆఫీసర్స్‌ను, స్టాఫ్‌ను డాక్టర్లను పెంచండి. గొర్రెల విస్తరణ పెంపకం పథకం ఏదయితే రూపొందించారో ఆ ప్రాజెక్టును కొనసాగించండి. ఆ విధంగా చేయపోతే నష్టం ఉంటుంది. బడ్జెటులో డబ్బు కేటాయించి వీటికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మీరు రాష్ట్ర వ్యాప్తంగా ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సంవత్సరం కూడా మాట ఇచ్చారు. హామీ ఇచ్చారు. దానిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? కనీస సమస్యలమీద ప్రభుత్వం స్పందించి గొర్రెల కాపరులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికే రెండుసార్లు అసెంబ్లీ సందర్భంగా వేలాది మంది ర్యాలీ వచ్చారు. ఇప్పుడు కూడా తమ దగ్గరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నవారు రావడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం ఇబ్బంది పడే దానికంటే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని గొర్రెల, మేకల కాపరులను రక్షిస్తారని ఆశిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కె. రామకృష్ణ (ఆత్మకూరు).:-** అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన వివరణ ప్రకారంగా రాష్ట్రంలో కోటి 20 లక్షల గొర్రెలు, మేకలున్నాయని చెప్పారు. వాస్తవానికి ఆ అంకెలు సరయినవి కావని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాల్లో దాదాపు 80 లక్షల దాకా గొర్రెలు, మేకలున్నాయని చెబుతున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల వరకూ ఇవి ఉండడానికి అవకాశం ఉంది. చాలా ముఖ్యమైన అంశం అయినప్పటికీ ప్రభుత్వం దీనికి తగిన కేటాయింపులు చేయడంలేదు. ముఖ్యంగా ఈ గొర్రెలకు, మేకలకు నేలమమ్మ వ్యాధి, ముసర వ్యాధి, ఆర్.పి. అనే వ్యాధి ఎక్కువగా వస్తుంది. గొర్రెకు ఒక్క రూపాయి అయినా ఖర్చు పెడితే కాని ఇవి చేయడానికి వీలులేదు. ఉన్న వ్యాధులకు తోడు బి.పి.ఆర్. అనే కొత్త వ్యాధి వస్తున్నది. రాత్రనక, పగలనక అడవులలో ఉండి జీవనాన్ని సాగించే గొర్రెల కాపరులకు ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వం సరయిన వైద్య సదుపాయం ఇవ్వకపోతే చాలా దారుణమైన పరిస్థితి. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు లక్షలాది మంది గొర్రెలపైన ఆధారపడి జీవిస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితి దానిపైన ఆధారపడి ఉన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. ఈ సందర్భంగా నేను మీకు మనవి చేసేది దాదాపు రెండు కోట్ల గొర్రెలు, మేకలు ఉన్న వాటిపైన ఒక్కో దానికి ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టాలంటే రెండు కోట్ల రూపాయలు అవసరం. అయితే ప్రభుత్వం రూ. 4.29 లక్షలు మాత్రమే ఇందుకు కేటాయించడం జరిగింది. దీనిలో పనిచేస్తున్న అధికారులు గుండె మీద చేయి వేసుకుని ఈ కేటాయించిన రూ. 4.29 లక్షలు సక్రమంగా ఖర్చు చేస్తున్నారా చెప్పమనండి. ఈ కేటాయింపులు పెంచాలి. వారికి ఏమీ చేయకపోతే పోనీ కనీసం మందులు ఇచ్చి వారిని ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా డీ వార్మింగ్ డ్రగ్స్ 1994లో కోట్ల విజయ భాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దాదాపు రూ. 7 కోట్లు కేటాయించారు. అందులో 50 శాతం సబ్సిడీ ఇచ్చేవారు. మళ్ళీ అలాంటి కార్యక్రమం చేయాలేరు. అది వారే కొనుక్కుని వేసుకునే పరిస్థితి ఉంది. అలా కాకుండా ఈ ప్రభుత్వం కూడా డబ్బు కేటాయించి సెంట్రల్ నుంచి కొంత సబ్సిడీ వస్తుంది కాబట్టి దానిని కొనసాగించాలని కోరుతున్నాను.

ఇంతకు ముందు జిల్లాలో ఆర్.పి. విజిలెన్స్ యూనిట్స్ ఉండేవి. వారు గొర్రెలకు కాని, మేకలకు కాని రోగాలు వస్తే అక్కడకు వెళ్ళి విజిలెన్స్ యూనిట్స్ చెక్‌చేసి కొంత సహాయం చేయడానికి అవకాశం ఉండేది. ఇటీవల ప్రభుత్వం వెటర్నరీ హాస్పిటల్స్ పెంచడం వల్ల ఆర్.పి. విజిలెన్స్ యూనిట్స్‌ను రద్దు చేసి వారిని వెటర్నరీ డాక్టర్లగా పంపడం జరిగింది. తద్వారా వారు లేకపోవడంవల్ల సక్రమంగా వారికి వైద్య సహాయం అందే పరిస్థితి పోయింది. రోగాలను గుర్తించే సమయానికి సమయం మించి పోతోంది. ఆ రకంగా నష్టం జరుగుతోంది. మళ్ళీ ఆర్.పి. విజిలెన్స్ యూనిట్స్‌ను పునరుద్ధరించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ఇంతకు ముందు మిత్రులు రాజిరెడ్డిగారు చెప్పినట్లు బంజరు భూములు ఇస్తామని జీ.వో. ఇచ్చారు కాని అమలులో పెట్టలేదు. కాబట్టి దానికి సవరణ తెచ్చి వారికి ఉచితంగా ఇస్తారా, నామినల్ రెంట్ కలక్టు చేస్తారా, సొసైటీలకు ఇస్తారా సక్రమంగా చెప్పి చేయాలని కోరుతున్నాను. ఐ.ఆర్.డి.పి. లోన్స్ స్కీములలో ఒక్కో యూనిట్‌కు రూ. 25 వేలు ఇస్తామని చెప్పారు. కాని బ్యాంక్స్ సహకరించడం లేదు. ఎక్కువచోట్ల ఊరికే చెబుతున్నా కాని ంతవరకూ ఇవ్వలేదు. ఆప్కాబ్ వారు అనంతపురం జిల్లాలో దాదాపు రెండు వేల యూనియన్స్‌కు ఇస్తామని చెప్పారు, కాని ఇవ్వలేదు. అది కూడా ఇవ్వాలని కోరుతున్నాను.

అదే విధంగా అనేక సందర్భాలలో వీరు అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని పల్లె ప్రాంతాలలో దొంగతనాలు చేయాలంటే త్వరగా దొరికేది గొర్రెల కాపరులే. రాత్రిపూట కావలి ఉన్న వారిని కొట్టి గొర్రెలను తీసుకుని లారీలలో వేసుకుపోవడం జరుగుతోంది. రాత్రుళ్లు వారికి పాములు కరవడంలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కనుక వీరికి భీమా సౌకర్యం కల్పించాలిన తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

చివరిగా మనవి చేసేది ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామని గతంలో కూడా చెప్పారు. అది ఇప్పటివరకూ ఏర్పాటు చేయలేదు. అది పెద్ద కష్టమైన పని కాదు. నిధులు లేకపోయినా, పెద్ద యాక్టివిటీ లేని వాటికి కూడా ఫెడరేషన్ ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయంలో చేనేత తరువాత అత్యంత ముఖ్యమైన వృత్తి ఇదే. దీనిపైన లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్నారు. కాబట్టి ఫెడరేషన్ ఏర్పాటు చేయండి. ఈరోజు డబ్బు లేదని చెబుతున్నా కేటాయించిన డబ్బు సక్రమంగా అందడంలేదు. 1994లో రూ. 7 కోట్లు డీ వార్మింగ్ డ్రగ్స్ కోసం కేటాయించినప్పుడు అందులో పెద్ద ఎత్తున అసలు కొనని మందులు కూడా కొన్నట్లు, పంపిణీ చేసినట్లు వ్రాశారు.

1.50 మ. 1994వ సంవత్సరం అక్టోబరు 24వ తేదీ ఎ.సి.బి. అధికారులు దాడులు చేసి 32 మంది అధికారులపైన స్పష్టంగా నోటు తయారు చేశారు. కానీ ఆ 32 మంది అధికారులకు వారి పరిపాలనలో ప్రమోషన్లు ఇస్తున్నారు కానీ ఏ ఒక్కరిపైన కూడా చర్య తీసుకోలేదు. అందుకోసం తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. 1994వ సంవత్సరం అక్టోబరు 24వ తేదీ ఎ.సి.బి. వాళ్లు ఏ పేర్లు అయితే స్పష్టంగా తెలియజేశారో వాళ్లకు ప్రభుత్వం ప్రమోషన్లు ఇస్తే ఈ ప్రభుత్వానికి ప్రత్యేకించి మా మంత్రి వీరారెడ్డిగారికి, వారి పేరు ప్రతిష్ఠలకు మంచిదికాదు. వారు ఇలాంటి వాళ్లను సపోర్ట్ చేయరని మాకు తెలుసు. ఎ.సి.బి. అధికార్లు చెప్పిన 32 మంది పేర్లను బయట పెట్టండి. వాళ్లపైన ఏమి చర్య తీసుకొన్నారో చెప్పండి? ఇవాళ జరుగుతున్నది ఏమిటంటే వాళ్లకు ప్రమోషన్లు యివ్వడంవలన అవసరంలేని మందులు కొంటున్నారు. అసలు నాసిరకం మందులు కొంటున్నారు. గొర్రెల కాపరులకు సరైన సౌకర్యాలు కల్పించడంలేదు. అందుకొరకు మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే మందులకోసం అనేదిగాకుండా మొత్తం ఈ వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్న లక్షలాది గొర్రెల కాపరులకు ఈ ప్రభుత్వం ఏమి చేయబోతున్నది ఇక్కడ ప్రకటించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన లెక్క తప్పు. 120 లక్షల గొర్రెలు రాష్ట్రంలో వున్నాయని చెబుతున్నారు. ఈ లెక్క ఏనాటిదో. మనుషులకు సరైన పోషక ఆహారం కావాలంటే మాంసం అవసరం. పెరుగుతున్న జనాభాకు సరిపోను మాంసం తయారు చేయడం అవసరం. దీనిని మీట్ అండ్ పౌల్ట్రీ కార్పొరేషన్ పెట్టి దానిని దివాళా తీయించారు. కొన్ని లక్షల గొర్రెల కాపరుల కుటుంబాలు దీనిమీద ఆధారపడి బ్రతుకు తున్నాయి. ప్రతి గ్రామంలో అందరికి తెలిసిన విషయమే. వీటివలన వున్ని కంబళ్లకు

కూడా అవకాశం వస్తున్నది. ఇలాంటి పరిస్థితులలో ఈ రోజు ఒక గొర్రె చనిపోతే దాని విలువ రూ. 1500. కాపరి 20 లేదా 25 గొర్రెలను తెచ్చుకొని జీవిస్తూ వుంటే ఆ 20 లేదా 25 గొర్రెలు చనిపోతే వాడి జన్మ అంతా కోలుకునే ప్రశ్నేలేదు. అందుకని ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి. ఇదివరకు హైదరాబాద్‌లో మందులు తయారు అయేవి ఇప్పుడు తయారు చేయకుండా వున్నవో ఏమో తెలియదు. అందుచేత వాటికి వచ్చే రోగాలను అరికట్టడానికి రోగ నిరోధక చర్యలు జాగ్రత్తగా తీసుకొంటే మంచిది. కానీ ఇప్పుడు మంత్రిగారు చెబుతున్నది ఏమిటంటే ప్రతి సంవత్సరం 5 వేల గొర్రెలు చనిపోతూ వున్నాయని, అది సాధారణ విషయం అని అది అధికారుల బుర్రలోని విషయం అని వ్రాసారు. 120 లక్షల గొర్రెలలో 5 వేల గొర్రెలు చనిపోతే అధికారులకు లెక్కా, పత్రమా, ఆ లెక్క ఎక్కడిదో అది తప్పు. రెండు, మూడు వూర్లలో వేలకు వేలు గొర్రెలు చచ్చిపోయిన పరిస్థితి వున్నది. అధికారులు వస్తే నేను తీసుకువెళ్ళి చూపిస్తాను. ఇప్పుడు కూడా నా నియోజకవర్గంలో రోగం వచ్చి గొర్రెలు చనిపోతూ వున్నాయి. నేను అధికారులను తీసుకువెళ్ళి చూపిస్తాను. అధికారులు ఎక్కడ కూర్చొని లెక్కలు వ్రాసారో మంత్రిగారికి అర్థం కావడంలేదు. అందుకొరకు ఈ లెక్కలు తప్పు, వారు చెప్పిన ప్రకారం 5 వేల గొర్రెలే లెక్కకు తీసుకొంటే సంవత్సరానికి 50 కోట్ల రూపాయలు విలువ. అదే విధంగా మొత్తానికి 100, 200 కోట్ల రూపాయల నష్టం జరుగుతూ వున్నది. అందుచేత దీనికి ఒక 10 కోట్ల రూపాయలు కేటాయించి మందులు ఇప్పించలేరా అని నేను అడుగుతున్నాను. గ్రామాలలోని గొర్రెల కాపరులనుంచి ఒకరు లేదా ఇద్దరు యువకులను ఎంచుకొని వైద్య ట్రయినింగ్ ఇచ్చి మందులను ప్రభుత్వం సప్లయ్ చేస్తే బాగుంటుంది. అదే విధంగా చెరువులు, కుంటలు వున్న చోట్ల ప్రూనింగ్ చేసే వాళ్ళను వేసుకోడానికి అవకాశం యివ్వండి. దీనితో బాటుగా మంచి మేలు జాతి గొర్రెలను సప్లయ్ చేసే పద్ధతిలో సిద్ధం కావాలి. ఈ పద్ధతిలో ప్రభుత్వం గొర్రెల పెంపకందారుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కొన్ని చర్యలు తీసుకోడానికి పూనుకొంటుందా? ఎందుకంటే 5, 6 సెంటర్లకు ఒకచోట వైద్యుడు వుంటే ఆ వైద్యుడు తిరగడు. దానివలన గొర్రెల పెంపకందారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి గ్రామంలో వున్న గొర్రెల సంఖ్యనుబట్టి ఇద్దరో లేదా ముగ్గురికో ట్రయినింగ్ ఇస్తే వాళ్ళు స్వయంగా చేసుకోగలుగుతారు. హైదరాబాదులో మందులు తయారు చేసేది ఇదివరకు ప్రభుత్వ ఆధీనంలో వుండేది. తిరిగి ఆ మందులు ఇక్కడే తయారు చేయించే విషయం మంత్రిగారు కాటగారికల్‌గా చెప్పాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వీరారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో గొర్రెలు, మేకలు కలిసి దాదాపు 120 లక్షలు వున్నాయి. సంవత్సరానికి దాదాపు 5 వేల గొర్రెలు వ్యాధులు సోకి చనిపోవడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తప్పుడు లెక్కలు చెబుతున్నారు.

శ్రీ బి. వీరారెడ్డి:- తప్పుడు సమాచారం యివ్వవలసిన అవసరం లేదు. వాస్తవం చెబుతున్నాను. దాదాపు 5 వేల గొర్రెలు వ్యాధివలన చనిపోతూ వున్న మాట వాస్తవం. డిపార్ట్మెంట్ద్వారా ప్రతి సంవత్సరం వ్యాధి నిరోధక టీకాలు వేయబడుతున్నది. ముందు, ముందు కూడా వ్యాక్సిన్ తగు మోతాదులో ఉత్పత్తి చేసి సరఫరా చేయబడుతుంది. మరియు కేటాయించబడుతున్న బడ్జెట్లో కూడా గొర్రెల వ్యాధి నిరోధానికి కొంత విధిగా కేటాయించ బడుతుంది. గొర్రెల కాపలాదారులకు సహాయం చేయడానికి, గొర్రెల పెంపకం సొసైటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. వారికి లోన్సు ఏర్పాటు చేయడానికి చర్యలు గైకొనడం జరుగుతుంది. దానికి కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరుపుతున్నాము. త్వరలో చర్యలు చేపడుతాము. గౌరవ సభ్యులు చేసిన సూచనను ప్రభుత్వం పరిశీలించి చర్యలు గైకొంటుంది. వ్యాధులు సోకకుండా ముందు, ముందు చర్యలు తీసుకొంటాము. గౌరవ సభ్యులు రాజిరెడ్డిగారు, రాఘవరెడ్డిగారు, రామకృష్ణగారు చేసిన సూచనలను పరిశీలించి తగు చర్యలు తీసుకొంటాము.

ఛైర్మన్:- సభ తిరిగి గం. 4.00 లకు సమావేశమగుటకుగాను వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి సాయంత్రము గం. 4.00 లకు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం గం. 1.57 నిమిషములకు వాయిదాపడినది.)

(The House Reassembled at 4.00 p.m. with
Sri P. Chandrashekar in the Chair)

## ప్రభుత్వ బిల్లులు

### (1) 1998 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకముల పన్ను (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 2/1998)
(ఆమోదించబడినది)

Sri P. Ashoka Gajapathi Raju (Deputising the Chief Minister):- Sir, with your premission, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1998, be taken into consideration."

Chairman:- Motion Moved. Discussion.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is a very simple Bill effecting a small amendment to the existing General Sales Tax Act. The amendment was introduced because of the

change in Excise Policy where it was decided that the Commercial Taxes should be collected from the Beverages Corporation only, instead of collecting at various points, such as 50% by the Beverages Corporation, 10% at the retail outlet 1% as Turnover Tax etc. All these taxes have been merged and to protect the revenue, the tax is being collected from the Corporation. As a matter of abundant caution, I have also brought in an official amendment, so that existing revenues have to be protected. This amendment is meant for protecting existing revenues and to make collection at a single point.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లును యింట్రొడ్యూస్ చేస్తూ చాలా సింపుల్ బిల్ అని చెప్పారు. వారు చెప్పినట్లుగా చూడడానికి సింపుల్‌గానే వుంది. కానీ లోతుగా పరిశీలిస్తే దీని బండారం, వ్యవహారం చాలా వుందని ఈ సందర్భంగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఒక మాట, రాజకీయంగా కూడా లోచన చేయవలసిన అవసరం వున్నది. 1994 ఆఖరులో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధానకారణాలు మూడు వున్నాయి. వారు ప్రజలకు చేసిన వాగ్దానాలు రెండు రూపాయలకు కిలో బియ్యం, ఎలక్ట్రిసిటీకి సంబంధించి హార్స్ పవర్ రూ. 50 కే సరఫరా, సంపూర్ణ మద్యపాన నిషేధం అనేది. ఈ మూడు నినాదాల మీదనే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిందనేది ఎవరూ మరిచిపోకూడదు. కానీ వారు మరచిపోయారు. ఇది వెన్నుపోట్ల ప్రభుత్వం రామారావుగారికి వెన్నుపోటు పొడిచిన తరువాత చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయినారు.

(ఇంటరప్షన్స్)

ఇది రాజకీయమైనటువంటిది. వారు అన్నంత సులభంగా ఈ బిల్లు లేదు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ఏ నినాదంతో అయితే అధికారంలోకి వచ్చారో దాన్ని పూర్తిగా విస్మరించడం జరిగింది.

ఛైర్మన్:- సబ్జెక్ట్‌లోకి రండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఏమాటలైతే చెప్పి, ప్రజలను మభ్యపెట్టి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో, పూర్తిగా వాటికి తిలోదకాలు యివ్వడం జరిగింది. అధ్యక్షా, వీరు చెప్పిన మాటలే చెబుతున్నాను. "రెండు రూపాయలకు కిలో బియ్యం యివ్వాలంటే ప్రభుత్వానికి చాలా భారం అవుతుంది. రమారమి రూ.1200 కోట్లు ప్రభుత్వం పైన భారం పడుతుంది. ఎలక్ట్రిసిటీ విషయంలో కూడా విపరీతమైన భారం పడుతుంది. ఈ గండిని పూడ్చడంకోసం ఒక మార్గం చూడాలి. మద్యపాన నిషేధాన్ని

ఎత్తివేయాలి" అని ఈ ప్లాటిక్ ముఖ్యమంత్రి ప్రజలలో ఒక రకమైన భావాన్ని తీసుకువచ్చి, స్వేతపత్రం యిచ్చి, అది చేసి, యిది చేసి, చివరకు మద్యాన్ని యింట్రొడ్యూస్ చేశారు. ఆనాడు వారు "మద్య నిషేధాన్ని పెట్టినందున క్రొత్త పన్నులను వేయకతప్పడం లేదు" అని చెప్పి రూ. 5000 కోట్లు రమారమి అశోకగజపతిరాజు గారు ప్రజలపైన పన్నుల భారం రుద్దారు. మద్య నిషేధాన్ని ఎత్తివేసి ఐ.యం.ఎఫ్.ఎల్. యింట్రొడ్యూస్ చేసిన తరువాత అయినా ప్రజాసంక్షేమం గురించి ఆలోచించి నూతనంగా విధించిన పన్నులను ఎత్తివేస్తే బాగుండేది. మద్యనిషేధం పేరుతో అదనంగా విధించిన పన్నులను ఎత్తివేయవలసిన అవసరం ఎంతయినా వుంది. కానీ అది కూడా మర్చిపోయారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఎక్సయిజ్ మంత్రిగారు మాట్లాడుతూ చాలామంది స్మగ్లర్స్ వున్నారని, అందులో ఎం.ఎల్.ఏ.లు, మంత్రులు కూడా వున్నారని చెప్పారు. సరియయిన పద్ధతుల్లో చేస్తే ఈ బిల్లు యింట్రొడ్యూస్ చేయవలసిన అవసరం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం తన ఎం.ఎల్.ఏ.లకోసం, తన మంత్రులకోసం, తన కార్యకర్తల కోసం ఈ బిల్లును యింట్రొడ్యూస్ చేసిందనే మాట ఈ సందర్భంగా చెప్ప తప్పడంలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కడియం శ్రీహరి:- ఆయన ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడుతున్నారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- 1994లో కాంగ్రెస్ అధికారంలో వున్నప్పుడు కూడా ఐ.యం.ఎఫ్.ఎల్. ఇంట్రొడ్యూస్ చేసింది. దాన్ని కొనసాగించింది ఆనాడు 9 లక్షల కేసులు అమ్మింది అప్పటి ప్రభుత్వం. 1994-98 తరువాత, అంటే నాలుగు సంవత్సరాల తరువాత 6 లక్షల కేసులు మాత్రమే అమ్మగలిగింది ఈ ప్రభుత్వం. వాస్తవంగా అవుతే 20 శాతం ఎక్సెస్ అమ్మాలి. 1994 లో 9 లక్షల లీటర్ల అమ్మకం ఉంటే, 1998 నాటికి
4.10 సా. వచ్చేటప్పటికి ఎంత ఉండాలండి? రెట్టింపు కావాలి. అయితే 6 లక్షలకు తగ్గింది. అంటే త్రాగే వాళ్ళు తక్కువ అయ్యారా? కాదు, ఈ బడా నాయకులు, ఈ ప్రభుత్వం యొక్క అండదండలు ఉన్నవారు స్మగ్లింగ్ చేయడమే. వాళ్ళ ఎం.ఎల్.ఏ.లే చెపుతున్నారు, వాళ్ళ నాయకులే చెపుతున్నారు. అంతేకాదు ఈ రాష్ట్రంలో అమ్మకాలు పెరగాలంటే, ప్రక్క రాష్ట్రాల్లో ఏమి జరుగుతున్నదో ఆలోచన చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో క్వార్టర్ లీటర్ రూ.13 90 లకు అమ్మగా, ఈ ప్రభుత్వం 25 రూ.లకు అమ్ముతున్నది. ఎన్నో రకాలుగా ధరలు పెంచారు. ప్రక్క రాష్ట్రాల్లో సేల్స్ టాక్స్ కానివ్వండి, అరక్, బ్రాంది, ఐ.ఎం.ఎఫ్.ఎల్. యొక్క రేట్లు ఎంత, ఇక్కడ ఉన్న రేట్లు ఎంత? అక్కడ ఉన్న రేట్లతో సమానం చేస్తే, మన రాష్ట్రంలో కూడ వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. దానివల్ల 18, 12 లక్షల వరకు అమ్మడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా కాకుండా తన వాళ్ళకు, తన కార్యకర్తలకోసం, తన ఎం.ఎల్.ఏ.ల కోసం ఈ 68 శాతం కలెక్టు చేయబోతున్నారని తెలుస్తున్నది. ఇంత వ్యత్యాసం ఉంటే స్మగ్లింగ్ చేయడానికి అవకాశం ఉంది. అందువల్ల నేను మనవి చేసేది, బేవరేజెస్ కార్పొరేషన్ దగ్గరే,

ఒకే పాయింట్ దగ్గర సేల్స్ ట్యాక్స్ కలెక్టు చేయడానికి మేము వ్యతిరేకులం కాదు. కానీ ఈ 68 శాతం అనే మాటను మేము వ్యతిరేకిస్తున్నాం. రిట్మైల్ ప్రైజ్ విషయంలో ఈ రాష్ట్రంలో ప్రతి మద్యం బాటిల్ పైన రిట్మైల్ ప్రైజ్ ఫిక్స్ చేయవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంగా మరో మాటను శ్రీ అశోక్ గజపతిరాజుగారికి తెలుపవలసిన అవసరం ఉంది. ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఈ రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఎక్సైజ్ విధానాన్ని ప్రవేశపెట్ట బోతున్నది. ఎవరు ఎన్ని అడిగినా, ఏ గ్రామంలో అడిగినా ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. దానివల్ల మాఫియా గ్యాంగ్ ప్రవేశించడానికి అవకాశం ఉంటుంది. అనంతపురంలాంటి పెద్ద పట్టణాలలో 10, 20 షాప్స్ ఉండేలా నిర్ణయం తీసుకోవడం జరిగింది. నాకు తెలియదు కాని, నేను ఒకటి మనవి చేస్తున్నాను – 31వ తేదీవరకు అని డెడ్‌లైన్ లేకుండా ఎప్పుడు అడిగినా సరే లైసెన్సు ఇచ్చేలా తప్ప, 31వ తారీఖులోపలే అప్లయ్ చేయాలి, ఒకటవ తేదీ తరువాత కన్సిడర్ చేయం అనే మాట సర్కైనది కాదు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ 68 శాతం అనే దానిని తగ్గించుకోవలసిన అవసరం ఉంది. ప్రక్క రాష్ట్రాల్లో ఏదయితే వసూలు చేస్తున్నారో, అదే వసూలు చేయాలి. మద్యంపైన గరిష్టమైన రేటు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఒకే పాయింట్ దగ్గర సేల్స్‌ట్యాక్స్ వసూలు చేయడానికి మా పార్టీ తరఫున ఏలాంటి అభ్యంతరం లేదు. అయితే 68 శాతం అనే దానిని తగ్గించవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. అంజనేయులు (పెందుర్తి):– అధ్యక్షా, ఎ.పి. బేవరేజెస్ కార్పోరేషన్ దగ్గరే ఒకే పాయింట్ దగ్గర ట్యాక్స్ వసూలు చేయాలనేటువంటిది మంచిదే, రెవెన్యూను ప్రొటెక్టు చేయడంకోసమని చెప్పారు. అది వాస్తవం అందుకనే ఈ బిల్‌ను బలపరుస్తున్నాను. అయితే ఒక విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. సేల్స్‌ట్యాక్స్ గురించి సరే బిల్లులు, చట్టాలు చేస్తున్నాం కాని వసూలు విషయం వచ్చేసరికి ఇవ్వాళటికి కూడ ఎగవేత చాల పెద్ద ఎత్తున జరుగుతున్నది. దీనికి అధికారయంత్రాంగం, ఇతర వర్గాలు ఇవన్నీ కలిసి ఇంత ఎత్తున ట్యాక్స్ ఎగవేతకు పాల్పడుతున్నారు. ఈ బిల్ యొక్క ఉద్దేశ్యం ట్యాక్స్ ఎగవేత లేకుండా చేయడం కోసమనే చెప్పవచ్చు. కాని అమలు ఏ మేరకు జరుగుతున్నదీ ఆలోచించుకుని, వాటిని పకడ్బందీగా అమలుపరిచి, వసూలుకు పూనుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత అయిదారు సంవత్సరాలలోనే దాదాపు 730 కోట్ల రూ.ల సేల్స్‌ట్యాక్స్ ఏరియర్స్ ఉన్నాయి. దీంట్లో గత నాలుగైదు సంవత్సరాలకు సంబంధించిన బకాయిలు 300 కోట్ల రూ.ల వరకు ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి ఉంది? అది ఆలోచించకుండా, ఎన్ని చట్టాలు చేసినా లాభం లేదు. మేము ఎపుడూ చెపుతూనే ఉన్నాం. ఆదాయం ఉన్నటువంటి వర్గాలమీద పన్నులు వేయడం లేదు, వేసినా వసూలు చేయడం లేదని. కానీ ఎవరయితే పేదవాళ్ళు ఉన్నారో వారిమీద మరింత భారం వేయడం అనేది ప్రభుత్వం యొక్క స్వభావాన్ని తెలియచేస్తూ ఉంటుంది. సరే కొంతమంది చెపుతు ఉన్నారు. పాలసీల జోలికిపోవడం లేదు. కాని తెలుగుదేశం ప్రభుత్వం పలానా కారణాలవల్లే గెలిచింది అన్నారు. మద్యపాన నిషేధం అన్నారు, రెండు రూ.ల కిలో బియ్యం అన్నారు, లేకపోతే ఇంకొకటి అన్నారు. ఈ కారణాలవల్లే తెలుగుదేశం పార్టీ

గెలిపించదని కమ్యూనిస్టు పార్టీ అనుకోవడంలేదు. అంతకుముందు 5 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తీరును చూసి, వారిని ఓడించాలని అనుకొనే తెలుగుదేశం పార్టీని ప్రభుత్వంలోకి తేసుకొని వచ్చారు. లేకపోతే అంతకు ముందు 1985 నుండి వారి పరిపాలన చాల బాగుంది అనుకొనే తెలుగుదేశం పార్టీని 94లో గెలిపించలేదు. గత ప్రభుత్వం కన్నా భిన్నమైన ప్రభుత్వం రావాలనుకొన్నారు. కర్నాటక రాష్ట్రంలో రెండు రూ.ల కిలో బియ్యం, మద్యపాన నిషేధం ఏమీ లేవు. అయినా అక్కడి ప్రభుత్వాన్ని కూడ ఓడించారు. ఆ రోజుల్లో సేల్స్‌ట్యాక్స్ ఎవేడ్ చేస్తూ ఉంటే ఆ గవర్నమెంట్ ఊరుకొంది, ఇప్పుడు ఈ గవర్నమెంట్ కూడ ఆదాయం ఉండి, కొంచెం ధనార్జన చేసేటటువంటి వర్గాల నుండి తగిన విధంగా వసూలు చేయలేక పోతున్నది. చాల అవసరం అయిన చోట్ల ఎంగ్జంప్షన్స్ ఇచ్చే పద్ధతుల్లో పరిపాలన సాగిస్తున్నారు. కొంచెం రంగుల తేడా తప్ప పద్ధతి అట్లాగే ఉంది. కాబట్టి గత ప్రభుత్వ పరిపాలనను దృష్టిలో ఉంచుకొని దానికి భిన్నంగా ఎక్కడయితే సేల్స్‌ట్యాక్స్ ఎగవేస్తున్నారో అక్కడ పకడ్బందీగా వసూలు చేయవలసిందిగా సూచిస్తూ, ఈ బిల్ యొక్క ఉద్దేశ్యం రెవెన్యూను ప్రొటెక్టు చేయడం కోసమే బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సార్, సింగిల్ పాయింట్ దగ్గర వసూలు చేయడంకోసం తెచ్చిన ఈ బిల్‌ను బలపరుస్తున్నాం. కాని అదే సందర్భంలో ప్రభుత్వం రెండవ విషయాన్ని కూడ గమనించవలసిన అవసరం ఉంది. మీరు ఇంతకు ముందే మా దగ్గర ఒక వాగ్దానం చేశారు. ఏమి చేశారంటే ఒక సమావేశానికి ఎక్సైజ్ మినిస్టర్‌గారు పిలిచారు. ఇతర రాష్ట్రాల కన్నా మన దగ్గర రేటు ఎక్కువగా ఉండటంవల్ల స్మగ్లింగ్ ఎక్కువ అవుతున్నది. అందుకని ఆ రాష్ట్రాల్లో కన్నా రేటు తగ్గించి, మేము స్మగ్లింగ్ లేకుండా చేస్తున్నామని చెప్పారు. మరి ఇప్పుడు ఈ ట్యాక్స్ చేయడంద్వారా ఇతర రాష్ట్రాల కంటే తక్కువా, ఎక్కువా? దయచేసి చూడాలని కోరుతున్నాను. ఒకేచోట ట్యాక్స్ వసూలు చేయడానికి మేము వ్యతిరేకం కాదు. కాని ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ కనుక అయితే మరి స్మగ్లింగ్ జరిగే అవకాశం ఉంది. దానివల్ల ఆదాయం తగ్గిపోయే ప్రమాదం ఉంది. దానిని గమనించండి. అది మొదటి విషయం.

రెండవది, ఆంజనేయులుగారు చెప్పినట్లుగా, పెద్ద వాళ్ల దగ్గర నుండి వసూలు చేయవలసిన బకాయిలు చాల ఉన్నాయి. దాదాపు రూ. 500 కోట్లు వసూలు కావలసి ఉంది. అదే విధంగా ఎలక్ట్రిసిటీ బోర్డు ఒక కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్న దరిమిలా మినహాయింపు ఇచ్చి రూ. 280 కోట్లు ఆదాయం పోగొట్టుకున్నారు. ఈ విధంగా అనేక కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారు. పేదవాడి కాడికి వచ్చేసరికి పన్నులు వేస్తున్నారు. ఇది ఎలా ఉందంటే, మొలగుడ్డ ఉంచి, తలగుడ్డ గుంజుకొనే పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి పెద్ద, పెద్ద వాళ్ల దగ్గర నుండి ఏరియర్స్ వసూలు చేస్తే బాగుంటుంది. రెండో వైపున ప్రతి దానికి ఒక కథ చెపుతున్నారు. అయ్యా డబ్బులు లేవు, వసూలు చేసిన ట్యాక్స్‌ల్లో ఉద్యోగుల జీతభత్యాలకు, పెన్షన్‌లకే పోతున్నది, దాదాపు 7 వేల కోట్ల రూ.లు పోతున్నాయని నిన్ననే మంత్రిగారు అన్నారు. నిజమేనండి ఉద్యోగస్తుల

మీద 7 వేల కోట్ల రూ.లు పెడుతుంటే, ఆ మేరకు పన్నులయినా సరైన పద్ధతులో రాబట్టుకోవాలి కదా. నిన్న మీరు మాట్లాడేటప్పుడు నూటికి 30 శాతం కరప్షన్‌లో పోతున్నది అన్నారు. ప్రతి దానికి మామూళ్ళ ఏర్పాటు చేసుకొంటున్న విషయాన్ని కూడ మీరు గమనించండి. మంత్రిగారికి తెలియనిది ఏమి కాదు. అందరికీ తెలుసు. అయితే అందులో వేలు పెట్టడం లేదు. ఎందుకంటే అవన్నీ నోరు ఉన్న వర్గాలు. వాళ్ళ నోటిలో వేలుపెడితే, మీరు ఉండలేరు. కనుక వారికి ఇవ్వవలసిన రాయితీలు వారికిస్తారు. ఈ విధానాన్ని అరికట్టాలంటే లంచగొండితనాన్ని అరికట్టకుండా చేయాలంటే సాధ్యం కాదు.

4.20 సా. నిజాయితీగల అధికారులను ప్రోత్సహించాలి. సార్ అన్నాడు — నేనేమయినా లంచం తిన్నానా అని. మీరు వద్దు పొమ్మన్నదీ తెలియదు, తిన్నదీ తెలియదు. మీరు సింపుల్‌గా వున్నారా, అడంబరంగా వున్నారా అనేది జనానికి అక్కరలేదు. ఎంత సౌకర్యం వాళ్ళకి చేశారో అదే చూస్తారు. ఒక మోటు సామెత వున్నది. ఎప్పుడూ ప్రభుత్వం తనకు ఏమి యిస్తున్నదీ అని చూస్తారు. ఎందుకంటే యిది వెల్ఫేర్ ప్రభుత్వం అని వారి దృష్టిలో వుంటుంది. కొంచెం కలవాడి దగ్గర లాగి, లేనివాడికి సాయం చేసి, కొద్దోగొప్పో పైకి రావడానికి సహాయ పడుతుందని, ఆ భావన ప్రజలలో వుంటుంది. ఆ భావనకు భిన్నంగా ఈయన మీద పన్ను వేసి, ఆయనకు సహాయం చేసే పద్ధతిలో జరిగితే ప్రజలు భరించరు. కాంగ్రెసు పరిపాలన రోజులలో మాట్లాడేరు, చాలా రోజుల క్రితం — ఆవుకి మేత వేయకుండా పాలు ఎట్లా యిస్తుందీ అని. అవును, ఆవుకి మేత వేస్తేనే పాలు యిస్తుంది. అదే విధంగా పన్ను వేయకుండా ప్రభుత్వం ఎట్లా నడుస్తుందీ అన్నపుడు మేము చెప్పాం — ఆవుకి మేత వేస్తేనే పాలిస్తుంది. అయితే ఒక విషయం తెలుసుకోవలసిన అవసరం వుంది. రైతు, ఆవుకి రూపాయి మేత వేస్తే రెండు రూపాయల పాలిస్తుందని అనుకుంటాడు. కాని రూపాయి మేత వేస్తే అర్థరూపాయి పాలు యిస్తే ఆవునే వద్దనుకుంటాడు. అదే విధంగా ప్రభుత్వం తన దగ్గర ఎక్కువ తీసుకుని తక్కువ యిస్తే ఆ ప్రభుత్వాన్నే ప్రజలు వదలుకుంటారు. అదే బాటలో నడిచి, ఆ కోవలో యిక్కడకు (ప్రతిపక్షంవైపు) రావద్దని, ఆ విధంగా జాగ్రత్తలు తీసుకోండని చెబుతున్నాం. జనం చూస్తున్నారు. జనము చక్కని జడ్జీలు. మనం యిక్కడ కూర్చుని ఎన్నయినా సమర్థించు కోవచ్చును గాని, వాళ్ళు పైవాడు చూస్తున్నట్లుగా చూస్తున్నారు. వాళ్ళు సమయం వచ్చినపుడు చెప్పవలసిన రీతిలో చెబుతారు. ఇందులో వెనుకాడవలసిన పనిలేదు. ప్రజలకు విచక్షణా జ్ఞానం వుంది.

కాబట్టి మీరు చేయవలసింది, ఒకటి — ఎగవేతను అరికట్టండి. రెండు— కరప్షన్‌ను అరికట్టండి మూడు — పొరుగు రాష్ట్రాల కంటే యిక్కడ రేటు ఎక్కువ వుండకుండా చూడండి. అప్పుడు మాత్రమే ఈ బిల్లు ఉపయోగపడుతుందని మా సూచన. అప్పుడే దీనిని బలపరచడానికి వీలుంటుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను సవరణ బిల్లు యిది. మా పార్టీ తరఫున దీనిని బలపరున్నాము. ఈ బిల్లులో "2020—కల్లు, సారాయి మినహా అబ్కారీ చట్టం యొక్క నిబంధనల ప్రకారం సీసాలలో నింపి, ప్యాక్ చేసిన అన్ని మద్యములు" అని అన్నారు సంతోషించదగ్గ విషయం ఏమిటంటే, కల్లు, సారాయి

మినహాయించి పేదప్రజలకు మేలు చేశారు. ఇది హర్షించవదగ్గ విషయం. పేదవాడు, కల్లు, సారాయి తాగుతాడు. ప్రభుత్వం పేదలపట్ల కొంత శ్రద్ధ చూపించిందని చెప్పక తప్పదు. అందరూ అనే విధంగా మద్యపాన నిషేధాన్ని తొలగించినందువల్ల రాష్ట్రానికి రెవెన్యూ రూ. 3 వేల కోట్లు వస్తుందని గట్టిగా చెబుతున్నారు. మరి ఆ విధంగా రూ. 3 వేల కోట్లు వస్తాయా? రెండు రూపాయల కిలో బియ్యాన్ని రూ. 3.50 కి పెంచారు. ఎన్నికల వాగ్దానంలో చెప్పిన దానికి భిన్నంగా. మరి మరల ఎన్నికలు మరో సంవత్సరం న్నరలోగాని రావు. అప్పటివరకూ మరి అడిగే అధికారం ఎవరికి వుంది? ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని పదే పదే అడగటంలో తప్పులేదు. రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధాన్ని సడలించి రూ. 3 వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నం చేసింది. దానిని సడలించడంవల్ల రెవెన్యూ వస్తుందని ప్రభుత్వం కళ్లు తెరిచింది. దానిని అభ్యంతరం చెప్పడం లేదు. అయితే యితర రాష్ట్రాలలో కంటే ఎక్సైజు డ్యూటీ, మన దగ్గరున్న సేల్సుటాక్సు అధికంగా వున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటకలనుంచి మద్యం బాటిల్సు మన రాష్ట్రానికి వస్తున్నట్లు అప్పుడప్పుడు పట్టుబడినాక తెలుస్తోంది. లారీలలో మద్యం బయటినుంచి తెస్తున్నారు. మనకుంటే అక్కడ టాక్సులు తక్కువ. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. లిక్కరుపై టాక్సు తగ్గించే ప్రయత్నం చేయాలి. బివరేజెస్ కార్పొరేషను ద్వారా అమ్ముతామని చెబుతున్నారు. చిల్లర దుకాణాలమీద ఒకసారి వసూలు చేస్తామంటే అభ్యంతరం లేదు. మీ విధానాన్ని బలపరుస్తున్నప్పటికీ ఈ టాక్సు 70 శాతం పెంచామంటున్నారు, మరి యిది యితర రాష్ట్రాలకంటే తక్కువా? ఆ డిఫరెన్సు చెప్పవలసిన అవసరం వుంది కర్నాటక, మహారాష్ట్రల నుంచి ఎక్కువ మద్యం సప్లయి చేసుకుని మన ఆదాయానికి గండి కొడుతున్నారు. మరి ప్రభుత్వం దీనిపై ఏమి ఆలోచిస్తోంది? మరి, ఈ బివరేజెస్ కార్పొరేషనులో దాదాపు 250 మంది కార్మికులు పని చేస్తున్నారు గతంలో మద్యపాన నిషేధం అమలులో వున్నపుడు కొందరిని యితర డిపార్టుమెంట్సుకు పంపించారు. కొంతమందిని పెరమనెంటు చేసుకోలేదు. రూ. 3 వేల కోట్ల ఆదాయం వీరి ద్వారా వస్తూవుంటే, వీరిని, 20 – 30 సంవత్సరాల సర్వీసు ఉన్నప్పటికీ ఎందుకు పెరమనెంటు చేయడం లేదు? మరి వీరి చేత వెట్టి చాకిరీ చేయించుకోకూడదు. కాబట్టి ప్రభుత్వం ఈ బివరేజేస్ కార్పొరేషనులో ఉన్న ఎన్.ఎం.ఆర్.లు, టెంపరరీగా వున్న యితర ఉద్యోగులను, 20–25 సంవత్సరాల సర్వీసు ఉన్నవారిని తప్పకుండా పెరమనెంటు చేయాలి. వారికి అన్యాయం కాకుండా ప్రభుత్వం కాపాడాలి.

అదే విధంగా కమర్షియల్ టాక్సు వసూలు చేయడంలో అవకతవకలు జరుగుతున్నాయి. అందులో అవినీతికి పాల్పడుతున్నారు. ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూలో 50 శాతం ప్రభుత్వానికి చేరడం లేదు. 50 శాతం అవినీతికి పాల్పడుతున్నారు. క్రింది స్థాయినుంచి పైస్థాయి వరకూ సేల్సుటాక్సు వసూలు చేసే బిల్లు కలెక్టర్లు, సి.టి.ఓ.లు, డి.సి.టి.ఓ.లు, అసిస్టెంటు కమీషనర్లు, ఈ టాక్సు వసూలు చేయడంలో అవినీతికి పాల్పడుతున్నారు. మరి వీరి విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? వీరు చిత్తశుద్ధితో పన్ను వసూలు చేస్తున్నారా? వీరిపై చెక్ వుందా, చాలామటుకు క్రిందిస్థాయి ఉద్యోగులు మాత్రం అప్పుడప్పుడు సస్పెండు కాబడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.

4.30 సా. అదే విధంగా పైస్థాయి నుండి క్రింది స్థాయి వరకు వ్యాపారంలో జరుగుతున్న అవినీతికి అరికట్టలేక పోయి, ఏదో కంటితుడుపు చర్యగా క్రింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేయడం అనేది మంచి సద్పతికాదు. ఈ అవినీతిని తొలగించడానికి కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో మీరు తీసుకొంటున్న చర్యలు ఏవో వివరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా ఎ.పి. బెవరేజస్ కార్పొరేషన్ ద్వారా అమ్మకం పన్నుకు సంబంధించి ఆదాయం సర్దుబాటు కోసం చేస్తున్నామనీ, వాల్యుయేషన్ సరిగా అంచనా వేయలేకపోవడంతో కుదురయిన ఆదాయం రావడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నదని చెపుతున్నారు. రాయితో కొట్టుకున్నా, ఇనుముతో కొట్టుకున్నా తల పగిలేది పగిలేదే. మా పార్టీ దీనిమీద మొదటి నుండి సరైన అభిప్రాయంతో ఉంది. రామారావుగారు సమాజశ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని 70 శాతం ఉన్న మహిళల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఎన్నికల వాగ్దానంగా దీనితోపాటు మద్యపాన నిషేధం కూడా అమలు చేస్తామనీ, తాను అపర గాంధేయవాదినని హామీ ఇచ్చిన తరువాత పార్లమెంటు ఎలక్షన్‌లో 17 సీట్లు గెలుచుకున్నాము. బడ్జెట్‌లో లోటు వున్నందున దీనిని మళ్లీ పుంచవలసి వచ్చిందని ఈ ప్రభుత్వం దీనిని తెచ్చారు. మాఫియా గాంగులను చూపించి అక్రమ మద్యం చూపించి ప్రభుత్వానికి ఆదాయం రావడంలేదని దీనిని మరింత పెంచడంవలన రాష్ట్రంలో ప్రజల పరిస్థితి ఏమిటి? కుటుంబాల పరిస్థితి ఏమవుతుంది అనే ఆలోచన లేకుండా రోజురోజుకు పెంచుకుంటూ అందరికీ లైసెన్సులు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. 8 నెలలపాటు మద్యపాన నిషేధం అమలు జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కుటుంబాల ఆదాయాల పెంపుదల విషయంలో ఏవిధంగా మార్పు వచ్చిందనేది రెవిన్యూమంత్రిగారు ఒక్కసారి ఆ లెక్కలు తీస్తే బాగుంటుంది. ఈ రోజు ప్రభుత్వం పర్మిషన్లు ఇచ్చి నడిపిస్తున్నా, రెండు వేల కోట్ల రూపాయలు వరకు బోర్డరు నుండి వచ్చే దానిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం అయినందున వచ్చే రెవిన్యూ చాలడంలేదు కనుక అందరికీ లైసెన్సులు ఇస్తామన్నీ దీనిని ప్రవేశపెట్టడం చాలా దురదృష్టకరం. రెవిన్యూ పెంచాలంటే దానికి ప్రజల జీవితాలు నాశనం చేయాల్సిన అవసరం లేదు. దీనిలో ఉండే లొసుగులను సవరించుకొని ఎక్కడ అక్రమం జరుగుతోందో ఎవరు స్మగుల్ చేస్తున్నారో నిఘావేసి నియంత్రించడం ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకోడానికి అవకాశం ఉంది. ఆనాడు రామారావుగారు దూరదృష్టితో పేదవర్గాలకు కల్లు అమ్మకంపై పన్ను మినహాయించి కల్లుగీత కార్మికులకు అవకాశం ఇచ్చారు. సారా విపరీతంగా త్రాగుతున్నందున వేలాది కల్లు గీత కార్మికులు నిరాశ్రయులయే పరిస్థితి వచ్చింది. సారా అమ్మకాలలో ఎన్నో అవకతవకలు జరుగుతుంటే, కల్తీ వలన ఎన్ని కుటుంబాలు నాశనం అవుతున్నాయో ప్రభుత్వం ఆలోచించాలి. ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం, 1957ను సవరించడానికి తీసుకొన్న బిల్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాను. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ ద్వారా 50 శాతం ఉన్న దానిని చిల్లర అమ్మకం ద్వారా రెండుసార్లు ట్యాక్స్ తీసుకొనే పద్ధతి కాకుండా సింగిల్ పాయింట్ వద్ద తీసుకోవాలనే ఉద్దేశ్యంతో 60 శాతం నుంచి 68 శాతం పెంచడం సమంజసమే అని అనుకొంటున్నాను. వాల్యుయేషన్ పెట్టడానికి ఇక్కడ సూచించిన విధానం తీసుకోవడం జరిగింది. దీనిని విమర్శించడం పద్ధతికాదు. ముందు మాట్లాడిన దివాకరరెడ్డిగారు చెబుతున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం అని చెప్పి ప్రభుత్వంలోకి వచ్చారు అని అన్నారు. 190 పైసలకు బియ్యం ఇస్తామని చెప్పినా ప్రజలు వారిని ఏరకంగా ఓడించారో గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. మొన్న జరిగిన ఎలక్షన్లలో కూడా మూడున్నర రూపాయలు చేసిన తరువాత కూడా 1996 పార్లమెంటు ఎన్నికలలో 17 సీట్లు గెలిచిన విషయం గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే మద్యపానాన్ని అన్నగారు రద్దు చేసిన తరువాత మాఫియాగ్యాంగులు తయారై మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం దీనిని ప్రవేశ పెట్టినా మద్యపాన నిషేధాన్ని నీరుగార్చాలనే ఉద్దేశ్యంతో, దీనిని విధించితే ఇంటింటికీ సారా బట్టీలు తయారవుతాయని ఆనాడు ఆ నాయకులు చెప్పిన దానిని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. పేదవర్గాలను రక్షించాలనే ఉద్దేశ్యంతో అన్న నందమూరి తారక రామారావుగారు మద్యపాన నిషేధం పెడితే అమలుచేసే తీరులో ఈ రోజు ఉన్న మాఫియా గ్యాంగులు దొంగసారా అమ్మకం జరుగుతుందనే పరిస్థితిని అర్థం చేసుకొని దీనిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పార్షియల్‌గా మద్యపాన నిషేధాన్ని ఎత్తివేశారు. తరువాత మహిళా సంఘాలు దానిని వ్యతిరేకించిన పరిస్థితి లేదు. దొంగసారా తాగకుండా పేదకుటుంబాలను రక్షించి, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేవిధంగా దీనిని ప్రవేశపెట్టినందుకు యువ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారిని ఈ సభాముఖంగా పూర్తిగా సమర్థిస్తున్నాను. ఇటువంటి నిర్ణయంపై విమర్శిస్తున్న నాయకులు అసెంబ్లీలో ఎంత గొడవ చేసినది వారు మర్చిపోయారని అనుకొంటున్నాను. పూర్వం దీనిని పెట్టాలనే నిర్ణయాన్నికాదని చెప్పిన పరిస్థితి ఉంది. పార్షియల్‌గా ఎత్తివేయాలనే దానినిన కూడా కాదన్న పరిస్థితి ఉంది. ప్రభుత్వానికి ఆదాయం పెరిగేందుకు గాను సింగిల్ పాయింట్‌గా ఈ కార్యక్రమం తీసుకొని ఈ బిల్‌ను ప్రవేశపెట్టినందుకు దీనిని పూర్తిగా సమర్థిస్తూ ఆర్థిక మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గద్దె బాబూరావు (చీపురపల్లి):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం 1957 సవరణను పూర్తిగా సమర్థిస్తూ, మీకు మనవిచేసేది ఏమిటంటే, ఈ మద్యపాన నిషేధం సడలించడం మీద తీసుకొన్న నిర్ణయం సరైనది అని మీద్వారా మనవిచేస్తున్నాను. మన రాష్ట్రానికి చుట్టు ప్రక్కల 5 రాష్ట్రాలు వున్నాయి. మధ్యలో ఒక రాష్ట్రం ఉంది. ఈ 5 రాష్ట్రాల నుండి ప్రతిరోజూ 15 వేల భారీవాహనాలు మన రాష్ట్రానికి రావడం జరుగుతోంది. దీనిని అమలుచేయడం అందువలన అసాధ్యం. అందువలన ఈ నిర్ణయం చాలా సముచితంగా వుందని మనవిచేస్తూ, జనరల్ సేల్స్‌ట్యాక్స్‌ల విషయంగా ఒక సూచన ఆర్థిక మంత్రి అశోక్ గజపతి రాజుగారికి మనవిచేస్తున్నాను. భారీ వాహనాలు

అశోక్ లేల్యాండ్, టాటా, మహేంద్ర వంటి వాహనాలు ఇతర రాష్ట్రాలలో కొనుగోలు చేసి తెస్తే 4 శాతం సేల్స్‌ట్యాక్స్ ఇప్పుడు అక్కడ వుంది. మన రాష్ట్రంలోని యానాంలో డెలివరీ తీసుకొన్నా వాహనానికి రూ. 72 వేలు తక్కువ అవుతుంది. మన రాష్ట్రంలోని కాకినాడ, విశాఖపట్నంలో డెలివరీ తీసుకొంటే రూ. 72 వేలు ఎక్కువ అవుతుంది. ఈ విధంగా రోజుకు 20, 30 వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకొంటే మనకు ఎంత ఆదాయం నష్టం వస్తున్నదో ఆలోచించాలని కోరుతున్నాను. ఎంట్రీట్యాక్స్ 6 శాతం దగ్గరలో వుంది. లగ్జరీ కార్లు కొంటే 67 వేల రూపాయల ఎంట్రీట్యాక్స్ పడుతోంది. కాని ఇక్కడ
4.40 సా. రిజిస్ట్రేషను చేయకుండా యానాంలోనో, పాండిచేరిలోనో కారు కొనుక్కొని ఒరిస్సాలో రిజిస్ట్రేషను చేసుకుంటే అక్కడ ఎంట్రీట్యాక్సులేదు. ఒక వెహికిల్‌ను అదర్ స్టేట్స్‌లో కొనుక్కొని ఒరిస్సాలో రిజిస్ట్రేషను చేసుకుంటూండడంవల్ల ఈ టాక్సు ఇట్లా పోతూ వుంది. అదర్ స్టేట్ వెహికిల్స్ మన రాష్ట్రంలో ఒక నెల కంటె ఎక్కువ తిరగ కూడదని చట్టంలో వుంది. దానిని ఎవరూ పట్టించుకోవడంలేదు. ఇతర రాష్ట్రాలలో కొనుక్కొని డెలివరీ తీసుకున్న చేసిస్‌లకు సేల్స్ టాక్సు లేకపోవడంవల్ల కొన్ని కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి నష్టం వస్తోంది. దీనిని కట్టుదిట్టమైన రిజిస్ట్రేషను పద్ధతి అమలు చేసినపుడో లేక ఒక చెక్‌పోస్టు దగ్గరో, లేక అదర్ స్టేట్స్ నుండి మన స్టేట్‌కు ఎంటర్ అయ్యేటపుడు సేల్స్‌ట్యాక్స్ కడితేనే మీరు లోపలకు రానిచ్చేటట్లుగా చట్టం చేయకపోతే ఇది ఇట్లానే కొనసాగుతుంది. ప్రతిరోజూ వందలాది కార్లు, చేసిస్‌లు, జీపులు కొనుక్కొని వస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రిగారిని కోరుతూ, ఈ బిల్లును సమర్ధిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్ సర్, ఈ 'అమెండ్‌మెంట్' జనరల్ సేల్స్‌టాక్స్ యాక్ట్'కు సంబంధించింది. కానీ దీంట్లో ఇన్‌వాల్వ్‌మెంట్ ఏమిటంటే ఎక్సైజుకు చెందిన వ్యవహారమంతా వుంది. అందరూ దీంట్లో పన్నులేదని అనుకుంటున్నారు. ఇది another piece of legislation for enhanching sales-tax. That's why I will oppose it. ఎలా అంటారేమో, ప్రీవియస్‌గా బ్రివరేజెస్ కార్పొరేషను 50 శాతం టాక్సు కలెక్టు చేసేది, రిటెయిలు షాపులు 10 శాతం టాక్సులు కలెక్టు చేసేవి. మొత్తం టోటల్‌గా the amount that is being collected from both is 60%. Now, a Committee has been constituted. రేషనలైజేషన్ పేరుతోటి now they are enhancing tax from 68 to 70%.

ఈ బ్రెవరేజెస్ కార్పొరేషన్ విషయం కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. సారా ఉద్యమం ఎందుకు వచ్చిందో కూడా మనం ఒకసారి ఆలోచించు కోవలసిన అవసరం వుంది. ఆ రోజు సారా ఉద్యమం ఆంధ్ర రాష్ట్రం అంతా వచ్చింది. రూ. 8, 10, 12, 14, 15, ఖరీదు చేయబడిన సారా ప్యాకెట్ - నిషా ఎక్కాలంటే 2 ప్యాకెట్‌లు త్రాగవలసిన అవసరం వుంది కాబట్టి ప్రతి కార్మికుడు - పొలానికి, ఫ్యాక్టరీకి వెళ్లి రోజుకు రూ.30/-, రూ. 40/- సంపాదించుకుంటే, ఆ డబ్బు అంతా కూడా ఎక్కువ రేటుతో మద్యం కొనుక్కునేందుకు వెచ్చించి, త్రాగి భార్యాబిడ్డలను చూడరనే అభిప్రాయంతో - That is

one of the reasons for agitation. అనేది దృష్టిలో పెట్టుకోవాలి.

నేను ఇంకొకటి మనవి చేస్తున్నాను. 1993లో నేను ఎక్సైజు మినిస్టర్‌గా వున్నప్పుడు 'అరక్'ను రద్దు చేసాను. ఆనాడు కన్‌జంప్షన్ 5 కోట్ల బల్క్ లీటర్లుండగా ఈనాడు లెక్క వేస్తే అది తగ్గుతూ వుంది. కేసులు తగ్గుతూ వున్నాయి. దానికి కారణం ఆలోచించవలసిన అవసరం వుంది. If we go to Karnatka there is no prohibition. మధ్యప్రదేశ్‌లో ప్రొహిబిషన్‌లేదు, కర్నాటకలో ప్రొహిబిషన్‌లేదు, మహారాష్ట్రలో ప్రొహిబిషన్‌లేదు, తమిళనాడులో పార్షియల్ ప్రొహిబిషన్ వుంది. కాని రేట్ల విషయం ఆలోచిస్తే, sales tax is higher in our State than in any other State.

నాకు బాగా జ్ఞాపకం, ఆనాడు బ్రివరేజెస్ కార్పొరేషను పెట్టి ఈ రాష్ట్రానికి ఆదాయం రావాలని, దళారులను తీసివేయాలని, డీలర్ల దగ్గర నుండి కొని ఈ రిటెయిల్ షాపులకు అమ్మడం అనేది 1993లో చేశాము. కొంత ఆదాయం వచ్చింది. కొంత సిస్టమేటిక్‌గా చేసాము. ఆనాడు ఒక ఫుల్ బాటిల్ ఎంత రేటుంది? తరువాత ప్రొహిబిషన్ పెట్టాము, ఆ తరువాత ప్రొహిబిషన్ పోయింది, తరువాత పార్షియల్ ప్రొహిబిషన్ ఇంట్రొడ్యూస్ చేసాము. ఈనాడు రేటు ఎంత వుంది? What is the difference? మొలాసిస్ రేటు చూస్తే బ్రహ్మాండంగా తగ్గిపోయింది కాని ఎక్కువగా లేదు.

బ్రివరేజెస్ కార్పొరేషన్ దగ్గర కొనే సారా రేటు – బ్రాందీ, విస్కీల రేటు ఎందుకు పెంచవలసి వచ్చింది అనేది ఆలోచించుకోవాలి. ఆనాడు చీప్ వెరైటీ, చీప్ వెరైటీ అని కేకలు వేసిన వారందరమూ వున్నాము. మీరు కూడా కేకలు వేసారు. ఈనాడు సప్లయి చేస్తున్న వెరైటీ – What is the difference in variety that is supplied in 1994 when we completely introduced prohibition and today? ఇది కొంచం ఆలోచించవలసిన అవసరం వుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆనాడు బ్రివరేజెస్ కార్పొరేషనులో ఒక క్వార్టర్ బాటిల్ రేటు రూ. 18.90 వుంటే ఈనాడు దానిని రూ. 24/– లేక రూ. 25/–లకు అమ్ముతున్నాము. స్టేట్ ఎక్సైజు డ్యూటీ ఇవే లెక్కలోకి తీసుకుంటే క్వార్టరు బాటిల్‌ను మార్కెట్‌లో రూ. 50/–, రూ. 60/–లకు అమ్ముతున్నారు అంటే, this is a sort of exploitation. ఇది పోకపోతే ఈ సమాజం బాగు పడదు. అందుకని, ఇష్టం వచ్చినట్లు ఈ బ్రాందీ షాపులు పెట్టుకుని, రిటెయిల్ షాపులు పెట్టుకుని ఈ సమాజాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. విపరీతమైన లాభాలను పొందు తున్నారు. నేను మనవి చేస్తున్నాను, ఎం.ఆర్.పి.ను ఫిక్స్ చేయవలసిన అవసరం వుంది. అలా చేయకపోతే, సమాజంలోని పేద కుటుంబాల వారికి – ఇప్పుడు అరక్ లేదు, ఎక్కడో తెలంగాణాలో కల్లు వుంటే వుండవచ్చు కాక. కాని ఆంధ్ర ప్రాంతంలో నాటు సారా రావడానికి, ప్రతి గ్రామంలో ఇల్లిసిట్ లిక్కర్ రావడానికి అవకాశం కలుగుతుంది. అందువల్ల రేటు రేషనలైజ్ చేసి, ఫిక్స్ చేయండి. రిటైలర్‌కు లాభం రావాలి, డీలర్‌కు లాభం రావాలి, ప్రభుత్వానికి లాభం రావాలి. అందుచేత రేటు ఫిక్స్‌చేసి అమ్మండి. That is there in practice in Tamil Nadu.

తమిళనాడులో ప్రాక్టీసులో వున్నట్లుగా ఎం.ఆర్.పి.ఫిక్స్ చేసి అమ్మితే తప్ప ఈ సమాజం బాగుపడదు. నేను అంటున్నాను, కాలక్రమేణా యాజిటేషన్ పెరుగుతుంది. ధరలు పెరిగేకొద్దీ సమాజంలోని స్త్రీలలో యాజిటేషన్ వస్తుంది. మళ్ళీ ప్రొహిబిషన్ పెట్టవలసిన పరిస్థితి వస్తుంది. రేషనలైజేషన్ చేయండి, ఆలోచించండి, ఎక్స్‌ప్లాయిటేషన్ లేకుండా చూడండి.

There are huge arrears in the Excise Department. There are huge arrears in the Sales Tax Department. Thousands of crores of rupees remain uncollected in these departments. **నేను** ఇంకొకటి మనవి చేస్తున్నాను, 'కాగ్' రిపోర్టులో క్లియర్‌గా రూ. 1200 కోట్ల సేల్స్ ట్యాక్సు ఎగవేతలున్నాయని, వసూలు చేయడంలేదని చెప్పడం జరిగింది. ఎక్సైజు డ్యూటీ రూ. 150.00 కోట్లు వసూలు చేయవలసిన బాకీలున్నాయి. మీరు ఎందుకు ఊరు కున్నారు? ఈ విధంగా ఎగ్జెంప్షన్స్ ఇచ్చుకుంటూ పోతుంటే ఏవిధంగా మన పరిస్థితి బాగుపడుతుంది? ప్రభుత్వం యొక్క విధానం ఇందులో స్పష్టంగా వుండాలని నేను మనవి చేస్తున్నాను. పేదవారు, పన్నులు కట్టేవారు చాలా తక్కువ మంది వున్నారు. పెద్ద పెద్ద కంపెనీలు సేల్సు ట్యాక్సులు కట్టకుండా ఎగవేస్తుంటే వారి విషయంలో తత్సారం చేస్తున్నాం. ఈ ప్రభుత్వమూ, ఆ ప్రభుత్వమూ అని కాదు, ఏ ప్రభుత్వమైనా సరే టాక్సేషన్ అంటే, పెద్దవాడు కట్టాలి, చిన్నవాడు బాగుపడాలి. ఈ సిద్ధాంతంలో ఏ ప్రభుత్వమైనా నడిస్తే బాగుంటుంది. తప్పకుండా నేను చెప్పిన విషయాలను ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను.

నేను చెప్పిన విషయాలు ఏదో రాజకీయ ఉపన్యాసం కాదు, రాజుగారు ఆలోచించాలని కోరుతున్నాను. దీంట్లో మంచిని తీసుకుని, సక్రమమైన పద్ధతిలో ఎక్స్‌ప్లాయిటేషన్ లేకుండా, సమాజాన్ని బాగుపరచే పద్ధతిలో, ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చేయండని మనవి చేస్తున్నాను. ఈ పీస్ ఆఫ్ లెజిస్లేషను కూడా రాను రాను, ప్రతిసారీ బిల్లు తీసుకొచ్చి టాక్సు పెంచుతూ వుంటే సమాజం హర్షించదు, మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా , ఈ అమెండ్‌మెంట్ కాకుండా, సేల్సుటాక్సు ఇన్‌కమ్ మన ప్రభుత్వానికి కామధేనువు లాంటిది. వాస్తవంగా సేల్సు టాక్సు అంతా వసూలు చేస్తే, ఇప్పుడు వసూలు చేసేదానికంటే 60 శాతం అదనంగా వస్తుంది. ఎవేజన్ అనేది చాలా పెద్ద ఎత్తున డిపార్ట్‌మెంట్‌లో జరుగుతోంది. ఈ డిపార్ట్‌మెంట్ ఎక్కువ మంది లంచగొండ్లతో నిండిపోయిందని మనవిచేస్తున్నాను. ముందు దానిని అరికట్టకపోతే ఎన్ని టాక్సులు వేసినా లాభం లేదు.

రెండో విషయం, అసలు సారా లైసెన్సింగు విధానంలో మార్పు తీసుకొచ్చామని అంటున్నారు. ఒకసారి ఒక మండలంలో 1 కాని 2 కాని సారా లైసెన్సులు ఇచ్చిన తరువాత ఆ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో కూడా వారందరూ సెటిలైట్ షాపులు పెట్టి, టాక్సు లేనటువంటి సారా అమ్ముతున్న విషయం వాస్తవమవునా కాదా? దానిని ఎలా అరికట్టగలరు?

ఒక మండలంలో ఒక పెద్ద మనిషి ఒక ఐ.ఎం.ఎఫ్.ఎల్. షాపు పెడితే పోలీసు డిపార్టు మెంటుకు సంవత్సరానికో, నెలకో రూ. 8,000/-, ఎక్సైజు డిపార్టుమెంట్లో రూ.15,000/- ఈ విధంగా లంచాలు ఇచ్చి సెటిల్మెట్ షాపులు నడుపుకుంటాడు. దానిని అరికట్టకపోతే మనకెంత నష్టం? అవి టాక్సు కట్టేవి కాదు. టాక్సు ఎవేజన్‌కోసం ఐ.ఎం.ఎఫ్.ఎల్. తీసుకొచ్చి, పెద్ద ఎత్తున గ్రామాలలో సారా వ్యాపారం జరుగుతోంది. అది మీ అందరికీ తెలుసు, మాకూ తెలుసు. ఇవన్నీ టాక్సు లేనివి. డ్యూటీ ఫ్రీ. ఆ ప్రకారం ఇప్పుడు ఉన్న టాక్సులు వుంచితే మీరు అనుకున్న దానికంటే రూ.3,000 కోట్లు వస్తాయి, రూ. 2,000 కోట్లు కాదు.

ఇప్పుడు ఎంత వస్తున్నది, ఇంకా అదనంగా ఎంత వస్తుందనే వివరాలను మీరు ఇందులో చెప్పలేదు. అవేమీ చెప్పకుండా మీరు ఈ నోట్‌ను మాకు ఇచ్చారు. మీరు పెంచినందుకు మాకు అభ్యంతరంలేదు. కాని త్రాగుడును తగ్గించాలి. ఆ దృష్టితో ఈ చట్టాన్ని తీసుకొచ్చినపుడు వుపయోగపడుతుంది. త్రాగుడు బాగా పెరిగిపోయే విధానంలోనే ప్రాక్టికల్‌గా సెటిల్మెట్ షాపులు అమ్ముతున్నాయి. ఇది ప్రభుత్వానికి తెలుసు, మన కమీషనర్‌కు తెలుసు, జిల్లాలలో వుండే సూరింటెండెంట్‌లకు తెలుసు. ఎక్సైజు డిపార్ట్ మెంట్‌కూ తెలుసు. తెలిసి వుండీ ప్రభుత్వానికి రావలసిన టాక్సును గండికొట్టి, తప్పుడు పనులద్వారా వ్యాపారం జరుగుతోంది.

4.50 సా. దీనిని అరికట్టడం కోసం ప్రభుత్వం చాలా సీరియస్‌గా యాక్ట్ చేయాలి. ఇంతకు ముందు మినిస్టర్ చెప్పారు. షాప్స్ ఉన్నాయా లేదా. అసలు ఎంత మందిని పట్టుకున్నారు. అదంతా సెకెండ్స్, టాక్స్ లేనిది అని మనవి చేస్తున్నాను. దీనిని అరికడితే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుంది. ప్రభుత్వం అనుకొన్న దానికన్నా ఎక్కువ ఆదాయం వస్తుంది.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, ఇంతవరకూ దీనిమీద అంటే ఈ చిన్న బిల్లు మీద 9 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. బిల్లు చిన్నదే అయినా, ఇంప్లికేషన్స్ పెద్దగా ఉన్నాయని వారు చెప్పడం జరిగింది. కొందరు ఏదో పన్నులు పెంచుతున్నామనే భావనను వ్యక్తం చేయడం జరిగింది. The General Sales Tax Act is gone through and a lot of study of it is made. As far as liquor is concerned, an amendment took place as far back as 17-1-1978. If all are put together, it was for some time at 85%. Liquor has been highly taxed in our Country. There are numerous amendments today. If the Hon'ble Members desire, I will produce copies of them. I think it is unnecessary to go into this matter.

But the premise itself is very, very wrong. When you start on a wrong premise, you tell that every thing is wrong.

Liquor has been highly taxed. There is no doubt about it. It continues to be taxed.

Some Hon'ble Members talked about arrears of sales tax. As on 1-4-1997 the net arrears are Rs.825.79 crores. The amounts collected are Rs.31.98 crores. An amount of Rs.732.86 crores was covered by the cases in Supreme Court, High Court, Sales Tax Appellate Tribunal and under Revenue Recovery Act and the amount ought to be collected but still to be collected is Rs. 31.39 crores. This Government is not leaving any stone unturned in collecting arrears. Action is being taken definitely. Some Hon'ble members told us that our taxation is very, very high in respect of liquor. It is high. No doubt. But it is not very high when compared to Tamilnadu, Karnataka and Kerala. In fact Kerala is higher than our State.

First of all, we are not enhancing the tax. It is a state of safeguarding the revenues of the State. Sri Gade Venkat Reddy garu stated that when he was the Excise Minister the sale of liquor was 5 crore bulk litres. I think he is wrong. Because in 1985 when I was the Minister of Excise then, there was MGQ system. Sri Gade Venkat Reddy must have known it. Then the MGQ was 15 crore litres. I think he talked about the growth rate. Definitely that premise is also worng. The problem is that there has been a consistent effort of promoting liquor in our State. When I was the Excise Minister in the Cabinet of late Sri N.T. Rama Rao garu in 1985 we promoted liquor. By 1995 the system was the other way. We had prohibition then. When we promoted liquor there was a problem. When we introduced prohibition there was a problem. Ultimately we have seen that both extremes are not showing the desired results. When the Congress was in power, cheap liquor was brought in during the period of partial prohibition. There was extra neutral alcohol. By legislation you can't have cheap liquor. So, our intention is that we will not promote such liquor. During prohibition innocent children and

women were arrested for prohibition violation. In fact, I cannot remember correctly. One lakh cases are still pending in the courts. So, all these problems were there. So, we decided against it. How many shops are there in the State? I think when the Excise Minister comes, he will mention all that.

Seconds are stated to have been in the market. That's why the Government invited various Party Leaders and interacted with them. Those who were interested participated and gave their suggestions. This amendment is also by virtue of a part of the suggestions. కొందరు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని సలహాలు ఇచ్చారు. అది పరిశీలించుకోవచ్చు. లక్ష్మీపార్వతిగారు మాట్లాడుతూ, ఎన్.టి. రామారావు గారు తాడిమీద సేల్స్‌టాక్స్ రిమూవ్ చేశామని అన్నారు. నాకు ఆశ్చర్యంగా ఉంది. మొదటి నుండి ఈ రాష్ట్రంలో తాడిమీద సేల్స్ టాక్స్ లేదు. అది ఎప్పుడు పెట్టారో, ఎప్పుడు తీశారో అర్థం కావడంలేదు. ప్రక్కన ఉన్న రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి కొంత స్మగ్లింగ్ అవుతోందని గౌరవ సభ్యులు కొందరు అన్నారు. అది నిజమే. It needs to be curbed. Some of the Hon'ble Members talked that there has been corruption in the system. It is there in reality. Unfortunately, it has been allowed into system. As far as Commercial Tax is concerned, we are trying to develop and make use of Information Technology to arrest dishonesty at least to some extent. Since there is nothing new in this piece of legislation most of the members have agreed to pass this legislation. I have also moved one official amendment in order to protect State Revenue. I request all the Hon'ble Members to support this Bill.

5.00 సా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ బ్రివరేజస్ కార్పొరేషన్‌వద్ద సేల్స్‌ట్యాక్స్ వసూలు చేస్తే ఆదాయం పెరుగుతుందని అంటున్నారు. కొనుగోలుదారు బ్రివరేజస్ కార్పొరేషన్ దగ్గర తక్కువ కొనుగోలు చేసి వేరోచోట ఎక్కువగా కొనుగోలు చేసి అమ్ముకోడానికి అవకాశం ఉంటుంది కదా. అటువంటి సందర్భంలో ఏమి చర్యలు తీసుకొంటారు? ఎట్లా ఆదాయాన్ని రాబడతారు? గతంలో ఎక్కువ క్రేట్స్ తీసుకువెళ్ళే వారు, ఇప్పుడు అంతకంటే చాలా తక్కువ తీసుకువెళుతున్నారని శ్రీ గాదె వెంకటరెడ్డిగారు చెప్పారు. వాస్తవంగా ఎంత ఖర్చు జౌతోంది? వీరు ఎంత పట్టుకొని వెళుతున్నారు? రాష్ట్రంలోకి వేరే రాష్ట్రాల నుండి ఎంత సరకు వస్తోందనే నిఘా లేకుండా ఉంది. మీరు బ్రివరేజస్ కార్పొరేషన్ నుండి వెళ్ళిందే లెఖ్ఖలోకి తీసుకొంటారా? కృత్రిమంగా తయారు చేసి కూడా అమ్ముతున్నారు. దీనిని అరికట్టకపోతే ఆదాయం ఎట్లా

వస్తుంది? దీనివల్ల ఏదో ఆదాయం పెరుగుతుందని మీరు అనుకోవడమే తప్పు, అది పెరగ కుండా పోయే ప్రమాదం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- బ్రివరేజస్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ ...

ఛైర్మన్:- సేల్స్ ట్యాక్స్‌కి సంబంధించిన బిల్లు ఎంప్లాయిస్‌కి సంబంధించిన డిమాండ్స్‌పై మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అన్ని విషయాలు చెప్పారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ట్యాక్స్ కాదన్నారు. O.K. let us not discuss that issue. It is a different matter. నేను ఒక విషయం సజస్ట్ చేశాను. తమిళనాడులో ఒక బాటిల్ రేటు మన రాష్ట్రంలో బాటిల్ రేటు ఎంత? మీరేమో తక్కువ అంటున్నారు. ఈ ఎక్స్‌ప్లాయిటేషన్ పోవాలంటే ఎం.ఆర్.పి. మీరు పెట్టండి. అప్పుడే సమాజము, కుటుంబాలు బాగుపడతాయి. సమాజంలో నొస్కొటీని ఎక్స్‌ప్లాయిట్ చేసేవారు ఉన్నారు. చేస్తున్నారు మీరు రేట్లను తెలుసుకోండి. మన రాష్ట్రానికి, తమిళనాడు రాష్ట్రానికి బాటిల్‌కి రెండొందల రూపాయల తేడా ఉంది. ఇక్కడ రేటు ఎక్కువ అక్కడ తక్కువ. ఈ విషయమ్మై మీరు క్షుణ్ణంగా ఆలోచించండి. మేము మిమ్మల్ని క్రిటిసైజ్ చేయడం కాదు. కన్‌జ్యూమర్ నష్టపోతున్నాడు సెకండ్స్ వస్తున్నాయి. సేల్స్‌ట్యాక్స్ పోతోంది. బ్రివరేజస్ కార్పొరేషన్‌కి డబ్బు రావడం లేదన్న ఉద్దేశ్యంతో సజస్ట్ చేస్తున్నాను. It is not a criticism. Let the Government come forwarfd with a clear statement as regards Maximum Retail Price (M.R.P.).

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మద్యనిషేధాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. కానీ ఇది పన్ను సవరించే బిల్లు కాబట్టి దీనిని సమర్థిస్తున్నామని తెలియజేస్తున్నాను. రాష్ట్రానికి ఆదాయం కావాలన్నప్పుడు లక్షలాది లీటర్స్ ట్యాంకుల ద్వారా ఇల్లీగల్‌గా వస్తుంటే దానిని పట్టుకొన్నామని అన్నారు. అసలు ఈ రకంగా రావడానికి కారణమేమిటి? ఇతర రాష్ట్రాలలో చాలా చౌకగా ఉంది. ఇక్కడ ఎక్కువ రేటు ఉంది. ఒక బాటిల్‌పై రెండొందల రూపాయలకు పైగా వ్యత్యాసం ఉంది. దీని విషయం చెప్పమంటే మంత్రిగారివద్ద నుండి సమాధానం రాలేదు. బ్రివరేజస్ కార్పొరేషన్‌లో 20 సంవత్సరాల నుండి ఉద్యోగులు పని చేస్తున్నారు. అందులో పనిచేస్తున్న 250 మందిని పర్మనెంట్ చేయండి.

ఛైర్మన్:- ఇది బ్రివరేజస్ కార్పొరేషన్‌కి సంబంధించిన అంశం కాదు. ఆ కార్పొరేషన్‌లో అమ్ముతున్న వస్తువుకి సంబంధించింది.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మంత్రి (శ్రీ ఎన్. రఘురాం) గారు లేరు. సమాధానం చెప్పనీయండి.

(అంతరాయం)

చైర్మన్:- జె. సి. దివాకరరెడ్డి .....

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్....

(అంతరాయం)

అధ్యక్షా, ఎక్సైజ్ శాఖ మంత్రిగారు లేచి నిలబడ్డ సందర్భంలో సేల్స్‌ట్యాక్స్ మంత్రిగారు బలవంతముగా కూర్చోపెట్టారు

(అంతరాయం)

చైర్మన్:- జె.సి. దివాకరరెడ్డి మాట్లాడండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, మేము ఈ బిల్లుని అపోజ్ చేశాము. సేల్స్ ట్యాక్స్ ఎక్కువగా వేస్తున్నారని మేము చెప్పాము. ప్రక్క రాష్ట్రాలనుండి స్మగ్లింగ్ జరుగుతోంది. ప్రక్క రాష్ట్రాలనుండి సెకండ్స్ ఎక్కువగా వస్తున్నాయి. మంత్రిగార్కి, ఎం.ఎల్.ఎ.లకు, పార్టీ కార్యకర్తలకు సంబంధం ఉందని లిస్ట్ అసెంబ్లీలో పెట్టారు. ఏమి యాక్షన్ తీసుకొంటున్నారని అడిగాను. దానికి మంత్రిగారివద్ద నుండి సమాధానం లేదు. స్మగ్లింగ్‌ని, మరియు సెకండ్స్‌ని అరికడితే ఇంత ట్యాక్స్ వేయాల్సిన అవసరం లేదు. ఈ విషయమై మంత్రిగారు సమాధానం చెపితే బాగుంటుంది.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, మంత్రిగారు ఎరియర్స్‌కి సంబంధించి కోర్టులో పెండింగ్ ఉన్నాయనీ, రికవరీ చేయాల్సినవి 31 కోట్ల రూపాయలని చెప్పారు. I don't think that it is a factual position. అన్‌కలక్టెడ్ రెవిన్యూ గురించి సేల్స్‌ట్యాక్స్ గురించి వారు చెప్పిన లెక్కకి, 1997 మార్చి చివరికి రూ. 765.67 కోట్ల ఎరియర్స్ ఉన్నాయి సి. అండ్ ఎ. జి. వారు చెప్పారు. ఇది మా కమ్యూనిస్టు పార్టీ చెప్పింది కాదు. 558 కోట్ల రూపాయలు కోర్టులో పెండింగ్, ఉన్న దృష్ట్యా రికవరీ చేయలేదని మిగతాది రెవిన్యూ రికవరీ సర్టిఫికెట్సు క్రింద ఉన్నాయి. An amount of Rs. 2.13 crores is likely to be written off and the balance Rs. 610.48 crores is still pending due to various reasons. కోర్టు క్రింద ఉన్నాయి. Whether it is in Supreme Court, High Court or in any other judicial body. ఉన్నటువంటిది రూ. 112 కోట్లు మాత్రమే. 1997 కి ఉన్న
5.10 సా. పొజిషన్ రూ. 610 కోట్లు సేల్స్‌ట్యాక్స్ ఎరియర్స్‌గా ఉన్నాయి. out of it Rs. 344 crores are of more than six years old. This is the factual position noticed from the report submitted by the Comptroller and Auditor General of India. మీరు రూ. 31 కోట్లుగా ఏ విధంగా చెపుతున్నారు. దీనిని సరిచూసి చేయాలని కోరుతున్నాను.

Sri Gade Venkat Reddy:- He has given wrong information.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, చాలా మంది సభ్యులు మాట్లాడుతూ సేల్స్ ట్యాక్స్‌కి సంబంధించినంతవరకు సవరించినా అభ్యంతరం లేదనీ, ప్రధానంగా ఆదాయం పెంచడానికి ప్రయత్నించమని చెప్పారు. అనేక ప్రాంతాల నుండి వస్తున్న అక్రమ మద్యంని నివారించినట్లయితే పెద్ద ఎత్తున ఆదాయం పెంచుకోడానికి అవకాశం ఉంటుందని చెప్పినప్పటికీ ఆయన (మంత్రి) స్పష్టముగా రియాక్ట్ కాలేదు. గౌరవ సభ్యులందరూ చెప్పిన మాట వాస్తవం. ఇతర రాష్ట్రాలలో చాలా తక్కువగా ట్యాక్స్ ఉంది కాబట్టే దిగుమతి కాబడుతోంది. సెకండ్స్ వస్తున్నాయి. చీప్ లిక్కర్ వస్తోంది. ఇవి అరికట్టడం ద్వారా ఆదాయం పెంచుకోడానికి అవకాశం ఉంటుంది. దీనిని పెంచడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అనేక మంది నిరుద్యోగులైన యువకులు ఈ షాప్స్ పర్మిట్స్‌కోసం ప్రయత్నించి తీసుకోవడం జరిగింది. అలానే కాకుండా కొన్ని చోట్ల ఒకే వ్యక్తి అనేక షాప్స్‌ని బినామీ పేర్లతో సొంతము చేసుకొంటున్నారు. అక్రమ మద్యంని తరలించుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. వీటి విషయమై ప్రభుత్వం యింక్వయిరీ చేసి అందరికి ఉపాధి కల్పించే ఆలోచన చేస్తే బాగుంటుంది.

Sri P. Ashok Gajapathi Raju:- There are certain problems in this because if we start with wrong premises, the conclusions will also go wrong. There is no doubt about it. First of all this is a Commercial Tax Amendment Bill. According to the procedure we should also confine to it only, but some of us have gone into others. Of course, that is a different matter. Sir, Sri M. Anjaneyulu talked about arrears. He has quoted from the CAG report while my figures are from the books of accounts. What I have said is as on 01-04-1997 Rs.700 crores and according to the C.A.G. report, Sri M. Anjaneyulu said that it is about morethan Rs.700 crores and odd. For some of the arrears, there are stays from the Supreme Court, High Court, Appellete Tribunal etc. and to recover these arrears there is Revenue Recovery Act and action can also be initiated according to the Rules. Rs.732.86 crores have been collected and Rs.31.98 crores are to be recovered by action as of now. Of course, this figure also includes BIFR cases, probably, I have missed that tax deferment. Appellate Tribunal, Deputy Commissioner and Joint Commissioner.

Sri P. Nageswara Rao (Khammam):- Was it included in the C.A.G. Report?

Sri P. Ashok Gajapathi Raju:- Rs. 732.86 crores have been covered by action. What is not covered by action is about Rs. 31.38 crores. This can be collectable and there is no doubt about it. I am not challenging any report. There is no need for me to challenge any report. This report is made by the constitutional body. All these can be examined by the Public Accounts Committee. Sri Gade Venkat Reddy garu wanted that M.R.P. should be fixed for liquor. To my mind liquor is not an essential commodity. I don't think that i requires additional protection. Questions and doubts relating to liquor can be raised when the Excise Demand comes up for discussion and the Hon'ble Excise Minister will clalrify them. The tax is lesser than us in the neighbouring states, some of the Members pointed out, but, it is incorrect. Sir, I have already mentioned that in Kerala it is morethan us and in Karnataka and Tamil Nadu it is similar to us. There are lots of issues and one among them is about establishment number of liquor shops. It can be discussed in the Dem Again there is tax evasion and Seconds are there, we are trying to arrest them and this Government is working tow that end. I think the points raised by the Members suitably answered and since they have not brought any am ents, I request this august House to pass this Bill.

Chairman:- The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendm ill, 1998 be taken into consideration".

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 and 3

Chairman:- There are no Amendments to Clauses 2 and 3.

The question is:

"That the Clauses 2 and 3 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2 and 3 were added to the Bill.

NEW CLAUSE 4

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:
"That after Clause 3, add the following new Clause:"

"Notwithstanding anything contained in Section 3 of the Andhra Pradesh General Sales Tax (Amendment) Act, 1998, the stock of all liquors other than toddy and arrack purchased from Andhra Pradesh Beverages Corporation Limited before 25-2-1998 and declared as stock on that date by retail liquor dealers shall be liable to tax at the rate of 10% at the point of last sale in the State irrespective of the date of sale after 25-2-1998."

Chairman:- Motion moved. The question is:

"That after Clause 3 add the following new clause".

"Notwithstanding anything contained in Section 3 of the Andhra Pradesh General Sales Tax (Amendment) Act, 1998 the stock of all liquors other than toddy and arrack purchased from Andhra Pradesh Beverages Corporation Limited before 25 2-1998 and declared as stock on that date by retail liquor dealers shall be liable to tax at the rate of 10% at the point of last sale in the State irrespective of the date of sale after 25.2.1998."

The motion was adopted and new Clause 4 was added after Clause 3.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Chairman:- There are no amendments to Clause 1, Enacting Formula and Long Title.

The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1998 be passed."

Chairman:- Motion moved.

Sri Gade Venkat Reddy:- Mr. Chairman, Sir, the information given by the Hon'ble Minister for Finance is quite contrary to the figures mentioned in the Comptroller and Auditor General of India's report prepared upto 31st March, 1997 and presented to this august House. The Minister has mislead the House. The information furnished by him is quite incorrect and he should not mislead the House without knowing the factual position.

Sri P. Ashok Gajapathi Raju:- I have been again accused. I have not mislead the House. The Hon'ble Member has referred to the C.A.G. Report and I have quoted the information from the books of accounts made available to me and the difference, if any, will be definitely reconciled.

Chairman:- The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1998 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Chairman:- Now payment of Salaries Bill,

5·20 సా.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Chairman, Sir, we are considering to bring further amendments to the said Bill and

I request you to keep it aside and the same will be brought before the House afterwards. మీరు ఏద్వైతే అడిగారో అవి అన్నీ ఇన్‌కార్పొరేటు చేసి తీసుకొని రావాలని అనుకొన్నాము.

Chairman:- Permitted.

**(2) ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా (ప్రజలు పాల్గొను) బిల్లు**

**(ఎల్.ఎ.బిల్లు 43/1997)**

**(ఆమోదించబడినది)**

Sri T. Devender Goud (Deputising the Minister for Primary Education):- Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education (Community Participation) Bill, 1997 be taken into consideration."

Chairman:- Motion moved. Discussion.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఇది చాలా విప్లవాత్మకమైన చారిత్రాత్మక మైనటువంటి బిల్లు. మన రాజ్యాంగంలో ఆర్టికల్ 45లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 10 సంవత్సరాలలోనే ప్రతి పౌరుడికి విద్యను అందుబాటులోకి తేవాలని వ్రాసుకోవడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడిచినా ఈ నాటికి కూడా జనాభాలో సగం మంది నిరక్షరాస్యులే అని చెప్పడానికి నిజంగా చాలా చింతించవలసిన విషయం. మన రాష్ట్రంలో 44 శాతం మంది మాత్రమే అక్షరాస్యులని గౌరవ సభ్యులకు అందరికి తెలిసిన విషయమే. మనం అనేక ప్రయత్నాలు చేస్తున్నా విద్యా ప్రమాణాలు పెంచుకోలేకపోతున్నాము. ఈనాడు మొత్తం ఒక కోటి 15 లక్షల మంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నారు. ఇప్పటికి కూడా 79 శాతం మాత్రమే పిల్లలు బడికి వెళ్ళుతున్నారు. బడికి వెళ్ళుతున్న వారిలో 50 శాతం మంది బడి నుంచి విద్యను మానివేస్తున్న పరిస్థితి మనం ఈ రాష్ట్రంలో చూస్తున్నాము. దీనికి కారణాలు, కారకులు ఎవరనే సంగతి జోలికి వెళితే చాలా సమయం పడుతుంది. ప్రభుత్వపరంగా చూసినట్లయితే అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కూడా మనం సరైనటువంటి విధానాన్ని అవలంభించలేకపోతున్నాము అనే విషయం మన యొక్క స్టాటిస్టిక్స్ తెలియచేస్తున్నాయి. రెండు లక్షల 11 వేల మంది ఉపాధ్యాయులు సెకండరీ విద్యలో ఉన్నారు. మన రాష్ట్రంలో 66 వేల స్కూల్సు ఉన్నాయి. ఇంత పెద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నా ఇంతమంది ఉపాధ్యాయులు ఉన్నా కూడా 44 శాతం మాత్రమే అక్షరాస్యులుగా చేసుకొన్నాము. ఈ విద్యా విధానంలో మౌలికమైన మార్పులు తీసుకొనివస్తే భవిష్యత్తులో అందరికి అందుబాటులోకి తీసుకొనిరావచ్చు అనే ఉద్దేశ్యంతోటే ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఇది చాలా విశిష్టమైన, విప్లవాత్మకమైనటువంటి బిల్లు. నేను కూడా జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా 5 సంవత్సరాలు పనిచేసే అవకాశం

దొరికించే. గ్రామీణ ప్రాంతాలలో చూసినట్లయితే ఎంతోమంది పిల్లలు చదువులేకుండా చదువు రాకుండా మనకు కనిపిస్తూవుంటారు. ఇప్పటికి కూడా సరైనటువంటి స్కూలు బిల్డింగ్సు లేక సమయానికి టీచర్సు రాక టీచర్సు కూడా నలుగురు, ఐదుగురు వుంటే ఒకరో, ఇద్దరో రావడం అనేది ఉంటుంది. మామూలుగా 44 శాతం ప్రజానీకం మాత్రమే విద్యను నేర్చుకొంటే మనం ఎంతవరకు విద్యను నేర్పుతాము, ఎంతవరకు క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ ఇస్తున్నామనేది మన అందరికి తెలిసిన విషయమే. ఇందులో చాలా మౌలికమైన మార్పులు తీసుకొని రావాలి, మౌలికమైన మార్పులు తీసుకొనిరావాలంటే ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందా అంటే సాధ్యం అవుతుందని నేను అనుకోను. ఇది సాధ్యం అయ్యే పని కాదు అని గత అనుభవాలు చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాయి. ప్రభుత్వ పరంగా చేపడుతున్నటువంటి కార్యక్రమాలలో విద్య ఒకటి. కోట్లాది మంది విద్యార్థులకు మనం చదువు చెప్పడం సాధ్యం కాదు. దీనిలో ప్రజలను కూడా భాగస్వాములు చేయాలనేది ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యం. విద్యార్థులయొక్క తల్లిదండ్రులను భాగస్వాములు చేయడం పాఠశాలలు నడపడం, వారియొక్క సలహాలు సూచనలేకాకుండా వారి ఆధ్వర్యంలో నడిపే ప్రక్రియలో మొదటి భాగంగా ఈ బిల్లు ద్వారా పరిచయం చేస్తున్నాము. ఈనాడు మీరు చూస్తూనే ఉన్నారు గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమందికి విద్య వుంటుంది. గ్రామాల్లో విద్యా దానం చేయాలనే గ్రామ ప్రజానీకానికి సహకరించాలని తపన ఉన్న వారికి ఇప్పుడు ఉన్న విధానంలో భాగస్వాములు కావడానికి అవకాశాలు చాలా తక్కువగా వుంటాయి. ఈ బిల్లు ద్వారా విద్యార్థులయొక్క తల్లిదండ్రులను కూడా, పాఠశాలల నిర్వహణకు ప్రధానమైనటువంటి భాగస్వామ్యం కల్పిస్తుంది. తల్లిదండ్రులే కాకుండా గ్రామ ... లోకల్ బాడీస్ స్థాయిల్లో ప్రజాప్రతినిధులను, టీచర్సును, టీచర్సు యూనియన్సును, అధికారులను ఇందులో భాగస్వామ్యం చేసి కాంప్రహెన్సివ్‌గా విద్యా ప్రమాణాలు పెంచడానికి కావలసినటువంటి అన్ని హంగులను ఈ బిల్లులో పెట్టడం జరిగింది. ప్రాథమిక విద్య నుంచి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో విద్యా కమిటీలు వేసి ప్రతి స్థాయిలో ప్రజలను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులచేసి వాటికి ఆర్థిక పరిపుష్టి చేసుకోడానికే ఈ బిల్లు చాలా ఉపయోగపడుతుంది. ఈనాడు ప్రాథమిక స్థాయిలో 1200 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. ఇది సామాన్యమైనటువంటి విషయం కాదు. మనకు ఆర్థికపరమైన సమస్యలు ఉన్నా అత్యధికభాగం విద్యపైనే మనం ఖర్చు పెడుతున్నా, ఏ మాత్రం కూడా విద్యారంగంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి మనకు కనిపించడం లేదు. ఈ బిల్లు ద్వారా ప్రజలను మనం భాగస్వాములు చేసినప్పుడు వారిద్వారా సేకరించినా ఫండ్సుతో గ్రామంలోని స్కూల్సుపైన ఖర్చు పెట్టినట్లయితే మనకు ఉన్న పద్ధ ప్రకారం ఈ కమిటీలకు అధికారాలు ఇవ్వడం జరుగుతుందని మీద్వారా తెలియచేస్తున్నాను. ఈ బిల్లుపై, మీరు అందరూ కూడా తగిన సూచనలు ఇవ్వాలని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ... ...

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులు రెవెన్యూ శాఖమంత్రిగారు విద్యా శాఖమంత్రి తరఫున ప్రవేశపెట్టిన బిల్లు ఒక విధంగా చెప్పాలంటే ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొనే విధంగా చూస్తున్నది. రాజ్యాంగ ప్రకారంగా ప్రాథమిక విద్య కాని

సెకండరీ విద్య కాని, నిర్బంధిత విద్యను ప్రతియొక్క బిడ్డకి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నప్పటికి, కారణాలు ఏమైనప్పటికి ప్రభుత్వం విఫలం అయినదని చెప్పక తప్పదు. ఈనాడు ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యవరకు ఏ స్థాయిలో చూసిన అవి సంపూర్ణంగా ప్రజాప్రతినిధులు సహకారంతోనే వారి పర్యవేక్షణలోనే పాఠశాలలు నడుస్తున్నాయని చెప్పక తప్పదు. ఈనాడు ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు మండల పరిషత్తు ఆధ్వర్యంలోను హైస్కూల్సు జిల్లా పరిషత్తు పాఠశాలలు డి.ఇ.ఒ. జిల్లా కలక్టరు ఆధ్వర్యంలో ఉన్నటువంటి విషయం మనందరికి తెలుసు.

5.30 సా. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం చేపట్టవలసిన పాఠశాలల అభివృద్ధి, విద్యా సాంద్రత పెంపు అనే బాధ్యతలను ప్రభుత్వం నుండి విద్యా కమిటీలకు అప్పగించాలని చూస్తున్నట్లుంది. ఇందులో ఎంతవరకు ప్రజల నుండి విరాళాలు సేకరించగలుగుతామో, ఏవిధంగా ప్రభుత్వం చేపట్టవలసిన ఉపాధ్యాయుల నియామకాలు కానీయండి పాఠశాల భవననిర్మాణం కానీయండి ప్రభుత్వం చేపట్టవలసిన బాధ్యతను నిర్వర్తించ లేక విద్యా కమిటీలనే నెపంతో సామాన్య ప్రజానీకంపై భారం వెయ్యడానికి ఈ బిల్లు ప్రవేశ పెట్టారని అనిపిస్తోంది. ఒక్కసారి ఈ బిల్లు చూస్తే, పేరెంట్స్ మేన్‌డేటరీగా విద్యాసంస్థలలో సభ్యత్వం కలిగి ఉండాలని చెబుతూనే తల్లిదండ్రులనుండి సభ్యత్వ రుసుం అనే నెపంతో పన్ను వసూలు చేయాలని ప్రభుత్వం యోచించడం ఎంతవరకు సమంజసం? ఎవరైతే ఎక్కువ మొత్తం చెల్లిస్తారో, రూ. 50,000లకు తక్కువ కాకుండా, వారికి పాఠశాల విద్యతో ఎటువంటి సంబంధం లేకున్నా, పాఠశాల విద్యాబోధనతో సంబంధం లేకున్నా విరాళాలు ఇచ్చినంత మాత్రాన వారిని శాశ్వత సభ్యులుగా అనగా జీవిత సభ్యులు ఉంచుతా మన్నారు. వారికి విద్యా పటిష్ఠత, పాఠశాల పటిష్ఠతలపై అనుభవంలేకున్నా కేవలం వారికి ఉండే ఆర్థిక స్థోమత మాత్రమే దృష్టిలోకి తీసుకుని జీవిత కాలపు సభ్యత్వం పొందేవిధంగా చట్టాన్ని రూపొందించటం జరిగింది. ఈ రోజు ఏ చిన్న తరగతికి అప్‌గ్రేడ్ కావాలన్నా నిర్బంధంగా విరాళాలు చెల్లించాల్సి వస్తోంది. ఉదాహరణకు ఆరవ తరగతి నుండి ఏడవ తరగతికి అప్‌గ్రేడ్ కావాలంటే రూ. 12,000 విరాళంగా చెల్లించాలి. అంతేకాదు మూడు సంవత్సరాలు గడచినప్పటికీ కూడా, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ కూడా, ఎన్నో పాఠశాలలో విద్యాబోధన చేయవలసిన ఉపాధ్యాయుల పోస్టులు వేలాది సంఖ్యలో ఖాళీగా ఉన్నప్పటికీ అవి మంజూరీ పొందలేని పరిస్థితిలో ఉన్నాయి. స్థానిక సంస్థల ద్వారా నెలకొల్పబడిన ఉపాధ్యాయులు లేకపోవటం వలన విద్యా సాంద్రత పడిపోతోంది. దీనికంతటికూ కారణం ప్రభుత్వమే.

శ్రీ సి. కృష్ణయాదవ్:- మీరు 5 సంవత్సరాలు ఏమీ చేయలేదు. సుమారు 35,000 టీచర్ పోస్టులు మేము భర్తీచేశాము, ఇంకా సుమారు 40,000 పోస్టులను భర్తీ చేయబోతున్నాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- కృష్ణయాదవ్‌గారు మరచిపోతున్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగారూ, ఇప్పటివరకూ గడచిన 50 సంవత్సరాలలో 40 సంవత్సరాలు మేమే పరిపాలన చేశాము, మీరు పరిపాలన చేసింది 10 సంవత్సరాలు మాత్రమే. ఈ మాత్రం విద్యాసాంద్రత పెరిగిందంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలే అందుకు కారణమని మనవిచేస్తున్నాను

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- 40 సంవత్సరాలు మీరు పరిపాలించినప్పటికీ 40 శాతం కంటే ఎక్కువ అక్షరాస్యత మీరు సాధించలేకపోయారు, 10 సంవత్సరాలలో మేము అది సాధించాము.

Sri T. Jeevan Reddy:- We brought the literacy rate from 0 to 40%. Why this 60% illiteracy is because of their rule for 10 years. The standard is limited. అధ్యక్షా, మీ ద్వారా రెవెన్యూ శాఖామంత్రిగారికి మనవిచేసేదేమంటే గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా పాఠశాలలకు సొంత భవనాల నిర్మించేందుకు నిధులు వెచ్చించింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జన్మభూమి పేరుతో గ్రామస్థాయిలో ఉన్న పేద ప్రజానీకంపై భారం వేయటానికి చూస్తున్నారే తప్ప ఏ ఒక్క పాఠశాలలో అయినా అదనంగా ఒక గది నిర్మించిన పాపాన పోలేదు. You must be ashamed of not building single class-room. మీరు ఒక్కసారి గ్రామాల్లోకి పోయి చూడండి, పాఠశాల భవనాలకు సున్నం వేయటానికే జన్మభూమి ఉపయోగపడింది. పాలకపక్షం వారు రాజకీయం చేయాలని చూస్తే దానికి వారే బాధ్యులు అవుతారు. ఈనాడు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయివరకు విద్యా కమిటీలు రూపొందిస్తామని అంటున్నారు. ఇది కేవలం రాజకీయాలు చేయటానికే ఉపయోగపడుతుంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత నుండి అన్ని స్థాయిల్లోనూ రాజకీయ జోక్యమే, గ్రామాల్లో ఇది తెలియందికాదు. పాఠశాలల పర్యవేక్షణ కూడా రాజకీయం కాబోతున్నదా అనే భావన దీనివల్ల కలుగుతున్నది. బ్రిటిష్ ఎయిడ్ ద్వారా, డిఫెన్స్ స్కూల్స్ పెట్టటంవలన వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఆర్థిక భారం ప్రభుత్వం తప్పించుకుంటున్నప్పటికీ మరలా ఈనాడు పాఠశాలలపై ఆర్థికంగా భారం వేయాలని ఈ బిల్లును ఆదరాబాదరగా తీసుకురావాలని చూడటం సమంజసం కాదు. తొందరపడి మీరు సంఖ్యా బలం ఉంది కాబట్టి ఈ బిల్లును పాస్ చేసుకోవాలని చూస్తే పాఠశాలల అభివృద్ధి నరకంగా తయారవుతుంది. అందువలన దయచేసి దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించండి, అక్కడ దీనిని పూర్తిస్థాయిలో చర్చ చేద్దాము. మీకు దీనిని నిజంగా పాఠశాలల విద్యాసాంద్రతను పెంచటానికి ఒక ఉత్తమ బిల్లుగా రూపొందించాలనే అభిప్రాయం ఉంటే సెలెక్ట్ కమిటీకి పంపించండి. విద్యావేత్తలతో, అన్ని పక్షాలవారితో, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో చర్చించి ఇంకా మెరుగైన ఆలోచనలు చేసి ఈ బిల్లును రూపొందిద్దాం కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, గౌరవ ప్రాథమిక విద్యాశాఖా మంత్రిగారు రెవెన్యూ శాఖామంత్రిగారి ద్వారా ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఒక మంచి ప్రయత్నమని నేను మనవిచేస్తున్నాను. ఇది చాలా పరిమితి కలిగిన బిల్లు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కోటాను కోట్లమంది, ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్యాస్థాయి వరకు ఉన్నటువంటి

విద్యార్థులకు సంబంధించిన బిల్లు ఇది. గతం నుండి విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రుల సంఘాలు కూడా సమగ్ర విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. గతంలో లేనటువంటి రీతిలో ఒక మంచి ఆలోచనతో ఈ ప్రభుత్వం సభ ముందు ఈ బిల్లు పెట్టడం అనేది హర్షణీయమైన విషయం. ఈనాడు విద్యారంగంలో ఉన్నటువంటి లోటుపాట్లను ఈ బిల్లులో విపులంగా చర్చించారు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నతస్థాయి వరకు ఈనాడు రోజు రోజుకు దిగజారుతున్న విద్యా ప్రమాణాలను మెరుగు పరుచుకోవడం కోసం, అత్యధికంగా పుట్టుకొస్తున్న విద్యాసంస్థలలో సౌకర్యాలు, సదుపాయాలు నోచుకోలేని ఈనాటి పరిస్థితులను నివారించటానికి ఈనాడు ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి ప్రజాప్రతినిధులకు కూడా ఈ విద్యాసంస్థలలో సముచితమైన భాగస్వామ్యం కల్పించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ బిల్లు ఒక మంచి ఆలోచనకు పర్యవసానమేనని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. అలాగే ఈనాడు విద్యాప్రమాణాలు 5.40 ప్రతి సంవత్సరం దిగజారుతున్నాయి. నిరక్షరాస్యతకు సంబంధించి మన సా. రాజ్యాంగంలో పొందించుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. డ్రాపవుట్స్ పెరుగుతున్న పరిస్థితి ఉంది. నిర్బంధ ప్రాథమిక విద్య అనేది చూసుకునేదానికి తప్ప ఆచరణలో అమలు జరిగే పరిస్థితి లేదు. అందువల్ల ఎవరు దీనికి బాధ్యత వహించాలి? ప్రభుత్వం ఈ విషయంలో దాదాపు అత్యధిక శాతం వెచ్చిస్తూనే ఉన్నది. అయితే డబ్బు వెచ్చిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు వస్తున్నాయా, అవి ఏ మేరకు లభిస్తున్నాయనేది ఆలోచిస్తే ఆశించిన ఫలితాలు రాలేదనేది నిర్వివాదాంశం. అడుగు ముందుకు వేయాలంటే కొన్ని ఆలోచనలు అవసరం. ఈ బిల్లులో ప్రవేశపెట్టిన కొన్ని అంశాలు బాగానే ఉన్నాయి అలాగే మరికొన్ని అంశాలు చొప్పించి దీనిని ముందుకు తీసుకువెళ్ళవలసిన అవసరముంది. రాజ్యాంగంలోని 72, 73 అధికరణల ప్రకారం స్థానిక సంస్థలను, స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులను పరిపుష్టం చేయాలనే లక్ష్యం మేరకు పేరెంట్స్, ఇతర సోషల్ వర్కర్స్ అందరినీ కలిపి రకరకాలైన కమిటీలను ఏర్పాటు చేయాలని, తద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలనే ఆలోచన మంచిదే. గతంలో కూడా కొన్ని సిఫార్సులు ఉన్నాయి. అవి కేవలం కాగితాల మీదనే ఉన్నాయి తప్ప ఆచరణలోకి రాలేదు వీటన్నింటినీ చిత్తశుద్ధితో కూడిన ఆచరణలో చేస్తే బాగుంటుంది. ఈనాడున్న పరిస్థితులలో కొన్ని ప్రధాన అంశాలకు సంబంధించి సమన్వయం కొరవడింది. దీనిని ఆలోచించవలసిన అవసర ముంది. ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడంలో చాల మంచి చర్యలు తీసుకున్నది ప్రభుత్వం. దాదాపు రెండు, మూడు సంవత్సరాల కాలంలో రెండు, మూడు పర్యాయాలుగా వేలాదిమంది ఉపాధ్యాయులను భర్తీ చేయడం అభినందనీయం. జిల్లా పరిషత్తులకు సంబంధించి ఆ ప్రయత్నాలు చేశారు తప్ప మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఉన్న వేలాదిమంది టీచర్ల పోస్టులను భర్తీ చేయడం గురించి ఈ ప్రభుత్వం ఆలోచించలేదు. గత మూడు సంవత్సరాల కాలంలో అనేక పట్టణ ప్రాంతాలలోని స్కూళ్లలో కనీసం ఉపాధ్యాయులు లేక విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులుపడుతున్న పరిస్థితి ఉన్నప్పటికీ జిల్లా పరిషత్తు టీచర్ల భర్తీకి చర్యలు తీసుకున్నారే తప్ప

మునిసిపాలిటీ పరిధిలోని టీచర్ల పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఈ పరిస్థితులను చూస్తే ప్రభుత్వంపై అనుమానపడవలసి వస్తున్నది. ఎందుకంటే చాల మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు ప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్నందు వల్ల ప్రభుత్వం పట్టించుకోవడం లేదనిపిస్తున్నది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలోని స్కూళ్లలో విద్యాప్రమాణాలు పూర్తిగా దిగజారిపోయాయి. ఆ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కళాశాలల్లో సీట్లు దొరకని పరిస్థితి ఉంది. జిల్లా పరిషత్తు టీచర్ల భర్తీ విషయంలో ఏ పద్ధతులననుసరించారో మునిసిపాలిటీలలోనూ, కార్పొరేషన్లలోనూ కూడా కొన్ని నిర్దిష్ట మైన గైడ్‌లైన్సను రూపొందించుకొని చర్యలు తీసుకోవాలి. విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన పాఠశాలల్లో 200 ఉపాధ్యాయ పోస్టులు గత మూడున్నర సంవత్సరాల కాలం నుంచీ ఖాళీగా ఉన్నా, వాటి భర్తీకి ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ఏటువంటి చర్యలు తీసుకోలేదు. అక్కడ వున్న అన్ని రకాలైన వర్గాలు ఆందోళన చేస్తే చివరికి కాంట్రాక్టు బేసిస్ మీద తీసుకోమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కానీ దానికి సంబంధించిన జి.ఓ. ఇవ్వని కారణంగా ఆ పోస్టులు భర్తీ కాక, ఆయా స్కూళ్లలో రిజల్ట్స్ పడిపోయాయి. ప్రభుత్వానికి ఈ రకమైన వివక్షత మంచిది కాదు. ఈ విషయంలో సమగ్రమైన దృక్పథంతో వెళ్లవలసిన అవసరముంది. పెండింగ్‌లో ఉన్న మునిసిపాలిటీ, కార్పొరేషన్ టీచర్ల పోస్టులను భర్తీ చేయడానికి గైడ్‌లైన్స్ రూపొందించ వలసిన అవసరముంది. పేరెంట్స్ అసోసియేషన్, ఇతర అసోసియేషన్లకు సంబంధించినంత వరకు ప్రయివేట్ విద్యాసంస్థలు రకరకాలైన జాగ్రత్తలు తీసుకొంటున్నారు. ప్రభుత్వ సంస్థలకు సంబంధించి మండల, జిల్లా పరిషత్తు స్కూళ్లలో గాని, మునిసిపాలిటీ, కార్పొరేషన్ స్కూళ్లలో గాని అర్హులైన, నిపుణులైన అధ్యాపకులున్నారు. వారిని సరియైన విధంగా ఉపయోగించుకొనడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసర ముంది. ఈ బిల్లులో ఉన్న అనేక అంశాలను నేను బలపరుస్తూ, కొన్ని ముఖ్యమైన అంశాలను కూడా చేర్చి దీనిని పరిపుష్టం చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. దీనిని తొందరపాటుతో ఆమోదింపజేసుకోవడం సరియైనది కాదు. సమగ్రమైన సూచనలు తీసుకొని ఆలోచిస్తే బాగుంటుంది. ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని హృదయ పూర్వకంగా అభినందిస్తూ, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):- అధ్యక్షా, ఏ బిల్లు అయినా ఇప్పుడున్న పరిస్థితులను బలోపేతం చేయడానికి ఉపయోగపడాలి. మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశ పెడుతూ ఒక మాట చెప్పారు. మేము దానితో ఏకీభవించడం లేదు. ఇది విప్లవాత్మకమైన బిల్లు అన్నారు. ఈ బిల్లును మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. మీరు ఏవో కొన్ని లెక్కలు చెప్పారు. విద్యా ప్రమాణాలు దిగజారుతున్న దశలో, అక్షరాస్యత తగ్గిపోతున్న దశలో, ప్రయివేటైజేషన్ వైపు ప్రభుత్వం పోతున్న దశలో ఈ బిల్లును పెడుతున్నారు. కొఠారీ కమీషన్ చెప్పింది. సైంటిఫిక్ ఎడ్యుకేషన్‌ను రెకమెండ్ చేసింది. ఈనాడు ప్రవేశ పెడుతున్న ఈ బిల్లు ఆ కొఠారీ కమీషన్ చెప్పిన దానికి విరుద్ధంగా అన్‌సైంటిఫిక్‌గా ఉంది. కేర్ కమిటీ అని ఒకటి ఉంది. ఎడ్యుకేషన్ అభివృద్ధి కావాలంటే, విద్యాప్రమాణాలు పెరగాలంటే, నిరక్షరాస్యత తొలగాలంటే మీ బడ్జెట్ ఎలొకేషన్ పెరగాలి. బేసిక్‌గా బడ్జెట్

ఎలోకేషన్ పెంచకుండా మీరు ఏవో కబుర్లు చెప్పడం బాగుండదు. సెంట్రల్ బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం విద్యారంగానికి కేటాయించాలని కేర్ కమిటీ చెప్పింది. ఆనాడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు శాతం కేటాయిస్తే మీరు రాష్ట్రంలో 13 శాతం మించి కేటాయించలేకపోయారు. కోఠారి కమిషన్, కేర్ కమిటీ చేసిన సిఫార్సులను బుట్టదాఖలు చేసి దీనిని విప్లవాత్మకమైన బిల్లు అని చెప్పడం మోసపూరితం. పశ్చిమ బెంగాల్‌లోని జ్యోతిబసు ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం బడ్జెట్‌ను కేటాయిస్తుంటే మీరు 13 శాతం మించి చేయలేదు. రాజ్యాంగ నిర్మాతలు విద్యను కంకరెన్స్ లిస్టులో పెట్టారు. విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో పెట్టడానికి కారణం ఇద్దరికీ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఉండాలని. మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోను కమిటీలు ఉంటే ఉపాధ్యాయులు ఆందోళన చెందుతారు. ప్రతిసంవత్సరం వంద మంది విద్యార్థులు జాయిన్ అయితే ఐదవ తరగతిలో 40 మంది, ఎనిమిదవ తరగతిలో 33 మంది, పదవ తరగతిలో 8 మంది విద్యార్థులు డ్రాపవుట్ అవుతున్నారు. డిగ్రీ స్థాయిలో ఈ శాతం రెండు వరకు ఉంది. వారి 40 సంవత్సరాలు, మీ 10 సంవత్సరాల కాలంలోనూ ఇలాగే జరిగింది. కాబట్టి మీరు చెప్పిన లెక్కలు తప్పు అని అర్థమవుతుంది. ఈ బిల్లులోని పేజి 38లో 5వ పేరా (2) (డి) ప్రకారం పాఠశాల విద్యా నిధుల నుండి గౌరవ వేతనం మీద స్థానికులను అపాయింట్ చేయవచ్చునని తెలిపారు. కేంద్రప్రభుత్వం వారు ఒ.బి.బి. క్రింద
5·50 మూడు వేల టీచర్ పోస్టులను యిచ్చి, ఒక్కొక్క టీచర్‌కు రూ. 2500 లు
సా. యిమ్మంటే, మీరు ఫుల్ సాలరీ యివ్వకుండా, బేసిక్ పే లో 50 శాతం అంటే కేవలం రూ. 1200 లు యిస్తూ టీచర్స్‌కు అన్యాయం చేస్తున్నారు. ఈ రకంగా చేస్తూ, విద్యను ఏ విధంగా అభివృద్ధి చేస్తారో మాకు అర్థం కావడం లేదు.

సెక్షన్ 5 (డి)లో గౌరవ వేతనం క్రింద టీచర్స్‌ను అపాయింట్ చేయాలని, కాంట్రాక్టు బేసిస్ మీద తీసుకోవాలని చెప్పారు. దీనిని బట్టి చూస్తుంటే, రాష్ట్రానికి రక్షణ కల్పిస్తున్నటు వంటి పబ్లిక్ సెక్టార్‌ను ప్రైవేటుపరం చేయాలని, వ్యాపారం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు అర్థం అవుతోంది. సెక్షన్ 5 (డి) ప్రమాదకరమయినదని ప్రభుత్వం ఆలోచించాలి.

సెక్షన్-10 క్రింద మండల విద్యా కమిటీల ఏర్పాటు గురించి చెప్పడం జరిగింది. అసలు సాలరీస్‌గాని, గ్రాంట్స్‌గాని మండల అధికారుల దగ్గర వుంటాయి. మీరు ఏర్పాటు చేస్తున్నటువంటి కమిటీల్లో గవర్నమెంట్ ఆధిపత్యం వుండదు. మండల స్థాయిలో ఎం.ఇ.ఓ. గాని, లేదా ఎం.డి.ఓ. గాని వీరంతా అక్కడ ఎందుకున్నారు? ఈ మండల విద్యా కమిటీలను ఏ విధంగా నిర్వహిస్తారో మాకు అర్థం కావడం లేదు. ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం చాలా అన్యాయం, దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాము.

సెక్షన్-14(1)లో వసూలు చేసిన విద్యా సెస్సు గురించి చెప్పారు. ఇప్పటికే చాలా రకాల పన్నులు వేస్తున్నారు, మాట్లాడితే పన్ను, కూర్చుంటే పన్ను వేస్తున్నారు. ఈ విద్యా సెస్సు వల్ల పేరెంట్స్‌కు భారం కలుగుతోంది. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి

వుంటే, గ్రామీణప్రాంతాలలో వున్నటువంటి పేదలకు, వ్యవసాయ కూలీలకు, బలహీన వర్గాల వారికి తినడానికి తిండి లేనివారికి అక్షరాస్యతను పెంచుకోవడానికి అవకాశం కల్పించండి. దాని గురించి అడిగితే మేము 'కంపల్సరీ ఎడ్యుకేషన్'ను పెట్టామని అంటున్నారు. పేదవాళ్ళకు మధ్యాహ్న భోజన పథకం, పుస్తకాలు ఉచితంగా యివ్వడం, ఫ్రీగా బట్టలు యివ్వడం మానేసి, ఈ బిల్లు విప్లవాత్మకమయినదని చెప్పడం దగా, మోసమని చెప్పక తప్పదు. ఈ బిల్లు వల్ల టీచర్స్‌కు చాలా అన్యాయం జరుగుతుంది. టీచర్ల మీద రాజకీయ వత్తిడి పెరుగుతుంది. కమిటీలు వేయడం తప్పు కాదు కాని అందులో పొందుపరిచిన అంశాలను ఒకసారి క్లారిఫై చేసుకోండి, అవి చాలా ప్రమాదకరంగా వున్నాయి కాబట్టి నేను ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేదేమంటే, ఈ బిల్లును ఉపసంహరించు కోండి, అలా కాకపోతే, దీన్ని సెలెక్ట్ కమిటీకి పంపించండి, దానిపై సమగ్రమయిన చర్చలు జరపండి, సరైన నిర్ణయాలు తీసుకొని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ, ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రివర్యులు ఈ బిల్లును ప్రవేశపెట్టేటపుడు దానిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అది మనల్ని ప్రగతిపథంలోకి తీసుకపోయే బిల్లని ఆయన అన్నారు. ఈ బిల్లు చాలా విప్లవాత్మకమయినదని చెప్పినప్పటికీ, అందులో వున్నటువంటి కొన్ని విషయాల గురించి మాట్లాడినపుడు, మా పార్టీ తరఫున ఏమి చెబుతున్నానంటే, ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని మీ ద్వారా కోరుతున్నాను. ఎందుకు ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలో ఆ విషయాలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇప్పటి విద్యా విధానం పాఠశాల విద్యను విశ్వజనీనం చేయాలన్న సంవిధాన లక్ష్యసాధనకు తోడ్పడునదిగా లేనందువల్ల యిన్ని దశాబ్దాల నుంచీ ఆ లక్ష్యం నెరవేరటం లేదు. పాఠశాల విద్యను విశ్వజనీనం చేసి, విద్యా ప్రమాణాన్ని మెరుగుపరచడం ద్వారా పిల్లల పూర్తి స్థాయిలో తమ సామర్థ్యాన్ని పెంపొందించుకునే అవకాశం కల్పించేందుకు యింతవరకు తీవ్రమయిన కృషి జరుగలేదని చెప్పారు. ఇది నిజమే. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికీ, స్వర్ణజయంతి ఉత్సవాలను జరుపుకున్నప్పటికీ, మనకు స్వర్ణ యుగం రాలేదు గానీ, యింకా నరక యుగంలోనే వున్నాము. ముఖ్యంగా అశోక్‌గజపతిరాజుగారు ఈ విషయాన్ని తెలుసుకోవాలి. నరకయుగాన్ని స్వర్ణయుగంగా మార్చడానికి ప్రయత్నించాలి. ప్రాథమిక విద్యావ్యవస్థ ఏ విధంగా వుందంటే, ఆ పరిస్థితిని చూస్తే చదువుల తల్లి కంట తడి పెట్టక మానదు, ద్వైవాన్ని మరొక రకంగా కొలిస్తే చదువుల తల్లి కంట తడిపెడుతుంది. ఎందుకంటే, విద్యావిధానంలో మార్పును తీసుక రావడానికి ప్రయత్నిస్తున్నటువంటి ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల, అట్టడుగు వర్గాలలో నిరక్షరాస్యతను తొలగించడానికి ప్రయత్నం చేయకపోవడం దీనికి కారణం. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, ప్రాథమిక పాఠశాలలు లేని గ్రామాలు 46501 వున్నాయి. దీన్ని చూస్తే, మనం ప్రగతి సాధించామనుకోవాలా? ప్రగతిని సాధించలేదు కాబట్టి సాధించడానికి ప్రయత్నించాలి. టీచర్స్‌లేని పాఠశాలలు ఎన్నో వున్నాయి. చెట్ల క్రింద చదువు నడుస్తున్నటువంటి పాఠశాలలు ఎన్నో వున్నాయి. ఇటువంటివన్నీ లెక్కలోకి తీసుకుంటే లక్షల కొద్దీ పాఠశాలలున్నాయి. ఎనిమిదవ తరగతి

బోధించే 84 వేల అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో 32 వేల స్కూల్స్ పాకల్లో నడుస్తున్నాయి. వాటికి బిల్డింగులు లేవు. గ్రామాలలో కొన్ని పాఠశాలలను చూస్తే, అవి చెట్ల క్రింద నడుస్తున్నాయి, బ్లాక్‌బోర్డు లేదు, చాక్‌పీస్‌లు లేవు, కొన్ని చోట్ల టీచర్స్ లేనటువంటి పరిస్థితి కూడా ఉంది. ఏకోపాధ్యాయ పాఠశాలల గురించి మీరు ప్రయత్నం చేశారు కాని మీరు ఫలితం సాధించలేకపోయారు. దాదాపు 2900 పాఠశాలలు గుడారాలలో పని చేస్తున్నాయి. దాదాపు 42 వేల ప్రాథమిక పాఠశాలలకు కప్పు లేకుండా వాటికి ఆకాశమే కప్పుగా చేసుకుంటూ పని చేస్తున్నాయి. మన విద్యా విధానంలో మార్పు తీసుకరావడానికి, పంచవర్ష ప్రణాళికల్లోగాని, కేంద్రప్రభుత్వ బడ్జెట్‌లోగాని, రాష్ట్ర బడ్జెట్‌లోగాని, లేదా డిపార్టుమెంట్ల ద్వారా గాని విద్యకు ఎక్కువగా ఖర్చు చేయడం జరుగుతోంది. రూ.29 వేల కోట్లు ఈనాడు విద్యకు ఖర్చు పెట్టినప్పటికీ ఫలితం ఎంతవరకు వచ్చిందంటే, ఫలితం శూన్యంగా గోచరిస్తోంది. గతంలో కూడా ఎన్.టి. రామారావుగారు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. అయితే అది సక్రమంగా అమలు కాకపోవడంతో తర్వాత దాన్ని తీసేశారు. కేంద్రప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి, పిల్లలకు బియ్యం మొదలైనవి యిస్తున్నప్పటికీ, అందులో ఎన్నో అవకతవకలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పెత్తందారీలకు, సర్పంచులకు, అక్కడ వున్నటువంటి ప్రధాన వ్యక్తులకు ఈ కార్యక్రమాన్ని అప్పజెప్పితే, వారు ఏ విధంగా అవినీతికి పాల్పడుతున్నారో మనం చూస్తున్నాము. ప్రభుత్వం తమ పైన భారం తొలగించుకొని, పనులను కమిటీల ద్వారా నిర్వహిస్తామంటే అది సాధ్యమయ్యే పని కాదు. ఈ కమిటీలలో చాలా మంది అవినీతికి పాల్పడడం వల్ల లక్ష్యం నెరవేరడం లేదు, ఈ విధంగా జరుగుతుంటే అభివృద్ధి ఏ రకంగా వస్తుందో నాకు అర్థం కావడం లేదు, మనం పరోక్షంగా చెడ్డపేరు తెచ్చుకుంటున్నామేమోనని అనిపిస్తోంది. కాబట్టి ఈ బిల్లుపై సలహాలు, సూచనల తీసుకొని, అవసరమనుకున్న విషయాలను సమగ్రంగా చర్చించవలసిన అవసరం వుంది. కాబట్టి ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ బిల్లులో మీరు కమిటీలకే అధిక ప్రాముఖ్యతను యిస్తున్నట్లు కనిపిస్తోంది. కమిటీలకు అధికారులు కల్పిస్తే అవి ఏ విధంగా అవినీతికి పాల్పడుతాయో మనకు తెలుసు. మీరు చేపట్టిన 'జన్మభూమి' కార్యక్రమం ఎంత మంచిదో మనకందరికీ తెలుసు. దానిలో కూడా అవినీతి చోటుచేసుకుంది. అదేవిధంగా విద్యలో కూడా అవినీతి చోటుచేసుకుంటే, దాన్ని ఎవరు రక్షిస్తారు? భగవంతుడు రక్షిస్తాడా? ఈ విషయాన్ని ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రాథమిక పాఠశాలల విషయంలో కూడా అవినీతి జరుగుతోంది, ఆ విషయాన్ని పరిశీలించాలి.

1981 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత రేటు 29.91% వుండేది. 1991 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత శాతం 45.11 కు చేరుకున్నది. ఒకరకంగా ఈ విషయంలో అభివృద్ధి సాధించాం. 1981 నుంచి 1991 వరకు 29 నుంచి 45 శాతానికి అక్షరాస్యత రేటు పెరిగిందంటే, కొంతవరకు అభివృద్ధిని సాధించామని చెప్పవచ్చు. స్త్రీల అక్షరాస్యతను చూసినట్లయితే 35.71% వుంది, పురుషుల్లో అక్షరాస్యత 56.24 శాతం వుంది. స్త్రీల అక్షరాస్యత రోజురోజుకు తగ్గిపోతోంది.

6.00 సా. ఈ రోజు కేంద్రంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం స్త్రీల విద్య పట్ల శ్రద్ధ వహించి ఆడపిల్లలకు, ప్రాథమిక విద్య నుండి కాలేజి చదువు వరకు ఫ్రీ ఎడ్యుకేషన్ గురించి ఆలోచిస్తున్నది. కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వం దీనికి అనుకూలంగా ఎక్కువ సౌకర్యాలు కల్పించడానికి ముందుకు వస్తే బాగుంటుంది. 50 శాతం ఉన్న ఆడవాళ్ళలో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంది. ప్రాథమిక విద్య నుండి డిగ్రీ వరకు చదువు చెప్పిస్తామని ముందుకు రావడమనేది నిరక్షరాస్యతను నిర్మూలించడానికే. ఈ రోజు చిన్న పిల్లలను బాలకార్మికులుగా తొలగించి వారికి 4వ తరగతి వరకు గాని, 8వ తరగతి వరకు గాని, 10వ తరగతి వరకు గాని విద్యను అందించడానికి ప్రయత్నం చేయాలి. చదువు గురించి రెండువేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నపుడు అందులో ఎంతో డబ్బు వృధా అవుతుంది. అంతా బూడిదలో పోసిన పన్నీరు లాగా అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఏ రకంగా రూ. 2 వేల కోట్లు ప్రభుత్వపరంగా ఖర్చు పెడితే లెక్కకు వస్తుందో అర్థం కావడం లేదు. మహిళలకు ఫ్రీ ఎడ్యుకేషన్ కల్పించినట్లుగానే బాలురకు కూడా పదవ తరగతి వరకు ఉచిత విద్యను అందించాలి. అందరికి నిర్బంధ విద్యను ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్య విషయంలో శ్రద్ధ చూపుతుంది. 1994-95 నాటికి అందరినీ అక్షరాస్యులుగా చేయాలంటే దానికి 224 ప్రాజెక్టులు ఉండాలని మన ప్రణాళిక అంచనా. గతంలో 52 వయోజనా విద్యా ప్రాజెక్టులుంటే ఇప్పుడు 224 ప్రాజెక్టులున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పట్ల అశ్రద్ధ వహిస్తుంది. అందుకోసం ఈ బిల్లులో కొంత మార్పు చేస్తే ప్రయత్నం చేయవచ్చు. కొంత మార్పు చేయాలని చెపితే దానిని బలపరుస్తామన్న ఉద్దేశ్యం కాదు. ఇది సమగ్రమైనటువంటిదని మీరే చెపుతున్నారు. విద్యాసంస్థల సామర్థ్యం మరియు జవాబుదారీ మొత్తం మీద అభివృద్ధిపరచుటకు ప్రజలు పాల్గొనేలా ఈ బిల్లు వేస్తుందని చెప్పారు. ఏ పద్ధతి ప్రకారం నిర్వహింపబడుతుందనేది సమగ్రంగా చర్చించాలంటే ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని మా పార్టీ తరఫున కోరుతూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, డెప్యూటీ మినిస్టరుగారు, పాఠశాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అనే బిల్లును ప్రవేశపెట్టడం అనేది మంచి ఆశయం కాదని అనలేము. కాని ఇది కొంతను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. విప్లవాత్మకంగా మొదటిసారి ప్రభుత్వం ప్రవేశపెట్టిందనడం హాస్యాస్పదంగా ఉంది. 1979లోనే నేను బి.ఇడి. చదివేటప్పుడు మెథడ్స్‌లోనే ఉంది. అది ఏమిటంటే తల్లిదండ్రులు పిల్లలతో ప్రతివారం సమావేశాలు ఏర్పాటు చేసి, వారి పిల్లల చదువు గురించి ఉపాధ్యాయులను కనుక్కుంటూ ఉంటే, వారు మంచిగా చదువుకోటానికి అవకాశం ఉంటుందని ఏనాడో ట్రయినింగులో నేర్చుకున్నాము. దీనిలో ఆచరణాత్మకంగా ఉన్న లోపాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటి వరకు విద్యా విధానంలో మార్పులు తేసుకురావడం కోసం, సమాజాన్ని వికాసవంతం చేయడం కోసం అనేక కమిషన్లు వచ్చాయి. నిజం చెప్పాలంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కంటే స్వాతంత్ర్యం రాకముందే విద్యకు బ్రిటిష్ విద్యావిధానంలో ఎక్కువ ప్రాముఖ్యం ఉన్నది అనిపిస్తుంది. ఇప్పటికే కూడా తెలంగాణా, మరియు వెనుకబడిన ప్రాంతాలల్లో 35 శాతం మాత్రమే

విద్యావంతులు ఉన్నారు. దీని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ బిల్లులో తల్లిదండ్రులు, టీచర్స్, సంఘసేవకులు, పిల్లలు అందరిని విద్యావిధానంలో ప్రాతినిధ్యం కల్పించే ఉద్దేశ్యం మంచిదే కాని దానిలో ఉన్న లోపాలు కూడా ఆలోచించాలి. అది ఎంత కష్టమైన విషయమో అర్థమౌతుంది. దాదాపు 75 శాతం మంది బీదవారున్నారు. కేవలం 25 శాతం మంది మాత్రమే ధనవంతులు, వారు పిల్లలను చదువు కోసం వేలాది రూపాయల ఖర్చు పెట్టి కాన్వెంట్లకు పంపించి చదివించుకుంటున్నారు. వారు, వారి పిల్లల చదువు కోసం చాలా ఇంట్రెస్టు చూపిస్తారు. ధనవంతులు మాత్రమే ఈ బిల్లులో చేరతారు తప్ప మిగిలిన గ్రామాలలో చదువుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల జీవనోపాధి గురించి కూడా దృష్టిలో పెట్టుకోవాలి. 79 శాతం మంది విద్యార్థులు పాఠశాలలకు వెళుతున్నా, అందులో 50 శాతం మంది పిల్లలు ఇల్లు గడవక మధ్యలో చదువు మానివేస్తున్నారు. తల్లిదండ్రులే వారికి నిరుత్సాహపరుస్తున్నారు. అటువంటి వారు ఇందులో సభ్యులైనా, వారు సభ్యత్వం తీసుకోవడానికి ఎవరి దగ్గరైనా అప్పు తీసుకొని కమిటీని ఫార్మ్ చేయడం ఎంత కష్టమైన విషయమో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఇందులో ఇప్పటికే పూర్తిగా రాజకీయాలు ప్రవేశించాయి. ఇప్పటికే గ్రామాలలో అనేక మంది ఉపాధ్యాయులు రాజకీయాలలో అధిక ఉత్సాహం చూపిస్తూ పాఠశాలలను నిర్లక్ష్యపరుస్తూ ఉన్నారు. దీనిలో పోస్టు మాస్టర్స్, ఫైనాన్షియర్స్ కూడా చాలా ఉత్సాహం చూపిస్తారు. విద్యను నిర్లక్ష్యం చేసి ఉపాధ్యాయులకు మరొక చక్కని అవకాశం కల్పించినవారు అవుతారు. ఈ పేరుతో వారు మరింత డబ్బు వసూలు చేసుకుని, కమిటీ యొక్క ఆశయాలు గంగలో పోసిన విధంగా తయారు అవుతుంది. డబ్బు వసూలు చేసే దూరాచారం వచ్చే ప్రమాదకర పరిస్థితి వుంది. అందుకని దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. పదవ తరగతి పరీక్ష పేపర్ల లీకేజీని ఆపలేని మనం, ఈనాడు పాఠశాలలో ఇంతమంది విద్యార్థులను, తల్లిదండ్రులను ఇన్‌వాల్వ్ చేసి ముందుకు నడిపించడంలో ఉన్న చాలా రిస్కులను ఎలా అధిగమిస్తాం? వారిని ప్రధానంగా ఆర్థికపరమైన ఇబ్బందులకు గురిచేయకుండా, ప్రభుత్వమే సహాయం చేసేటట్లు, వారానికి ఒకసారి కమిటీ మీటింగు ఏర్పాటు చేసి, ప్రభుత్వం ఆ రోజు కూలీకి వెళ్ళే తల్లిదండ్రులకు దినభత్యాన్ని ఇస్తే బాగుంటుంది. దీనివల్ల పేదవారైన తల్లిదండ్రులకు ప్రభుత్వం ఏదైనా సహాయం చేయగలిగితే, వారు వారి యొక్క పిల్లలను ఉత్సాహంగా చేర్పించటానికి ఆలోచిస్తారు. అదేవిధంగా బాల కార్మికులు 60 శాతం మంది వున్నారు.

6.10 సా. వారిని విద్యవైపు మళ్ళించడానికి ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహక పథకాలు ప్రవేశపెట్టాలి. ఇదివరలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. అయితే అందులో అనేక అవకతవకలు జరిగాయి. అవకతవకలు జరగకుండా ఇలాంటి పథకాలను అమలు చేసి తల్లిదండ్రులను కన్విన్స్ చేసి విద్య వుంటేనే సమాజంలో గుర్తింపు వుంటుందనే భావన వారిలో కలుగజేసి పేద పిల్లలను విద్యవైపు మళ్ళింపచేయాలి. ఈనాడు రాష్ట్రంలో అనేక విద్యా కేంద్రాలు మూతపడుతున్న పరిస్థితి వుంది. వాటికి తగిన ఫండ్స్ లేవు, ప్రోత్సాహం లేదు. అలాంటపుడు విద్యా కేంద్రాల వారిని ఇందులో ఇన్‌వాల్వ్ చేయడం ఎంత కష్టతరమో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు విద్యార్థులందరినే ఇన్‌వాల్వ్ చేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల్ని కూడా ఈ కమిటీల ద్వారా ఇన్‌వాల్వ్ చేయాలన్న ఆలోచన ఒకటే కనిపిస్తోంది

తప్ప ఇది ప్రాక్టికల్‌గా అంత సులభమైన విషయం కాదు. దీనిలోని లొసుగుల్ని గ్రహించి మీరు అనుకొన్న ఆశయాన్ని సాధించగలిగితే మంచిదే. మీ అభిప్రాయం మంచిదే. అయితే దీనిని సక్రమంగా అమలుచేయాలంటే మేధావంతులైన వారితో ఈ బిల్లును గురించి చర్చించ డానికి వీలుగా ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించి, వారు చేసే సూచనల ప్రకారం కొన్ని సవరణలు తెచ్చి బిల్లును తెస్తే బాగుంటుందని నా ఉద్దేశం.

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, this Bill is intended to bring reforms in education in Andhra Pradesh. In the statment of objects it is stated that it is the Constitutional goal of universal school education. Sir, this is a Directive Principle of our Constitution and the purpose behind bringing this Bill is to involve the parents of the students in the development of the schools and also to make sure that they go round collecting the membership fees, corpus fund etc., for the school. As far as my reading of the Constitution of India goes, the framers of the Constitution did not have in their mind the absolving of the responsibility of the Government in maintaning the schools. The Directive Principles of the Constitution call for compulsory education. It is the responsibility of the Government of the day to make sure that each and every child of India gets education. Now this particular Bill goes against the very Directive Principles of the Constitution of India. This is a very important point.

Secondly, the Government says in this Bill in clause 6, If I am not wrong, that there shall be school eudcation fund for every school. Now if the parents are involved, I think they have to pay the membership fees and they have to go around collecting the corpus fund from the donors. Moreover, it is stated that for the municipal schools there shall be a municipal education committee. In sub-clause (2) of clause 12 it is stated: "The fund shall consist of the funds allocated for education in the municipality/municipal corporation budget, grants-in-aid from the State Government and public donations and tax revenue as may be available to the Municipal

Council or Corporation." As far as I know, Speaker Sir, there are many municipalities or municipal Corporations in our State which are themselves short of funds. The State Government itself is not implementing the 10th Finance Commission recommendations. The State Government is short of funds. How can a municipality maintain and make sure that a school works in a very efficient way? It is a fact that majority of the Government schools and the grant-in-aid schools lack infrastructure. They do not have proper seating arrangements. They do not have proper toilets. They do not have even proper drinking water. This responsibility has to be discharged by the State Government itselft. The Government cannot run away from the responsibility by just forming the Committees at various levels such as Mandal level, Gram Panchayat level and the district level. It is not going to work and moreover the bureaucracy is going to put so many hurdles. The whole reform process, as you call it, will be on paper itself.

Speaker Sir, many aided schools have been closed for nearly one year and six months. Reform should take place in respect of them, for example G.O.Ms.No.1/94 was issued by the Government which said that it was a boon to the minority community. That G.O. had stopped education being imparted. It has put so many hurdles as it is asking for unnecessary requirements. These are the things which need to be reformed. These are the things which need to be changed. Speaker Sir, I am totally against this Bill and I feel that as it has been rightly mentioned by many political parties over here it should be sent to the Select Committee. Sir, in all these reforms elected representatives have been totally ignored. We are not involved either at the district level or at the municipal level.

Lastly Speaker Sir, there is one scheme of the Central Government implemented by the Human Resources Development Department, called Navodays Vidyanikethan School, wherein crores of rupees were granted for the residential schools

under the scheme, but no school has been started at Hyderabad. There are nearly Rs. 300 to Rs. 400 crores available. This scheme is not implemented because no land was provided by the Government. The Hon'ble Minister for Revenue is available here. There are many land grabbers encroaching the Government land. The Government can give 10 acres under the scheme for the Novodaya schools. The school is a residential school meant for the downtrodden people. These are the things which the Government should look into.

Finally, let this Bill be referred to the Select Committee, Sir. Thank you.

6.20 సా. శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో వున్న ప్రస్తుత విద్యా విధానంలో గ్రామీణ ప్రాంతాలలో వున్న పేద ప్రజానీకానికి సంబంధించిన పిల్లలు విద్యా విషయంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సందర్భంలో ఈ బిల్లును తీసుకురావడం నిజంగా విప్లవాత్మకమే. ఈ విప్లవం అన్న పదాన్ని కొందరు ఎడాప్ట్ చేసుకొని 'విప్లవాత్మకం' అన్న పదాన్ని ఇంకెవరైనా వాడితే వారు బాధపడే పరిస్థితి ఎందుకు వచ్చిందో కాని నిజంగా ఈ బిల్లు మాత్రం చాలా విప్లవాత్మకమైంది. ఎందుకంటే ప్రభుత్వం గురించి ఇంతకు ముందు ఒక గౌరవ సభ్యుడు మాట్లాడింది చూస్తే - I am unable to understand; I am at a loss to understand; Sir. ప్రభుత్వం అంటే ప్రజల కోసం ప్రజల చేత ఎన్నికైన ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వం ఎకౌంటబిలిటీగా వుండాలి; ప్రజల పార్టిసిపేషన్ వుండాలని రాజ్యాంగంలోని మొదటి సెంటెన్స్‌లోనే వుంది. అయితే మన రాష్ట్రంలో వున్న విద్యా విధానం చూస్తే కలిగిన వారి పిల్లలు కాన్వెంట్‌కు పోతే దిక్కులేని వారు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారన్న నమ్మకం గ్రామీణ ప్రాంతాలలో వుంది. అందువల్ల ఈ రకమైన ఆలోచనా విధానం పోవాలి. అందుకు తగిన విధంగా మార్పు రావాలి. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం డబ్బు ఇస్తోంది, కాని విద్యా ప్రమాణాలు పర్యవేక్షణ లోపిస్తున్నాయి. ఎడ్యుకేషన్ ఫీల్డ్‌లో కొంత మంది బాధ్యతారహితమైన చర్యల వల్ల మొత్తం విధానాన్నే మనం తప్పుపట్టే పరిస్థితి వచ్చింది. అందువల్ల ప్రభుత్వం డబ్బు ఇస్తుంటే సరైన పర్యవేక్షణ వుండాలి. ఏ తల్లిదండ్రులు తమ పిల్లల్ని బడికి పంపిస్తున్నారో ఆ తల్లిదండ్రుల పర్యవేక్షణలో విద్యాబోధన జరగాలి. అట్లాగే చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పోతున్నారో లేదో, అటెండెన్స్ సరిగా వుందో, లేదో, అసలు పాఠశాలకు టీచరు వస్తున్నారో, లేదో పాఠాలు సరిగా చెపుతున్నారో, లేదో తెలుసుకోలేని పరిస్థితిలో మనం వున్నాం. అలా జరగకపోవడం వల్ల డ్రాపౌట్స్ ఎక్కువ వుంటున్నాయి. ఉదాహరణకు 1 నుంచి 5వ తరగతివరకు వున్న విద్యార్థుల విషయం తీసుకొంటే 51 శాతం వరకూ డ్రాపౌట్స్ ఉంటున్నాయి. గత రెండు సంవత్సరాలుగా డ్రాపౌట్స్ చూస్తే

1996–97లో 78 లక్షల 98 వేల మంది విద్యార్థులు ఎన్‌రోల్ అవుతే, 1997–98లో 85 లక్షల మంది విద్యార్థులు ఎన్‌రోల్ అవుతే – ఎన్‌రోల్‌మెంట్ పెరిగినప్పటికీ డ్రాపౌట్స్ 51 శాతం వున్నందున డ్రాపౌట్స్ సంఖ్య కూడా పెరుగుతోంది. అందువల్ల దీనిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. ఈనాడు టీచర్, స్టూడెంట్స్ రేషియో 1:40 వుండవలసి వుంటే రాష్ట్రంలో 1:52 వుండడం జరుగుతోంది. మనకు ఇంతమంది టీచర్స్ వున్నా, ఇతర లొసుగుల వల్ల కూడా డ్రాపౌట్స్ ఎక్కువగా వుంటున్నాయి. నేడు హైదరాబాదు మొదలు కొని మండల స్థాయి దాకా పాఠశాలల దాకా ప్రభుత్వం సిబ్బందికి వేతనాలు ఇస్తోంది, అనేక భవనాలు కడుతున్నారు, అయినప్పటికీ సరైన విధానంలో ఎందుకు విద్యా బోధన జరగడంలేదు, డ్రాపౌట్స్ ఎందుకు వుంటున్నాయనేది ఇన్‌డెప్త్ ఆలోచించవలసిన అవసరం వుంది. ఇక ఈ రోజున గ్రామీణ ప్రాంతాలలోని కమిటీలకు పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతను అప్పగించడం ఎంతో సమంజసమైంది. ఎందుకంటే తమ పిల్లలు బడికి సరిగా పోతున్నారో లేదో పర్యవేక్షించేందుకు పేరెంట్స్ కమిటీని నియమించడాన్ని కూడా వ్యతిరేకించవలసిన అవసరం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. నేను గతంలో సర్పంచ్‌గా పని చేశాను, అలాగే సమితిలో కూడా పని చేశాను, అందువల్ల గ్రామీణ ప్రాంతాలలోని పరిస్థితి నాకు తెలుసు. గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది టీచర్స్ డెడికేటెడ్‌గా సర్వీస్ చేస్తున్నా కొంత మంది తప్పిదాల వల్ల సరైన ఫలితాలు రాని పరిస్థితులు ఉన్నాయి. ఈ సంవత్సరంలో ఎన్‌రోల్ అయిన వారు నెక్స్ట్ ఇయర్ రాకుంటే కనీసం వారు ఎందుకు రావడంలేదో పిల్లల్నిగాని, తల్లిదండ్రుల్ని గాని అడిగే వ్యవస్థ అక్కడ లేదు. గత సెషన్‌లో రాజేశ్వరరావుగారు ఒక మాట చెప్పారు. "నేను ఒక రోజు ఒక గవర్నమెంట్ స్కూల్‌లో జరిగిన యాన్యువల్ డే ఫంక్షన్‌కు పోతే ఆ స్కూల్‌లో వున్న విద్యార్థులలో సగం మంది కూడా రాలేదు, అదేరోజు ఒక ప్రైవేటు స్కూళ్లో జరిగిన యాన్యువల్ డే ఫంక్షన్‌కు పోతే మొత్తం విద్యార్థులు రావడమే కాదు, మొత్తం విద్యార్థుల పేరెంట్స్ కూడా రావడం జరిగింది" అని వారు చెప్పారు. వారు లాస్ట్ సెషన్‌లో చెప్పిన ఈ విషయం నాకు బాగా జ్ఞాపకం వుంది. అలాంటప్పుడు లోపం ఎక్కడ వుందనేది ఆలోచించాలి. గవర్నమెంట్ స్కూల్ అనగానే ఎవరికీ బాధ్యత వుండదు. ఇది తమది అనే స్పృహ ప్రజలకు వుండదు. మనం డిస్ట్రిక్ట్ బస్సులను చూస్తుంటాం, ఈ బస్సు ప్రజలది అని దాని మీద వ్రాసి వుంటుంది. అయితే మన దగ్గర పరిస్థితి ఎలా వుందంటే ఈ బస్సు ప్రజలది అనగానే నైట్ హాల్ట్ వున్న ఒక ఊరిలోని ప్రజలు బస్సులోని సీట్లను తలా ఒకటి ఇంటికి పట్టుకొని పోయారు. ఫలితంగా మరునాడు బస్సు నడవని పరిస్థితి ఏర్పడింది. ప్రజలది అంటే ఈ రకమైన అభిప్రాయాన్ని మనం కలుగజేశాం. 50 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా ఓన్‌నెస్ అంటే ఏమిటన్న ఆలోచన ప్రజలకు రాలేదు. ఎవరికి వారు సీట్లను ఇంటికి పట్టుకు పోవడమే తప్ప ఈ బస్సు మనందరిదీ, మనందరం కలిసి దీనిని కాపాడుకోవాలన్న కాన్సెప్ట్ వుండేట్లు మాత్రం ఈ దేశాన్ని ఏలినవారు నేర్పిన పాపాన పోలేదు. ఇక రాష్ట్రంలో లిటరెసీ రేటు తీసుకొంటే – రాష్ట్రం మొత్తంలో 40 శాతం లిటరెసీ వుంటే మహబూబ్‌నగర్ జిల్లాలో మాత్రం 24 శాతం వుంది. అక్కడ ఎస్.సి. అమ్మాయిలలో ప్రతి వంద మందిలో ఒక అమ్మాయికి తన పేరు వ్రాయడానికి వస్తే, ఎస్.టి. అమ్మాయిలలో ప్రతి రెండు వందల

మందిలో ఒక అమ్మాయికి మాత్రమే తన పేరు వ్రాయడానికి వస్తుంది. 50 ఏళ్ళ స్వాతంత్ర్యం తరవాత మనం సాధించిన ప్రగతి ఇది. ఇంతకు ముందు ఒక సభ్యుడు చెప్పారు. 40 ఏళ్లలో కట్టిన బిల్డింగ్స్‌కే సున్నాలు వేస్తున్నారని చెప్పారు. నేను చెపుతున్నాను, జన్మభూమి కార్యక్రమంలోగాని, ఓ.బి.బి. పథకంగాని, 10వ ఫైనాన్స్ కమీషన్‌గాని, ఇ.ఎ.ఎస్.గాని, ఎ.సి.డి.పి. గాని, ఎం.పి.సి.డి.పి. గాని, జె.ఆర్.వై. గాని – ఇలా రకరకాల పథకాల క్రింద గత మూడు సంవత్సరాలలో వేలాది స్కూల్ భవనాలు కట్టాం. వారు కూడా ప్రారంభోత్సవాలకు పోయి వుంటారు. అందువల్ల కేవలం విమర్శ కోసం విమర్శచేయడం మంచిది కాదు. ఇంకా మనకు అనేక స్కూల్ బిల్డింగ్స్ కావలసిన అవసరం వుంది. మన లెక్కల ప్రకారం పక్కా భవనాలు లేని స్కూల్స్ 12,400 వున్నాయి. ఇక టీచర్ల విషయానికి వస్తే 40 వేల మందిని చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా అయ్యాక రిక్రూట్ చేశారు, ఇప్పుడు మరో 40 వేల మందిని రిక్రూట్ చేయబోతున్నారు. ఈ రకంగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 80 వేల మందిని ఈ ప్రభుత్వం నియామకం చేసిందని ఈ సందర్భంలో నేను మనవిచేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 40 ఏళ్లలో 2 లక్షల 71 వేల మంది ఉపాధ్యాయులు వుంటే అందులో 80 వేల మంది దాకా ఈ ప్రభుత్వమే రిక్రూట్ చేసిందంటే ప్రాథమిక విద్య పట్ల ఈ ప్రభుత్వానికి వున్న శ్రద్ధకు ఇదొక మంచి ఉదాహరణ అని నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఇంతకు ముందు ఏం మాట్లాడినా అంతా రహస్యం అనేవారు, అసలు ఈ రహస్యమేమిటో కొన్ని సందర్భాలలో నాకు ఆశ్చర్యం వేస్తుంది. మంత్రిగా ఎవర్నైనా ప్రమాణ స్వీకారం చేస్తే సీక్రెసీని కాపాడతానని ప్రమాణం చేస్తారు. సీక్రెసీ పేరిట మొత్తం నాశనం అయింది. అసలు ఏదీ రహస్యంగా వుండవలసిన అవసరం లేదు. ప్రతిదీ రహస్యమే, బడ్జెట్ రహస్యమే, పరిపాలన రహస్యమే. ఈ రాష్ట్రంలో ఎవరికి ఏది తెలియకుండా వుండాలో అది వారికే తొందరగా తెలిసిపోతోందనే రహస్యం ఇటీవలే మనకు అర్థమౌతోంది. ఇలా ప్రతిదీ రహస్యంగా వుండడంవల్ల, ప్రజలకు దూరంగా వుండడంవల్లనే, ప్రజలను భాగస్వాములు చేయక పోవడంవల్లనే పలు ప్రభుత్వ కార్యక్రమాలు నీరుగారిపోతున్నాయన్న ఆలోచనతోనే ఇటీవల ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసిన కాన్సెప్ట్ జన్మభూమి కాన్సెప్ట్. దీనిలో ప్రజలను ఇన్‌వాల్వ్ చేశారు. ఎవర్నైతే బాధ్యత తీసుకొన్నారో వారిని ఎకౌంటబిలిటీ చేయవలసిన అవసరం వుంది. ఈవేళ మనం కొన్ని సౌకర్యాలు కోరినపుడు కొన్ని బాధ్యతలు కూడా తీసుకోవాలి. ఇదివరలో మనం హక్కుల గురించి మాట్లాడడమే తప్ప బాధ్యతల గురించి చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. అలా కాకుండా బాధ్యతలు కూడా తీసుకోవాలి. అందువల్ల ఈ కమిటీలలో గవర్నమెంట్ ఇచ్చే డబ్బు గానే, స్కూల్ డెవలప్‌మెంట్ ఫండ్ పేర లోకల్‌గా మొబలైజ్ చేసే డబ్బుతోగాని, లేదా మండల స్థాయి, జిల్లా స్థాయిలో కొంత డబ్బు వచ్చేట్లు చూసి నిధిని పెంచుకొమ్మన్నారు. అయితే టాక్స్ వేసే పరిస్థితి లేకుండా, పిల్లలు కంపల్సరీగా ఇంత భరించాలనే స్థితి కాకుండా ఆ గ్రామంలో వున్న ఆర్థిక పరిస్థితిని బట్టి పేరెంట్స్ కమిటీ నిర్ధారిస్తుంది. దేనికి ఎంత డబ్బు ఖర్చుపెట్టాలనేది కూడా వారు నిర్ణయిస్తారని ఇందులో చెప్పబడింది. ఇందులో అపోహ చేయవలసింది ఏమీ లేదని నేను అనుకొంటున్నాను. అయితే ఈ బిల్లులో కొన్ని ప్రధానమైన ఉద్దేశాలు వున్నాయి.

participation of local community, more effective functioning, promoting accountability, better motivated teachers, better-moulded students, self-correcting democratic institutions. ఉండాలనేది ఇందులో కాన్సెప్ట్. ఈ బిల్లును మంచి ఉద్దేశంతో, రాష్ట్రంలో వున్న విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసే విధంగా రూపొందించబడింది. ఈ సందర్భంలో నేను కొన్ని సలహాలు ఇస్తాను. మండల స్థాయిలో మండల్ ప్రెసిడెంట్‌ను ఛైర్మన్‌గా చేస్తున్నారు. అయితే జిల్లా పరిషత్ సభ్యులు ఇద్దరు జిల్లా స్థాయిలో వున్న కమిటీలో వుండబోతున్నారనేది ఇందులో వుంది. డైరెక్ట్ ఎన్నిక ద్వారా మండల ప్రెసిడెంట్ అవుతారు. మొత్తం మండలం క్రింద వున్న ఓటర్స్ ద్వారా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధికి ఇందులో సరైన రోల్ లేదు. కనీసం రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడైనా స్పెషల్ ఇన్వైటీగా గాని లేక మరొక రూపకంగా గాని వారికి ఇందులో ప్రధానమైన పాత్ర కల్పించాలని నా సూచన. ఇక స్కూల్ కమిటీలలో నలుగురు పేరెంట్స్‌ను వేస్తామంటున్నారు, అందులో ఇద్దరు వుమెన్ అంటున్నారు, ఇక ఒక ఎస్.సి./ఎస్.టి./బి.సి. మైనారిటీ అంటున్నారు. ఏదైనా డబ్బు ఖర్చు పెట్టాలంటే ఈ నలుగురిలో మెజారిటీ ఒపీనియన్‌ను తీసుకొంటామన్నారు. ఈ నలుగురిలో ఇద్దరు ఒకవైపు, మరో ఇద్దరు మరోవైపు ఉంటే స్టేల్‌మెట్ వుంటుంది. దానిగురించి ఆలోచించాలి హెడ్‌మాస్టర్‌కు ఓటింగ్ రైట్ వుంటే ఆయన తన ఇష్టం వచ్చినట్లు చేయడానికి ఇద్దరిని అడ్డం పెట్టుకొని నిర్ణయం తీసుకొంటే అది మెజారిటీ ఒపీనియన్ అయిపోతుంది. హెడ్ మాస్టర్ తాత్కాలిక పీరియడ్ కోసం వుంటారు కాని పేరెంట్స్ ఎప్పటికీ వుంటారు. వారు కమిటీలో రెండు సంవత్సరాలపాటే వుండి తరువాత వుండకపోయినా అదే గ్రామంలో వుంటారు అందువల్ల కమిటీలో కనీసం 5గురు సభ్యులను పెట్టాలి. అదేవిధంగా ఒక ఎస్.సి./ఎస్.టి./బి.సి./మైనారిటీ అనే బదులు ఎస్.సి., ఎస్.టి.లలోనే ఒకరిని కంపల్సరీగా పెట్టాలనేది నా రిక్వెస్ట్. ఇక డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ బోర్డ్ అంటున్నారు. అయితే నిధుల నిర్వహణలో కొన్ని కాన్‌ఫ్లిక్టింగ్‌గా వున్నాయి. అందువల్ల రూల్స్‌ను ఫ్రేమ్ చేసేటప్పుడు ఇలాంటి వాటిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఇక గ్రామస్థాయిలో వుండే కమిటీ నిధుల జమ చేసినపుడు ఆడిటింగ్ వుంటేనే ఎకౌంటబిలిటీ వుంటుంది. అందువల్ల లోకల్ ఫండ్ వారిచే ఆడిటింగ్ చేయించే విషయం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. వీటికి తోడు,

6.30 సా.

ఇటీవలే మంత్రి శ్రీహరిగారు చాలా సందర్భాల్లో చెప్పిన విషయాల్ని నేను చదివాను. నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం గురించి ప్రభుత్వం చెపుతున్నది. అయితే అందుకోసం ఈ బిల్లులో కూడ కొన్ని పదాల్ని పొందుపరచవలసిన అవసరం ఉంది. లేదా రూల్స్ తీసుకొని వచ్చేటపుడు అయినా తీసుకొనిరావాలి. ఒకటి నుండి అయిదవ తరగతి వరకు చదువుకోవలసిన వారిలో 79 శాతం మాత్రమే ఎన్‌రోల్ చేసుకొంటున్నాం. లెఫ్ట్ ఓవర్ 21 శాతం వీకర్ సెక్షన్స్ వాళ్లు ఉంటారు. ఈ 21 శాతమే కాకుండా, ఇన్ ఆల్ 51 శాతం డ్రాప్ అవుట్స్ ఉంటారు. వాళ్ల విషయంలో కూడ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈవేళ కేంద్రప్రభుత్వం మూడు కిలోల బియ్యం ఇచ్చేసి మధ్యాహ్నభోజన పథకం అంటున్నది. నిజంగా ఎవరయితే అర్హత గల వారున్నారో, ఎవరయితే చదువుకోవాలని ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే వారిని స్కూల్స్ నుండి డ్రాప్ చేయిస్తున్నారు. కాబట్టి వైట్

కార్డ్ హోల్డర్స్‌కు కొన్ని రకాల ఇన్సెంటివ్స్‌ను పెంచవలసిన అవసరం ఉంది. మేము ఎప్పుడైనా పల్లెల్లో పిల్లలకు చదువు చెపుదామని వెళ్లితే, చదువుకొన్న వాళ్లకే ఉద్యోగాలు లేవు అనే మాట తరచుగా వింటుంటాం. చదువు కేవలం ఉద్యోగాల గురించే కాదు అనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించవలసిన అవసరం ఉంది. పేరెంట్స్ కమిటీ గురించి చెపుతూ, తప్పనిసరిగా "యాన్యువల్ డేస్" జరపాలని అన్నారు. దానికితోడు ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ కోసం కాదు, ప్రభుత్వోద్యోగాల కోసం కాదు అనే కాన్సెప్ట్ తీసుకొని రావాలి. ఎందుకంటే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్ రకరకాలుగా ఉన్నాయి. విద్య విజ్ఞానం కోసమే అనే ఆలోచన రావలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, మీకు తెలుసు, మహబూబ్‌నగర్ జిల్లాలో "అక్షర కిరణం" పథకం పెట్టి, 6 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి, అక్కడ ఉన్న జిల్లా యంత్రాంగం విపరీతంగా శ్రమించి, ప్రజాప్రతినిధులు ఇన్‌వాల్వ్ అయినప్పటికీ, డబ్బు ఉన్నప్పటికీ సరైన రీతిలో రిజల్ట్స్ తీసుకొని రాలేకపోయామనే విషయం మన అందరికీ తెలిసిన విషయమే. కాబట్టి అక్షరాస్యత అనే కార్యక్రమాన్ని ఏదో పర్టిక్యులర్ పీరియడ్‌లో ప్రచారం చేసి, తరువాత వదిలిపెట్టకుండా, ఏ విధంగా అయితే ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమాన్ని నిరంతరంగా ప్రచారం చేస్తున్నామో అదేవిధంగా ప్రాథమిక విద్యా వ్యాప్తి కోరకు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాను. ఎడ్యుకేషన్‌కు అత్యంత ప్రయారిటీ ఇచ్చి, ఇప్పటికే చంద్రబాబునాయుడుగారు తీసుకొన్న చర్యల వల్ల ప్రయిమరీ ఎడ్యుకేషన్ చాల మెరుగుపడతున్న ఈ దశలో ఈ బిల్ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రాగలదన్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాను. అధ్యక్షా, నేను చెప్పిన సలహాల్ని రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు దృష్టిలో పెట్టుకోవలసిందిగా కూడ సూచిస్తున్నాను. 50 ఏళ్ళు నిర్లక్ష్యం చేయబడిన గ్రామీణ ప్రాంత పేద ప్రజానీకం, విద్యార్థుల యొక్క భవిష్యత్ గురించి వెంటనే ఈ బిల్‌ను ఆమోదించవలసిన అవసరం ఉంది. కాబట్టి సెలక్టు కమిటీకి పంపించి, కాలయాపన చేసేదాని కన్నా, ఈ బిల్‌ను ఆమోదించి, రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలని సూచిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వం ఇంత సంచలనాత్మకమైన, విప్లవాత్మకమైన బిల్‌ను తీసుకొని వచ్చినందుకు మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- అధ్యక్షా, ఈ బిల్ చాలా కాలం తరువాత వచ్చింది. గతంలో కూడ పేరెంట్స్ కమిటీ అంటూ ఉన్నాయి. కాని అవి సరిగా ఇంప్లిమెంట్ కాలేదు. ప్రాథమిక విద్యా వ్యవస్థ అన్నది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అయినప్పటికీ కూడ నిర్లక్ష్యానికి గురి కాబడి, అనేకవిధాలుగా, దాదాపు అన్ని చోట్ల కూడ ప్రాథమిక విద్య అంటే ఏమిటో కూడ మరచిపోయే పరిస్థితులున్నాయి. ఈ బిల్‌లో పేరెంట్స్ కమిటీ అని, స్పెషల్ ఎడ్యుకేషన్ కమిటీ అని అంటూ ఏవేవో పెట్టారు. కాని ముందు మీరు గవర్నమెంట్ స్కూల్స్, అట్లాగే జిల్లా పరిషత్ స్కూల్స్, ప్రయిమరీ, హైస్కూల్స్ యొక్క మర్జర్ గురించి, అట్లాగే సర్వీస్ మ్యాటర్స్ గురించి చెప్పలేదు. మీకు తెలుసు - గవర్నమెంట్ స్కూల్స్‌లో పోస్టులు చాల వరకు ఖాళీగా ఉన్నాయి. అట్లాగే గ్రాంట్-ఇన్-ఎయిడ్

ఇస్తామన్నారు. అయితే నేను అడుగుతున్నాను – మీరు ఇంతవరకు ఎన్ని కంటిన్‌జెన్సీలు రిలీజ్ చేశారు? గ్రాంట్స్–ఇన్–ఎయిడ్ అన్నది నాకు తెలిసినంతవరకు టీచర్స్‌కే అని. కాబట్టి మిగతా గ్రాంట్స్–ఇన్–ఎయిడ్ గురించి ఏమీ కూడ ఈ బిల్‌లో వ్రాయలేదు. ఈవేళ జిల్లా పరిషత్‌ల దగ్గర డబ్బులు లేక పెన్షన్స్, గ్రాట్యూటీ వాటికి జనరల్ ఫండ్స్ నుండి కట్టబడుతన్నాయి. అందుకని జిల్లా పరిషత్ ప్రయమరీ, హైస్కూల్స్ కొరకు బిల్డింగ్స్ కట్టుకోలేని పరిస్థితికి వచ్చింది. అట్లాగే ఇంతవరకు పెన్షన్స్ రీ–ఇంబర్స్ చేయలేదు. పోతే, ఫండ్స్, గ్రాంట్స్ అన్నీ వస్తాయి, స్టేట్ ఎడ్యుకేషన్ కమిటీకి ఇవ్వడం జరిగిందంటున్నారు. మరి ఫారిన్ ఏజెన్సీల నుండి వచ్చే ఫండ్స్, అడల్ట్ ఎడ్యుకేషన్, వొకేషనల్ ఎడ్యుకేషన్ వంటి ఇతర ఏజెన్సీల నుండి వచ్చే ఫండ్స్‌ను ఈ కమిటీకి ఇస్తారా అనేది ఒకటి స్పష్టం చేయాలి. ఈ ఫండ్స్‌ను ఎట్లా ఇవాల్వ్ చేస్తారో బిల్‌లో క్లియర్‌గా లేదు. అయితే ఈ సందర్భంగా ప్రయివేట్ స్కూల్స్ సంగతి ఏమిటో ఆలోచించారా అని మీ ద్వారా అడుగుతున్నాను. సి.ఐ.ఎస్.ఇ., సి.బి.ఎస్.ఇ., అదేవిధంగా పల్లెటూళ్ళల్లో మెషనరీ స్కూల్స్ నాన్–ఫంక్షనల్‌గా ఉన్నాయి. వాటి ప్రాపర్టీస్ దేని పరిధి క్రిందకు వస్తాయి? వీళ్ళు (ప్రయివేట్ స్కూల్స్) కనీసం డి.ఇ.ఓ.ను కూడ లెక్కచేయని పరిస్థితి ఉంది. ఈ బిల్‌లో కేవలం జిల్లాపరిషత్, గవర్నమెంట్ స్కూల్స్ మాత్రమే చేర్చాం. కాబట్టి ప్రయివేట్ స్కూల్స్‌కు కూడ వర్తింపచేయాలి. ఈవేళ ఒక్కొక్క ప్రయివేట్ స్కూల్ ఎల్.కె.జి. అడ్మిషన్ విషయంలో 20 నుండి 50 వేల వరకు డొనేషన్స్ వసూలు చేస్తున్నాయి. సిటీలో కాదండి, పల్లెటూళ్ళల్లో, టౌన్‌లలో కూడ అదే పరిస్థితి. అటువంటపుడు The aim and object of this Bill do not serve any purpose and materialise unless you bring Private Sector into ths Bill. అని చెప్పి మీ ద్వారా మనవిచేసుకొంటున్నాను.

అట్లాగే మరి ముఖ్యంగా ఈవేళ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్, వాళ్ళ యొక్క సర్వీస్ మ్యాటర్స్ గురించి కొన్ని గవర్నమెంట్ పర్వ్యూలో పెట్టుకున్నాం. అటువంటపుడు ఒక టీచర్ పొరపాటు చేస్తే, డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలంటే దానికి సంబంధించి ఈ బిల్‌లో ఏ మాత్రం వ్రాయబడలేదు. కాబట్టి ఇటువంటి లోపాలన్నింటిని కరెక్టు చేసి – రూల్స్‌గా ఫ్రేమ్ చేస్తారో, యాక్ట్‌కు అమెండ్‌మెంట్స్ తెస్తారో – ఈ బిల్‌ను సమగ్రంగా, చక్కగా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను.

ఈవేళ డ్రాప్–అవుట్స్ అధికం కావడానికి కారణం జిల్లా పరిషత్ కాని గవర్నమెంట్ స్కూల్స్ కాని ఒక్కొక్క ఊరి నుండి నాలుగు కి.మీ. పరిధిలో ఉండటం వల్ల ట్రాన్స్‌పోర్టు ప్రాబ్లమ్ అయి, డ్రాప్–అవుట్స్ పెరుగుతున్నారు. కాబట్టి 7వ తరగతి, ఆ తరువాతి క్లాసులకు వెళ్ళే విద్యార్థులకు ట్రాన్స్‌పోర్టు సౌకర్యం కల్పించాలి. అదేవిధంగా స్కూల్స్ బుక్స్ ప్రొవిజన్ లేక స్కాలర్‌షిప్స్ ప్రొవిజన్ లేవు. ఆ ప్రొవిజన్స్ అన్నిటినీ పెట్టినపుడు విద్య అభివృద్ధి చెందుతుందని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. ముఖ్యంగా దీంట్లో ఇంకొకటి కూడ ఉంది. స్కాలర్‌షిప్స్ విషయంలో సోషల్ వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్ స్కాలర్‌షిప్స్, స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఎంత ఇస్తున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. స్కూల్

ఎడ్యుకేషన్ వాళ్ళ చాల తక్కువగా ఇస్తున్నారు. నిజానికి ప్రాథమిక విద్యకు ఎక్కువ నిధులిచ్చి, హయ్యర్ ఎడ్యుకేషన్‌కు తగ్గించాలి. అటువంటిది కోట్ల రూ.లను హయ్యర్ ఎడ్యుకేషన్‌కు వెచ్చిస్తూ, ప్రయిమరీ ఎడ్యుకేషన్‌కు ఒక వంద రూపాయలు ఎక్కువ కేటాయించలేని పరిస్థితిలో ఉన్నపుడు ప్రయిమరీ ఎడ్యుకేషన్‌ను ఏ విధంగా అభివృద్ధిపరుస్తామో మనం ప్రశ్నించుకోవాలి. ఈ బిల్‌ను సమగ్రంగా సమర్థిస్తున్నాను కానీ ఇంకా ఎక్కువ బాగా చేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):- అధ్యక్షా, ఈ 43 వ బిల్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాను. ఇది విప్లవాత్మకమైన బిల్. విద్యారంగంలో చాల కాలం తరువాత ఇటువంటి బిల్‌ను తీసుకొని వచ్చినందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా, అనేక గ్రామాల్లోని పాఠశాలల్లో టీచర్ల కొరత ఉన్నది. ఇటీవలే ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతంలో 1112 ఎలిమెంటరీ స్కూల్స్ స్టార్ట్ చేసినప్పటికీ కూడ, ఇంకా 7500 పాఠశాలలు లేని గ్రామాలున్నాయి. ఈ పరిస్థితులలో ఈ బిల్ రావడం చాల సంతోషించదగిన విషయం. ముఖ్యంగా తల్లిదండ్రుల్ని భాగస్వామ్యం చేయడం ద్వారా టీచర్స్ సక్రమంగా స్కూల్స్‌కి సరైన విధంగా చేయడం అన్నది చాలప్రధానమైనటువంటి ఉద్దేశ్యం. [illegible] విద్యకు పాలన చూసినపుడు మేము చాల గ్రామాల్లో చూశాం. ఎప్పుడో నెల రోజుల్లో వారం రోజులు రావడం, సంతకాలు పెట్టి జీతాలు తీసుకోవడం వంటి సంఘటనల చాల చోట్ల ఉన్నాయి. అటువంటి పాఠశాలలను పి.వి.పి.లో గుర్తించి, వాటిని రన్ చేయించడం, అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్ని రన్ చేయించడం, ఈ విధంగా చాల చోట్ల స్కూల్స్‌ని తీసుకొని రావడం, ప్రజల్ని భాగస్వాముల్ని చేసి, తద్వారా జవాబుదారీతనాన్ని చేయడం ద్వారా, విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల్ని భాగస్వాముల్ని చేయడం ద్వారా ఈ విద్యా కమిటీలను ఏర్పరచి, స్కూల్స్‌ను చక్కగా రన్ చేయవలసిన ఆవశ్యకత చాల ఉంది ముఖ్యంగా తమ ద్వారా నేను మనవిచేసేది

6.40 సా. ఇంకా చాలా చోట్ల టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరిగినా అప్‌ల్యాండ్ ఏరియాస్‌లో మాకు చాలా బాధాకరమైన సంఘటన వున్నది. ఎక్కడయినా వెనుకబడిన ప్రాంతాలలో వున్నటువంటి బాధ మాకు కూడా తప్పలేదు. కోస్తా తీరంలోనా, ఎక్కడయినా మంచి స్టాండర్డ్ ఎడ్యుకేషన్ వున్న చోటనే టీచర్స్ సెలక్ట్ అవుతారు. కానీ పోస్టింగ్స్ వచ్చేసరికి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు దగ్గరలోనో, మండల్ కేంద్రాలకు దగ్గరలోనో పోస్టింగ్స్ రావడానికి రాజకీయ వత్తిడులు చేస్తారు. మరి ఇప్పటికి కూడా బ్యాక్‌వర్డ్ ఏరియాస్, డ్రౌట్‌ప్రోన్ ఏరియాలలో టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరిగినా అక్కడికి టీచర్లు వెళ్ళరు. ఫస్ట్ రిక్రూట్‌మెంట్ జరిగినపుడే వారికి అన్ని సౌకర్యాలతో, సకల లక్షణాలతో వుండే ప్రాంతానికి పోస్టింగ్స్ కావాలి. ఈ బిల్లులో ఇంకొక మార్పు కూడా తీసుకురావాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఎక్కడయినా టీచర్స్ సక్రమంగా పనిచేయడానికి ముందుకు రాకుండా పోస్ట్ వేకెంట్‌గా వుంటుందో అక్కడ టెంపరరీగా అయినా రిక్రూట్ చేసుకునే అధికారం ఈ కమిటీలకు కల్పించాలి. బి.ఇడి. ట్రయినింగ్ అయిన చాలా మంది నిరుద్యోగ ఉపాధ్యాయులు "అయ్యా, మాకు రూ. 500 లు ఇస్తే మేము చేస్తాము" అనే స్థితిలో వున్నారు. అలాంటి వారిని రిక్రూట్ చేయండి. విద్యా విధానం చాలా అవసరం. స్వాతంత్ర్యం

వచ్చి 50 సంవత్సరాలు అయినా ఈనాటికి కూడా టీచర్స్ లేక మూతపడిన స్కూళ్ళు వున్నాయి. కొన్ని ప్రయివేట్ స్కూల్స్‌లో కనీసం విద్య చెప్పడానికి కార్పస్ ఫండ్ కట్టాలని అంటున్నారు. రిక్షా త్రొక్కుకునే వాడు, వ్యవసాయకూలి చేసుకొనే వాడు కూడా తను సంపాదించుకొన్న డబ్బులో కొంత అదా చేసుకొని తమ పిల్లలను స్కూళ్ళకు పంపుతున్నారు. అందుచేత టీచర్స్ రిక్రూట్ చేయబడినా కానీ వాళ్ళు అక్కడికి వెళ్ళకుండా పోస్టులు ఖాళీగా వుంటే తాత్కాలికంగా ఈ టీచర్స్‌ను నియమించుకొనే విధానాన్ని ఈ బిల్లులో పొందుపరచి నప్పుడే ఈ బిల్లుకు పూర్తి సార్థకత వుంటుంది. ఇప్పటికి మండలాల్లో ఇ.ఓ.గారు చేసే పని ఏమిటి? కనీసం ఒక్క స్కూలును ఎప్పుడయినా విజిట్ చేస్తున్నారా? ఏ టీచర్ స్కూల్‌కు వెడుతున్నాడు అనేది వారికి తెలుసా? ఎక్కడో మండలాధ్యక్షులు అంతా కూర్చొని సంతకాలు చేస్తారు. వాళ్ళు స్వతంత్రించి ఏమీ చేయడానికి లేదు. ఇదే విధానం వుంటే మాత్రం సక్రమంగా, సజావుగా ఈ విద్యా విధానం జరగదు. గతంలో టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో రాజకీయాలు చేయడానికి అధికారులకు ఆయుధంగా వుండేది. ఈ రోజు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చాలా వున్నాయి. అగ్రికల్చర్‌లో కానీ, హౌసింగ్‌లో కానీ, డ్రింకింగ్ వాటర్ విషయంలో కానీ ఎన్నో కార్యక్రమాలు ఈ మండలాలకు వున్నాయి. ఈ విద్యా సంస్థ యొక్క బాధ్యతలు తప్పించి ఈ మండల్ కమిటీలకు పూర్తి బాధ్యతలు అప్ప జెప్పినట్లయితే విద్య పూర్తిగా అభివృద్ధి చెంది మనం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలు కూడా డెవలప్ కావడానికి వీలు కలుగుతుంది. ఈ రోజు వన సంరక్షణ అని, మొక్కల పెంపుదల అని, జనాభా నియంత్రణ అని ఇవన్నీ జరగాలంటే ఎడ్యుకేషన్ డెవలప్ కానిది ఎక్కడ కూడా ఏమి చేసినా, మనం ఎంత గొంతు చించుకొని అరచినా అవన్నీ ఊకదంపుడు ఉపన్యాసాల అవుతాయి కానీ ఏ విధంగా కూడా ఫలప్రదం కావని మనవిచేస్తూ, ఇలాంటి మంచి బిల్లును ప్రవేశపెడుతున్నందున నేను ప్రభుత్వాన్ని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, చాలామంది అధికారపార్టీ వారికి విప్లవాత్మకం తప్పితే వేరే కనపడడం లేదు. బాధ్యత లేకుండా ప్రభుత్వం ఇలాంటి బిల్లును తీసుకవచ్చిందని కాంగ్రెస్ పార్టీ మిత్రులు అంటున్నారు. ఈ బిల్లుకు ముందు వున్న చరిత్ర ఏమిటనేది కొంచెము పరిశీలిస్తే ఈ బిల్లు ఉద్దేశ్యం, అలాగే బిల్లులో వున్న మంచి చెడ్డలు అర్థం అవుతాయని నేను భావిస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధానమైన మూడు ఎక్స్‌పర్ట్ కమిటీలు విద్యావ్యవస్థీకరణగానికి "హితేన్‌భయ్యా' కమిటీ అలాగే 'సుబ్రహ్మణ్యం' కమిటీ మరియు పబ్లిక్ సెక్టార్ చూడడానికి 'ప్రొఫెసర్ రామకృష్ణారావు' కమిటీ అని మూడు కమిటీలను వేశారు. ఈ విద్యా రంగంలో తీసుకురావలసిన మార్పుల గురించి ఒక కమిటీని వేశారు. ఈ బిల్లు ఎక్కడి నుంచో ఊడిపడిందని నేను అనుకోవడం లేదు. ప్రొఫెసర్ రామకృష్ణారావు కమిటీ రూపొందించిన కొన్ని అంశాల ప్రాతిపదిక మీద బిల్లు పెట్టారు. ఆ కమిటీ రిపోర్టు చూశాను. కానీ బిల్లు చూస్తే ఒక ప్రిమైస్ మాత్రం కరెక్టు. కానీ దీనిలో పనికి వచ్చే అంశాలన్నీ వార్చింపబడ్డాయి. అధికారపార్టీ ప్రతినిధులు, చీఫ్ విప్‌గారు చెప్పారు. రాను, రాను బాధ్యతలు లేకుండా పోతున్నాయి అని చెబుతున్నారు. ఎవరికి బాధ్యతలు లేకుండా

పోతున్నాయి? ప్రజలు బాధ్యతలు లేకుండా ఇర్రెస్పాన్సిబుల్‌గా హక్కుల గురించి మాట్లాడితే వారిని ఎలాగో సరిదిద్దుదాము. వారికి బాధ్యతలు వుండే విధంగా చేద్దాము. మరి ప్రభుత్వానికి ఏమి బాధ్యతలు వుండవలసిన అవసరం లేదా? ఉపాధ్యాయులను యివ్వవలసిన అవసరం లేదా? ఈ బిల్లులో కొన్ని అంశాలు వున్నాయి. రెగ్యులర్ పోస్టులు గాకుండా ఏదో కొంత స్వచ్ఛందంగానో కొద్ది నామినల్ పే ఇచ్చి ఉపాధ్యాయులను అప్పాయింట్ చేస్తే బాగుంటుంది. స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీ, పంచాయితీ ఎడ్యుకేషన్ కమిటీ, మండల్ ఎడ్యుకేషన్ కమిటీ లేకపోతే మున్సిపల్ కౌన్సిల్ కార్పొరేషన్ అని ఇలా కమిటీలు వున్నాయి. అవి వుండవలసిందే. కానీ వాటి యొక్క ప్రధానమైన బాధ్యత ఏమిటి? డొనేషన్స్ కలెక్ట్ చేయమని అన్నారు. రెస్పాన్సిబిలిటీ ఫీల్ కావడం కోసం పేరెంట్స్ మెంబర్‌షిప్ అనుకోవచ్చు కానీ డబ్బు కూడా వసూలు చేయమని అంటున్నారు. ఈ డబ్బు దేనికి ఉపయోగించుకోవాలి? వారు క్లీన్‌గా వుండేటట్లు చూడడం కోసం కొన్ని బాధ్యతలు చెప్పారు. అవేనా బాధ్యతలు? ఈ బాధ్యతలు నిర్వర్తిస్తే విద్యా ప్రమాణాలు పెరుగుతాయా? అసలు ఆ కమిటీలు వేసినపుడు మరి మన రాష్ట్రంలో అక్షరాస్యత ఎందుకు పెరగలేదు. మరి ఏజెన్సీ ఏరియాలలో డ్రాపౌట్స్ ఎందుకు ఎక్కువగా వున్నాయి? ఆ సమస్యకు పరిష్కారం చూడమని అన్నారు. ఆ సమస్యకు పరిష్కారం ఈ బిల్లులో వారికి కనబడుతుందో ఏమో పరిశీలించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారికి క్వాలిఫికేషన్ వున్నాయా? క్వాలిఫికేషన్ పెట్టాలి అన్నారు. అలాగే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోదా? అది కూడా కమిటీకి ఇవ్వబడిందా? వారికి ఇచ్చే ఫండ్స్ ఏమిటి? గ్రాంట్స్ ఏవో వస్తాయని వాటిని గురించి కూడా మ్యానేజ్ చేయమని అన్నారు. ఎంత వస్తున్నాయనే దానికి గ్యారంటీ లేదు. ఖాళీ టీచర్స్ పోస్టులలో ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. నేను ఒకటే ఉదాహరణ చెబుతున్నాను. పల్లెటూర్ల సంగతి పట్టించుకొనే నాదే లేరు. ఆందోళన చేసే విశాఖపట్టణంలో 117 లేదా 118 రెగ్యులర్ పోస్టులు ఖాళీగా వున్నాయి, అప్పాయింట్ చేసుకొనే అవకాశం మాకు యివ్వమని అంటే ఇంతవరకు రెస్పాన్స్ లేదు. ఒక ఎడ్యుకేషన్ యియర్ పోయింది. ఒక విద్యా సంవత్సరం పోయినా సరే ఖాళీల ఖాళీలుగానే వుండాలి. రేపు అదే పరిస్థితి వస్తే రెగ్యులర్ పోస్టులలో టీచర్స్‌ను నియమించకపోతే దీని వలన ప్రయోజనం ఏమిటి? జీతాల సంగతి తరువాత విషయం. ముందు ఉపాధ్యాయులను నియమించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోకుండా ఆ ప్రాంతాలలో డొనేషన్స్ వసూలు చేస్తున్నారు. అందుకనే రామకృష్ణారావు కమిటీ రిపోర్టులో చెప్పిన అంశాలకు దీనికి తేడా ఏమిటంటే ప్రధానంగా ప్రభుత్వ బాధ్యతలు నిర్వర్తించకుండా ఆయా లోకల్ బాడీస్‌కో, మరి ఎవరికో బాధ్యతలు అప్పజెప్పే పద్ధతిలో ఈ బిల్లు తయారు చేయబడింది. నేను వ్యతిరేకించడం లేదు. ఒక విషయం మీద ప్రజాస్వామ్యంలో అంగీకరించడం లేకపోతే, కొంత మంది ఆర్గ్యూ చేయడం, ఇలా వుంటారు. ప్రజలు జోక్యం కలుగజేసుకోకూడదని కానీ లేకపోతే దీనిలో రాజకీయాలు వస్తాయని, ఏదో చెబుతూ వుంటారు. రాజకీయాలు వస్తాయని నేను భయపడవలసిన పని లేదు. ప్రజల సూపర్‌విజన్ వుండవలసిందే. టీచర్స్ మీద కానీ, అధికారుల మీద కానీ ప్రజల, ప్రజా ప్రతినిధుల సూపర్‌విజన్ వుండవలసిందే. డెమక్రటైజేషన్ జరగవలసిందే. కానీ, ఆ విధంగా అయితే ఉపాధ్యాయులకు రక్షణ వుండదని అంటున్నారు. ఉపాధ్యాయులు పనిచేయకుండా వుంటే వారికి రక్షణ కల్పించమనే

భావన నాకు లేదు. నాకు తెలిసినంతవరకు వెస్ట్ బెంగాల్‌లో కూడా ప్రజా ప్రతినిధుల సూపర్‌విజన్ వున్నది. ఇలాగే కొఠారీ కమీషన్‌ను దృష్టిలో పెట్టుకొంటే అందులోని అంశాలు కొన్ని రామకృష్ణారావు రిపోర్టులో వున్నాయి. అందుకని ఆ రిపోర్టును పరిశీలించండి. బాధ్యతలను తప్పుకోవడం కోసం గాకుండా ఎకనమిక్ బర్డన్‌ను తీసుకవెళ్లి అక్కడ వుండే కమిటీల మీద వేయకుండా ప్రభుత్వం చేయవలసింది చేయాలి. చేసిన తరువాత అక్కడ పర్యవేక్షణ మాత్రం ప్రజా ప్రతినిధులకు, ఇతరులకు వుండేట్లుగా చూసి చేయడం మంచిది. ఇప్పటిష్ట రామకృష్ణారావు కమిటీ రిపోర్టును ఎందుకు పెట్టలేదో నాకు తెలియ లేదు. ఇది నిజానికి అసెంబ్లీ ముందు పెట్టి చర్చించుకోవచ్చు. అలాగే సుబ్రహ్మణ్యం కమిటీ హాతేన్‌భయ్యా కమిటీ ఇలా ఎక్స్‌పర్ట్ కమిటీలు వేసిన తరువాత ఇక్కడ చర్చించకుండా దానిని ఏదో మనిషొసినట్లు ఫోర్సు పెట్టించి తప్పనిసరి పద్ధతిలో తేసుకరావద్దు. ఈ బిల్లులోని ఫ్యూచర్స్ చాలా మంచివే. పార్టీ ప్రజాస్వామ్యములను అంగీకరించాలి. అలాగే ఇన్‌స్టిట్యూషన్స్‌ను డెమక్రటైజ్ చేయాలి. ఈ బ్యూరోక్రసీ వలన ప్రభుత్వానికి నష్టాలు జరుగుతున్నాయి. క్యాబినెట్ స్థాయిలో కూడా డీసెంట్రలైజేషన్ జరగాలి. డీ సెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ ఎక్కడయినా మన రాష్ట్రంలో ఉన్నాయా? సెంట్రలైజేషన్ జరుగుతూ వున్నదా అనే విషయం పరిశీలించాలి. డీ సెంట్రలైజేషన్ కావాలి. అన్ని రంగాలలోను కావాలి. వివిధ స్థాయిలలో జరగాలి. అందుకోసం ప్రభుత్వం బేషజాలకు పోవద్దు. విద్య, ఆరోగ్యం లేకుంటే ఏ సమాజం ముందుకు పోలేదు. అందుకోసం దీనిని సెలెక్టు కమిటీకి పంపిస్తే మంచిది. కొంచెము టైమ్ లిమిట్ పెట్టి దీనిని మరింత పరిపుష్టి చేసి ఈ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేట్లుగా బిల్లును మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

6-30 సా. శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, బిల్లు వివరిస్తూ గౌరవ మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. అలాగే గౌరవ సభ్యులు ముందు చర్చించిన దానిలో చాలా ముఖ్యమైన అంశాల చోటు చేసుకొన్నాయి. ప్రభుత్వ ఆలోచన మాత్రం మంచిదే కానీ ప్రధానంగా ఒకటి చేసింది. విద్యా వ్యాప్తి చేయాలని, విద్యను అభివృద్ధి చేయడానికి మంచి ఆలోచన చేసింది. ఆలోచన చేసి, చేసి ఆఖరుకు గాలి మేడలాంటి బిల్లును రూపొందించింది అనేది గమనంలో వుంచుకోవలసిన అవసరం వున్నది. దీనిని పరిపుష్టి చేయవలసిన అవసరం వున్నది. విద్య కుంటుపడడానికి, విద్యావ్యాప్తి గాకుండా వుండడానికి అసలు కారణాలు ఏమిటి? ఇప్పటి వరకు వచ్చిన ఆటంకాలు ఏమిటి? వాటిని గురించి మనం అధ్యయనం చేశామా? వాటిని గురించి మనం ఆలోచించమా? ఆ ఆటంకాలను తొలగించడానికి ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు తీసుకొన్నామనేది కూడా మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఇక్కడ డ్రాపౌట్స్ అంటున్నారు. దానికి కారణం ఏమిటి? చాక్‌పీసులు లేవు, బ్లాక్ బోర్డులు లేవు, స్కూల్ భవనాలు లేక కొన్ని స్కూల్స్ చెట్ల క్రింద నడుస్తున్నాయి. బెంచీలు లేవు. ఇలాంటి పరిస్థితులలో ఈ బిల్లు వచ్చింది. అందుకొరకు దీనిని కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. ఈ డ్రాపౌట్స్‌కు కారణం పేదరికం అనేది మాత్రం మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరం వున్నది. ఆ పేదరికాన్ని నిర్మూలించడానికి విద్యావ్యాప్తి చేయడానికి ఒక ఇంటర్‌లింక్ వున్నది. దానిని కూడా మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరం వున్నది. గతంలో చాలా సైంటిఫిక్‌గా కొన్ని ఆలోచనలు జరిగాయి.

డాక్టర్ కొఠారీ కమీషన్‌లో మంచి అంశాలు వున్నాయి. ప్రొఫెసర్ రామకృష్ణారావు కమిటీ వున్నది. వాటి సిఫారస్‌లు అన్నిటినీ మనం అధ్యయనం చేయవలసి వున్నది. మనం పరిశీలన లోకి తీసుకోవలసిన అవసరం వున్నది. ఈ బిల్లును పరిపుష్టం చేసుకోవలసిన అవసరం వున్నది. ఇప్పుడు సభ్యత్వ రసుం వసూలు చేయాలని అన్నారు. కార్పస్ ఫండ్ వసూలు చేయాలని అన్నారు. ఇంకా ఏమయినా, ఎవ్వరయినా వాలంటరీగా ధనం ఇస్తే తీసుకోవాలని అన్నారు. ఎవరు చేస్తారు? గ్యారంటీ ఏమిటి? ఇవన్నీ మనం పరిశీలనలోకి తీసుకోవలసిన అవసరం వున్నది. ప్రభుత్వం ఏమీ చేయలేకపోతే వాళ్ళు చాక్‌పీసులు కూడా కొనుక్కోలేరు. అఖరుకు ఇది రాను, రాను గ్రామ కమిటీలే ఈ స్కూళ్ళను నడుపుకోవాలి, ప్రభుత్వానికి బాధ్యత లేదని దూరంగా పోయేదానికి, మార్గం సుగమం చేసుకోడానికి ఈ బిల్లు ఉపకరిస్తుందనే అనుమానం వున్నది. అందువలన దీనిని మనం సెలెక్ట్ క మిటీకి పంపిస్తే మంచిది. వీటి అన్నిటిని పరిశీలనలోకి తీసుకొని ఈ బిల్లును ఇంకా పరిపుష్టి చేసుకోడానికి అవకాశం వుంటుంది. ఒక నెలలోనో లేకపోతే రెండు నెలలలోనో ముందుకు పోయేది ఏమీ లేదు. అందరం కలిసి అన్ని విషయాలు మాట్లాడుకొని ఈ బిల్లును పరిపుష్టి చేసుకొందామని, మంత్రిగారు దీనిని ఆలోచించి సెలెక్ట్ కమిటీకి పంపుతారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రాములు (అచ్చంపేట):- అధ్యక్షా, గౌరవ రెవిన్యూ శాఖామాత్యులు దేవేందర్‌గౌడ్‌గారు ఈ విద్యాశాఖకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టడం నేను సమర్థిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం లేనిది ఏ కార్యక్రమం కూడా చక్కగా నడవదనే నమ్మకం మనకు వున్నది. అందులో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని బడుగు, బలహీనవర్గాలకు చెందిన వారి పిల్లలకు విద్యాసౌకర్యం కావాలంటే ప్రోత్సాహం చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. అందుకు విద్యా కమిటీలు ఎంతో సహకరిస్తాయనే నమ్మకం నాకు వున్నది. అందులో ముఖ్యంగా ఈ బిల్లు విద్యా వ్యవస్థలో నూతన అధ్యాయంగా వుంటుందని, దీనికి కావలసిన అన్ని అవసరాలు ఈ విద్యా కమిటీ ద్వారా చేయడం ఎంతయినా అవసరం. ముఖ్యంగా పాఠశాల విద్యా కమిటీ అని, పంచాయతీ విద్యా కమిటీ, మండల్ విద్యా కమిటీ, పురపాలక విద్యా కమిటీ, జిల్లాపరిషత్ విద్యా కమిటీ, జిల్లా స్థాయి పరిశీలక బోర్డు, రాష్ట్ర స్థాయి సలహా బోర్డు అని వివిధ స్థాయిలలో కమిటీలు వేయడం జరిగింది. మొట్టమొదట పాఠశాల విద్యా కమిటీ అని వేయడం జరిగింది. దానిలో ప్రధానోపాధ్యాయుడు, అదేవిధంగా నలుగురు సభ్యులు వున్నారని పొందుపరచడం జరిగింది. అదేవిధంగా ఇద్దరు మహిళా సభ్యులు, ఇద్దరు వేరే వర్గాల వారి నుంచని చెప్పడం జరిగింది. ఇంతకు మొదలే చీఫ్ విప్ చంద్రశేఖర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా తప్పనిసరిగా ఒక ఎస్.సి. కమ్యూనిటీకి చెందిన సభ్యులు పాఠశాల విద్యా కమిటీలో వుండాలని నా సూచనగా చెబుతున్నాను. ఎందుకంటే ముఖ్యంగా ఆ వెనకబడిన వర్గాలలో వుండే విద్యార్థులు ఎక్కువగా పాఠశాలలకు రావలసిన అవసరం వున్నది కాబట్టి తప్పని సరిగా ఈ పాఠశాల విద్యా కమిటీలో ఎస్.సి. కులాలకు చెందిన సభ్యుడు తప్పనిసరిగా వుండాలని గౌరవ మంత్రిగారు రేపు రూల్స్ ఫ్రేమ్ చేసేప్పుడు మా సూచనను కూడా తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ప్రయివేట్ విద్యా సంస్థలపైన అజమాయిషీ

వుండాలి. అది ఏ విధంగా చేస్తారనేది ఆలోచించాలి. ముఖ్యంగా సంబంధించిన శాసన సభ్యులను కమిటీలలో వుండే విధంగా పొందుపరచాలి. ఎందుకంటే శాసనసభ్యులు నియోజక వర్గాలలో వుంటారు. ప్రతి శాసనసభ్యుడిని ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఇందులో నియమిస్తే అన్ని విషయాలను కూలంకషంగా చర్చించుకోడానికి అవకాశం వుంటుంది. అదేవిధంగా దాదాపు అన్ని పాఠశాలలలో, నూటికి 60 శాతం జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో పి.ఇ.టి. పోస్టులు లేవు. విద్య సక్రమంగా జరగాలంటే ఈ పోస్టులను కూడా భర్తీ చేయాలని మనవిచేస్తున్నాను. నేను చేసిన ఈ సూచనను మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని చేస్తారని, ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీమతి కె. ప్రతిభాభారతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):- అధ్యక్షా, ఈ విద్యా బిల్లును నేను సమర్థిస్తూ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా ఈ ప్రాథమిక విద్యా విధానంలో మార్పులు రాలేదు. అందుచేత ఇప్పుడు మార్పులు రావలసిన అవసరం వున్నది. ముఖ్యంగా ఈ రోజు మంత్రిగారు ప్రతిపాదించిన ఈ బిల్లులో వున్న కమిటీలు కూడా సమర్థవంతంగా ఎప్పుడయితే పని చేస్తాయో అప్పుడే ఈ పాఠశాలలు సక్రమంగా పని చేయడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా గ్రామాలలో వున్న వారి పిల్లలు చాలా మంది డ్రాపౌట్స్ అవుతున్నారు. ఈ రోజు మూడవ క్లాసో, నాలుగవ క్లాసో, అయిదవ క్లాసో చదువుతున్న పిల్లలు బాలకార్మికులుగా మారి ప్రాథమిక స్థాయిలోనే చదవు నిలిపి వేస్తున్న పరిస్థితులు వున్నాయి. అదేవిధంగా ఈ
7.00 రా. రోజు ముఖ్యంగా ఈ విద్యా విధానంలో చాల మార్పులు రావలసిన అవసరం ఉంది. ముఖ్యంగా డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. 7వ తరగతికి కామన్ ఎగ్జామినేషన్, 10వ తరగతికి పబ్లిక్ ఎగ్జామినేషన్ ఉంది. ఈ రెండు తరగతుల్లో మాత్రమే అన్ని సబ్జెక్టులు కంపల్సరీగా పాస్ కావాలి, మార్కులు రావాలి అని నిర్దేశించ బడింది. కాని 6, 8, 9 తరగతులకు అటువంటి నిర్దేశం ఏదీ లేదు. కేవలం అటెండెన్స్ ఉంటే పై తరగతులకు ప్రమోట్ చేసేస్తున్నారు. దీని వల్ల చదువకోకపోయినా క్లాస్‌కు వెళ్లి అటెండెన్స్ వేసుకొంటే సరిపోతుందనే అపోహ విద్యార్థుల్లో ఉంది. ఈ విధానంలో మార్పు రావాలి. కాబట్టి ఈ తరగతలకు కూడ డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. దాని వల్ల విద్యార్థుల్లో అకౌంటబిలిటీ వస్తుంది.

అదేవిధంగా ఈ మధ్య ఇంటర్మీడియేట్ పరీక్షలు, పదవ తరగతి పరీక్షలకు కొత్తగా జంబ్లింగ్ సిస్టమ్ పెట్టారు. ఈ సిస్టమ్ వల్ల 10వ తరగతి పరీక్షలు చాల సమర్థవంతంగా ప్రశాంతంగా జరిగాయి. కాబట్టి ఇకముందు కూడ ఈ సిస్టమ్‌ను కొనసాగించాలి. పరీక్షా విధానంలో చాల భారీ మార్పులు రావలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ రోజు హైదరాబాద్‌లో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు, డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు రాత్రింబగళ్లు కష్టపడి, పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తూ ఉంటే, ఎక్కడో ఒకచోట ఒక చిరుద్యోగి, ఒక క్లర్క్ పొరపాటు చేస్తే, పేపర్స్ లీక్ అయి, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే పరిస్థితి

కల్గుతున్నది. ఈ రోజే పేపర్స్‌లో కూడ వచ్చింది – జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెట్టినందు వల్ల మాస్ కాపీయింగ్ కాని, సూపర్‌వైజర్స్ మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకపోవడం కాని జరిగిందని వచ్చింది. కాబట్టి ఈ జంబ్లింగ్ విధానాన్ని ఇక ముందు కూడ కొనసాగించాలని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను.

అదేవిధంగా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత సుమారు 60, 70 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడ ఇన్ని టీచర్ పోస్టులను భర్తీ చేయలేదు. మొట్టమొదటిసారిగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత కొన్ని వేల పోస్టులను భర్తీ చేసిన విషయాన్ని మనమందరం ఆలోచించు కోవాలి. ముఖ్యంగా ఈ రోజు యూనివర్సిటీ ఎడ్యుకేషన్ మీదనే ప్రభుత్వం కాన్సన్‌ట్రేషన్ చేస్తున్నది. అదేవిధంగా ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ మీద కాన్సన్‌ట్రేషన్ చేస్తున్నది. కాని ప్రయిమరీ విద్య విషయంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నది. ఎప్పుడో బ్రిటీష్ కాలం నాడు చేసిన చట్టాల్లో మార్పులు రావాలి. డ్రాప్-అవుట్స్ లేకుండా 5వ తరగతి వరకు విద్యలో సమూలమైన మార్పులు తీసుకొని రావలసి ఉంది. ఎందుకంటే 5వ తరగతి వరకు చదివి, మధ్యలో నిలిపివేసి బాలకార్మికులుగా తయారయ్యే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. కాబట్టి నేను సూచించిన సజెషన్స్ అన్నిటిని దృష్టిలో ఉంచుకోవాలని కోరుతూ, ఈ 43వ బిల్‌ను నేను మనఃస్ఫూరిగా సమర్థిస్తున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– అధ్యక్షా, నేను ఈ బిల్‌ను సమర్థిస్తున్నాను. అధ్యక్షా, ప్రాథమిక విద్యను అభివృద్ధి చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్‌ను ప్రవేశపెట్టడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. అధ్యక్షా, ఎవరయినా ఇంజనీరు, డాక్టర్, ప్రొఫెసర్, మేధావి కావాలంటే ప్రాథమిక విద్య పునాది అని నేను భావిస్తాను. అటువంటి విద్యను అభివృద్ధి చేయడానికి గాను పేరెంట్స్ కమిటీలో ఇద్దరు మహిళల్ని, అదేవిధంగా తల్లిదండ్రుల్ని ఇన్‌వాల్వ్ చేయడం నాకు చాల సంతోషంగా ఉంది. అంతేకాకుండా, పేజీ నంబర్ 37లో పాఠశాల కమీషన్ అన్నారు. దానిలో అధ్యక్షా, ఇద్దరు మహిళలు అని చెపుతూ అనుసూచిత జాతులు/వెనుకబడిన తరగతులు/మైనార్టీలకు చెందిన వారై ఉండవలెను. వారి నుండి ఇద్దరు మహిళలను నియమించబడతారని చెపుతున్నారు. ఏమి పోయింది అధ్యక్షా, ఒక్కొక్క వర్గం నుండి ఒక్కొక్క మహిళను తీసుకోండి. ఇస్తే తప్పేముంది అధ్యక్షా? ఇవ్వండి అధ్యక్షా.

అధ్యక్షా, ఈ బిల్‌లో మహత్తరమైన అంశం మరొకటి ఉంది. 9వ తరగతిలో మొదటి ర్యాంక్ సంపాదించుకున్న బిడ్డను 10వ తరగతికి సంబంధించి కమిటీలో సభ్యుడిగా వేశారు. ఇక చూడండి ఇదెంత గొప్ప విషయమో. ఎందుకంటే బిడ్డల్లో అనుకరణ శక్తి ఉంటుంది. పిల్లలు ఏదయితే పట్టుకుంటారో దానిని ఖచ్చితంగా చేయడానికి ప్రయత్నం చేస్తారు. అందుకని ఫస్ట్ ర్యాంక్ వచ్చిన పిల్లవాడిని కమిటీలో వేయడం వల్ల మిగతా పిల్లలందరూ కూడ తమకు కూడ ఫస్ట్ ర్యాంక్ రావాలని చెప్పి బాగా చదువుతారు. దీని వల్ల విద్యార్థులందరూ ఉత్సాహభరితంగా ఉంటారు. ఈ అంశాన్ని బిల్‌లో పొందుపరిచి నందుకు నాకు చాల సంతోషంగా ఉందని చెపుతూ మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి

చేస్తున్నాను. ఇంతకముందే కొంత మంది చెప్పారు, టీచర్స్ లేరని, ఎస్టాబ్లిష్‌మెంట్ సరిగా లేదని. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నిన్న గాక మొన్న దగ్గర దగ్గర 35 వేల మంది ఉపాధ్యాయులను వేయడం జరిగింది. మళ్లీ మరో 39 వేల ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వం నియమించబోతున్నది. ఎందుకంటే, ఒక్కొక్క పాఠశాలలో ఒక టీచర్ 40, 50 మంది విద్యార్థులకు టీచ్ చేయాలంటే చాల కష్టంగాఉంది. కాబట్టి టీచర్/విద్యార్థుల మధ్య నిష్పత్తిని తగ్గించాలి. ఆ విధంగా బిడ్డలు బడి మానకుండా ఉండేవిధంగా ప్రతి రోజు బిడ్డలు స్కూల్‌కు వచ్చేలాగ చేయాలనే ఉద్దేశ్యంతో 39 వేల ఉపాధ్యాయుల పోస్టులను త్వరగా భర్తీ చేయాలని మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను ....

(బెల్)

చెప్పనీయండి అధ్యక్షా, 378 గ్రామాల్లో 42,014 మంది బాల బాలికలు విద్యను అభ్యసించడానికి.గాను ప్రభుత్వం రూ. 222.49 లక్షలను వెచ్చిస్తున్నది ఈ ప్రభుత్వం అని మీ ద్వారా మనవి చేసుకొంటున్నాను. అదేవిధంగా ప్రాథమిక విద్యను అభివృద్ధిపరచడానికి బి.సి., ఎస్.సి., ఎస్.టి. పాఠశాలలను రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మార్పు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సభకు నేను విజ్ఞప్తి చేసుకొంటున్నాను.

7.10 సా. ఇకపోతే కొఠారి కమీషను, సుబ్రహ్మణ్యం కమిటీల గురించి యిందాక మాట్లాడేరు. ఇవన్నీ సరి చూశాకనే ఇలాంటి చక్కని బిల్లు ప్రభుత్వం తెచ్చింది. మినిస్టరుగారిని నేను కోరేది ఏమిటంటే, 1 నుండి 4వ తరగతి విద్యార్థులకు హిందీ బాషను ఎందుకు ప్రవేశపెట్టారు? 10వ తరగతిలో హిందీ భాషను ఎందుకు ప్రవేశపెట్టారు? 10వ తరగతిలో హిందీ వల్లనే చాలామంది విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారు. కాబట్టి రెండు, మూడు తరగతుల నుంచే హిందీని ప్రవేశపెడితే 10వ తరగతిలో ఎక్కువ పర్సెంటేజ్ వస్తుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

آپ کو چاہیئے کہ اچھی طرح سے کام کریں۔ جو طلباء ۱۰ویں کلاس میں تعلیم حاصل کر رہے ہیں انھیں ایک سبجکٹ ہندی رکھیں تو طلباء اچھے نشانات حاصل کر سکتے ہیں۔ یہ جو بل ریوینیو منسٹر صاحب پیش کئے ہیں میں اس بل کی تائید کرتی ہوں۔

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేడమ్ స్పీకర్, ఈ రోజు ఈ బిల్లుపై చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడేరు. ఈ బిల్లును ప్రవేశపెట్టేటపుడు యిది ఒక విప్లవాత్మకమైన బిల్లుగా నేను చెప్పాను. కొంతమంది గౌరవ సభ్యులు ఈ బిల్లులో వున్న లోపాలను, అనేక యితర ముఖ్య విషయాలను ప్రస్తావించారు. కొంతమంది ఏదో మాట్లాడాలనే మాట్లాడేరు. అయితే నేను దీనిని ఎందుకు విప్లవాత్మకమైన బిల్లు అని చెప్పానో అది మీ ద్వారా సభకు తెలియజేస్తాను. ఈ యొక్క బిల్లులో ఎన్నో ప్రధానమైన అంశాలున్నాయి. భారతదేశంలోనే

మొట్టమొదటిసారిగా ఒక ప్రభుత్వం యిలాంటి బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఈనాడు ఎందుకు ఈ విధంగా నిరక్షరాస్యత ఈ రాష్ట్రంలో వున్నదీ అని చాలామంది గౌరవసభ్యుల అడిగారు. ఈ నిరక్షరాస్యత పూర్తిగా పోవాలంటే ఏమి చేయాలని అన్నది బహుశ: ఈ శాసనసభలో చర్చించడం మొదటిసారి కాదు. అనేక సందర్భాలలో చర్చకు వచ్చి వుండవచ్చు. ఇది శాసనసభలో చర్చ అయినా కావచ్చు. లేదా బయటనైనా కావచ్చు. ఎన్నో కమిటీలు వేశాము. ఎన్నో రికమెండేషన్సు వారు చేశారు. ఈ అంశం పైన జరిగినంత చర్చ దేశంలో మరి ఎక్కడా జరిగివుండకపోవచ్చు. ఫైనల్‌గా రిజల్టు ఏమిటంటే, 44 శాతం అక్షరాస్యత సాధించాము తప్ప యింకేమీ చేయలేకపోయాం. ఈ పద్ధతులలో కొన్ని లోపాలున్నట్లు ఈ పరిస్థితి వల్ల తెలుస్తోంది. There is something wrong. లేకపోతే విద్యార్థులకు నూటికినూరు శాతం ఎందుకు చెప్పలేకపోతున్నాం? ఇది తీవ్రంగా ఆలోచించాలి. ఈ రోజు గౌరవ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా తన బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తోందనీ, బాధ్యత తీరిపోయిందని చెప్పే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఈ బిల్లులో ఎక్కడా కూడా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు లేదు. ఉంటే అది ఏ క్లాజులో వుందో చెప్పాలని నేను అడుగుతున్నాను. పెరమనెంటు పోస్టు రిక్రూట్‌మెంట్ గవర్నమెంటు ద్వారా జరుగుతుందని ఈ బిల్లులో చెప్పాము. రెస్పాన్సిబులిటీస్ ఏమీ లేకుండా ఈనాడు ఒక పేరెంట్స్ కమిటీగా, వాళ్ళ కంట్రిబ్యూషను ఉండాలని, ఏర్పాటు చేశాము. వాళ్ళ నుంచి డబ్బులు కలెక్టు చేయాలని ప్రొవిజన్ పెట్టారని అన్నారు. పేరెంట్సు నుంచి ఒక రూపాయి వసూలు చేయాలని, ఇంట్రెస్టు ఉండటం కోసం రూల్ ఫ్రేమ్ చేశాము. ఒక విధమైన కమిట్‌మెంటు, ఇన్వాల్వుమెంటు తీసుకోవాలని ఆ విధంగా చేశాము. ఇందాకా రామయ్యగారు చెప్పారు – ఇది నూరు శాతం పేదరికంతో ముడిపడి వుందని. ఈ సందర్భంగా నా స్వంత జిల్లానే ఉదాహరణగా యిష్టపడుతున్నాను. ఈ మధ్యకాలంలో బాల కార్మికులను నిర్మూలించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థల సహాయం తీసుకునే ప్రయత్నం చేశాము. ఐదు సంవత్సరాల పాటు నేను జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా చేశాను. 1200 స్కూళ్ళు రంగారెడ్డి జిల్లా జిల్లాపరిషత్ ఆధ్వర్యంలో వున్నాయి. ఆనాడే మేము ఈ యొక్క ఎడ్యుకేషను కమిటీస్ ఏర్పాటు చేశాము. అప్పట్లో ఈ ఎడ్యుకేషన్ కమిటీస్ వేసినా సరిగా వుండేవి కావు. 5 సంవత్సరాల నిర్విరామ కృషి చేశాక, కమిటీస్ వేశాక చక్కగా పనిచేస్తున్నాయి. గౌరవ సభ్యులు పరిశీలించి చెప్పాలి, పేరెంట్స్ కమిటీ ఉన్న చోట, లేని చోట వాటి తీరుతెన్నుల గురించి. పేరెంట్స్ కమిటీ ఉన్నచోట ఎటువంటి రాజకీయాలు లేకుండా తమకుతామే ఇన్‌వాల్వ్ అయి, వాళ్ళంతట వాళ్ళే కంట్రిబ్యూట్ చేసుకుంటున్నారు. వారికి ఒక గౌరవం యిచ్చాము. ఆగస్టు 15 నాడు కమిటీ అధ్యక్షులకు జెండా ఎగురవేసే అవకాశం కల్పించడం జరిగింది. కీర్తి కోసమో, మంచి పేరు కోసమే ఒక మంచి ఆలోచన ఈ కార్యక్రమాలలో చోటు చేసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా ఎంతమందికి వుంటుంది? మనం చదువుకున్న స్కూలును మనం ఏ విధంగా బాగు చేసుకుందామనే ఆలోచన చాలామందికి వుంటుంది. వారి కంట్రిబ్యూషను అందువల్ల వుంటుంది. But, where is the provision for it? కంట్రిబ్యూషను చేయడానికి

క్రమ ఆలోచనా విధానం అమలు చేయడానికి ఒక వేదిక అనేది కల్పించడం కోసం ఈ ప్రయత్నం. కనుక ఏదైనా ఒక ఛానల్ వుండాలని, ఆ ఛానల్ క్రియేట్ చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

యావత్ రాష్ట్రంలో ఎడ్యుకేషనులో విప్లవాత్మకమైన మార్పు వచ్చి రాత్రికి రాత్రే అందరూ అక్షరాస్యులు అయిపోతారని నేను అనడం లేదు. ఇది ఒక ప్రయత్నం మాత్రమే. ఇందాక ఎమ్. ఆంజనేయులుగారు మాట్లాడుతూ రామకృష్ణారావుగారి కమిటీ గురించి చెప్పారు. వారు చెప్పిన అంశాలన్నీ శ్రద్ధగా విన్నాను. ప్రతి అంశాన్నీ చక్కగా డిస్కస్ చేసే ప్రయత్నం చేశారాయన. రామకృష్ణారావుగారి కమిటీ రిపోర్టు చూశాను. అందులో ఇన్‌వాల్వ్‌మెంటు వుంది. ఆయనతో మాట్లాడేను కూడా. ఎడ్యుకేషను కమిటీ వేసినపుడు కూడా థరోగా ఫాలో అయ్యాను.

ఈ బిల్లు ప్రవేశపెట్టి, ప్లైలట్ చేయడానికి అవకాశం కలిగినందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ఆనాడు ఉన్న పరిస్థితులను బట్టి రామకృష్ణారావుగారి కమిటీ విప్లవాత్మకమైన మార్పులను ప్రపోజ్ చేశారు. మరి చాలా అపోహలున్నాయి. మనం ఒక సిస్టముకు అలవాటు పడిపోయాము. Who is the Government in the country? Who is the Government in the country?

ప్రజలే ప్రభుత్వం. పన్నుల రూపంలో ప్రజలు కట్టే ప్రతి ఒక్క రూపాయితో ప్రభుత్వాన్ని నడిపించుకుంటున్నాం. అందువల్ల ఆ ప్రజలను ఆ సిస్టంలో వారు బాగుపడేలా చేస్తూ వారిని అందులో భాగస్వాములుగా చేయాలి. అలా చేయకుండా మీరు పాలితులు, మేము పాలకులము అనే విధానాన్ని యింతవరకూ కొనసాగించడం జరిగింది. కాబట్టి మౌలికంగా ఈ దేశంలో సమస్యలను పరిష్కరించలేకపోతున్నాం. బ్యూరోక్రసీలో బ్యూరోక్రాట్సుగా అలవాటు పడిపోయాము. జిల్లాలలో ఎం.ఇ.ఓ.లు, డి.ఇ.ఓ.లు., యితర అధికారులు ఎడ్యుకేషనుకు సంబంధించిన సౌకర్యాలు చూడాలని మనం ఆలోచిస్తున్నాం. మనం ఏమి చేయాలి, వేదిక ఏది అనే ఆలోచన మనకు రావలసివున్నది.
7.20 రా. నేను ఈ మధ్యకాలంలో ఒక స్కూలుకు వెళ్ళాను. బాల కార్మికులను నా నియోజకవర్గంలోని ఒక స్కూలులో తీసుకొని వచ్చి పెట్టారు. అక్కడకు వెళ్ళిన తరువాత ఆ సమావేశానికి తల్లిదండ్రులు వస్తే వారిని అడిగాను. మీరు పిల్లలను ఇన్ని రోజులు ఎందుకు చదివించలేదని అంటే ఒక సామాన్యుడు నన్ను ఒక ప్రశ్న వేశారు. ఈ స్కూలుకు మీరు ఎప్పుడయినా వచ్చారా? నా పిల్లలను చదివించుకోడానికి మీరు చెప్పవలసిన అవసరం లేదు. కావాలంటే ఒకపూట భోజనం మానుకొనయినా తప్పనిసరిగా చదివించే ప్రయత్నం చేస్తాను. కానీ మీ టీచర్లు మూడురోజులకు ఒకసారి వస్తారు కనీసం అడిగే దిక్కు కూడా ఉండదు. నలుగురు టీచర్లు అవసరం ఉంటే ఒక్క టీచరు వస్తారు. లెక్కల టీచరు వస్తే సైన్సు టీచరు రాడు, సైన్సు టీచరు వస్తే ఇంకొక టీచరు రారు. కనీసం వృత్తివిద్య అయినా నేర్చుకుంటే ఏదో ఒకరకంగా బ్రతుకుతాడు. స్కూలుకు పంపడం వలన అటు టీచర్లు లేక, ఇటు వృత్తివిద్యరాక వారు ఎందుకూ పనికిరాని విధంగా

తయారవతున్నారని చెప్పడం జరిగింది. ఈ విధమయిన పరిస్థితిలో తమ పిల్లలను చదివించుకోడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో మనం న్యాయం చేయలేక, కనీసం వారిని భాగస్వాములను చేస్తే స్కూలు బాగుచేస్తారనే ఉద్దేశ్యంతో ఉంటే స్కూలు బాగుపడడానికి వీలులేదు అని మనం అంటే మనం ప్రేక్షకుల మాదిరిగా చేయగలిగింది ఏమీ లేనప్పుడు ఆ స్కూల్ను బాగుచేయడానికి వారిని ముందుకు రమ్మని అడిగాము. ఎవరికి వారు టీచరును పెట్టుకోవాలంటే దీనికి ఎంతవరకు అవకాశం ఉంది? ఎక్కడయితే ఎడ్యుకేషన్ కమిటీ ఉందో పేరెంట్స్ కమిటీ ఎక్కడ పనిచేస్తున్నదో వారు ఆలోచన చేసుకొని రేషన్‌కార్డుకు ఒక రూపాయి వంతున గ్రామస్థుల నుండి వసూలు చేసి చేయడం జరుగుతోంది. ఒక వయసు దాటితే వారు స్కూలుకు వెళ్ళే అవకాశం ఉండదు కనుక ఆ గ్రామంలో పదవ తరగతి వరకు చదువుకొన్న వారిని బ్రతిమిలాడి రెండు మూడు వందలు జీతం ఇచ్చి మనకు మనమే చేసుకొంటున్నాము అనే పరిస్థితి అనేక గ్రామాలలో కనిపిస్తున్నది. ప్రభుత్వపరంగా కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఆర్థిక పరిస్థితి ఆలోచించండి. ప్రభుత్వానికి సంఘపరమయిన బాధ్యత ఉన్నది. బియ్యం ఇవ్వాలి, నీళ్ళు ఇవ్వాలి, రోడ్లు వేయాలి ప్రతిదీ అవసరమే. ఆ విధంగానే ప్రాథమిక విద్య ఇవ్వాలి కాబట్టి మనం దానికి బడ్జెట్ కేటాయిస్తున్నాము. లిమిటెడ్ బడ్జెట్ విద్యపైన ఖర్చుచేస్తున్నాము. దీనికి సరిపడ పెట్టుబడి పెట్టలేకపోతున్నాము. కొందరు కొఠారీ కమీషన్ రిపోర్టు గురించి మాట్లాడారు. అది నేను చూచాను. విద్యపైన పెట్టే ఈ 3, 4 శాతం ఖర్చును నేను పెట్టుబడే అనదలచుకొన్నాను. చాలామంది ప్రభుత్వం విద్యపైన పెట్టేది ఖర్చు అంటున్నారు కానీ మనం విద్యపైన పెడుతున్నది పెట్టుబడి. పథకాల కోసం, మానవ వనరుల అభివృద్ధి కోసం అభివృద్ధికి కృషిచేస్తే దేశం, రాష్ట్రం బాగుపడుతాయి అనడం చాలా పొరబాటని చెబుతున్నాను. It is not an expenditure but it is an investment on the part of the Government. ప్రధానరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని చెప్పక తప్పదు. ఈ విషయంలో ఇంతవరకు మనం అనుసరిస్తున్న విధానం వలన దీనిని అమలుచేయడంలో ప్రభుత్వాలు ఫెయిలయినాయని చెప్పకతప్పదు. ఈ పరిస్థితిలో మనకు తెలియకుండానే మనం వేలాదిమందిని, కోట్లాది మందిని నిర్లక్షరాస్యులను చేస్తున్నాము అని తెలియజేస్తున్నాను. ఏమి చేస్తే బాగపడతాము అని సీరియస్‌గా డిస్కస్ చేశామా? చేయలేని పరిస్థితిలో ఇప్పుడు ప్రవేశ పెడుతున్న ఈ బిల్ వలన ఎంత ప్రయోజనం కలుగుతుందో ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను. It is not total or hundred per cent. ఈ బిల్లులో అంతా పొందుపరచాము దీనివలన చాలా మార్పులు వస్తాయని చెప్పదలచుకోలేదు. మనం మొదటి నుండి ఒక పద్ధతికి అలవాటు పడ్డాము. రామకృష్ణారావు కమిటీ రిపోర్టు అంశాలను కూడా ఈ బిల్లులో పెడితే యూనియన్ల నుండి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంది. వారిని పిలిపించి డిస్కస్ చేశాము. వారి ఇన్‌వాల్వ్‌మెంట్ తీసుకొన్నాము. వారి భయం, ఆందోళన తెలుసుకొని ఇందులో కొన్ని అంశాలను తీసివేశాము. అది అర్థం చేసుకొని దీని ప్రయోజనం కూడా అర్థం చేసుకొని సహకరించాలి. ఎంతవరకు రాష్ట్రానికి టోటల్ ఎడ్యుకేషన్ ఇవ్వలేమో అంతవరకు పేదరికం తొలగిపోదు. It is totally inter-linked. నిరక్షరాస్యత పేదరికం ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. మన

హక్కులు తెలియక అమాయకప్రజలు ఎక్కడయితే వుంటారో అక్కడ తప్పక ఎక్స్‌ప్లాయిటేషన్ ఉంటుంది. ఏ పౌరుడయితే చైతన్యవంతుడై తన హక్కులను తెలుసుకోగలుగుతాడో అప్పుడు దేశం బాగుపడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వపరంగా చేసిన చర్యలు చాలా స్వల్ప ఫలితాలు ఇచ్చాయి. దానిని సరిదిద్దే ప్రయత్నంగా ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేస్తూ, దయచేసి ఈ బిల్లు ఆమోదిస్తారని మీ ద్వారా గౌరవసభ్యులకు కోరుతున్నాను. ఇంకా ఏమయినా సలహాలు ఉంటే ఇవ్వండి. ఇందులో మార్పులు చేర్పులు చేయవచ్చు. ఇది కొత్త ప్రయత్నం. ఫీల్డ్‌లోకి వెళ్ళిన తరువాత రకరకాల మార్పులు రావడానికి అవకాశం ఉంది. మనం స్వయంగా చేసుకొన్న రాజ్యాంగంలో కూడా అనేక మార్పులు వేసి రూల్స్ ఫ్రేం చేసుకోనడం జరిగింది కాబట్టి మీ సూచనలను కోరుకొంటున్నానని తెలియజేస్తూ, ఈ బిల్‌ను పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, మన రాష్ట్రంలో వుమెన్ లిటరసీ రేటు చాలా తక్కువగా ఉంది. దానిని పెంచడానికి ప్రభుత్వం వద్ద ఏదయినా ప్లానుగానీ, ప్రోగ్రాం గానీ వుందా? డ్రాపవుట్స్ గురించి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు అది ప్రభుత్వ దృష్టిలో వుందా? మీరు చెప్పిన దాంట్లో అనేక ఇబ్బందులు వున్నాయి కాబట్టి దీనిని స్ట్రెంగ్తెన్ చేయాలంటే సెలక్టుకమిటీకి పంపితే ఇబ్బంది ఏమిటి? ఈ సెషన్ అయేలోపల పాస్ చేసుకోవచ్చు కాబట్టి సెలక్టు కమిటీకి పంపాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, చాలా చక్కగా ఆవేశంగా ఈ బిల్ ముఖ్యోద్దేశాలను రెవిన్యూమంత్రిగారు చెప్పారు. పేదరికానికి, విద్యకు సంబంధం వుందని మేము ఏకీభవిస్తున్నాము. 50 సంవత్సరాల స్వతంత్రం తరువాత కూడా ప్రైమరీ ఎడ్యుకేషన్ సక్రమంగా లేదని మెజారిటీ శాసనసభ్యులు చెబుతున్నారు. దీనిని రీ స్ట్రక్చర్ చేయాలని, బాగు చేయాలనేదాంట్లో ఎటువంటి భేధాభిప్రాయం లేదు. అక్షరాస్యత మన రాష్ట్రంలో 42 శాతం ఉంటే దేశం మొత్తం మీద 52 శాతం ఉంది. మన రాష్ట్రంలో అక్షరాస్యత ఇండియాలో యావరేజ్ కంటే తక్కువ వున్న విషయం జ్ఞాపకం చేసుకొంటే ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ తప్పనిసరిగా ఫ్రీ ఎడ్యుకేషన్ చేయాల్సిన అవసరం ఉంది. పెద్దవాళ్ళు, ధనవంతులు తమ పిల్లలను పబ్లిక్ స్కూల్‌లో పెట్టి చదవించుకొంటున్నారు. వీరిసంఖ్య చాలా తక్కువ. అపోజిషన్ పార్టీవారు కూడా చాలా బాగా చెప్పారు. రామకృష్ణారావు నివేదిక అన్నారు. లెజిస్లేషన్ చేస్తామని అన్నారు. దీంట్లో ఇన్ని సంవత్సరాలకు కొత్తగా ఒక బిల్లు తెచ్చారు. దీనిని రెండు మూడు మాసాలు ఆపినందువలన నష్టం ఏమీ లేదు. సెలక్టు కమిటీలో పెట్టి మేధావుల అభిప్రాయం తెలుసుకొని అవన్నీ ఇందులో పొందుపరిస్తే ఏకగ్రీవంగా తప్పకుండా పాస్ చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.బి. చౌహాన్:- అధ్యక్షా, రెవిన్యూ శాఖమంత్రిగారు విద్యాశాఖలో బ్రహ్మాండంగా రాణిస్తారు. ఈ హౌస్‌ను ఇన్‌స్పైర్ చేసేవిధంగా చెప్పారు. నా నియోజక వర్గంలో మూడు మండలాలలో 18, 20 మంది ఉపాధ్యాయులు లేక పాఠశాల తలుపులు పెట్టివున్నాయి.

7.30 రా. పెట్టినున్నాయి. ఇంకొక విషయమేమిటంటే, మీరేమో అన్నారు, ఈ విద్యా సెస్ మరియు విధానాలు వస్తే గిస్నేనే రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరి ఈ విద్యా కమిటీ లకు నిధులను కేటాయిస్తుందని. మీరు ఈ బిల్లులో చెప్పలేదు. ఉపాధ్యాయ ఖాళీలను స్కూల్స్ రీ-ఓపెనింగ్ కంటె ముందుగా భర్తీ చేస్తారా? ఈ గ్రాంట్లు లేకుండా పాఠశాల లన్నిటినీ ప్రభుత్వం బాగు చేస్తుందని హామీ ఇస్తారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, గ్రామాలలో వున్న పేదవారి గురించి ఈ ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుందనేది 50 సంవత్సరాల తరువాత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం రావడంలేదనే బాధపడుతున్నాము కాని, ప్రభుత్వం ఇన్ని కోట్ల రూపాయలు ఎందుకు ఖర్చు పెడుతోందని అడగడంలేదు. ప్రభుత్వం ఇంకా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టాలనే కోరుతున్నాము కాని తక్కువ ఖర్చు పెట్టాలని కాదు. ఎందుకంటే, 46,501 గ్రామాలలో పాఠశాలలు లేవని చెప్పాం. అదికాకుండా ప్రభుత్వం దృష్టికి మరొక విషయం కూడా తీసుకొచ్చాము. ఇప్పటికి 32,000 ప్రీ-ప్రైమరీ స్కూల్స్ నడుస్తున్నాయని చెప్పారు. స్కూలు బిల్డింగులు లేవు, చెట్లక్రిందే నడుస్తున్నాయి, టీచర్లు లేరు. 80,000 మందిని మా ప్రభుత్వం నియమించిందని సగర్వంగా చెబుతున్నారు. 50 సంవత్సరాల తరువాత వున్న విద్యా విధానాన్ని మార్చడానికి బిల్లు తీసుకొచ్చాము, ఇది విప్లవాత్మకమైన బిల్లు అని చెప్పారు. చేర్పులు మార్పులు వుంటే చెప్పండి, పాటిస్తామని చెప్పారు. చేర్పులు, మార్పులు క్లాజువైజుగా మీ దృష్టికి తీసుకు రావడానికి ఈ సభలో సమయం లేదు. సమగ్రంగా చర్చించేటందుకు సమయం చాలదు. దీనిపై ఇప్పటికే 3 గంటల సమయాన్ని వెచ్చించాము. అందుచేత దయచేసి ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించమని కోరుతున్నాను.

శ్రీ ఆర్.. చంద్రశేఖరరెడ్డి:- ఈ మునిసిపాలిటీలను కమిటీలలో వేసారు. అందులో మునిసిపల్ ఛైర్మన్ వుంటారు. తెలంగాణాలో మునిసిపల్ స్కూల్స్ లేవు. మునిసిపాలిటీ పరిధిలో స్కూల్స్ లేవు. ఒక్క మండల పరిషత్తు స్కూల్స్ కానీ, జిల్లా పరిషత్తు స్కూల్సు కాని వుంటాయి. అవి మునిసిపల్ ఛైర్మన్ ఆధీనంలో వుండవు. ఛైర్మన్‌గా మునిసిపల్ ఛైర్మన్ వుంటే అందులో లోకల్ బాడీస్‌కు చెందిన జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు స్కూల్స్ వుంటాయి. నా కాన్‌స్టిట్యూయెన్సీలో వున్న స్కూల్స్‌లో ఒక్క స్కూలు కూడా మునిసిపాలిటీది కాదు. అటువంటి సందర్భాలలో కమిటీకి మునిసిపల్ ఛైర్మన్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తే పరిపాలనాపరమైన ఇబ్బందులు వస్తాయి. రూల్స్ ఫ్రేమ్ చేసేటపుడు ఇది దృష్టిలో వుంచుకోవాలి. There is a provision and we can do it. This is my suggestion. ఇక రెండో విషయం ఏమిటంటే, జిల్లా పరిషత్తు సభ్యులు, మండల పరిధిలో డైరక్టుగా ఎన్నికైన వారు. వారి రోల్ ఇందులో లేదు. దాని గురించి కూడా ఆలోచన చేసి రూల్స్ ఫ్రేమ్ చేసేటపుడు either specially included or some other rule made. డైరక్టుగా ఓటర్ల ద్వారా ఎన్నుకోబడిన వారు కాబట్టి వారిని కూడా ఇందులో పెట్టినట్లయితే బాగుంటుందని మంత్రిగారి దృష్టికి మీ ద్వారా తీసుకువస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (యల్లవరం):- అధ్యక్షా, విద్యను అభివృద్ధి చేయడానికి గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసారు. కాని రాష్ట్రం మొత్తం మీద ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. ఈ ఎయిడెడ్ పాఠశాలల లోని విద్యార్థులకు కూడా ఈ కమిటీలు వర్తిస్తాయా లేదా అనేది మంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇందులో మెన్షన్ చేయలేదు.

శ్రీ ఎం. పెదరత్తయ్య (ప్రత్తిపాడు):- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి ఒక సూచన చేయదలచుకున్నాను. ఈ కమిటీలు వెయ్యడం వరకూ బాగానే జరుగుతాయి కాని కమిటీలో ఎంతమంది సభ్యులు ఇంటరెస్టు చూపెడతారు అనేది ప్రాక్టికల్ పాయింట్. చాలా పంచాయితీలలో చూస్తున్నాము. మీటింగ్ అయిపోగానే ఇళ్ళకు పంపుతారు రికార్డులను సంతకాలు చేయమని. రూల్స్ ఫ్రేమ్ చేసేటపుడు బలవంతంగా అయినా తప్పనిసరిగా ఇంటరెస్టు తీసుకునేటట్లు వారి వంతు కర్తవ్యం వారు కమిటీలలో నిర్వహించేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:- ఇందాక నేను ఒక సూచన చేసాను. దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. స్కాలర్‌షిప్పుల విషయంలో స్కూల్ ఎడ్యుకేషన్‌కు ఏ మాత్రం లేదు. దానికి ఇది కూడా వర్తింపజేసినట్లయితే బాగుంటుంది. Higher Education is not only important for this Government. Its priority is primary education. తరువాత గవర్నమెంటు అప్‌గ్రేడేషన్ ఆఫ్ స్కూల్స్ విషయంలో డైరక్టర్ల నోటీసు లేకుండా జి.ఓ.లు ఇస్యూ చేస్తున్నారు. దాని విషయం కూడా పరిశీలన చేయాలి. ఎందుకంటే దానివల్ల మాకు హాని జరుగుతుంది.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, మంత్రిగారు ఒక మాట చెబుతున్నారు. To create forum to collect funds. వారి చదువులకు అవసరమైన ఖర్చు పెట్టడానికి సిద్ధమవుతున్నారు, ఆ అవకాశం కల్పించడం కోసం. నేను మనవిచేసేది, నా నియోజకవర్గంలో నేను చూసాను. 14 స్కూల్స్ వుంటే, 13, 12 స్కూల్స్‌లో ఇప్పటికే ఫండ్స్ వసూలు చేస్తున్నారు. ఈచ్ స్టూడెంట్ దగ్గర నుండి అడ్మిషన్ ఫీజు, మంత్లీ ఫీజు వసూలు చేస్తున్నారు. ఈ వాస్తవ పరిస్థితిని గమనించి మీరు ఏమైనా చేయండి. ఇది లేదని మీరు అనుకోవద్దు. అన్ని హైస్కూల్స్‌లో రూ. 150/-, 200/- వసూలు చేస్తున్నారు. మంత్రి వేణుగోపాలాచారిగారు వచ్చి చూసి శిక్షించబోయారు. వారి మీద యాక్షన్ తీసుకుంటామని అన్నారు. ఆ యాక్షన్ తీసుకోకుండా వుండడం కోసం, An illegal thing you are regularising through this Bill. ఇట్లా వసూలు చేయవచ్చు అని చెప్పడం ... కమిటీలు కొన్ని అన్-అఫీషియల్‌గా ఏర్పాటు అయిపోయి వసూలు చేస్తున్నారు. దానివల్ల జరుగుతున్నదేమిటంటే, ఇప్పటికే కొన్ని చోట్ల రెగ్యులర్ పోస్టులు 10 వుంటే, కమిటీ 11 మందిని వేసుకుని నడుపుతున్నారు. ఈ బిల్లు ద్వారా మీరు చేయబోయేది, ఆ మేరకు పరిమితం చేయబోకండి. ఎట్‌లీస్ట్ స్టూడెంట్ టీచర్

రేషియో – ఆ టీచర్స్ కావలసినంతమందిని ఎపాయింట్ చేసి వారికి జీతాలు ఇచ్చి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చి తరువాత చేయండి. అది కూడా మీరు చేయకపోతే మీ ప్రభుత్వం బాధ్యతలనుండి తప్పుకోవడమే అవుతుంది. ఆ రెగ్యులర్ పోస్టులను టీచర్ స్టూడెంట్ రేషియో ఎంత వుండాలో ఆ మేరకు నియమించే బాధ్యతనైనా చేయాలి.

శ్రీ రెడ్డి సత్యనారాయణ:– అధ్యక్షా, పేరెంట్స్ కమిటీలవల్ల తప్పకుండా సత్ఫలితాలు వుంటాయి. రాష్ట్ర ప్రభుత్వంలో కేటాయింపులు చేశాము సంతోషమే. అయినప్పటికీ కూడా సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే కేంద్రం నుండి ఎక్కువ నిధులను తెప్పించే ఏర్పాటు చేయాలి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రిగారు చట్టాన్ని ప్రతిపాదించడానికి 'పాఠశాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం' అని చాలా చక్కగా చెప్పారు. పాఠశాలల నిర్వహణలో కాని, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కాని, ఏదైనా కాని ప్రజల భాగస్వామ్యం కావాలని కోరుకోవడం చాలా మంచిది. దానికి ఎవరూ వ్యతిరేకం కాదు. కాని ప్రజల భాగస్వామ్యం అంటే ప్రజలపై ఆర్థికంగా భారం వేస్తేనే అది ప్రజల భాగస్వామ్యం అని తలంచడం భావ్యం కాదు. ఈనాడు రాజ్యాంగపరంగా ప్రాథమిక విద్య, సెకండరీ విద్య ప్రభుత్వపరంగా అందరికీ అందించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వుండగా, రాష్ట్ర ప్రభుత్వం, తాము చేయవలసిన బాధ్యతను నిర్వహించలేక ప్రజల భాగస్వామ్యం అంటూ బిల్లును తీసుకొచ్చింది. మీరు ఒకసారి చట్టం చూస్తే క్లియర్‌గా కనపడుతుంది. పేరెంట్స్
7.40 రా. వద్ద నుండి సభ్యత్వ రుసుం వసూలు చేయాలని పెట్టారు. ఎవరైనా, దానాలు లేక విరాళాలు ఇస్తే తప్పులేదు గాని పేరెంట్స్ వద్ద నుండి సభ్యత్వ రుసుం మేన్‌డేటరీగా పెడితే ప్రజలపై భారం పడుతుంది. మీరు తప్పకుండా పాఠశాలల మంచి నిర్వహణ కొరకు చట్టాన్ని ప్రవేశపెట్టాలని తలస్తే దీనిని సెలెక్ట్ కమిటీకి నివేదించండి. దీని ఘంచిచెడ్డలు అక్కడ ఆలోచన చేసి అందరి సూచనలు తీసుకోండి. శాసనసభ్యులు, విద్యాలయ నిర్వహణ బాధ్యతలను వహించే ప్రముఖులు, స్థానిక సంస్థల ప్రతినిధులు వంటి అందరి ఆలోచనలు తీసుకొని మంచి బిల్లుగా రూపొందించవచ్చు. తొందరపడి బిల్లు పాసు చేయకుండా దీనిని సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:– గౌరవ మంత్రిగారు బిల్లు ప్రవేశపెట్టిన తీరు, వారు చెప్పినటువంటి విషయాలపైన బేధాభిప్రాయం లేదు. అయితే ప్రభుత్వం ప్రజలను ఇన్‌వాల్వ్ చేసి తమ బాధ్యత ఏమీలేదని చేతులు దులుపుకోవటం సరి కాదు. కమిటీలు వేశారు. వేసిన కమిటీలు ఇచ్చే సూచనలను ఆమోదించకుండా ఉంటే కమిటీల ఫంక్షనింగ్ చాలా ఇబ్బందికరంగా తయారవుతుంది. ఖాళీలను పూర్తిచేయకుండా మీరు నడుపుకోండని అనటం కూడా సరికాదు. అంతేకాదు వేసినటువంటి కమిటీలు న్యాయంగా పనిచేస్తున్నాయా, లేదా అనేది విచారించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఖాళీలు పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం స్వీకరించాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- మేడమ్ స్పీకర్, ముఖ్యంగా చౌహాన్‌గారు, వెంకటరెడ్డిగారు చంద్రశేఖర్‌రెడ్డిగారు వారి కాన్‌స్టిట్యుయెన్సీలలో స్కూళ్ళ యొక్క దుస్థితిని వివరించారు. గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 45,000 టీచర్స్ పోస్ట్సులు భర్తీ చేశాము. అతిత్వరలోనే మరో 39,000 ఉపాధ్యాయుల పోస్ట్సులు భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా కార్పొరేషన్లలో, మున్సిపాలిటీలలో టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సుబ్బరాజుగారు చెప్పారు. అతి త్వరలోనే వాటిపైన కూడా నిర్ణయం తీసుకుంటాము. వారితో మాట్లాడి సి.ఎమ్.గారు ఆర్డర్స్ ఇస్తారు. ఈ యాక్టు ఎయిడెడ్ స్కూల్స్‌కు కూడా వర్తిస్తుందా అని కొందరు అడిగారు. ఇది ఎయిడెడ్ స్కూల్స్‌కు కూడా తప్పకుండా వర్తిస్తుంది. ప్రధానంగా దీనిని సెలెక్టు కమిటీకి పంపాలని సభ్యులు కొందరు అడిగారు. ఈ బిల్లు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది. రామకృష్ణారావుగారి కమిటీ, ఆఫీసర్స్ కమిటీ వచ్చాయి. చాలామందితో ఇంటరాక్టు అయ్యాము, ఎంతోమంది అభిప్రాయాలు తీసుకున్నాము. రెండు నెలల్లో క్రొత్తగా అకడమిక్ ఇయర్ ప్రారంభమవుతుంది. ప్రారంభంలోనే కమిటీలు వేసుకుంటూపోతే ఫంక్షనింగ్‌కు తీసుకురావటం అవసరమవుతుంది. మాకు ఈ ఇబ్బందే తప్ప సెలక్టు కమిటీకి పంపటంలో ఎటువంటి ఇబ్బంది లేదు. ఇది కంటిన్యూయింగ్ ప్రాసెస్ కనుక అనుభవంలోకి చాలా విషయాలు వస్తాయి. ఆ విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని మార్పులుచేర్పులూ తీసుకుంటాము. కనుక దయచేసి ఈ బిల్లును ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

Chair Person:- The question is:

"That the Andhra Pradesh School Education (Community Participation) Bill, 1997 be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

శ్రీ పి. రామయ్య:- ఈ బిల్లును స్ట్రెంగ్తెన్ చేయటానికే మా సలహాలు ఇస్తామన్నాము. ఎందుకు మీకు అంత మొండితనం?

ఛైర్‌పర్సన్:- ప్రభుత్వపరంగా వారు ఆన్సర్ ఇవ్వటం జరిగింది, మీరు విన్నారు.

శ్రీ పి. రామయ్య:- ఈ రోడ్డు రోలర్ పద్ధతి ఏమిటండీ?

(అంతరాయం)

Clause 2

Sri T. Devender Goud:- Madam, I beg to move:

"For sub-clause (7) of Clause 2 substitute the following:-

"(7) 'Parent' means father, mother or guardian of the student studying in the school;"

Chair-Person:- Motion moved. The question is:

"For sub-clause (7) of Clause 2 substitute the following:

"(7) 'Parent' means father, mother or guardian of the student studying in the school;"

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam I beg to move:

"In sub-clause (11) of Clause 2 for "Pre-primary, primary" substitute "Pre-primary, primary, upper primary."

Chair-Person:- Motion moved. The question s:

"In sub-clause (11) of Clause 2 for "Pre-primary, primary" substitute "Pre-primary, primary, upper primary."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"Clause 2, as amended, to stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

Clause 3

Chair-Person:- There are no amendments to clause 3. The question is:

"That clause 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 3 was added to the Bill.

Clause - 4

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (3) of Clause 4 in item (c) for "ensuring the primary objective" substitute "ensuring the attainment of the primary objective."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (3) of Clause 4 in item (c) for "ensuring the primary objective" substitute "ensuring the attainment of the primary objective."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That for item (d) in sub-clause (3) of Clause 4 substitute the following:

"(d) mobilisation towards collection of the membership fee and Corpus Fund for the school and;

(e) Sanctioning of the budget and approving the accounts of the school education fund placed before it by the school committee."

Chair-Person:- Motion moved. The question is:

"That for item (d) in sub-clause (3) of Clause 4 substitute the following:

"(d) mobilisation towards collection of the membership fee and Corpus Fund for the school and;

(e) Sanctioning of the budget and approving the accounts of the school education fund placed before it by the school committee."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That clause 4, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 4, as amended, was added to the Bill.

## Clause 5

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (1) of Clause 5 in the proviso thereunder for "be a member" substitute "be a member without right to vote."

Chair-Person: Motion moved. The question is:

"That in sub-clause (1) of Clause 5 in the proviso thereunder for "be a member" substitute "be a member without right to vote."

(Pause)

The motion was adopted and the amendment was carried.

**Sri T. Devendar Goud:-** Madam, I beg to move:

"That after sub-clause (1) of Clause 5 insert the following:

"(2) All decisions shall be taken by a majority of the members of the Committee present and voting."

**Chair-Person:-** Motion moved. The question is:

"That after sub-clause (1) of Clause 5 insert the following:

"(2) All decisions shall be taken by a majority of the members of the Committee present and voting."

(Pause)

The motion was adopted and the amendment was carried.

**Sri T. Devendar Goud:-** Madam, I beg to move:

"That re-number the existing sub-clauses (2) and (3) of Clause 5 as sub-clauses (3) and (4)."

**Chair-Person:-** Motion moved. The question is:

"That re-number the existing sub-clauses (2) and (3) of Clause 5 as sub-clauses (3) and (4)."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (3) of Clause 5 as so re-numbered in item (m) for "wherever provided" substitute "wherever felt required to provide."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (3) of Clause 5 as so re-numbered in item (m) for "wherever provided" substitute "wherever felt required to provide."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person: The question is:

"That Clause 5, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 5 as amended was added to the Bill.

<u>Clause 6</u>

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (1) in item (v) of Clause 6 for "members or donors" substitute "members and donors" and add the word "and" at the end."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (1) in item (v) of Clause 6 for "members or donors" substitute "members and donors" and add the word "and" at the end."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam I beg to move:

"That to sub-clause (2) of clause 6 add the following at the end, namely:-

"by the school committee."

Chair-Person:- Motion moved. The question is:

"That to sub-clause (2) of Clause 6 add the following at the end, namely:-

"by the school committee."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 6, as amended, do stand Part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 6, as amended, was added to the Bill.

Clause 7

Sri T. Devendar Goud:- Madam I beg to move:

"That in sub-clause (1) of Clause 7 .

(a) in item (iii) omit the word "member"

(b) in item (iv) for the expression "1/3rd" substitute "one-third"

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (1) of Clause 7

(a) in item (iii) omit the word "member"

(b) in item (iv) for the expression "1/3rd" substitute "one-third"

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (2) of Clause 7 for "to promote literacy therein" substitute "to achieve total literacy for all adults up to thirty five years of age in their area"

Chair-person: Motion moved. The question is:

"That in sub-clause (2) of Clause 7 for "to promote literacy therein" substitute "to achieve total literacy for all adults up to thirty five years of age in their area"

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (3) of Clause 7 to item (iii) add "and" at the end."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (3) of Clause 7 to item (iii) add "and" at the end."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (5) of Clause 7 for "recalled" substitute "is recalled".

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (5) of Clause 7 for "recalled" substitute "is recalled".

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 7, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 7, as amended, was added to the Bill.

Clause 8

Chair Person:- There are no amendments to Clause 8. The question is:

"That Clause 8 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 8 was added to the Bill.

Clause 9

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (5) to item (a) of Clause 9 add "and" at the end."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (5) to item (a) of Clause 9 add "and" at the end."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 9, as amended, do stande part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 9, as amended, was added to the Bill.

Clause - 10

Chair-Person:- There are no amendments to Clause 10. The question is:

"That Clause 10 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 10 was added to the Bill.

## Clause - 11

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (2) of Clause 11 for item (iv) substitute the following:-

"(iv) eight presidents of school committees under the control of municipality/municipal corporation of whom four shall be women and one each shall be from Scheduled Castes/ Scheduled Tribes and Minorities:

"Provided that out of the eight presidents, four shall be from high school committees and four shall be from primary school committees."

Chair-Person:- Motion moved. The question is:

"In sub-clause (2) of Clause 11 for item (iv) substitute the following:-

"(iv) eight presidents of school committees under the control of municipality/municipal corporation of whom four shall be women and one each shall be from Scheduled Castes/ Scheduled Tribes and Minorities:

"Provided that out of the eight presidents, four shall be from high school committees and four shall be from primary school committees."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That to item (vi) Clause 11 and "and" at the end

In sub-clause (6) of Clause 11 to item (i) and "and" at the end."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 11, as amended, do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 11, as amended, was added to the Bill.

Clause - 12

Chair-Person:- There are no amendments to Clause 12. The question is:

"That Clause 12 do stand part of the Bill.".

(Pause)

The motion was adopted and Clause 12 was added to the Bill.

Clause - 13

Sri T. Devendar Goud:- Madam,I beg to move:

"That in sub-clause (1) of Clause 13 in item (iii) for "ten parents" substitute "ten parents to be elected."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (1) of Clause 13 in item (iii) for "ten parents" substitute "ten parents to be elected."



(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That for items (ix),(x) and (xi) of Clause 13 substitute the following:

"(ix) the Minorities Welfare Officer of the District or in the absence of that Officer an Officer belonging to the Minorities from any of the Department/Offices nominated by the District Collector,

(x) Project Officer, Integrated Tribal Development Agency or the District Tribal Welfare Officer;

(xi) One representative from the recognised Teacher Unions to be co-opted in such manner as may be prescribed;

(xii) Two Zilla Parishad Territory Council Members to be nominated as may be prescribed;

(xiii) Deputy Director of Social Welfare Department, and

(xiv) District Backward Classes Welfare Officer."

Chair-Person:- Motion moved. The question is:

"That for items (ix), (x) and (xi) of Clause 13 substitute the following:-

"(ix) the Minorities Welfare Officer of the District or in the absence of that Officer an Officer belonging to the Minorities from any of the Department/Offices nominated by the the District Collector;"

(x) Project Officer, Integrated Tribal Development Agency or the District Tribal Welfare Officer;

(xi) One representative from the recognised Teacher Unions to be co-opted in such manner as may be prescribed;

(xii) Two Zilla Parishad Territory Council Members to be nominated as may be prescribed;

(xiii) Deputy Director of Social Welfare Department; and

(xiv) District Backward Classes Welfare Officer."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 13, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 13, as amended, was added to the Bill.

Clause - 14

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in the proviso of sub-clause (2) of Clause 14 for "the manner", substitute "such manner".

Chair-Person:- Motion moved. The question is:

"That in the proviso of sub-clause (2) of Clause 14 for "the manner", substitute "such manner."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:
"That Clause 14, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 14, as amended, was added to the Bill.

Clause - 15

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (i) of Clause 15,-

(i) in item (x) add the following at the end:-

"or the District Tribal Welfare Officer".

(ii) in item (xii) for the words "running Schools" substitute "running schools including the minority management run schools" and omit the word "and" at the end.

(iii) after item (xiii) add the following:-

"and; (xiv) the Minority Welfare Officer of the District or in the absence of that officer an officer belonging to the minorities from any of the Departments/Offices nominated the District Collector."

Chair-Person:- Motion moved. the question is:

"That in sub-clause (i) of Clause 15,-

(i) in item (x) add the following at the end:-

"or the District Tribal Welfare Officer."

(ii) in item (xii) for the words "running schools" substitute "running schools including the minority management run schools" and omit the word "and" at the end.

(iii) after item (xiii) add the following:-

"and; (xiv) the Minority Welfare Officer of the District or in the absence of that officer, an officer belonging to

the minorities from any of the Departments/Offices nominated by the District Collector."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (2) of Clause 15 for the words "shall include" substitute "shall include training of teachers."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (2) of Clause 15 for the words "shall include" substitute "shall include training of teachers."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That after sub-clause (3) of Clause 15 add the following:-

"(4) The term of office of the Board constituted under this Section shall be two years."

Chair-Person:- Motion moved. The question is:

"That after sub-clause (3) of Clause 15 add the following:-

"(4) The term of office of the Board constituted under this Section shall be two years."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 15, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Claused 15, as amended, was added to the Bill.

Clause - 16

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (1) in item (ix) of Clause 16 for the words "Women Development and Child Welfare" substitute the words "Women Development and Child Welfare, Minority Welfare".

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (1) in item (ix) of Clause 16 for the words "Women Development and Child Welfare" substitute the words "Women Development and Child Welfare, Minority Welfare."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (3), in item (c) of Clause 16 add "and" at the end."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (3), in item (c) of Clause 16 add "and" at the end."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 16, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 16, as amended, was added to the Bill.

Clauses 17 and 18

Chair-Person:- There are no amendments to Clauses 17 and 18. The question is:

"That Clauses 17 and 18 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 17 and 18 were added to the Bill.

Clause - 19

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (2) in item (i) of Clause 19 omit the word "and" at the end."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (2) in item (i) of Clause 19 omit the word "and" at the end."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 19, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 19, as amended, was added to the Bill.

Clause - 1

Sri T. Devendar Goud:- Madam, I beg to move.

"That in sub-clause (1) of Clause 1 for "1997" substitute "1998".

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (1) of Clause 1 for "1997" substitute "1998".

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in sub-clause (4) of Clause 1 for "and private Government aided Managements" substitute "or institutions aided by Government under private management."

Chair-Person:- Motion moved. The question is:

"That in sub-clause (4) of Clause 1 for "and private Government aided Managements" substitute "or institutions aided by Government under private management."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

Enacting Formula

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That in the Enacting Formula for "Forty eighth year" substitute "Forty-ninth year."

Chair-Person:- Motion moved. The question is:

"That in the Enacting Formula for "Forty eighth year" substitute "Forty ninth year."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-Person:- The question is:

"That the Enacting Formula, as amended, to stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

Long Title

Chair-Person:- The question is:

"That the Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

Sri T. Devendar Goud:- Madam, I beg to move:

"That the Andhra Pradesh School Education (Community Participation) Bill, 1997 be passed."

Chair-Person:- The question is:

"That the Andhra Pradesh School Education (Community Participation) Bill, 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

7.50 రా. శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అఫీషియల్ అమెండ్‌మెంట్స్ చాలా వచ్చాయి. ఏ అమెండ్‌మెంట్ ఏమిటో చెప్పమని మంత్రులను అడిగితే బహుశా వారూ చెప్పలేరు. ఈ బిల్లుని ఈ హౌస్‌లోనే పాస్ చేయాలని మీరు అనుకొంటే బిల్లుని పరిపుష్టం చేయాలనే మంచి ఉద్దేశ్యంని గ్రహించి సెలక్టు కమిటీకి పంపించండి. ఇలానే ఈరోజే పాస్ చేసుకొంటామని మీరంటే మేము నిరసన తెలియజేస్తున్నాము. మా పార్టీ తరపున నిరసన తెలియజేస్తున్నాను.

8.00 రా. శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, బిల్లు పాస్ అయింది అంటున్నారు. అది పాస్ అవడం ఎలా అవుతుంది. ఒరిజినల్ బిల్‌లో 36 సవరణలు పెడ్తారా? మీరు ఈ బిల్లులో 36 సవరణలు పెట్టారు. ఇలా చేయడం న్యాయం కాదు. దీనిని మీరు మీ మొండి వైఖరితో పాస్ చేయడం మంచిది కాదు. ఇన్ని సవరణలు వున్నాయి కనుక దీనిని సెలక్టు కమిటీకి పంపమని మేము అడుగుతున్నాము. అందుకు మీరు ఇష్టపడడం లేదు. కనుక దానికి మా తీవ్ర నిరసనను తెలియజేస్తూ కూర్చుంటున్నాము.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- అధ్యక్షా, ఒక మాట. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత నాకు తెలిసినంతవరకూ ఎప్పుడూ కూడా ఈ విధంగా ఇన్ని సవరణలతో బిల్లును తెచ్చిన దృష్టాంతరం ఎక్కడా ఎన్నడూ జరగలేదు. దయచేసి ఈ విషయం మరోసారి మీరు ఆలోచించండి. అవగాహన, ఆలోచన, మైండు అన్నది ఈ బిల్లు చేయడంలో లోపించాయన్నది వాస్తవం. ఇది చాలా సీరియస్ మాటర్. విద్యావిషయకమైన బిల్లు యిది. విద్యాభివృద్ధికోసం ఉపయోగపడే ఈ బిల్లులో యిన్ని సవరణలు చేయబడడం సమంజసం కాదు. ఇది ఉపయోగపడే బిల్లు కనుక దీనిని సెలక్టు కమిటీకి పంపించండి. అలా మీరు చేయనంటున్నారు కనుక మేము ప్రొటెస్టు చేస్తున్నాము. We requested the Government number of times to send the Bill to the Select Committee. The Government is not agreeable. As a protest on the attitude of the Government for not sending the Bill to the Select Committee, we are sitting down.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- హైటెక్ ముఖ్యమంత్రిగారు, హైటెక్ ప్రభుత్వం యిది. అందువల్ల ఈ బిల్లును యింత స్పీడుగా ఈ ప్రభుత్వం చేసినట్లుంది. అందువల్ల ప్రభుత్వపరంగా ఈ బిల్లును మీరు ప్రవేశపెట్టడం పట్ల అన్ని ప్రతిపక్ష పార్టీల సభ్యులకు, అందరి ఎం.ఎల్.ఏ.లకు బిల్లులో లోపాలున్నాయని దీనిని సెలక్టు కమిటీకి పంపవలసిందిగా అభిప్రాయం ఏర్పడింది. ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాను. రెవిన్యూ మినిస్టరుగారు మాత్రం విద్యాశాఖకు సంబంధించి ఈ బిల్లును పెట్టాలని విక్రమార్క పట్టుదల పట్టినట్లున్నారు. అది మంచిది కాదు. అలాకాదని ఈ ప్రభుత్వం పట్టుదలతో ఈ బిల్లును పాస్ చేసిందని మా పార్టీ తరఫున నేను నిరశన తెలుపుతూ కూర్చుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సవరణలు అన్నవి చాలా రోజుల నుంచి టేబుల్‌మీద మీ ముందు మంత్రిగారు పెట్టారు. 23వ తేదీ నుంచి అవి టేబుల్ మీద వున్నాయి. బిల్లు చాలా ముఖ్యమైనది. అయినా దీనిపైన చాలా కమిటీలు మూడు సంవత్సరాలనుంచి డిస్కషను చేయడం జరిగింది. రామ కృష్ణరావు కమిటీ, ఆఫీసర్స్ కమిటీ దీనిపైన డిస్కషన్స్ చేశాయి. ఇప్పుడు దీని కొరకు కొత్తగా సవరణలు చేయడం కాదు. ఆ కమిటీల వారు డిస్కస్ చేయడం వల్ల యిన్ని సవరణలు చేయవలసి వచ్చింది. ఇప్పుడు దీనిని డ్రాఫ్టు చేయడం జరిగింది. దానిని మేము క్లోజ్ చేశాము. బిల్లు పెట్టాము తప్ప కొత్తగా యిప్పుడు సవరణలు చేయడం జరగలేదు. అప్పటి నుంచి సవరణలు చేయవలసి వచ్చింది, డిస్కషన్స్ జరిగాయి కనుక యిప్పుడు ఈ విధమైన పరిస్థితి ఏర్పడింది. బిల్లును పాస్ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

Chair-Person:- The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow, i.e., the first April, 1998.

(The House then adjourned at 8.03 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 1st April, 1998)

పేజి. నెం.

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము: 444
రాష్ట్రంలోని గొర్రెల సంరక్షణకై మందుల
కొనుగోలు కొరకు గ్రాంట్ల విడుదల గురించి.

10. ప్రభుత్వ బిల్లులు: 448

1. 1998 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకముల పన్ను (సవరణ) బిల్లు 455
(ఆమోదించబడినది)

2. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా (ప్రజలుపాల్గొను) బిల్లు 476
(ఆమోదించబడినది)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 90-